ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

#

***Væü$Ææÿ$ÐéÆæÿ…, Ðèþ*Ça 22, 2001***

వాల్యూం -- IV సంబరు -- 5

శకసంవత్సరము - 1923, చైత్రం -1

***THURSDAY, THE 22nd MARCH, 2001***

VOL-- IV No. 5
1 - CHAITRA , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి  బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి  వి. జయకుమారి |
| | | శ్రీమతి  ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః ఇరవై మూడవ రోజు )
## గురువారము, మార్చి 22, 2001
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. సభా సమక్షంలో ఉంచిన పత్రము
3. ప్రభుత్వ ప్రతిపాదన
   ప్రతి పక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయము

కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అహోబిల క్షేత్ర నిర్వహణ గురించి

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

ఏటూరు నాగారం ఐ.టి.డి.ఎ. మంజూరు చేసిన ఋణం సొమ్ము దుర్వినియోగమైన విషయాన్ని గురిం చి

8. 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXXIII – అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం

అభ్యర్థన నెం. XXX – సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. XXXV – మహిళ, శిశు సంక్షేమం

అభ్యర్థన నెం. XXXI – గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. XXXIV – వికలాంగుల సంక్షేమం

అభ్యర్థన నెం. XXXII – వెనుకబడిన తరగతుల సంక్షేమం

( ప్రతిపాదించబడినవి)

9. ప్రభుత్వ ప్రతిపాదన

ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ ఉపసంహరణ గురించి

10. చట్టబద్ద తీర్మానము

2000, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి చెట్లు ఆర్డినెన్సు (ఆం . ప్ర. ఆర్డినెన్సు నెం . 15/2000) ను నిరాకరిస్తూ

11. ప్రభుత్వ బిల్లు

1. 2001, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి చెట్లు బిల్లు

(ఎల్.ఎ. బిల్లు 12/2001)

2. 2001, ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లు

(ఎల్.ఎ. బిల్లు 11/2001)

3.2001, ఆంధ్రప్రదేశ్ జైళ్ల అభివృద్ధి మండలి బిల్లు

(ఎల్.ఎ. బిల్లు 10/2001)

4. 2001, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు)(సవరణ) బిల్లు

(ఎల్.ఎ. బి లు 13/2001)

5. 2001, ఆంధ్రప్రదేశ్ ధార్మిక హిందూమత సంస్థల, ఎండోమెంట్ల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ. బి లు 17/2001)

--------

# సభా కార్యక్రమము

(అంతరాయం )

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) :- అధ్యక్షా, హోం శాఖ మంత్రి, లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి మాపై నిందలు ఆపాదించారు. మా పైన కేసులు పెట్టమనండి. దొంగ కేసులు పెట్టడం వారికి అలవాటేగా, కేసులు పెట్టమనండి. అంత బే జవాబుదారిగా మాట్లాడితే ఎట్లా ?

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి చంద్రబాబుకు ముడుపులు- మద్యం ఖజానాకు చిల్లులు, వంద కోట్ల మద్యం స్కామ్‌లో ముఖ్యమంత్రి వాటా ఎంత ? తుమ్మల వాటా ఎంత ? అని వ్రాసి ఉన్న ప్లెకార్డులను ప్రదర్శించారు)

(అంతరాయం)

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి (రాయదుర్గ్) :- చిన్న చిన్న విషయాలకు స్పందించే ముఖ్యమంత్రి హౌజ్‌లోకి ఎందుకు రావడం లేదు.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల) :- ప్రతి చిన్న సమస్యపై స్పందించే ముఖ్యమంత్రికి సభలోకి రావడానికి ధైర్యం చాలడం లేదా ?

MADAM SPEAKER: That subject is already over. Please resume your seats.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, మాకూ ప్రజాసమస్యలపై మాట్లాడాల్సి ఉంది. ముడుపులతో కలుషితమౌతున్న మద్యం గురించి మాట్లాడాలి.

(అంతరాయం)

MADAM SPEAKER: Question No. 158. Minister for Transport.

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- అధ్యక్షా, ఎ ప్రశ్నకు.......

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి. I have given ample time for that subject yesterday. Please resume your seats.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :- ఇది నిలువు దోపిడీ అమ్మా . ప్రభుత్వానికి ఉన్న ట్రాన్స్‌పరెన్సీ గురించి చెప్పమనండి. ఎక్కడ చూసినా అవినీతి ఉంది.

MADAM SPEAKER: That subject is already over. Please resume your seats.

శ్రీ పి.లక్ష్మయ్య (జనగాం) :- ప్రభుత్వంలో ఉండి ప్రతిపక్షంపై ఆరోపణలు చేసి తప్పించుకొంటున్నారు.

MADAM SPEAKER: That subject is already over. Please resume your seats.

( అంతరాయం )

శ్రీ డి.నాగేందర్ :- ( తెలుగుదేశం సభ్యులనుద్దేశించి ) ఇంకా మాట్లాడుతున్నారు. మీకు మాట్లాడడానికి నైతిక హక్కు లెదు.

శ్రీ పి.లక్ష్మయ్య:- ప్రజలు ఇప్పుడు చూడ్డం లేదా ?

శ్రీ డి. నాగేందర్ :- ప్రభుత్వానికి అసలు ఏమి లేకుండా మాట్లాడుతున్నారు. దేశాన్ని దోచుకుతింటున్నారు.

MADAM SPEAKER: That subject is already over. Please resume your seats.

(అంతరాయం )

ఉ. 8.40

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం ........

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- దయచేసి సభ్యులందరూ కూర్చోండి. Let us go to Question Hour.

శ్రీ డి.నాగేందర్ :- మోహన్‌రెడ్డి గారికి కోతికి కొబ్బరికాయ దొరికినట్లు ఉంది. మైక్ దొరగ్గానే మాట్లాడేస్తున్నారు. హౌజ్ ఆర్డరులో లేదు. మీరు సభలో సీనియర్ మినిస్టర్. ఇంతమాత్రం తెలియదా.

మేడమ్ స్పీకర్ :- ఆ భాష ఏమిటి.

శ్రీ డి.నాగేందర్ :- ఏమి చేస్తాము. మా ఖర్మ.

(అంతరాయం)

MADAM SPEAKER: No, I will not allow.

శ్రీ పి. లక్ష్మయ్య :- మమ్మల్ని కూడా ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకొన్నారు.

మేడమ్ స్పీకర్ :- క్వశ్చన్ నెం. 158.

( కాంగ్రేస్ శాసన సభ్యులు నో.... నో .... అంటు నినాదాలు చేశారు )

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం ........

శ్రీ డి.నాగేందర్ :- నీవు పెద్దమనిషివి అనుకొన్నాను. హౌజ్ ఆర్డరులో లేకపోతే నీమ సమాధానము చెపుతున్నావు.

మేడమ్ స్పీకర్ :- మీరంతా కూర్చొంటే హౌజ్ ఆర్డరులోకి వస్తుంది. కూర్చోండి. Let us go to Question Hour.

శ్రీ ఎన్. దివాకరరావు (లక్సెట్టిపేట) :- త్రాగడానికి మంచి నీరు దొరకడం లేదు. కనీసం మద్యమైనా తక్కువ ధరకి ఇప్పించండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి No, I will not allow.

శ్రీ టి. జీవనరెడ్డి :- రాష్ట్ర ఖజానా అంతా ఖాళీ అయిపోతోంది. ఇంకేమి మిగిలింది.

( అంతరాయం )

ఉ. 8.50

( " జనం మీదకు మద్యం ఏరు, బాబు జేబుకు ముడుపు జోరు" అని కాంగ్రెసు పక్షం నుంచి సభ్యులు నినాదాలు చేశారు)

MADAM SPEAKER: Please cooperate with the Chair. Let us go to regular agenda. Please resume your seats. There are important questions.

SRI G.APPALA SURYANARAYANA (Srikakulam) : Point of order, Madam.

MADAM SPEAKER: No point of order. I will not allow anybody to speak. I will take up Question Hour. Let us go to Question Hour.

SRI D.NAGENDER: Let the Government order enquiry.

MADAM SPEAKER: That was already over. That was discussed. Now let us go to Question Hour please. I want to take up only today's agenda.

SRI P. LAKSHMAIAH: Let the Government come forward to order enquiry.

MADAM SPEAKER: No, I will not allow. That is already over.

(Sri D.Nagender and Sri P. Lakshmaiah went to Podium and started arguing with the Hon'ble Speaker)

MADAM SPEAKER: That is already over. You have discussed it. Now let us go to today's agenda.

SRI D.SRINIVAS (Nizamabad) : There are precedents where the Speaker has given direction to the Government. Kindly give them a direction to order enquiry by a Supreme Court Judge. There are precedents.

MADAM SPEAKER: No, I will not give. Please cooperate with the Chair. Let us go to regular agenda. Now question No.158.

ఉ.9.00

(అంతరాయం)

శ్రీ ఎన్.దివాకరరావు: అధ్యక్షా, డబ్బులు ఎక్కడ దాచారో జాతకం చెప్పమనండి మంత్రిగారిని

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఐ విల్ నాట్ ఎలౌ

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్: అధ్యక్షా, అయిపోయిన దానికి పేపర్లో స్టేటు మెంటు ఎందుకు ఇచ్చారు?

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఎంక్వైరీ వేయమనండి, దోషులు ఎవరో బయటకు వస్తారు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, మీ మీద గౌరవంతో ఊరుకున్నాము . మాకు జవాబు చెప్పాలి కదా?

(అంతరాయం)

శ్రీ పి.లక్ష్మయ్య: అధ్యక్షా, ప్రభుత్వానికి మీరు డైరక్షన్ ఇవ్వండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఇంపార్టెంట్ క్వొశ్చన్ అవర్ ఉంది. ఎజండా ఉన్నది.

(అంతరాయం)

శ్రీ పి.లక్ష్మయ్య: అధ్యక్షా, ఎంక్వైరీ వేయమని మీరు ప్రభుత్వానికి డైరక్షన్ ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, మీ మెంబర్సు మీదనే ఎలిగేషన్సు వచ్చాయి, ప్రభుత్వం వారిని ఎంక్వైరీ వేయించమనండి.

(అంతరాయం)

శ్రీ పి.లక్ష్మయ్య: అధ్యక్షా, ప్రభుత్వం వారు మమ్ములను దోషులుగా చూస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, మీరు ప్రభుత్వానికి డైరక్షన్ ఇవ్వండి, మంచి సాంప్రదాయం అవుతుంది. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా వుంటాయి. Kindly direct the Government to order enquiry so that in future such things will not happen.

(అంతరాయం)

శ్రీ సీతంసెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) : అధ్యక్షా మాకు చాలా సమస్యలు ఉన్నాయి. మాహక్కులను కాపాడండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఐ విల్ నాట్ ఎలౌ ఎనీబడీ.

ఉ.9.10

(INTERRUPTIONS)

Please cooperate with the Chair. Let us go to today's agenda. Now Questions No.158, Minister for Transport.

శ్రీ బి.వి. మోహనరెడ్డి: అధ్యక్షా, ' ఎ ' ప్రశ్నకు సమాధానం ఇప్పటివరకు 3603 గ్రామాలకు ........... ..... (అంతరాయం)

( ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు NO, NO అని నినాదాలు చేశారు)

శ్రీ ఎన్. దివాకరరావు: ఎంక్వయిరీ వేయించమని చెప్పండి.

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

( అంతరాయం )

శ్రీ సీతంసెట్టి వెంకటేశ్వరరావు: క్వశ్చన్ అవర్ టేకప్‌చేయాలి. మా సమస్యలు పరిష్కరించాలి.

శ్రీ ఆర్. శ్రీనివాసు (మిర్యాలగూడ) : మద్యం కుంభకోణంలో కోట్ల రూపాయలు దండుకున్నారు. ఎంక్వయిరి వేయించమంటే కూడా పట్టించుకోని ప్రభుత్వం ఎందుకు?

MADAM SPEAKER: Please cooperate with the Chair. Let us go to today's agenda.

శ్రీ పి. లక్ష్మయ్య: సభా సంక్షేమానికి ఇది పరిష్కారం కాదు.

శ్రీ డి. రాగ్యానాయక్ (దేవరకొండ) : ఎన్ని కోట్లు కావాలో చెప్పమనండి.

( అంతరాయం )

శ్రీ ఆర్. శ్రీనివాసు: ఎంక్వయిరీకి భయపడుతున్నారంటే అర్థమేమిటి? ఎంక్వయిరి జరిగితే అవినీతి అంతా బయటకు వస్తుందని భయపడుతున్నారు.

MADAM SPEAKER: Please cooperate with the Chair. Let us go to today's agenda. ఇంపార్టెంట్ ఎజెండా మన ముందు ఉంది.

శ్రీ బి.వి. మోహనరెడ్డి:  అధ్యక్షా, ....................

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:  మంత్రిగారు మైక్ తీసుకుని చెబుతున్నారు.  కూర్చుని జోస్యం చెప్పుకోమని చెప్పండి.  ఆ డబ్బంతా ఎక్కడికి పోయిందో, ఎవరి వద్ద ఉందో జోస్యం చెప్పమనండి.

MADAM SPEAKER:  I have not given mike to him.  Please cooperate with the Chair.

( ఈ సందర్భంగా  ''మద్యం ప్రజలకు, ముడుపులు మంత్రులకు'' ,  ''ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం'' అని శ్రీ ఎమ్. మారెప్ప మరియు శ్రీ డి. రాగ్యానాయక్‌లు నినాదాలు చేశారు )

శ్రీ డి. నాగేందర్:  అమ్మా, నువ్వు మాకు తల్లి తరువాత తల్లివంటి దానివి.  మా రెస్క్యూకు రావాలి.

MADAM SPEAKER:  Please resume your seats.  I am appealing you, I am requesting you to resume your seats.  Please cooperate with the Chair.

శ్రీ పి. లక్ష్మయ్య:  మా మీద ఆరోపణలు వచ్చిన తరువాత మేమెలా కూర్చోవాలి అమ్మా?

MADAM SPEAKER:  Let us go to regular agenda.  Please cooperate with the Chair.

(INTERRUPTIONS)

( ఈ సందర్భంగా శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి  లేచి మాట్లాడటానికి ప్రయత్నించగా  కాంగ్రెస్ శాసనసభ్యులు NO, NO అని నినాదాలు చేశారు)

I am not allowing anybody.  Please resume your seats.

(INTERRUPTIONS)

ఉ.9.20

శ్రీ పి. లక్ష్మయ్య:  కనీసం సభాసంఘాన్ని వెయ్యటానికైనా ఎందుకు ముందుకురావటంలేదు అధ్యక్షా?

MADAM SPEAKER:  Please resume your seats.  Let us go to regular agenda.

శ్రీ ఎన్. దివాకరరావు: ముడుపుల విషయం మీకు అక్కరలేదా?  ముడుపులు తీసుకున్నవారిని వదిలేస్తే ఎట్లా?

( ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు  '' ఎంక్వయిరి కావాలి '' అని నినాదాలు చేశారు )

( ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యులు ''సభ్యుల హక్కులు కాపాడాలి '' అని నినాదాలు చేశారు )

శ్రీ ఆర్. శ్రీనివాసు: ఎంక్వయిరి వేయించండి అధ్యక్షా. రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు.

శ్రీ ఎన్. దివాకరరావు: ఎంక్వయిరి వేయించకుండా క్వశ్చన్ అవర్‌కు ఎట్లా వెళతాము? రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. We demand enquiry.

MADAM SPEAKER: Please resume your seats. Let us go to regular agenda. Question Number.158.

శ్రీ బి.వి. మోహనరెడ్డి: అధ్యక్షా, ' ఎ ' ప్రశ్నకు సమాధానం ఇప్పటివరకు 3603 గ్రామాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రవాణా సదుపాయాన్ని కల్పించటమైనది. ' బి ' ప్రశ్నకు సమాధానం రోడ్డు వేసిన వెంటనే............ (అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: కూర్చో, కూర్చో. ఏమిటండీ ఆయన చెప్పేది? నేను ఆయన్ను చెప్పనివ్వను. ఆయన మైకు ముందు నిలబడతాను.

( ఈ సందర్భంగా శ్రీ డి. నాగేందర్ అధికారపక్షంవైపుకు వెళ్లి శ్రీ బి.వి. మోహనరెడ్డి మాట్లాడుతున్న మైకుకు అడ్డంగా నిలబడ్డారు )

MADAM SPEAKER: I have not given mike to him. You come this side.

( శ్రీ డి. నాగేందర్ అంతకుముందు తను నిలబడి ఉన్న స్థలానికి వచ్చి నిలబడ్డారు)

శ్రీ ఎన్. దివాకరరావు: మీకు అందిన ముడుపులు ఎంతో ముందు చెప్పండి.

శ్రీ బి.వి. మోహనరెడ్డి: అధ్యక్షా, ........... (అంతరాయం)

శ్రీ పి. లక్ష్మయ్య: సభ హుందాతనాన్ని కాపాడాలంటే ఎంక్వయిరీ వేయాలి.

శ్రీ డి. రాగ్యానాయక్: ఎంక్వయిరీ వేయటానకి భయపడతారెందుకు?

MADAM SPEAKER: Please cooperate with the Chair.

శ్రీ పి. లక్ష్మయ్య: అంటే మేము దోషులమని వారంటే ఊరుకుని పోవాలా? వారు మమ్మల్ని దోషులన్నారు. ఈ చట్టసభలో వారు మమ్మల్ని దోషులన్నారు. ఎంక్వయిరి వేయించమనండి.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : దయచేసి మా హక్కులను కాపాడండి. ఎంక్వయిరీకి ఛైర్‌నుండి మీరు ఆదేశించండి.

MADAM SPEAKER: Please cooperate with the Chair. One hour అయిపోయింది. దయచేసి సహకరించండి, దయచేసి కూర్చోండి. Now Question Number.158.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ్యులు NO, NO అని నినాదాలు చేశారు )

ఉ 9.30

ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్, దయచేసి కూర్చోండి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు We demand enquiry, We demand enquiry అంటూ పదేపదే గట్టిగా నినాదాలు చేశారు.)

శ్రీ పి. లక్ష్మయ్యః పరిష్కారం మీ చేతిలో వుందమ్మా . ముందు మామీద ఎంక్వైరీకి ఆర్డర్ చేయమని చెప్పండి, ఆ తర్వాత సభను సజావుగా నడిపించుకోవచ్చు .

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి, ఛైర్‌తో సహకరించండి, ఇప్పటికే వన్ అవర్ అయిపోయింది. ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్ . క్వశ్చన్ నెం . 158, మినిష్టర్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ .....

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు నో, నో, నో అంటూ గట్టిగా నినాదాలు చేశారు.)

శ్రీ బి . వి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, .....................

(మళ్లీ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నో, నో, నో అంటూ గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్ , క్వశ్చన్ నెం .1643(ఓ), మినిష్టర్ ఫర్ మీడియం అండ్ మేజర్ ఇరిగేషన్.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు We want enquiry, We want enquiry అంటూ పదేపదే నినాదాలు చేశారు.)

శ్రీ పి. లక్ష్మయ్యః ఇది మీకు తగదమ్మా, ఎంక్వైరీ వేయమని చెప్పండి.

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి, ఛైర్‌తో సహకరించండి, రెగ్యులర్ ఎజెండా పూర్తి చేయాలి. క్వశ్చన్ నెం.1643(ఓ), మినిష్టర్ ఫర్ ...................

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మళ్లీ నో, నో, నో అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, .......................

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మళ్లీ నో, నో, నో అంటూ పదేపదే గట్టిగా నినాదాలు చేశారు. )

MADAM SPEAKER: Now, the House is adjourned for tea break for 15 minutes.

(Then the House adjourned at 9.35 A.M for tea break .)

—

(టీ విరామానంతరం సభ తిరిగి ఉ.10.20కి ప్రారంభం అయింది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(కాంగ్రెసు సభ్యులు అందరూ లేచి నిలబడ్డారు.)

MADAM SPEAKER: All the questions are postponed.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

"A copy of the 40th Annual Report and Accounts for the year 1997-98 of A.P. State Warehousing Corporation, Hyderabad, as required under Section 31 (11) of the Warehousing Corporation Act, 1962 (Central Act 58 of 1962).

(INTERRUPTIONS)

శ్రీ డి.రాగ్యానాయక్: లంబాడీ భాషలో మాట్లాడారు.

(అంతరాయం)

MADAM SPEAKER: Now let us go to 304 regarding problems relating to weavers in the State.కూర్చోండి. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి క్వశ్చన్ పేపర్స్ సభాపతికి చూపించారు.)

మేడమ్ స్పీకర్: క్వశ్చన్స్ ఆర్ పోస్ట్‌పోన్డ్ టు ఎ లేటర్ డే.

శ్రీ డి. రాగ్యానాయక్: అధ్యక్షా రెండు నిమిషాలు టైమ్ ఇవ్వండి. బడుగు బలహీన వర్గాల వారికి............ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ................

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కోపరేట్ విత్ ది ఛెయిర్. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ డి.రాగ్యానాయక్: లంబాడీ భాషలో మాట్లాడుతూనే ఉన్నారు.

(అంతరాయం)
(కాంగ్రెసు సభ్యులు పోడియమ్ వద్దకు వచ్చారు.)

## ప్రభుత్వ ప్రతిపాదన
## ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి

మేడమ్ స్పీకర్: అయామ్ అప్పీలింగ్ యు. అయామ్ రెక్వెస్టింగ్ యు. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్ , ప్లీజ్ మూవ్ ది మోషన్.

(కాంగ్రెసు సభ్యులు పోడియమ్ వద్దకు వచ్చి కూర్చున్నారు.)

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, రెండు రోజులుగా ఒకే ఇష్యూ మీద మాట్లాడి, ఈ రోజు కూడా అసెంబ్లీని స్టాల్ చేయాలని, అది కూడా విల్ ఫుల్‌గా చేస్తున్నారు. This is nothing but violation of the rules. Therefore, I may be permitted to move the motion under Rule 317. అధ్యక్షా, దాదాపు రెండు రోజులు మాట్లాడిన తరువాత ఈ రోజు కూడా దాదాపు రెండు గంటలు స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు. ఇప్పటికే హౌస్ సమయం అంతా వృధా అవుతుంది. అంతేకాకుండా వీవర్స్, ట్రైబల్స్ ఇష్యూస్, వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్సు అన్నీ ఉన్నాయి. బిల్స్ ఉన్నాయి. ఈ వాతావరణం చూస్తూ ఉంటే

ప్రతిపక్ష సభ్యులు కాని, వారి సభ్యులు కాని ఏ విధంగా సభలో పాల్గొనేట్లు లేరు. ఇష్టం లేనట్లు విల్‌ఫుల్‌గా అబ్‌స్ట్రక్ట్ చేస్తున్నందుకు, రూల్ 300 క్రింద ప్రొసీడింగ్సు అబ్‌స్ట్రక్ట్ చేస్తున్నందుకు వారిని సస్పెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు షేమ్, షేమ్ అని నినాదాలు చేశారు.)

ను. 10.30

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

"That under Sub Rule (2) of Rule 317, the following Members be suspended from the service of the House for to-day":

1. Smt. Aruna Kumari, Galla
2. Sri Buddha Prasad, M.
3. Sri Chenga Reddy, R.
4. Sri Chenga Reddy, R.
5. Dr. Chinna Reddy, G.
6. Sri Divakar Rao, N.
7. Sri Diwakar Reddy, J.C.
8. Sri Fareeduddin
9. Sri Gopal, D.
10. Sri Goverdhan, B.
11. Sri Gurnath Reddy
12. Sri Hanumantha Rao, M
13. Smt. P. Sabitha
14. Sri Indrakaran Reddy, A.
15. Sri Jagan Mohana Rao, P.
16. Sri Jaleel Khan
17. Sri Kiran Kumar Reddy, N.
18. Sri Kista Reddy, P.
19. Sri Krishna Murthy, J.
20. Sri Krishna Rao, J.
21. Smt. Kuthuhalamma, G.
22. Sri Lakshminarayana, Kanna
23. Sri Laxmaiah, P.
24. Sri Mareppa, M.
25. Dr. Mysura Reddy, M.V.
26. Sri Nagender, D.
27. Sri Narayana Reddy, B.
28. Sri Peddakonda Reddy, K.
29. Sri Pitchi Reddy, S.
30. Sri Prabhakar Reddy, K.
31. Sri Prasada Rao, D.
32. Sri Purushotham Reddy, U.
33. Sri Raghuveera Reddy, N.
34. Sri Raghya Naik, D.
35. Sri Rajalingam, N.
36. Dr. Rajasekhara Reddy, Y.S. (Leader of Opposition)
37. Smt. Rajyalakshmi, N.
38. Sri Ramakrishna Reddy, Ch.
39. Sri Ram Mohan Rao, J.
40. Sri Rao, G.S.
41. Sri Rathnakar Rao, J.

42. Sri Redya Naik, D.S.
43. Sri Sambasiva Raju, P.
44. Sri Sanyasi Appala Naidu, T.
45. Sri Satyanarayana Goud, K.
46. Sri Satya Rao, B.
47. Sri Sivarama Reddy, Y.G.
48. Sri Sivunnaidu, M.
49. Sri Srinivas, D.
50. Sri Srinivasu, R.
51. Sri Sudershan Reddy
52. Smt. Suneetha Reddy, V.
53. Smt. Surekha, K.
54. Sri Suresh Reddy, K.R.
55. Dr. Thippeswamy, M.
56. Sri Varada Rama Rao, V.
57. Sri Venkat Reddy, K.
58. Sri Vankata Ramana Rao, M.
59. Sri Venkata Reddy, G.
60. Sri Venkata Reddy, R.
61. Sri Venkateshwar, B.
62. Sri Venkateshwara Rao, Pinnamaneni
63. Sri Venkateswara Rao, Vanama
64. Sri Venugopala Reddy, P.
65. Sri Vijayarama Raju, S.
66. Sri Vittal Reddy, A.
67. Sri Vivekananda Reddy, Anam
68. Sri Younis Sulthan

MADAM SPEAKER: Motion moved. The question is

"That under Sub Rule 2 of Rule 317, the following Members be suspended from the service of the House for to-day":

1. Smt. Aruna Kumari, Galla
2. Sri Buddha Prasad, M.
3. Sri Chenga Reddy, R.
4. Sri Chenga Reddy, R.
5. Dr. Chinna Reddy, G.
6. Sri Divakar Rao, N.
7. Sri Diwakar Reddy, J.C.
8. Sri Fareeduddin
9. Sri Gopal, D.
10. Sri Goverdhan, B.
11. Sri Gurnath Reddy
12. Sri Hanumantha Rao, M
13. Smt. P. Sabitha
14. Sri Indrakaran Reddy, A.
15. Sri Jagan Mohana Rao, P.
16. Sri Jaleel Khan
17. Sri Kiran Kumar Reddy, N.
18. Sri Kista Reddy, P.
19. Sri Krishna Murthy, J.
20. Sri Krishna Rao, J.
21. Smt. Kuthuhalamma, G.
22. Sri Lakshminarayana, Kanna
23. Sri Laxmaiah, P.

24. Sri Mareppa, M.
25. Dr. Mysura Reddy, M.V.
26. Sri Nagender, D.
27. Sri Narayana Reddy, B.
28. Sri Peddakonda Reddy, K.
29. Sri Pitchi Reddy, S.
30. Sri Prabhakar Reddy, K.
31. Sri Prasada Rao, D.
32. Sri Purushotham Reddy, U.
33. Sri Raghuveera Reddy, N.
34. Sri Raghya Naik, D.
35. Sri Rajalingam, N.
36. Dr. Rajasekhara Reddy, Y.S. (Leader of Opposition)
37. Smt. Rajyalakshmi, N.
38. Sri Ramakrishna Reddy, Ch.
39. Sri Ram Mohan Rao, J.
40. Sri Rao, G.S.
41. Sri Rathnakar Rao, J.
42. Sri Redya Naik, D.S.
43. Sri Sambasiva Raju, P.
44. Sri Sanyasi Appala Naidu, T.
45. Sri Satyanarayana Goud, K.
46. Sri Satya Rao, B.
47. Sri Sivarama Reddy, Y.G.
48. Sri Sivunnaidu, M.
49. Sri Srinivas, D.
50. Sri Srinivasu, R.
51. Sri Sudershan Reddy
52. Smt. Suneetha Reddy, V.
53. Smt. Surekha, K.
54. Sri Suresh Reddy, K.R.
55. Dr. Thippeswamy, M.
56. Sri Varada Rama Rao, V.
57. Sri Venkat Reddy, K.
58. Sri Vankata Ramana Rao, M.
59. Sri Venkata Reddy, G.
60. Sri Venkata Reddy, R.
61. Sri Venkateshwar, B.
62. Sri Venkateshwara Rao, Pinnamaneni
63. Sri Venkateswara Rao, Vanama
64. Sri Venugopala Reddy, P.
65. Sri Vijayarama Raju, S.
66. Sri Vittal Reddy, A.
67. Sri Vivekananda Reddy, Anam
68. Sri Younis Sulthan

(Pause)

The motion was adopted.

MADAM SPEAKER: I request the suspended Members to leave the House.

(At this juncture, as per the directions of the Hon'ble Speaker, marshals entered the House and lifted the suspended Members from out of the House.)

E. 10.40

మేడమ్ స్పీకర్ః  జీరో అవర్.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, I would like to clear the position of our party. We are for prohibition.

MADAM SPEAKER: No, I will not allow. That subject is already over.

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, నన్ను ఏ రూల్ క్రింద సస్పెండ్ చేశారో చెప్పమనండి. నేను అప్పుడు హౌస్‌లో లేను. ఏమిటండీ ఇది? చెప్పమనండి.

MADAM SPEAKERః Please leave the House.

SRI D. NAGENDER ః Madem, I would like to know, under which rule I am suspended? I was not in the House. I want the Minister to quote that rule.

MADAM SPEAKERః Please leave the House.

శ్రీ డి. నాగేందర్ః మీరంటే నాకు హయ్యస్ట్ రిగార్డ్ ఉందమ్మా. కానీ ఏ రూల్ క్రింద నన్ను సస్పెండ్ చేశారో చెప్పమనండి. నేను హౌస్‌లో లేను కదా?

శ్రీ వై. రామకృష్ణుడుః మేడమ్, వెనకాల ఎక్కడో ఉండడం, పేర్లు చదివేటప్పుడు బయట ఉండడం, చదివాక, మళ్లీ లోపలకు రావడం అంటే ఏమనాలి? When they are suspended from the service of the House, they have to withdraw from the House.

శ్రీ డి. నాగేందర్ః ఏ రూల్ క్రింద అనేది చెప్పండి. రూల్ కోట్ చెయ్యండి. అదేం లేకుండా, ఏమిటీ పద్ధతి?

మేడమ్ స్పీకర్ః 317 రూల్ క్రింద మోషన్ మూవ్ చేయడం జరిగింది. సస్పెండ్ చేశాను. Please leave the House.

శ్రీ డి. నాగేందర్ః రూల్ 300 అని చెప్పారు మంత్రిగారు.

SRI Y. RAMAKRISHNUDUః Suspended member is not supposed to talk.

SRI D. NAGENDERః When I was not in the House, ఎట్లా సస్పెండ్ చేస్తారు? రూల్ 300 చూడండి.

MADAM SPEAKERః No. Please leave the House.

SRI D. NAGENDERః I will leave. ఏ రూల్ క్రింద నన్ను సస్పెండ్ చేశారో చెప్పమనండి.

MADAN SPEAKER: I am appealing you. I am requesting you. Please leave the House. I will not allow.

SRI D. NAGENDERః Let me know the rule Madam, Please ask him to quote the rule. It is very unfortunate. O.K. I will leave the House. This is unfair.

MADAM SPEAKERః I am requesting you, I am appealing you. Please leave the House.

శ్రీ డి. నాగేందర్‌: నేను అప్పుడు సభలో లేను. ఏ రూల్ క్రింద సస్పెండ్ చేశారో చెప్పమనండి. నేను బయటకు వెడతాను.

MADAM SPEAKER: Please leave the House. I am appealing you.

శ్రీ డి. నాగేందర్‌: మీ మీద నాకు గౌరవం ఉంది. ఆ గౌరవంతో నేను బయటకు వెడుతున్నాను.

MADAM SPEAKER: Thank you very much.

శ్రీ డి. నాగేందర్‌: మంత్రిగారు చెప్పింది టోటల్‌గా అన్‌ఫెయిర్. ఇన్‌జస్టిస్. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉంది. మీ మీద గౌరవంతో బయటకు వెడుతున్నాను.

MADAM SPEAKER: Thank you.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I am not going into the subject.

మేడమ్ స్పీకర్‌: ఒవైసీగారూ, ఇష్యూలోకి వెళ్లవద్దు. ఆల్‌రెడీ నిన్న క్లోజ్ చేశాము. మళ్లీ సబ్జెక్ట్‌కు వెడితే ఎట్లా? క్లోజర్ మోషన్ మూవ్ చేసిన తరువాత మళ్లీ రెయిజ్ చెయ్యవద్దు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the point is that the major Opposition Party is suspended from the House. They were not given a chance to make their point clear when personal allegations were made against them. Just because, the ruling party has brute majority, can they destroy the parliamentary practices? At the same time, liquor is the major sources of income to the Government. On behalf of our party, we are making our protest and sitting over here.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : అధ్యక్షా, ఒక వైపు మంత్రిగారు క్లోజర్ మోషన్‌తో, దానిపై మాట్లాడవద్దు అనే ఆలోచనతో మూవ్ చేశారు. మీరు దానిని ఎలవ్ చేశారు. అయితే ప్రభుత్వం మమ్మల్ని కన్విన్స్ చేసే పరిస్థితిలో లేదు. జరుగుతున్న విషయాన్ని చెబుతున్నా, వినిపించుకునే పరిస్థితిలో లేదు. ప్రభుత్వం కన్విన్స్ కాదు. మమ్మల్ని కన్విన్స్ చెయ్యదు. ఆ రోజు రామారావుగారు ...

(అంతరాయం)

మేడమ్ స్పీకర్‌: నేను సబ్జెక్ట్‌కు వెళ్లడాన్ని ఎలవ్ చెయ్యను. క్లోజర్ మోషన్ మూవ్ చేసి, అయిపోయిన తరువాత, మళ్లీ సబ్జెక్ట్ టేకప్ చేస్తే ఎట్లా?

శ్రీ నోముల నర్సింహయ్య: సబ్జెక్ట్ గురించి డిస్కస్ చెయ్యను. సాంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాము. పార్లమెంటరీ సాంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

పార్లమెంటరీ సాంప్రదాయాలకు తిలోదకాలిస్తే ఎట్లా? సబ్జెక్ట్ గురించి మాట్లాడను.
ఉ. 10.50

మేడమ్ స్పీకర్:– మీరు ఏమి ప్రొటెస్టు చేయాలి అనుకుంటున్నారో అది చెప్పండి. What do you want to say?

శ్రీ నోముల నర్సింహయ్య:– చట్టం ఉల్లంఘన జరిగినట్లుగా నిన్న ఆరోపణలు చేసినప్పుడు వ్యక్తిగత ఆరోపణలు చేశారు.

MADAM SPEAKER: No, I will not allow.

శ్రీ నోముల నర్సింహయ్య:– నిన్నా, మొన్నా జరిగిన అన్ని విషయాలు పరిశీలించిన తరువాత లీడర్ ఆఫ్ అపోజిషన్ కు అనేక రకాల అలిగేషన్స్ అట్రిబ్యూట్ చేశారు. ఏ రకంగా కూడా వాటిని చెప్పుకోవడానికి సమయం ఇవ్వలేదు. దాని మీద ఎంక్వయిరీ చేస్తే విషయం బయటకు వస్తుంది కదా? నేను అనేది ఈ రోజు ఉన్న పరిస్థితులలో దారుణమైన నష్టం రాష్ట్రానికి జరుగుతున్నది. వారు కాదన్నా, ఔనన్నా ఇది వాస్తవం. అందుకోసం ఆలోచించుకోండి. మనకున్న బ్రూటల్ మెజారిటీతో బయటకు పంపిస్తాము అంటే ఎట్లా? నేను తమరి ద్వారా మనవి చేసేది ఏమంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాము అని ఇటువైపు నుంచి పెద్దలు మొదటి నుంచీ చెబుతున్నారు.

(అంతరాయం)

MADAM SPEAKER: Now let us to go first 304 to raise the matter regarding.... I have given you ample time. But you are not utilising that opportunity.

శ్రీ నోముల నర్సింహయ్య:– ప్రొటెస్టు చేస్తాను చెప్పనివ్వండి.

మేడమ్ స్పీకర్:– ఎంతసేపు? How much time you need?

శ్రీ నోముల నర్సింహయ్య:– ప్రభుత్వం ఒక మాట చెప్పింది. ఆ మాటకు కట్టుబడి ఉండడం లేదు. మాటకు కట్టుబడి ఉంటాము అని నిండు సభలో కమిట్ అయ్యింది కాని కట్టుబడి లదు. ఇంతకంటే దగా, దారుణం మరొకటి లేదు. అందుకని ఇప్పుడు ఉన్న పరిస్థితులలో రాష్ట్ర రెవిన్యూకు, ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నది అని వారు అన్నదానిని బయటకు తేలకుండా ఉండడానికి, కావాలనే దురుద్దేశ్యంతో వారిని సస్పెండ్ చేయడం, బయటకు పంపించడం జరిగింది. ఈ రకమైనటువంటి విధానాన్ని ఖచ్చితంగా ఎటువంటి పరిస్థితులలో ---- (మైకు తీసి వేయడం జరిగింది)
మాకు ప్రొటెస్ట్ చేయడానికి కూడా మైకులు రావు.

MADAM SPEAKER: You are taking lot of time. మీరు ప్రొటెస్టు చేయడానికి ఎంతసేపు కావాలి?

శ్రీ నోముల నర్సింహయ్య:– ప్రొటెస్టు చేయాలంటే మైకులు రావాలి కదా?

మేడమ్ స్పీకర్:– మీకు మైకు ఎక్కడ ఆగింది?

శ్రీ నోముల నర్సింహయ్య:– జరిగిన అన్ని విషయాలు ఆలోచించండి. అన్ని రకాలుగా ఆలోచిస్తే ఇది పూర్తిగా దారుణమైన సంఘటన. ఈ సంఘటనకు సంబంధించి ఎంత ముడుపులు ఎక్కడ ఉన్నాయో ---

MADAM SPEAKER: I will not allow. First 304 to raise the matter regarding the problems relating to weavers in the State, has been postponed. Second 304, to raise the matter regarding misapropriation of loan amount sanctioned by ITDA, Yeturunagaram..... I have given you ample time.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఇదేమి ప్రజాస్వామ్యం?

MADAM SPEAKER: I have given you ample time.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) :- మేడమ్, జీరో అవర్‌కి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- 11.00 గంటలు అయింది. ఇంకా జీరో అవర్ ఏమిటి?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- మళ్లీ అవకాశం రాదు కదా? ఇద్దరు, ముగ్గురు ఉన్నారు. అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- 11 గంటలయింది. 304 లు ఉన్నాయి. అజెండా చాలా ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- నన్ను ప్రొటెస్టు చేయనివ్వండి.

మేడమ్ స్పీకర్:- మళ్లీ మీరు ఆపర్చ్యునిటీ తీసుకుని సబ్జెక్టులోకి వెళతారు. ఐ విల్ నాట్ ఎలౌ యు.

శ్రీ నోముల నర్సింహయ్య:- సబ్జెక్టు మీద మాట్లాడను. అవకాశం ఇవ్వండి.

MADAM SPEAKER: No, I will not allow.

శ్రీ నోముల నర్సింహయ్య:- ప్రొటెస్టు చెప్పనివ్వండి. వాస్తవాలు చెప్పనివ్వడం లేదు.

మేడమ్ స్పీకర్:- ఎంత సేపు? How much time you want to take? సబ్జెక్టు లోకి నేను ఎలౌ చేయను.

శ్రీ నోముల నర్సింహయ్య:- మాకు మైకులు రాకుండా వాటంతట అవే ఆగిపోతాయి. కట్ అవుతాయి. అవతల వారికి మాత్రం కట్ కావు.

మేడమ్ స్పీకర్:- నేను ఆపు చేస్తే ఆగుతాయి.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఈ జరుగుతున్న దారుణానికి నిరసనగా సిపిఐ శాసన సభా పక్షం నుంచి వాకౌట్ చేస్తున్నాను. ఈ దారుణానికి ప్రజలు ఎండకడతారు.

(సిపిఐ పార్టీ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిరి)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) :- అధ్యక్షా, విషయం ఏదైనా కావచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షాన్ని అధికారం ఉందని, మెజారిటీ ఉంది అని బయటకు పంపించడం చాలా విచారకరమైనది. దానికి మా పార్టీ తరఫున నిరస న తెలియ జేస్తున్నాను.

MADAM SPEAKER: Now let us go to Zero Hour.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, 304 మీద దాదాపు రెండు గంటలు చర్చించిన తరువాత మళ్లీ ఈ రోజు ఇంచుమించు 3 1/2 గంటలు ఇదే ఇస్యూ మీద ప్రొలాంగ్ చేసినటువంటి విధానం మనం చూశాము. It is nothing but abuse of the opportunity given.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, he is speaking when they have walked out. Is it correct? How is it right?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఒవైసీ గారు పార్లమెంటరీ ప్రాక్టీసు గురించి మాట్లాడారు. హౌస్‌ని స్టాల్ చేశారు. అందుచేత మన రాష్ట్ర ఇంటరెస్టు, ప్రజల ఇంటరెస్టు దృష్టిలో ఉంచుకుని చాలా ఇస్యూస్ మనం డిస్కస్ చేయవలసి ఉంది. ఫర్దర్‌గా ప్రొలాంగ్ అవుతోంది. ఒవైసీ గారు పార్లమెంటరీ ప్రాక్టీసు గురించి మాట్లాడారు.
Is it Parliamentary practice to stall the proceedings of the House?

MADAM SPEAKER: Let us take up regular agenda.

## జీరో అవర్

శ్రీ ఎమ్. ధర్మారావు (హనుమకొండ) :- అధ్యక్షా, నేను విద్యుత్ శాఖా మంత్రి గారికి సంబంధించిన అంశం ప్రస్తావిస్తున్నాను. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షకు హాజరవుతున్నారు. రాష్ట్రంలో ప్రధాన పట్టణాలలో, మునిసిపాలిటీలలో పెద్దపెద్ద నగరాలలో 24 గంటలు పవర్ ఇస్తున్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా ఎక్కడైతే మేజర్ గ్రామపంచాయతీలలో ఎక్జామినేషన్ సెంటర్స్ ఉన్నాయో ఆ ప్రాంతాలలో అనేకమైన అసౌకర్యాలకు గురవుతున్నారు. వీరు చదువుకోవడానికి రాత్రిపూట పవర్ లేకపోవడం వల్ల అనేకమైన అవస్థలకు గురవుతున్నారు. లక్షలాది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి ఉత్తీర్ణతకు ఇబ్బంది కలగకుండా విద్యార్థుల చక్కటి భవిష్యత్తును బాగు చేయాలని, విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేసే విధంగా మంత్రి గారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- నోట్ చేసుకోవడం జరిగింది. ఖచ్చితమైన చర్యలు తీసుకుంటాము.

جناب اکبرالدین اویسی- محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت سے یہہ کہنا چاہتا ہوں کہ پرانے شہر کی ترقی کے لئے قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کا قیام عمل میں لایا گیا تھا- لیکن کئی برس سے قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی میں کوئی فنڈس نہیں ہونے کی وجہہ سے کوئی ترقیاتی کام انجام نہیں دیئے جارہے ہیں بلکہ سابق میں جتنے بھی کام ہوئے تھے اس کے بھی کروڑوں روپئے آج بھی کئی گتے داروں کو باقی ہیں- میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی جس کے چیرمین چیف منسٹر صاحب ہیں اور وائیس چیرمین وزیر بلدی نظم و نسق ہیں لیکن افسوس کہ آج تک ایک بھی اجلاس طلب نہیں کیا- اور سال گذشتہ ایک کروڑ روپئے جاری کیا گیا تھا لیکن دیڑھ کروڑ تو صرف وہاں ملازمین کی تنخواہوں میں صرف ہوتے ہیں- تو میرا آپ کے ذریعہ حکومت سے مطالبہ ہے کہ فورا قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی بورڈ کو جو بلکل ختم ہونے کو ہے، ختم ہو چکا ہے- اس کو پانچ کروڑ روپئے جاری کریں تا کہ پرانے شہر میں جو گندی موریاں بہہ رہی ہیں، خراب روڈیں ہیں اور پرانا شہر بد سے بدترین ہوتا جارہا ہے، اس میں کوئی ترقی آسکے- جیسا کہ کل تھوڑی دیر بارش ہوئی پرانے شہر کی گلیاں و نالیاں پانی سے بھر گئیں - پرانے شہر میں تالاب کٹہ اور دوسرے کئی علاقوں کے نالوں میں پانی بھر چکا ہے- میری حکومت سے گذارش ہیکہ پانچ کروڑ روپئے جاری کریں تاکہ ہم کچھ کام پرانے شہر کے لئے کرسکیں -

این ایم فاروق- اکبرالدین صاحب میں نوٹ کرلیا ہوں- میری میٹنگ اس سلسلہ میں ابھی گیارہ بجے ہے اسمیں بات کرونگا- آپ چاہے تو میں آپ کو بلاتوں-

ఉ. 11.00

శ్రీ చదలవాడ కృష్ణమూర్తి (తిరుపతి) : మేడమ్ స్పీకర్, తమ ద్వారా ఎండోమెంట్స్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం అనేది ధార్మిక సంస్థ. తిరుపతిని కూడా తిరుమల మాదిరిగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. తిరుమలలోని భగవంతుని ఆస్థులు కానీయండి, తిరుమలేశుని భార్య, తమ్ముడు వున్న దేవస్థానాలు కానీయండి యివన్నీ కొండ దిగువన తిరుపతిలో వున్నాయి. తిరుపతి మునిసిపాలిటీ ఆదాయం రు. 14 కోట్లు వున్నప్పటికీ, వాటర్ లిఫ్ట్ చేయడానికి, శాలరీస్ మొదలైన వాటికి కలిపి రు. 13 కోట్ల వరకు ఖర్చవుతున్నాయి. ఈనాడు తిరుపతి మున్సిపాలిటీ వలభివృద్ధి కార్యక్రమాలను చేసే పరిస్థితిలో లేదు. రోజూ లక్షలాదిమంది యాత్రికులు వస్తూ వుంటారు. టిటిడి ధార్మికసంస్థ 200 కిలోమీటర్ల రోడ్డుకు గాను, 37 కిలోమీటర్ల రోడ్డును మాత్రమే మెయిన్‌టెయిన్ చేస్తున్నది. తిరుపతికి దగ్గరలోనే వున్న పుట్టపర్తిలోని శాయిబాబా ధార్మిక సంస్థ నీరు, రోడ్లు, హాస్పిటల్స్ మొదలైన అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ వుంది. కోట్లాది రూపాయల ఆదాయం గల టిటిడి ధార్మిక సంస్థ తిరుపతిలో కూడా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం వుందని, అందుకోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి వుందని, తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు: మేడం స్పీకర్, వారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీమతి సిహెచ్. జగదీశ్వరి (అల్లవరం) : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా అల్లవరం నియోజకవర్గానికి సంబంధించి బస్సు సౌకర్యం సరిగా లేదు. ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి తప్ప మధ్యాహ్నాలు బస్సులు రావడం లేదు. బస్సులు లేనందున ఆటోలలో ఎక్కువమంది జనం ఎక్కడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అందువల్ల అమలాపురం డిపోకు మరిన్ని బస్సులను పంపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: గౌరవసభ్యుల సూచనను నోట్ చేసుకున్నాను. దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) (కాకినాడ) అధ్యక్షా, ఇది మత్స్యశాఖా మాత్యులకు సంబంధించిన అంశం . మన రాష్ట్రంలో 60 లక్షలమంది మత్స్యకారులు వున్నారు. వారంతా సముద్రం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. వారికి ఈనాడు ప్రభుత్వం సబ్సిడీకి బోట్స్ యివ్వడం జరిగింది. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో ఫిషర్‌మెన్‌కు ఆయిల్ సబ్సిడీ యిచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. మన రాష్ట్రంలో కూడా ఆవిధంగా అమలుపరచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ యన్. నరసింహారావు: నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి.యస్.యస్. శివాజీ (సోంపేట) : నేను ప్రస్తావించబోయే అంశం రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ మంత్రిగారికి సంబంధించింది. శ్రీకాకుళం జిల్లాలో నాలుగు రోడ్లు వేయడం కోసం ప్రస్తుతంవున్న జాతీయ రహదారి మీద సర్వే జరిగింది. సర్వేజరిగిన జాతీయ రహదారిని వదలివేసి కొన్ని గ్రామాలను బైపాస్ చేయడం కోసం ఎగ్రికల్చరల్ ఫీల్డ్స్‌కు సంబంధించి సర్వే జరుగుతోంది. అందువల్ల సన్నకారు, చిన్నకారు రైతులు ఆందోళన చెందుతున్నారు. కలెక్టర్‌గారిని ఈ అంశానికి సంబంధించి సంప్రదించితే తనకేమీ తెలియదని అంటున్నారు. విశాఖపట్నానికి సంబంధించి ప్రైవేట్ ఏజన్సీ వారు సర్వే చేస్తున్నారు. ప్రస్తుత జాతీయ రహదారి మీద నాలుగు లైన్స్ వేస్తారా, లేక ఎగ్రికల్చర్ ఫీల్డ్స్ మీద వేస్తారా?

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీకాకుళం జిల్లాలో కొత్త సర్వే గురించి అడిగింది నోట్ చేసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి వెంటనే వివరాలను సేకరించి వారికి తెలియజేస్తాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, తమద్వారా విద్యా శాఖ మంత్రిగారి దృష్టికి ఒక అంశం తీసుకువస్తున్నాను. గవర్నమెంట్ పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌ను నియామకం చేయడం జరిగింది. వారు గత మూడు సంవత్సరాలుగా జీతాలు లేకుండా పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ కాలపరిమితి ఈనెల 31కి అయిపోతుంది. గత పది నెలలుగా ఎప్పటికైనా గవర్నమెంట్ పర్మనెంట్ చేయకపోతుందా అనే ఆశతో వారు పని చేస్తున్నారు. వారికి రావలసిన జీతాలు వెంటనే యిస్తూ, వారిని పర్మనెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కె. దయాకరరెడ్డి (అమరచింత) : అధ్యక్షా, ఇది యిరిగేషన్ శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . నా నియోజకవర్గంలోని నర్వా మండలానికి సంబంధించి యిరిగేషన్ సౌకర్యం పూర్తిగా లేదు. వారు బావులపైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. తొమ్మిది నెలల క్రితం మందవాగు డైవర్షన్ ఛానల్‌ను ప్రభుత్వం శాంక్షన్ చేయడం, ముగ్గురు మంత్రులు ఫౌండేషన్స్ వేయడం కూడా జరిగింది. అందులో ఎవరి కాలు బాగాలేదో కాని టెండర్స్ పిలవడం పూర్తయినప్పటికి ఆయొక్క మందవాగు పథకం పని చేపట్టడం మాత్రం జరగలేదు. టెండర్ అయిపోయినా మొదలుపెట్టని పరిస్థితి వుంది. దయచేసి ఆ మండల ప్రజల మీద కనికరం చూపి , వారిని ఆదుకోండి. నర్వా మండలంలోని ఏడు చెరువులకు నీరు నింపవలసిన ఆ పథకాన్ని వెంటనే చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. ప్రభాకర్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగుచర్యలు తీసుకుంటాను.

శ్రీమతి కె. విజయమ్మ (బద్వేలు) : అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన అంశం . బద్వేల్ నియోజకవర్గంలోని 7 మండలాలలోగల 50 గ్రామాల్లో త్రాగునీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా వుంది. మరొక 70 గ్రామాల్లోని త్రాగునీటిలో ఉప్పు శాతం అధికంగా వుంది. ఈ విషయం సంబంధిత డిపార్ట్‌మెంట్ వారు కూడా నిర్ధారించడం జరిగింది. అందువల్ల పెన్నానది నుండి గాని, బ్రహ్మంగారి మఠం నుండి గాని పైప్ లైన్స్ ద్వారా త్రాగునీటిని సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను. నాబార్డ్ నిధుల ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు మంచినీటి సౌకర్యం కలిగించవలసిందిగా పంచాయతీరాజ్ శాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు : గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి విన్నవించడం జరుగుతుంది. తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.10

# అర్జీల సమర్పణ

శ్రీ వేమ ఎం.ఏ (నగరం) : తూర్పు గోదావరి జిల్లా ముమ్మడివరం నియోజకవర్గంలోని ఐ.పోలవరంలో గల హైస్కూల్ ప్రాంతంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని కొంత మంది దుండగులు విధ్వంసం చేశారు. దానిని విచారించడానికి వెళ్లిన స్థానిక శాసనసభ్యుడిని కూడ నిర్బందించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ, దుండగుల్ని పట్టుకుని వారిని శిక్షించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(గౌ. సభాపతికిపిటీషన్ సమర్పించారు)

డా. ఎం.ఎస్.పార్థసారథి (కదిరి) : అధ్యక్షా, కృష్ణా జిల్లా ఘంటశాల మండలంలోని శ్రీకాకుళం గ్రామ పంచాయితీ వారు తమకు పడవల రేవు నుండి వచ్చే ఆదాయం తమ గ్రామ పంచాయితీకి జమ కావడం లేదంటూ పిటీషన్ పెట్టుకున్నారు.

(గౌ. సభాపతికిపిటీషన్ సమర్పించారు)

శ్రీ శ్రీరామభద్రయ్య (మహబూబాబాద్) : అధ్యక్షా మా మహబూబాబాద్ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోదావరి జలాలను ఎస్.ఆర్.ఎస్.పి. కాలువ ద్వారా పంపిణీ చేయాలని మీ ద్వారా కోరుతూ, పిటీషన్ అందచేస్తున్నాను.

(గౌ. సభాపతికి పిటీషన్ సమర్పించారు)

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) : ఆంధ్రప్రదేశ్ స్పెషల్ టీచర్స్ తాము గత అయిదు సంవత్సరాల నుండి జీతాలు లేకుండా పనిచేస్తున్నామంటూ, ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసుకున్నా పూర్తి స్థాయిలో జీతాలు చెల్లించడం లేదని, కేవలం రూ.390 లు మాత్రమే పే చేస్తున్నారని, కోర్టు ఉత్తర్వులున్నప్పటికీ వాటిని ఖాతరు చేయడం లేదని, దయచేసి వారి యొక్క రిప్రజెంటేషన్ మీద గవర్నమెంట్ రెస్పాండ్ కావలసిందిగా కోరుతూ, పిటీషన్ పెట్టుకున్నారు.

(గౌ. సభాపతికి పిటీషన్ సమర్పించారు)

MADAM SPEAKER: First 304 is postponed. Before going to second 304, let us finish 74 matters. Now 1st matter under rule 74.

## ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజ్ఞాముఖ్యంగల విషయము
## కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అహోబిల క్షేత్రం నిర్వహణ గురించి

శ్రీ డి. శివరామరాజు: అహోబిలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కర్నూలు జిల్లా అహోబిలం గ్రామంలో వున్న ప్రఖ్యాతమైన, పురాతనమైన దేవాలయం . ఈ దేవాలయం నల్లమలై అడవులలో ఉంది. ఇది ఆళ్లగడ్డ పట్టణం నుండి 24 కి.మీ . దూరంలో వుంది. పురాతన శిలాఫలకాలపై గల వ్రాతల ప్రకారం, కాకతీయ వంశానికి చెందిన ప్రతాపరుద్రరాజు ఈనాటికీ వున్న దేవాలయాల నిర్మాణం కోసం ఎంతో పాటుపడ్డారు. శ్రీమాన్ శతగోప శ్రీనారాయణ యతేంద్ర మహా దేసిక ఈ మఠానికి 45వ జీయర్‌గా వున్నారు. ఆయన 21.10-1991 నుండి ఈ పదవిలో వున్నారు. ఈ దేవాలయానికి ఏడాదికి రూ.24.00 లక్షల నిర్ధారించదగిన ఆదాయంతో 117 ఎకరాల భూమి ఉంది. ఈ దేవాలయం, దట్టమైన అటవీ ప్రాంతంలో వుంది. అందువల్ల రోజుకు సగటునున 200 నుండి 250 మంది యాత్రీకులు మాత్రమే వస్తుంటారు. సాధారణంగా, యాత్రీకులు ఆ దేవాలయంలో బస చేయరు. అదే రోజున తిరిగి వెళ్లిపోవడానికి ఇష్టపడతారు. సందర్శించే యాత్రికులు అవసరాలను తీర్చడానికి చౌల్ట్రీలు, టాయిలెట్లు, మొదలైనటువంటి సౌకర్యాలను సమకూర్చడమయింది. ఇవే కాకుండా, కొన్ని సి.జి.ఎఫ్. పనులు కూడా ప్రారంభించడమయింది.

శ్రీమతి బి.శోభానాగిరెడ్డి  (ఆళ్లగడ్డ) : అధ్యక్షా, దాదాపు రెండు వారాల క్రితమే ఈ విషయానికి సంబంధించి 74వ నిబంధన క్రింద పోస్ట్ చేయడం జరిగింది.  *చివరకు కాంగ్రెస్ పార్టీ వాళ్లు సస్పెండ్ అయితే తప్ప దీని మీద మాట్లాడటానికి అవకాశం రాలేదు. ఇక్కడ ఉన్న సభ్యులందరూ అంటుండేవారు మా అహోబిలానికి బలం లేదని.  అయితే ఈ రోజు అహోబిలం గురించి* మాట్లాడే అవకాశం కల్గించినందుకు మీకు ముందుగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

అహోబిలం పుణ్య క్షేత్రం దాదాపు 600 సంవత్సరాల క్రితం  నల్లమల ఫారెస్టులో  వెలిసిన పురాతన దేవాలయమని చెపుతున్నారు.  తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి  అహోబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి యొక్క విగ్రహాన్ని ప్రతిష్ట చేశారని అక్కడి పురాణం చెపుతూ ఉంటుంది.  భారతదేశంలో గల నవ నరసింహ క్షేత్రాల్లో అహోబిలంలోని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రం ఒకటి. ప్రత్యేకత గల్గిన దేవాలయం ఇది.  అంతటి ప్రత్యేకత కల్గిన  ఈ దేవాలయం అభివృద్ధి విషయంలో మాత్రం చాల వెనుకబడి ఉంది. గతంలో కూడ నేను ఈ అసెంబ్లీలో చాలసార్లు అహోబిలం అభివృద్ధి గురించి అడగటం జరిగింది. ప్రస్తుతం అహోబిలం దేవాలయం మఠం  వారి  ఆధీనంలో ఉండటం వల్లనూ, వారు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారు కావడం వల్లనూ,  వారు స్థానికంగా లేకపోవడం వల్లనూ  అది అభివృద్ధి చెందడం లేదు.  అక్కడ ఎక్కువగా మిస్‌అప్రాప్రియేషన్ జరుగుతున్నది.   మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను– మీరు అహోబిలం నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు?     అదే విధంగా మిస్‌అప్రాప్రియేషన్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం తరఫున ఒక అధికారిని నియమించవలసిందిగా కోరుతున్నాను.  అహోబిలం కొండపైన బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో  వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు.   అయితే కొండపైన వారికి మంచినీటి  సౌకర్యం లేక ఇబ్బంది పడుతూ ఉంటారు.  కాబట్టి కొండపైన మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయవలసిందిగా కోరుకొంటున్నాను.  అదే విధంగా అక్కడ ఒక వేదపాఠశాలను ఏర్పాటు చేయాలని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.అంతేకాకుండా కొండపైన నవ నరసింహస్వామి దేవాలయాలు అహోబిలంలో ఉన్నాయి.  వాటిన్నింటికి చేరుకోవడానికి భక్తులు కాలినడకన వెళ్లడానికి గూడ తగిన వసతులు, అవకాశాలు లేవు.   కాబట్టి వాటిని చేరుకోవడానికి మెట్లు కూడ నిర్మించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) : మేడమ్ స్పీకర్, మంత్రిగారు సమాధానం చెపుతూ, దేవాలయానికి సుమారు 5597 ఎకరాల భూమి ఉంది, అయితే అంత మొత్తం గల భూమికి  నెలకు కేవలం రూ.1400 లు మాత్రమే అద్దె రూపంలో వస్తున్నదని తెలిపారు. దానిని పెంచే ప్రతిపాదన ఏమైన ఉందా?   దేవుడి సొమ్ముని ప్రజలకు ఉపయోగించడానికి ఏదైన కార్యక్రమం చేపట్టే ప్రతిపాదన ఉందా?   నరసింహస్వామి హిరణ్యకశ్యపుడిని చంపిన తరువాత ఉగ్ర రూపందాల్చి,  మా అనంతపురం జిల్లాలో పాదం మోపారు పంపా నది దగ్గర .  అదే విధంగా తొమ్మిది నరసింహస్వామి క్షేత్రాలు మా జిల్లాలో కూడ ఉన్నాయి.  కాబట్టి అహోబిల క్షేతం అభివృద్ధితోబాటు  వీటిని కూడ అభివృద్ధి చేయాలని  మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు : అధ్యక్షా, శోభానాగిరెడ్డిగారు చెప్పిన విషయాలు కొంతవరకు నిజమే.  Facilities available at Ahobila Mutt Divya Kshetram.  T.T.D. Choultry is being constructed with 18 rooms with all faciltieis.  It has just constructed 14 rooms with all facilties, 24 dormitories which can accommodate 15 persons in each dormotiry with all facilities a community hall which can accommodate about 250 persons and a marriage hall for the convenience of the people. An approach road has been laid by Jeeyar Swamy from lower Ahobilam to Satravatham Temple.  Footpath centre has been opened for the convenience of the visiting pilgrims.  A high power bore-well for providing drinking water to the pilgrims has been commissioned. Twenty toilets are provided for the visiting pilgrims.

ఇవే కాక మేడమ్, సి.జి.ఎఫ్. నుండి అహోబిలం మఠానికి 4 లక్షల 76 వేల రూ.లు కూడ శాంక్షన్ చేయడం జరిగింది. ఇతర డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ కూడ మొదలుపెట్టాం .  అట్లాగే Jeeyar Swamy has also taken up re-construction of Narasimha Swamy Temple at Upper Ahobilam at his own cost to the extent of Rs.15 lakhs.

ఉ.11.20

మరి అక్కడ భూములు అన్యాక్రాంతం కావడం జరుగుతోందని సోదరీమణి తెలియజేశారు. దీని మీద తప్పనిసరిగా ఎంక్వయిరీ చేసి యాక్షన్ తీసుకుంటాము. అక్కడ ఇ.ఓ. లను వేయమని వారు కోరుతున్నారు. అలా వేయడానికి వీలు కాదు. ఎందుకంటే టెంపుల్స్‌కి, మఠాలకు సంబంధించి వేరే రూల్స్ వున్నాయి. మంత్రాలయం, హాతీరాం జీ మఠ్‌లకు మనం డైరెక్టుగా అప్పాయింట్ చేసేందుకు గాను చట్టప్రకారం కొన్ని అడ్డంకులు వున్నాయి. అయినా వారు చెప్పిన విషయమ్మై అవసరమ్మైన మేరకు ఎంక్వయిరీ చేసి యాక్ట్‌కు అనుగుణంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

అలాగే రెడ్డి గారు ఎప్పటి నుంచి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ బకాయిలు పడిందో తెలుపవలసిందిగా కోరారు. 1996 నుంచి మళ్లీ ఒక్క కానీ కూడా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ యివ్వలేదు. చాలా తక్కువ అన్నారు, సంతోషం . ఎంత ఎక్కువ వుందో అంత బాగా డెవలప్ చేయవచ్చు. అందుకు సభ్యులు సహకరించి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ చేత రూ.1400 లకు బదులు, రూ.14 లక్షలు యిచ్చినట్లయితే ఇంకా అభివృద్ధి చేయడానికిగాను అవకాశం వుంటుంది. మ్యాచింగ్ గ్రాంటు యిచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుంది. అలాగే ఆ రెండు దేవాలయాలను తప్పనిసరిగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్.వి.సుబ్బా రెడ్డి (పత్తికొండ) ః-అధ్యక్షా, అహోబిల క్షేత్రం మొత్తం భారత దేశంలోనే ముఖ్యమైన క్షేత్రం . భారత దేశంలో నవ నరసింహుల క్షేత్రాలు వున్నాయి. ఇందులో అహోబిలం చాలా ప్రాముఖ్యత కలిగినది. శోభా నాగిరెడ్డి గారు ' కాల్ ఎటెన్షన్ ' కు యిచ్చిన నోటీసు దాదాపు వారం రోజుల నుంచి పోస్టుపోన్ అవుతూ వస్తున్నది. దీనిని బట్టి నరసింహ స్వామికి ఎక్కడో దారిద్ర్యం వున్నట్లు అనిపిస్తున్నది . నిజంగా అహోబిల క్షేత్రానికి చాలా భూములు వున్నాయి. ఎక్కువ నిధులు వున్నాయి కానీ అవి మఠం అధీనంలో వున్నందున , అందుకు తగిన విధంగా ఇంపార్టెన్స్ యివ్వబడటం లేదు. తగిన అభివృద్ధి జరగడం లేదు. ఎప్పుడో నీలం సంజీవ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక కమిటీ వేసి దానికి నిధులు ఏర్పాటు చేశారు. అప్పుడు మాత్రమే డెవలప్‌మెంట్ జరిగింది. తరువాత డెవలప్‌మెంట్ లేదు. ఇప్పుడు మంత్రి గారు అక్కడ ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేయమంటే , అది మఠానికి సంబంధించింది, కనుక టెంపుల్స్ యాక్టుకు, దీనికి డిఫరెన్స్‌లు వున్నాయి కనుక అక్కడ ఇ.ఓ. ను ఏర్పాటు చేయడానికి వీలు లేదంటున్నారు. కానీ అది మొత్తం భారత దేశంలోనే ముఖ్యమైన క్షేత్రం . కర్నూలు జిల్లాలో చాలా ముఖ్యమైనది. శ్రీశైలం క్షేత్రం తరువాత ఈ అహోబిలానికి అంత ప్రాముఖ్యత వుంది. కనుక మంత్రి గారు ఎలాగైనా దీనిని మఠం వారి అధీనం నుంచి తప్పించి, అక్కడ ఒక ఇ.ఓ.ను ఏర్పాటు చేసినట్లయితే, అక్కడ వచ్చే ఆదాయమంతా దాని అభివృద్ధికి ఖర్చు పెట్టవచ్చు. ఇప్పుడు చాలా ఆదాయం వస్తున్నప్పటికీ , ఆ ఆదాయం అంతా మఠానికి పోతున్నది. దానిని వారు డెవలప్ చేయడం లేదు. అప్పర్ అహోబిలంలో ట్రెజర్ వుంది. చాలా మంది ఆ నిధులను బయటకు తీయడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఇంతవరకు అది ఫలించలేదు. కనుక ఆ నిధులు అన్యాక్రాంతం కాకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే అక్కడ ఒక ఇ.ఓ.ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తన అధికారాన్ని వినియోగించినట్లయితే ఆ క్షేత్రానికి న్యాయం జరుగుతుందని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి ః- అధ్యక్షా, మంత్రి గారు మంత్రాలయం మఠం గురించి చెపుతున్నారు. అక్కడ రాఘవేంద్ర స్వామి జీవసమాధి అయ్యారు. దానికి దీనికి సంబంధం లేదు. ఇది లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం . కాబట్టి మీరు యాక్టును అమెండ్ చేసి ఇ.ఓ.ను ఏర్పాటు చేయవలసి వుంది. ఎందుకంటే ఈ ఆలయానికి సంబంధించిన మఠాధిపతులు తమిళనాడులో వున్నారు. ఇక్కడి దేవాలయాన్ని అభివృద్ధి చేసే విషయంలో వారు సరైన విధంగా కాన్సంట్రేషన్

చేయలేక పోతున్నారు.  ఇక్కడ వున్న ఆస్తులను కూడా కాపాడలేని పరిస్థితి వుంది.  కనుక మంత్రి గారిని తగు చర్యలు తీసుకుని ఒక ఇ.ఓ.ను  ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అదీ కాకుండా ఈ  నవ నరసింహుల దేవాలయాల గురించి  మంత్రి గారు ఏ విధమైన హామీలను  యివ్వలేదు.  మెట్ల సదుపాయాలను ఏర్పాటు చేసి, దేవాలయాలకు వెళ్లే భక్తుల అవస్తలను  కాపాడే విధంగా న్యాయం చేయవలసిందిగా   కోరుతున్నాను.  ఇకపోతే  మంచి నీటి సౌకర్యం గురించి కూడా మంత్రి గారు  ఏమీ చెప్పలేదు.   కాబట్టి దానికి సంబంధించి కూడా తగు హామీని యివ్వవలసిందిగాను, మంచి నీటి సౌకర్యాలు కలుగ జేయవలసిందిగాను కోరుతున్నాను.

డా ఎమ్.ఎస్. పార్థసారథి :- అధ్యక్షా, ఈ అహోబిల క్షేత్రం , కదిరి నరసింహా స్వామి క్షేత్రం ఒకే విధంగా చాలా ప్రాముఖ్యత గాంచినవి.  కర్ణాటక, తమిళ నాడు రాష్ట్రాల నుంచి  భక్తులు యిక్కడికి వస్తారు.  భక్తులు అహోబిలం వెళ్లే ముందు కదిరి  నరసింహ స్వామిని కూడా దర్శించడం జరుగుతుంది.  చాలా మంది కదిరి నుంచి  అహోబిలానికి  వెడుతూవుంటారు.

MADAM SPEAKER: It is a separate thing.

DR.M.S.PARTHASARATHY:  It is related to Kadiri Narasimha Swamy.  ఖచ్చితంగా అహోబిలానికి వచ్చిన వారు కదిరి నరసింహా స్వామిని దర్శించడం జరుగుతుంది.  అయితే కదిరి పట్టణంలో వున్న సౌకర్యాలను చూసిన వారు అహోబిలంలో కూడా అలాగే  సౌకర్యాలుంటాయనీ, అక్కడి వాతావరణం , అడవులు రకరకాలుగా వుంటాయని భావిస్తారు. అయితే అహోబిలంలో వసతులు లేక ఎవరూ కూడా ఒక్క రాత్రి కూడా అక్కడ స్టే చేయడానికి లేక తిరిగి వస్తున్నారు.   అలా వచ్చినపుడు, కదిరిలో  తమకు కలిగిన యిబ్బందులను ప్రస్తావించుకుంటూవుంటారు.   కనుక ఈ రెండు ప్రాంతాలను అనుసంధానం చేసి  అక్కడ అహోబిల క్షేత్రం , యిక్కడ కదిరి  ప్రాంతాన్ని భక్తులు  దర్శించేందుకు  తగు  చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే వైశ్య సంఘం వారు   అహోబిలంలో  నిత్యాన్నదాన్నాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.   అయితే అక్కడ పరిస్థితులు ఎంత దుర్భరంగా వున్నాయంటే మిగతా వాళ్లెవరూ ఏ మాత్రం  సౌకర్యాలను కల్పించకపోవడం వల్ల  అక్కడికి వెళ్లిన ప్రతి వారూ వైశ్య సంఘం యిచ్చిన సౌకర్యాలనే పొందుతున్నారు.   కనుక యిటువంటి సంఘాలు ఏమైనా వున్నట్లయితే  వాటికి కొన్ని  ఫండ్స్  ఎలాట్ చేయడం ద్వారా అందరికీ  సౌకర్యాలు కల్పించే అవకాశం వుందని, అలాగే ఆ ప్రాంతాన్ని  బాగా అభివృద్ధి చేయవలసిందిగాను కోరుతున్నాను

శ్రీ డి.శివరామ రాజు :- అధ్యక్షా, సుబ్బారెడ్డి గారి చెప్పినట్లు  యిది దివ్య క్షేత్రం. అందులో ఎటువంటి అనుమానం లేదు. దురదృష్టవశాత్తూ ఎప్పుడో 110 సంవత్సరాల క్రితం నుంచి తమిళనాడు  మఠాధీశుల అధీనంలో యిది  వుండటం మూలంగా , దీనిని పెద్దగా డెవలప్ చేయడానికి అవకాశం కలుగలేదు.  ఆ మఠాధీశులపై డైరెక్టుగా  అధికారులను వేసే అధికారం , అవకాశం మనకు  లేదు.  కానీ అక్కడ  మిసెప్రాప్రయేషన్స్ జరుగుతున్నాయంటున్నారు కనుక తప్పని సరిగా దానిని కూలంకషంగా ఎంక్వయిరీ చేయించి, ఎండోమెంట్స్ యాక్ట్ ప్రకారం తగు చర్య తీసుకోవాలి. అది  కేంద్ర ప్రభుత్వంతో  కలిసిన లిస్టులో వుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి  కూడా పర్మిషను తీసుకోవలసి వుంది.  కాబట్టి ఈ విషయమై తప్పని సరిగా ప్రయత్నం చేస్తాము. తప్పని సరిగా అహోబిల క్షేత్రాన్ని దివ్య క్షేత్రంగా మార్చడానికి కావలసిన  విధంగా  ప్రయత్నాలు చేస్తాము.

మంచి నీటి సదుపాయం లేదని గౌ. సభ్యులు  తెలిపారు.  'High power bore-well for providing drinking water to the pilgrims has been  commissioned' అని చెపుతున్నాను.  ఇంకా అవసరం అయితే  సిజిఎఫ్  నుంచి తప్పని

సరిగా మంచి నీటిని యిక్కడకు తెచ్చి, ఆ విధంగా భక్తులకు యిబ్బంది లేకుండా చేస్తాము. అలాగే ఈ రెండు ప్రాంతాలను గూర్చి వీరు చెప్పినట్లు, బిజెపి వారు చెప్పినట్లుగా తప్పనిసరిగా చర్యలు టేకప్ చేయడం జరుగుతుంది.

కానీ సుబ్బా రెడ్డి గారు చెప్పినట్లు దురదృష్టవశాత్తు 5 వేల ఎకరాలు భూమిని రెవిన్యూ డిపార్ట్‌మెంట్ తీసుకుంది. 1996 సంవత్సరానికి ముందు అంటే 1960 వ సంవత్సరంలో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ తీసుకుంది. ఆర్థిక పరమైన విషయాలలో అందరూ తప్పని సరిగా సహకరించాలి. ప్రభుత్వం చేత వచ్చే డబ్బు యిప్పించాలంటే యిబ్బందు లున్నాయి.

మేడమ్ స్పీకర్ ః– మీరు, రెవిన్యూ మినిష్టరు గారు మీటింగు పెట్టుకుని తగు విధంగా చర్యలు తీసుకోండి.

శ్రీ డి.శివరామ రాజు ః– అమ్మా, తమరు కూడా సహాయం చేసినట్లయితే బాగుంటుంది. మంత్రులకు తాము డైరెక్షన్ యిస్తే అది బాగా ఉపయోగ పడుతుంది. అప్పుడు వారు కోరిన ప్రకారం అభివృద్ధి చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Second matter under rule 74 regarding payment of compensation to displaced persons under S.R.S.P. is postponed.

First matter under rule 304 is postponed.

Now Second matter under rule 304.

ఉ 11 . 30

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

### ఏటూరు నాగారం ఐ.టి.డి.ఎ. మంజూరు చేసిన ఋణం సొమ్ము దుర్వినియోగమైన విషయాన్ని గురించి

డా . ఎన్ సుధాకర రావు (చెన్నూరు) ః అధ్యక్షా, రెండురోజుల నుండి ఈ ఇష్యూ పోస్ట్‌పోన్ అయి ఈరోజు తమరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు గిరిజన సంక్షేమం కొరకు పెద్దఎత్తున చర్యలు తీసుకొంటూ వారిని చైతన్యవంతులను చేయాలని ప్రయత్నం చేస్తున్న పరిస్థితిలో ఐటిడిఏ అధికారులు సహకరించకుండా నిధులు దుర్వినియోగం చేస్తున్న విషయం తమ దృష్టికి తెస్తున్నాను . వరంగల్ జిల్లా చెన్నూరు నియోజకవర్గానికి చెందిన 137 మంది గిరిజనులకు ఏటూరునాగారం ఐటిడిఏ ఒక్కొక్కరికి 2 ఎకరాల మామిడితోటకు వోటర్లలిస్ట్ ఆధారంగా లబ్ధిదారులకు తెలియకుండా శాంక్షన్ చేసి ఆ డబ్బును వారికి ఇవ్వకుండా స్వాహా చేసిన విషయం మీముందుకు తెస్తున్నాను . వారి పేర్లు బానోతు రాంబాబు, బానోతు హరినాయక్, బానోతు యాకూబ్ నాయక్, బానోతు రామకిషన్, బానోతు బుచ్చ్యా, బానోతు శ్రీనివాస్, బానోతు రమేష్ . మైదానప్రాంత జిల్లాల్లో లంబాడిలకు వచ్చే ఎకనామిక్ సపోర్ట్ స్కీముల సబ్సిడి 1997 – 98, 98 – 99, 99 – 2000, సంవత్సరాలలో నిధులు భారీఎత్తున దుర్వినియోగం జరిగింది . నేను నా ప్రత్యేక కార్యకర్తలతో సర్వే జరిపించి తొర్రూరు, బొమ్మకల్లు శివారు గిరిజన తాండ, చిట్యాల తాండలు, వెలికట్టె బోజతాండ, వీధులకుంట తాండ, దుబ్బతండి దేశ తాండలలో 137 మంది లబ్ధిదారులకు 210 ఎకరాల మామిడితోట మొత్తం రు 9 లక్షల వరకు మంజూరు చేశారు . 95 నుండి 98 శాతం వరకు బినామీపేర్లతో మధ్యవర్తులు, దళారీలు దుర్వినియోగం చేశారని మంత్రివర్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను . రు 8,600 లలో రు . 4,300 సబ్సిడీ వస్తుంది . దీనితోపాటు మొత్తం శాంక్షన్డ్ ఎమౌంట్ ఇంతవరకు లబ్ధిదారులకు రాలేదు . నా నియోజకవర్గంలోని మండలాలయిన పాలకుర్తి, తొర్రూరు, నర్సంపేట, నెల్లికుదురు, దేవరుప్పల, కొడకల మండలాల్లో దుర్వినియోగం జరిగింది . ఇంకా మూడు మండలాల వివరాలు రాలేదు . ఇదంతా బయటకు రావడానికి ఈనాడు

దినపత్రికలో వరంగల్ జిల్లా ఎడిషన్ ఫిబ్రవరి 18, 24 తేదీలలో ప్రత్యేకంగా ఐటిడిఏ మామిడితోటల రుణాల్లో అవినీతి ' ఫైళ్లలో లెక్కలు, వాస్తవంగా కనిపించని మొక్కలు ' అని వార్తలు రావడం, ఈ విషయం తెలియని ప్రజల స్పందన చూచి ఈ మొత్తం కుంభకోణం ఈనాడు వార్తలలోకి రావడం జరిగింది . దాని తరువాత మేము కూడా సర్వే చేయించి 304 ద్వారా మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది . ఇందులో ఉస్మానియా హాస్పిటల్లో పనిచేస్తున్న డా . రామచంద్రు పేరు, నల్గొండ జిల్లాలో ఎంపిటివోగా పనిచేస్తున్న కిషన్ నాయక్ పేరుతో తెలియకుండా ఐటిడిఏ లోన్లు తీసుకోబడి పూర్తి కుంభకోణం జరిగింది . మైదానప్రాంతంలో ఉండే అమాయక గిరిజనులు మధ్యవర్తుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం వారికి న్యాయం చేయాలి . జిల్లాలో జరుగుతున్న ఈ కుంభకోణానికి సంబంధించి డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ కాకుండా సిబిసిఐడి ద్వారాగానీ, ఏసిబి ద్వారాగానీ ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను . ఇక ముందు గిరిజనులకు న్యాయం జరగాలి . అవినీతికి పాల్పడిన అధికారులకు, దళారీలకు కఠినశిక్షలు విధించడమే కాకుండా , మధ్యవర్తులు, అధికారులు దుర్వినియోగం చేసిన రుణాలను వారి దగ్గర నుండి రికవరి అయేట్లు చూడాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను .

ఈ సమస్య ముఖ్యంగా ఎందుకు వస్తున్నదంటే గిరిజనులలో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉండడం వలన తాండాలు గ్రామాలకు దూరంగా ఉండడం వలన , ప్లెయిన్ ఏరియాలలో రుణాల మంజూరీ గురించి చెప్పే అధికారులు ఎవరూ లేకపోవడం వలన ఇవన్నీ జరుగుతున్నాయి . ప్రత్యేకించి మంత్రిగారికి మనవిచేసేది మైదాన గిరిజన ప్రాంతాలలో ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం లేకపోవడం వలన ఇటువంటి పరిస్థితి కలుగుతోంది . గిరిజన జానాభా 8 నుండి 15 శాతం వరకు నా కానిస్టిట్యుయెన్సీలోనే కాకుండా వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో కూడా ఇటువంటి పరిస్థితే వున్నప్పటికీ ఆ ప్రాంతాలలో ప్రజా ప్రతినిధులకు తగు ప్రాధాన్యం లేనందున మంత్రిగారిని కోరేది ఏమిటంటే, ఎంఎల్ఏ, జడ్‌పిటిసి, ఎంపిటివో లను సబ్‌ప్లాన్ ఏరియాలలో గవర్నింగ్ కౌన్సిల్‌గా పెట్టి ప్రాధాన్యత కల్పించాలి . జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం చేరడానికి ఒక్కొక్క లబ్ధిదారునకు రెండు నుండి మూడు వందల రూపాయలు ఖర్చు అవుతుంది . అందువలన ఐటిడిఏ నుండి ఒక అధికారి ప్రతిసోమ వారం జిల్లాకేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యలయంలో ఉండేవిధంగానూ, మైదానప్రాంతంలోవారు మండల పరిషత్ అధికారికి దరఖాస్తు చేసుకునే విధంగా నిబంధనలు రూపొందించి ఎంపిటివోను దానికి బాధ్యులను చేయాలి . తద్వారా స్థానిక అధికారులకు, ప్రజా ప్రతినిధులకు స్కీముల గురించి తెలిసేవిధంగా, ముఖ్యంగా సర్పంచులకు వీటి గురించి అవగాహన లేదు . ఎంఎల్ఏలు సమావేశాలకు హాజరు కావడం వలన తెలుస్తున్నది . ప్రతి మండలానికి స్క్రీనింగ్ కమిటీ పెట్టి ఎంఎల్ఏను అధ్యక్షునిగా, ఎంపిటివోను కన్వీనర్‌గా, ఏపివోను ట్రైబల్ వెల్ఫేర్ వారు, జడ్‌పిటిసి, ఎండివో, ఎంపిపి అధ్యక్షుడు లతో కలిపి స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను . ఐటిడిఏ డిపార్ట్‌మెంట్ వారు గిరిజనులకు రాజులుగా ఉంటున్నారు . వారిని క్రమశిక్షణలో ఉంచవలసిన బాధ్యత మన ప్రభుత్వానికి ఉంది . ఇవి కేవలం ఐటిడిఏ చెన్నూరులో మాత్రమే కాక వరంగల్ జిల్లాకు ఒక రీవ్యూప్ పెట్టి ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ఇండికేటర్స్‌ను పెట్టి వారిని కూడా బాధ్యులను చేసేవిధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను . ఎటిడిఏ ఏపివో ఎక్కడ ఉంటారో ఇంతవరకు మాకు తెలియదు . వారు ఏ మండల మీటింగ్‌కు కూడా గత సంవత్సరం మూడు మాసాల నుండి హాజరు కాగా చూడలేదు . ఏ మండల పరిషత్ మీటింగ్ ఉన్నా ఐటిడిఏ అధికారులు హాజరు కాకపోవడం వలన ప్రజల సమస్యలు వారు తెలుసుకోలేకపోవడం, అర్థం చేసుకోలేకపోవడం జరుగుతోంది . అందువలన ఐటిడిఏ అధికారి తప్పకుండా మండల సమావేశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి .

ఎకనామిక్ సపోర్ట్ స్కీంలకు సంబంధించి ఇప్పుడు ఉన్న నిధులు చాలా తక్కువగా ఉన్నాయి . దీనిని పెంచేందుకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని కోరుతున్నాను . ముగించే ముందు మరి రెండు ముఖ్య విషయాలు తమ ద్వారా

ప్రభుత్వదృష్టికి తేవాలని అనుకుంటున్నాను . ట్రైబల్ సబ్‌ప్లాన్ ఏరియాలలో నిధులు మిగిలిపోయి ప్రతిసారి ఖజానాకు వాపసు పంపడం జరుగుతున్నది . ఆ నిధులు డిపార్ట్‌మెంట్ రీ అప్రాప్రియేషన్ చేసుకుని ఆ నిధులను ప్లెయిన్ ఏరియాలలో ఖర్చుచేసేవిధంగా ప్రభుత్వం వారికి అధికారాలు ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను .

ఉ.11.40

తరువాత, ఎ.పి.ఒ.,మహబూబా బాదు యొక్క అవినీతి చర్యలను విచారించడానికి ప్రత్యేకంగా డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీని వేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా మీకు కూడా తెలుసు, ఫిబ్రవరి 11వ తేదీ నాడు ఐ.టి.డి.ఎ. మీటింగ్ అక్కడ పెట్టినపుడు ప్రకాష్ రెడ్డిగారు, రాజయ్యగారు ఈ అక్రమాలను కలెక్టర్‌గారి దృష్టికి తీసుకెళ్లడం, కలెక్టర్‌గారు ఐ.టి.డి.ఎ. అధికారులను మందలించడం జరిగింది. అయినప్పటికీ వారిలో చలనం లేదు. అందుకని నేను ప్రత్యేకంగా మిమ్మల్ని కోరుతున్నాను. నిధులు దుర్వినియోగం అవడానికి బాధ్యులైన ఐ.టి.డి.ఎ. అధికారులెవరైతే వున్నారో, వారిని విచారించడానికి, దుర్వినియోగపరచబడిన నిధులను తిరిగి రాబట్టడానికి డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీయే కాక సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ కూడా వేయాలని కోరుతున్నాను. అక్కడ వుండే అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసి, ఎంక్వైరీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ధర్మారావు : అధ్యక్షా, ఐ.టి.డి.ఎ. ఏటూరు నాగారం, వరంగల్లు జిల్లా కేంద్రానికి 130 కి.మీ. దూరంలో వుంది. మన అదృష్టం, మన హౌజ్ యొక్క అదృష్టం, మన సహచర శాసన సభ్యులు ప్రకాష్ రెడ్డిగారు, వరంగల్లు పార్లమెంట్ సభ్యులు వెంకటేశ్వర్ గారు ఐ.టి.డి.ఎ. సమావేశానికి అక్కడకు రావడం. వారు సమావేశానికి వస్తూ, ప్రాణాపాయం నుంచి బయట పడి మనతో ఈ సభలో వుండడం చాలా సంతోషకరం.

ఆ విధంగా ఎంతో రిస్క్ తీసుకుని, బాధ్యతాయుతంగా ఐ.టి.డి.ఎ. సమావేశానికి హాజరై ఐ.టి.డి.ఎ. లో జరిగిన, జరుగుతున్న అవకతవకలను ఎత్తిచూపడానికి రావడం జరిగింది. మా శాసన సభ్యులు ఏటూరునాగారం ప్రాంతంలో ఐ.టి.డి.ఎ. సమావేశం జరుగుతోందని ప్రత్యేకంగా పదే పదే ప్రస్తావించగా, అధికారులు దానిని అలుసుగా తీసుకుని, అమాయకులైన గిరిజనులను, మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులను దోచుకుని, చదువురాని, అమాయకులైన వారిని స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు గడిచినా, ఇంకా మభ్య పెట్టి, ఆడవారిని అనేకమందిని ఏ విధంగా మోసం చేస్తున్నారు అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం వుంది.

ముఖ్యంగా ఐ.టి.డి.ఎ. పరిధిలోకి వచ్చే నర్సంపేట, ములుగు, చెన్నూరు, డోర్నకల్ నియోజక వర్గాలలో వుండే లంబాడీ గిరిజన సోదరులు అనేక మంది ఐ.టి.డి.ఎ.కు వస్తారు. దురదృష్టమేమిటంటే, జిల్లాలో కేవలం ముగ్గురు శాసన సభ్యులకు మాత్రమే అందులో అవకాశం కల్పించడం జరిగింది. ఆ విధంగా కాకుండా జిల్లాలో మైదాన ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే శాసన సభ్యులకు, గిరిజన ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే శాసన సభ్యులకు అందులో ప్రాతినిధ్యం కల్పించకపోవడంవల్ల అనేక లోపభూయిష్ట విధానాలకు ఐ.టి.డి.ఎ. నాంది అయింది. అంతే కాకుండా, అనేక సంవత్సరాలుగా అమాయకులైన గిరిజనుల సంతకాలు లేకుండా, వారి నుంచి ఆరోపణలు రాకుండా జాగ్రత్త పడుతూ, రికార్డులను మాయం చేసి తప్పించుకున్న అధికారులు వున్న విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంలో సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం వందలాది కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తూ వుంటే వాటిని 1997-98, 1998-99, 19999-2000 - ఈ 3 సంవత్సరాలకు సంబంధించి అనేక ప్రదేశాలలో ఉద్యానవనం, తోటలు పెంచే కార్యక్రమం పేరుతో దుర్వినియోగం చేయడం జరిగింది. ఐ.టి.డి.ఎ.కేంద్రం ఏటూరు నాగారంలో వుండి, వరంగల్లు జిల్లా

కేంద్రంలో ఆఫీసు లేకపోవడంవల్ల అనేక మంది లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో లోపభూయిష్టమైన విధానాలను అవలంభించి, అనేకమంది గిరిజన సోదరుల పేరు పెట్టి బినామీ పేర్లతో కోట్లాది రూపాయలను అధికారులు కాజేసారు. పండ్లతోటల పెంపకం ఈ విధంగా అనేక సంవత్సరాలుగా నిరాటంకంగా సాగిపోతోంది. అందుచేత ఏ పండ్లతోటలను ఎప్పుడు వేసారు, ఎన్ని ఎకరాలలో వేసారు, ఎన్ని తోటలను వేసారు, ఎన్ని చెట్లను ఒక్కొక్క ఎకరానికి వేసారు, ఎన్ని కాయలు కాసాయి అనే వివరాలను మంత్రిగారు సభ ముందు ఒక అప్రైజల్ రిపోర్ట్‌ను పెట్టడానికి సిద్ధంగా వున్నారా అని ప్రశ్నిస్తున్నాను.

ఆ విధంగా అప్రైజల్ రిపోర్ట్‌ను పెట్టడంవల్ల, పెంచిన పండ్లతోటల వివరాలతోపాటుగా అక్కడ పెట్టిన స్ప్రింకర్లు, వేసిన డ్రిప్పర్లు, బోర్లు మొదలైన అన్ని వివరాలను తెలుసుకోవడానికి అవకాశం వుంటుంది. అందుచేత అప్రైజల్ రిపోర్ట్‌ను పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఈ 3 సంవత్సరాలుగా జరిగిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 5 మండలాలకు సంబంధించిన 12 గ్రామాలలో అనేకమంది లబ్ధిదారుల పేర్లను వ్రాసి, లంబాడీ తండాలలో నివసించే అమాయకులైన గిరిజనుల పేర్లను పెట్టి, ఓటర్ల లిస్టును ఆధారంగా చేసుకుని, క్రమ సంఖ్య తప్పు వేయకుండా, చివరకు హైదరాబాదులో డాక్టరుగా ప్రాక్టీసు చేస్తున్న ఒక డాక్టర్ పేరును, సుదూర ప్రాంతమైన నల్గొండ జిల్లాలో ఉద్యోగం చేస్తున్న ఒక ఉద్యోగి పేరును లబ్ధిదారులుగా చూపించి ఎకరానికి రు.8,500/- చొప్పున దుర్వినియోగపరచిన మాట వాస్తవమా? ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని కూడా కాజేసిన మాట వాస్తవమా, అనేది మంత్రిగారు చెప్పాలి. అటువంటి అధికారులపై చర్య తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోందని నేను ప్రశ్నిస్తున్నాను.

అదే విధంగా నర్సింహులుపేట మండలంలోని ఎర్రచెరువు తొండ, దుబ్బుతొండ, పెద్దనాగారం, జయపురం, బొజ్జతొండ గ్రామాలలో కేవలం అధికారులు మాత్రమే కాక, చోటా కాంట్రాక్టర్లు కూడా బినామీ పేర్లతో ఇటువంటి అవినీతి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కేవలం కాగితాల మీదనే బినామీ పేర్లతో లబ్ధిదారులను సృష్టించి, బిల్స్ వేసుకుని, తామే లబ్ధిపొందుతున్నారు. ఎందుకంటే, అమాయకులైన గిరిజనులు ఏటూరు నాగారం పోలేరు. రోజుకు రు.20/-,లకు, రు.30/- లకు కూలీ, నాలీ చేసుకునే అమాయకులైన గిరిజనులు రు.200, రు.300 ఖర్చు పెట్టుకుని 200 కి.మీ.ల దూరంలో వుండే ఏటూరు నాగారం పోయి అప్లికేషన్ ఇవ్వలేరు. అందుచేత ప్రభుత్వం ఈ దోపిడీతనాన్ని అరికట్టాలి.

జిల్లా కేంద్రమైన వరంగల్లులో ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసు వుండవలసి వుండగా అది అక్కడ లేకపోవడంవల్ల కూడా అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు సాధారణ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఎం.డి.ఒ. ఆఫీసులో జరుగుతోంది. అది అక్కడ సక్రమంగా చేపట్టకపోవడంవల్ల, ప్రభుత్వ విధానాలలో లోపాలు వుండడంవల్ల ఇటువంటి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అందుచేత ప్రభుత్వ విధానాలలో కూడా మార్పులను తీసుకురావలసిన అవసరం వుంది. ఎం.డి.ఒ., ఎం.పి.డి.ఒ.లు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో శాసన సభ్యులకు ప్రాధాన్యతనివ్వాలి. లబ్ధిదారుల ఎంపిక కమిటీకి ఛైర్మన్‌గా శాసన సభ్యులు వుండే విధంగా అవకాశం కల్పించాలి.

దళారీ వ్యవస్థనుంచి తప్పనిసరిగా గిరిజనులను పరిరక్షించవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అలాగే జరిగిన అవకతవకలపై ఒక సమగ్రమైన విచారణను జరిపించేందుకు ఒక విచారణా సంఘాన్ని నియమించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందా అని నేను ప్రశ్నిస్తున్నాను. అలాగే, రాబోయే రోజులలో ఏటూరు నాగారంలో వున్న ఐ.టి.డి.ఎ. ఆఫీసును హనుమకొండలో వుండే జిల్లా కేంద్రానికి మార్చి, వారానికి ఒక్క రోజు కాకుండా 5 రోజులు పాటు పనిచేసే విధంగా చర్యలు తీసుకుని, కనీసం అక్కడ ఒక్క అధికారైనా వుండి వచ్చిన అప్లికేషన్లను స్క్రూటినీ చేసి పంపించే విధంగా చర్యలు తీసుకునేందుకు గాను ప్రభుత్వం సిద్ధంగా వుండవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుతం వున్న లోపభూయిష్టమైన విధానాన్ని సరి చేసి, లక్షలాది రూపాయల మేరకు జరిగిన కుంభకోణాన్ని విచారించేందుకు ప్రభుత్వం వెంటనే ఒక విచారణా సంఘాన్ని నియమించి, జరిగిన అవకతవకలను బయటకు

తీసుకు రావలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. అందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందా అని ప్రశ్నిస్తూ, నాకు ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

ఉ.11.50

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : ఈ రోజు వరంగల్ జిల్లా ఏటూరి నాగారం ఐటిడిఏలో జరిగిన దుర్వినియోగం గురించి ప్రధానంగా ఈ 304లోచర్చించుకుంటున్నాము. ఇక్కడ 9 ఐటిడిఏలు ఉన్నాయి. అందులో భాగంగా ఏటూరునాగారం ఐటిడిఏ ఒకటి. రాష్ట్రంలో షుమారు 50 లక్షల మంది గిరిజిన జనాభా ఉన్నారు. ఏ జిల్లాకు, ఆ జిల్లా ఐటిడిఏ అధికారులు ఈ గిరిజనుల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ఆనాటి నుండి అంటే 1975 నుండి ఇప్పటివరకూ కొన్ని వందల, వేల, కోట్లాది రూపాయలు గిరిజనుల అభివృద్ధి పేరుతో ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఈరోజు చూసినట్లయితే, మొత్తం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సర్వతోముఖాభివృద్ధికి కేటాయించిన నిధులు, ఈ సమాజంలో ఉన్న అట్టడుగువర్గాల అభివృద్ధికి, ఆర్థిక సామాజిక అన్ని విధాలా వెనకబడిన గిరిజన జాతిని అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 54 సంవత్సరాలు అయ్యింది. గిరిజనుల అభివృద్ధి చూసినట్లయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది. హార్టీకల్చర్‌కి సంబంధించి దుర్వినియోగం జరిగింది. ఈ ఏటూరు నాగారం ఐటిడిఏలో చూసినట్లయితే, హార్టీ కల్చర్‌కి మొదటి దఫాగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రు. 80 కోట్లు, ఇటీవల రోమ్ నిధుల నుండి రు.114 కోట్లు ఇవ్వడం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో అణగారిన ఈ గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ,వారిని పరిపుష్టం చేయడానికి ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. గత రెండు మూడు సంవత్సరాలనుండి పంట తోటలు అభివృద్ధి కావాలని ప్రభుతవం ప్రయత్నం చేస్తోంది.

ఈ ఏటూరు నాగారం ఐటిడిఏలో కుంభకోణం జరిగింది. హార్టీకల్చర్ ఆఫీసర్ ఐటిడిఏ జిల్లా అధికారి పరిధిలో ఉంటారు. అతను తప్పు చేసి సస్పెండ్ అయితే వెంటనే జిల్లా అధికార యంత్రాంగం మళ్లీ రెండు మూడు నెలల తరువాత అతనికి ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఈనాడు సరయిన పర్యవేక్షణ లేనందువల్ల కుంభకోణాలకు మోసాలకు అధికారులు పాల్పడుతున్నారు. అధికారులను శిక్షించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. ప్రభుత్వం ఉదాసీనవైఖరిని అవలంభించింది. ఈనాడు సస్పెండ్ అయిన వ్యక్తికి ప్రమోషన్ ఇచ్చిందంటే, జిల్లా అధికారయంత్రాంగం సరయిన సమయంలో సరయిన సంధర్భంలోస్పందించకపోవడమే ఇందుకు కారణం . ఈనాడు ఈ ఐటిడిఏలో జరిగిన అవకతవకలు ముఖ్యంగా ఈ పంట తోటల పెంపకం విషయంలో కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగింది. అసలు మండలం, జిల్లా యూనిట్‌గా తీసుకున్నప్పుడు దానికి ఖర్చు చేసిన నిధులు ఎన్ని? అమలు జరుపుతున్న తీరు పర్యవేక్షించాలి. లేనట్లయితే, దుర్వినియోగం జరుగుతుంది. గిరిజనులు ముఖ్యంగా చదువురాని వారు వున్నారు. వారికి పంట తోటల పెంపకం వ్యవసాయానికి సంబంధించి ఫండ్స్ ఇచ్చారు. అది ఐటిడిఏ చైర్మన్‌కి తెలియకుండా గ్రామాలలో, మండలాలలో చేసే తీరు కనబడుతుంది. కొన్ని మండలాలలో ఐటిడిఏ ప్రాజెక్ట్‌లో అక్కడే అన్నీ తయారుచేసుకొని దొంగవేలిముద్రలు వేసి ఈ విధంగా మిస్‌అప్రాప్రియేషన్ చేయడం జరుగుతోంది. గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధిపరచడం, వారి పండ్లతోటలు మొదలయినవాటి ద్వారా అభివృద్ధి చేయడం ప్రభుత్వ నిర్ధేశం . ఆ నిర్ధేశాన్ని నెరవేర్చకుండా అధికారుల జేబులలో ధనం పోతోంది. దీనికిగాను ముఖ్యమయినది పర్యవేక్షణ. దీనికి సంబంధించి అనేక మంది పెద్దలు చెప్పారు. వీటిని ఎప్పటికప్పుడు చెకప్ చేయాలి. ఒక్కో ఐటిడిఏలో చూసినట్లయితే, సంవత్సరాల తరబడి పాలకవర్గ సమావేశాలు జరగని పరిస్థితి ఉంది. ఈ సమావేశాలు జరగకపోవడం వల్ల , ఈనాడు అధికారులు ఈ గిరిజనుల విషయంలో అనేక తప్పుడు లెక్కలకు పాల్పడుతున్నారు.

ఈనాడు ముఖ్యంగా మంత్రిగారిని అడిగేదేమంటే, ఈ ఒకటిన్నర సంవత్సర కాలంలో 99 నుండి ఇప్పటివరకూ చూసినట్లయితే, అసలు ఎన్ని సార్లు పాలకవర్గ సమావేశాలు జరిపారు. అసలు వీటిని పర్యవేక్షించడం లేదు. అధికారుల

ఇష్టారాజ్యంగా జరుగుతోంది. ఏ స్కీమ్‌కి ఎంత డబ్బులు కేటాయించారు? ప్రజాప్రతినిధుల పర్యవేక్షణలో జరిగితే బాగుంటుంది. మినిమం మూడు, ఆరు నెలలకు ఒకసారి ఈ పాలకవర్గ సమావేశం పెట్టాలని ఉంది. కాని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కోఆర్డినేషన్ లేక కొన్ని పాలకవర్గ సమావేశాలు జరగడం లేదు. అందుకే క్రింద స్థాయి అధికారులు మిస్‌అప్రాప్రియేషన్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఆశ్రమ పాఠశాలల తీరు చూసినట్లయితే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఎన్నో ఆర్టికల్స్ వచ్చాయి. విద్యార్థులకు పెట్టే పోషకాహార నిధులు వారి వరకు చేరడం లేదు. ఈనాడు చూసినట్లయితే, ఈ ఏటూరునాగారం జిల్లా కేంద్రానికి చాలా దూరంగా ఉంది. ఇది కూడా కొంతవరకూ కారణం కావచ్చు. కాబట్టి హౌజ్ కమిటీని వేసి ఈ విషయంలో పరిశీలించాలి. ఎక్కడ ఏ అధికారి తప్పు చేసినా వారిపై చర్య తీసుకోకపోతే ఈ నాడుప్రభుత్వం ఇస్తున్న కొద్దోగొప్పో స్కీములకు ఫలితాలు ఉండవు.

తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, వెంటనే పాలకవర్గ సమావేశాన్ని జరపమనండి. వీటన్నింటికి మరొక ముఖ్యమయిన కారణం ఏమంటే, గిరిజన సర్వతోముఖాభివృద్ధికి గిరిజన ప్రతినిధులు ఉండాలి. జిల్లా స్థాయిలో కౌన్సిల్ ఉండాలి. గిరిజన సభ్యుడు ఛైర్మన్ అయితే అతను గిరిజనుల పూర్తి సమగ్రాభివృద్ధికి పాటుపడతాడు. అందులోని అవకతవకలను, ముఖ్యంగా అధికారుల అవకతవకలను నిలదీస్తాడు. ఈనాడు కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటున్నారు. గిరిజనుడు ఛైర్మన్ అయితే కొంతవరకూ ఈ సమస్యలు తీర్చే అవకాశం ఉంది. ఏ ఊర్లో ఏ స్కీమ్ ఎలా ఉంది మొదలయినవన్నీ తెలుసుకుంటాడు. ప్రశ్నిస్తాడు. ఈనాడు వ్యవసాయం ముఖ్యమయినది. వ్యవసాయానికి ప్రాముఖ్యత ఇవ్వకుంటే గిరిజనుల అభివృద్ధి లేదు. ఈ పండ్లతోటల పెంపకానికి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నారు. వీటి కాంట్రాక్ట్‌లో అధికారులకు ముడుపులు పోతున్నాయి. ఈ విధానాన్ని రూపుమాపాలి. అందుకుగాను గిరిజన కౌన్సిలే పరిష్కారమార్గము. గిరిజన ప్రాంతాల్లో ఉండే ట్రైబల్ యం .ఎల్.ఏలు, నాన్ ట్రైబల్ ఎం .ఎల్.ఏలను సమావేశాలకు ఆహ్వానించినట్లయితే వారంతా తమ సూచనలను ఇస్తారు. ఆ విధింగా బాగోగులు పరిశీలించనట్లయితే పూర్తిగా అస్థవ్యస్థమయ్యే పరిస్థితి ఉంది.

ఈనాడు ఐటిడిఏలు ప్రారంభించి 31 సంవత్సరాలు అయ్యింది. స్వాతంత్ర్యం వచ్చి 54 సంవత్సరాలు అయినా గిరిజనుడు ఇంకా వెనకబడే ఉన్నాడు. స్థానికంగా, ఆర్థికంగా, వెనకబడిన గిరిజనులు సర్వతోముఖాభివృద్ధి చెందాలి. ఉన్న స్కీమ్స్‌ని పగడ్బంధీగా అమలుచేయాలి. దానికి కౌన్సిలే శ్రీరామరక్ష. ఆ విధంగా ఉండడానికి ప్రయత్నం చేయాలి. ఇందులో జరిగిన అవకతవకలు విచారించి హౌజ్ కమిటీని ఏర్పాటు చేయాలనేదే మా పార్టీ తరఫున ప్రభుత్వానికి తమద్వారా డిమాండ్ చేస్తున్నాను. వెంటనే ఎంక్వయిరీ వేయించమనండి.

మ.12.00

శ్రీమతి యం .మణికుమారిః గౌరవసభ్యులు సుధాకర్‌గారు, దయాకర్‌గారు, రాజయ్యగారు మాట్లాడారు. ఏటూరునాగారం ఐటిడిఏలో జరిగిన నిధుల దుర్వినియోగం గురించి మాట్లాడారు. ఏటూరునాగారం ఐటిడిఏలో ప్రధాన అధికారి అయిన పరమజ్యోతిగారు 27.7.99తేదీన ప్రొసీడింగ్ ద్వారా 1999-2000 సంవత్సరానికి చెన్నూరు నియోజకవర్గం, తొర్రూరు మండలం, వెలికట్ట గ్రామశివారు అయిన దేశాయి తాండాకు చెందిన గిరిజనులయిన మాలోత్ రాములు, మాలోత్ వీరన్న, మాలోత్ జన్ను, మాలోత్ భిక్షం మామిడి తోటలుపెంచడానికి పెట్టుకొన్నధరఖాస్తులను మంజూరుచేసారు. అయితే అప్పటి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అయిన టి.ఎస్. పరంజ్యోతి నిధులను విడుదల చేయలేదు. అందుకే వారికి మామిడితోటల పెంపకం పనులను ప్రారంభించడానికి వీలు కాలేదు.

గౌరవసభ్యులు చెప్పినట్లు జనాభా లెక్కల లిస్ట్‌లో చూసి పేర్లు నమోదు చేశారని అప్పుడు తేలినందున దానిని దృష్టిలో పెట్టుకొని అక్కడ ఆ స్కీమ్‌ని క్యాన్సిల్ చేయడం జరిగింది. ఆ స్కీమ్ విడుదల చేయలేదు. అదే విధంగా, గౌరవసభ్యులు చాలా వరకు ఐటిడిఏలో జరుగుతున్న ప్రతి యొక్క కార్యక్రమాల్లో అక్కడున్న లోకల్ ఎం.ఎల్.ఏలకు, జడ్‌పిటిసి, యంపిటిసి వారిని కూడా సభ్యులుగా చేయాలని అన్నారు. ఈ లబ్దిదారులను గ్రామసభలో మనం ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. అక్కడ గ్రామ సభకు వచ్చిన ప్రతి ఒక్క అధికారితోబాటు ప్రజాప్రతినిధులు అన్నీ తెలుసుకోవలసిన అవసరం ఉంది. దానికి ప్రత్యేకంగా-ఈ లబ్ధిదారులను ఎంపిక చేసుకునేటప్పుడు అక్కడ అందరిని వీరు నిజమయిన లబ్ధిదారుడా కాదా అనేది తెలుసుకోవడం జరుగుతుంది.

గౌరవసభ్యులు వరంగల్ జిల్లాలో మామిడి తోటలు ఎంత మందికి ఇచ్చారని అడిగారు. అప్లికేషన్ పెట్టుకున్న ప్రతీవారికి ఇవ్వడం జరిగింది. ఈ లిస్ట్‌లో ఉన్న 8 మంది సభ్యులకు మాత్రం గతంలోని ఈ స్కీమ్ గ్రౌండ్ కాలేదని చెప్పాము. 1996-97 సంవత్సరాలలో 445 మంది లబ్ధిదారులు 538 ఎకరాలు చేయడం జరిగింది. దానికి అయిన ఖర్చు రు.6.74 లక్షలు, మొత్తం చూసినట్లయితే, రు.95.69 లక్షలు 6,189 మంది లబ్ధిదారులకు ఈ మొక్కల పెంపకానికిగాను ఖర్చు అయ్యిందని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాము.-ఈ విధంగా ఏటూరునాగారం పరిధిలో ఉన్న మామిడితోటల పెంపకానికి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను.

ఈ విషయంలో హార్టీకల్చర్ ఆఫీసర్ ఈ విధంగా చేయడం వల్ల అతనిని సస్పెండ్ చేయడం జరిగింది. అంతేగాక గౌరవసభ్యులు అడిగినట్లు సీనియర్ అధికారిచేత ఎంక్వయిరీ వేయడం జరుగుతుంది. ఇక గవర్నింగ్ బాడీ గురించి అడిగారు. ఈ సమావేశం ఐడిటిఏలో కాకుండా వరంగల్‌లో పెట్టమని అడిగారు. కానీ ఏటూరునాగారం ఐటిడిఏలో పరిధిలో అయితే అక్కడున్న గిరిజనుల సమస్యలను తెలుసకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అక్కడే ఏర్పాటు చేయడం జరుగుతుంది. అక్కడ నియోజకవర్గం పరిధిలో ఉండే శాసనసభ్యులందరికీ ఈ సమావేశం ఏర్పాటు గురించి తెలపడం జరుగుతుందని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను. రాజయ్యగారు గిరిజనులే ఛైర్మన్‌గా ఉండాలని చెప్పారు.

జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటే ఆ సమావేశంలో అన్ని సమస్యలు అఫీషియల్‌గా పరిష్కారం త్వరగా అవుతాయని వారినే పెట్టడం జరిగింది. కేవలం గిరిజనులే ఛైర్మన్ అయితే, వారికి అని ప్రాంతాల గిరిజన సమస్యలు తెలుస్తాయి, వారంతా తిరిగి తెలుసుకుంటార నీ, వేరే వారయితే అలా అడిగితెలుసుకోలేరని గౌరవసభ్యులు చెప్పారు. అధికారి అన్ని సమస్యలు అడిగి తెలుసుకుంటారు, అన్ని సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయడం జరుగుతుంది. శివారుగ్రామాల్లోకి వెళ్లి వారి కష్టనష్టాలను తెలుసుకుని అన్నీ చూడమని డైరెక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి ఈ పాలకవర్గ సమావేశానికి కలెక్టర్ ఛైర్మన్‌గా ఉండి పని చేయడం జరుగుతుంది. వారు ఉంటేనే బాగుంటుందని అలా ఏర్పాటు చేయడం జరిగింది.

రాజయ్యగారు మాట్లాడుతూ ఐటిడిఏలుపెట్టి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనిపించలేదని చెప్పారు. నిజం చెప్పాలంటే ఐటిడిఏలు ఏర్పాటయి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ తెలుగుదేశం ప్రభుత్వం అంటే ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే ప్రతి ఒక్క గిరిజనుడికి గుర్తింపనేది వచ్చింది. ప్రతి ఒక ఐటిడిఏకి ఎక్కువ నిధులు ఇవ్వడంవల్ల వారి కష్టసుఖాలు పూర్తిగా తెలుసుకోవడం జరిగింది. ఎంక్వయిరీ చేయమని గౌరవసభ్యులు అడిగారు. సీనియర్ అధికారితో ఎంక్వయిరీ జరిపించి దోషులు ఎవరయితే ఉన్నారో వారికి తప్పకుండా కఠిన శిక్ష విధించడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. డిటిడబ్ల్యువొ కార్యాలయాన్ని వరంగల్‌లోకి మార్చడానికి పరిశీలిస్తున్నాము. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం కూడా జరిగింది. జిల్లా హెడ్‌క్వార్టర్స్ వరంగల్‌లో

ఐటిడిఏ మర్చాలంటే కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గిరిజనులు ఆ ప్రాంతాల నుండి హెడ్‌క్వార్టర్స్‌లో ఆఫీసుకి రావాలంటే ఇబ్బందులు ఉంటాయి. దానిని దృష్టిలో పెట్టుకునే డిటిడబ్లుఓ ఆఫీస్‌ని మాత్రమే ఇక్కడకు మార్చాలని పరిశీలిస్తున్నామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి (నరసంపేట) : 304 క్రింద ఏటూరూనాగారంలోని ఐటిడిఏలో జరుగుతున్న అవకతవకలను ఈ శాసనసభ ద్వారా బయటకు తీసుకురావడం జరుగుతోంది. వెనకబడిన వర్గాలయిన ఎస్.టిలకు సంబంధించి ముఖ్యంగా కోయ, లంబాడాలకు న్యాయం చేకూర్చాలనే ఉద్ధేశ్యంతో ఈ 304 ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందుకుగాను తమరు అనుమతించినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఐటిడిఏ జనరల్ బాడీలో నేనొక మెంబర్‌నని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మా నర్సంపేట నియోజకవర్గంలో రెండు నోటిఫైడ్ మండలాలు ఉన్నాయి. అంటే సబ్ ప్లాన్ మండలాలు. రెండు మండలాలలో రిజర్డ్వ్ యంపిపి మండలాలు ఉన్నాయంటేనే దీనినిబట్టి అర్థం చేసుకోవచ్చును. కోయ, లంబాడావారు చాలా మంది ఉన్నారు. 4 మండలాలు ఎస్.టిలతో ఉందని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను.

మొన్న ఫిబ్రవరిలో జరిగిన 13వ తేది గవర్నింగ్‌బాడీలో నేను చాలా సమస్యలు సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. దురదృష్టవశాత్తూ, ఏ ఒక్కటని కాదు. ఏటూరు నాగారంలో జరిగే ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమంలో కూడా ఎన్నో అవకతవకలు జరిగాయి. ఇందుకు సంబంధించి కూడా పేపర్లో 10 రోజుల క్రితం చాలా డీటైల్డ్‌గా వచ్చింది. ఈనాడు ప్రభుత్వం వెచ్చించిన ఈ నిధులు సద్వినియోగం చెందాలి. కానీ అక్కడున్న అధికారులు దానిని తమ సొంతానికి ఉపయోగించుకొని తప్పుదారిపడడంవల్ల కొంత వెనుకబడి పోతున్నాము.

మ.12.10

దురదృష్టం ఏమిటంటే అక్కడ కొందరు అధికారులు 8,9 సంవత్సరాల నుండి ఉన్నారు. వారిని మార్చడం మాత్రం జరగడం లేదు. ఉన్నతాధికారులకు వీరు ఏం చెబుతారంటే, అక్కడ నక్సలైట్సు ప్రాబ్లెం ఉంది, అక్కడకు మేము తప్ప ఎవరూ రారు అనే అపియరెన్సు అధికారులకు కల్పిస్తున్నారు. ఆ విషయంలో వారు సక్సెస్ అవుతున్నారు. ఎవరినైనా అధికారిని తీయాలనుకుంటే, వాళ్లు కొందరు ఎస్‌టిలను ఆర్గనైజ్ చేసి, జీపులలో ఇక్కడున్న కమిషనరు గారి దగ్గరకు గాని, సెక్రటరీ గారి దగ్గరకు గానీ పంపించి ఆ అధికారి బ్రహ్మాండంగా పని చేస్తున్నారని చెప్పి, అక్కడే ఉండటానికి సకల ప్రయత్నాలూ చేసుకుంటున్నారు. దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అక్కడ ఎన్నో లక్షల, కోట్ల రూపాయలను స్వంతానికి ఉపయోగించుకుని, అవకతవకలకు పాల్పడుతూ లబ్ధి పొందుతున్నారు. ప్రభుత్వం అక్కడ అన్ని విధాలా అభివృద్ధి చేయాలని, 'ఐఫాడ్ ' ద్వారా, 'చైతన్య ' ద్వారా, '275 ఆర్టికల్ ' ద్వారా, సెంట్రల్ స్పెషల్ అసిస్టెన్సు ద్వారా, ఎడ్యుకేషనుకు సంబంధించి గాని, ఎఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా గాని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ వుంటే, ప్రతి దానిలో అవకతవకలు జరుగుతున్నాయి. మచ్చుకొక ఉదాహరణ చెబుతాను.

ఈరోజు మామిడి తోటలకు సంబంధించి ఆలోచిస్తే, మంత్రి గారు ఒప్పుకున్నారు, అక్కడున్న అధికారిని సస్పెండు చేయడం జరిగింది. సస్పెండు చేశాక ఈ రోజు కూడా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ వాస్తవాలు ఐటిడిఎ జనరల్ బాడీలో రెయిజ్ చేయడం జరిగింది. ఒక్క మామిడి పండు కూడా చూపించమంటే చూపించలేని పరిస్థితిలో అధికారు లున్నారు.

అలాగే ట్రైబల్సుకి సంబంధించి అనేక స్కీములున్నాయి. వాటిలో సైకిల్సు విషయంలో సైకిలు ఒక్కొక్కటి మార్కెటులో రూ.1300 లేక 1400 ఉంటే దానిని రూ . 2000 చొప్పున కొంటున్నారు. ఐటిడిఎ, ఐఫాడ్ వర్క్సు చేయాలంటే ట్రైబల్సుతో చేయించాలి. కాని వారి పేరు మీద ప్రైవేటు వ్యక్తులు, నాన్ ట్రైబల్సు, కాంట్రాక్టర్సు వచ్చి మెషినరీతో పనులు చేస్తున్నారు. మాన్యువల్ రేటు ఇస్తున్నారు కానీ పనులు మాత్రం మెషినరీతో చేయిస్తున్నారు. ఈ విధంగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి.

మూడున్నర కోట్ల రూపాయలతో ఎలక్ట్రికల్ మోటార్సుకు శాంక్షను చేయడం జరిగింది. ఒక్క ఎలక్ట్రికల్ కనెక్షను గానీ, మోటారు గానీ అక్కడ లేదు. అది కూడా 15, ఫిబ్రవరి మీటింగులో ఒప్పుకోవడం జరిగింది. ఎలక్ట్రికల్ ఎస్.ఇ.ని అడిగేము. అసలు శాంక్షన్సు లేవన్నారు. ఈ విధంగా అక్కడ మూడున్నర కోట్ల రూపాయలు దుర్వినియోగం అయిందంటే, ప్రతి దానిలో డబ్బు ఎంత దుర్వినియోగం అవుతున్నదో ఆలోచించాలని కోరుతున్నాను.

కాబట్టి మంత్రి గారిని కోరేది, ఒక ఆఫీసరును వేస్తే లాభం లేదు. గతంలో ఐఫాడ్‌కు సంబంధించి ఇ.ఇ.ను వేస్తే, ఆయన అక్కడివారితో కుమ్మక్కయి, క్లియర్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఒక ఎగ్జాపుల్ చెబుతున్నాను. నా నియోజకవర్గంలో పోలారం చెరువు వుంది. దానికి రూ.28 లక్షలతో ఎస్టిమేషను వేసి, రూ.30 లక్షలతో కంప్లీట్ చేశారు. దానిని వరంగల్ కాంట్రాక్టరు ఒకరు మెషినరీతో చేశారు. ఇది ప్రతి ఒక్కరికీ తెలుసు. ఎంక్వయిరీ వేస్తే ఇ.ఇ.(ఖమ్మం) క్లియర్ సర్టిఫికెట్ ఇచ్చారు. కాబట్టి ఆఫీసర్సుతో లాభం లేదు. ఎసిబి ఎంక్వయిరీ వేసి, ఐటిడిఎ లో ప్రతి ఒక్క వర్కు మీద ఎంక్వయిరీ చేయించాలి. దాని ద్వారా అక్కడున్న ఎస్‌టిలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధికారుల పెత్తనం బాగా ఉంది. దాని వల్ల ఎస్‌టి లు బాగుపడరు. ఇంతకు ముందు మిత్రులు బీజేపీ, సిపిఐఎం వారడిగినట్లు గిరిజన కౌన్సిల్ ప్రతి ఐటిడిఎ కి ఏర్పాటు చేసినపుడు ట్రైబల్సుకు న్యాయం జరుగుతుంది. కాబట్టి మంత్రి గారు దీనికి స్పందించాలని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని రెండుమూడు విషయాలు క్లియర్‌గా చెప్పాలని కోరుతున్నాను. ప్లెయిన్ ఏరియాస్‌లో గిరిజనులు చాలామంది ఉన్నారు. జిల్లాలో, నేను సరే , విప్‌గా మీటింగ్సుకు పోతూ వుంటాను. ఆ విధంగా ఎమ్మెల్యే లందరికీ జనరల్ బాడీ మీటింగ్సులో పాల్గొనే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. అలా ఇవ్వకపోతే, ప్లెయిన్ ఏరియాలో గిరిజనులు ఇబ్బంది పడే అవకాశాలున్నాయి. గతంలో ఇది ఉండేది, తర్వాత 3 -4 సంవత్సరాల నుండి ఈ అవకాశం తీసివేశారు. కాబట్టి అందరు ఎమ్మెల్యేలను జనరల్ బాడీ మీటింగ్సులో పాల్గొనడానికి అవకాశం ఇవ్వవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

ఇంకొక విషయం. ఏటూరు నాగారంలో ఐటిడిఎ ఆఫీసు ఉంది. గిరిజనులు, కోయలు నర్సంపేట, మైపాదు, కొత్తగూడెం నుంచి పోవాలంటే వరంగల్ వచ్చిపోవాలి. దీని వల్ల డబల్ పని అవుతోంది. కాబట్టి ఏటూరునాగారం పోవాలంటే వరంగల్లు చుట్టిరావాల్సివస్తోంది. దీనికి సెంట్రల్ ప్లేసు వరంగల్. అక్కడ బ్రాంచి ఆఫీసు ఉంచితే ఉంచండి. ఆ ఏరియాకు ఇబ్బంది ఉండదు. కాని హెడ్డాఫీసును మాత్రం వరంగల్లులో ఉంచినట్లయితే బాగుంటుందని మంత్రి గారిని కోరుతూ తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మరొక విషయం. ప్లెయిన్ ఏరియాల గిరిజనులకు ఐటిడిఎ నుంచి సౌకర్యాలు అందడం లేదు. దానికి సంబంధించిన చర్యలు ఏం తీసుకుంటున్నారు? ఒక మంచి అధికారితో ఐటిడిఎలో అవకతవకలను విచారించడానికి సిద్ధపడినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) :- అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలో సుమారు 9 ఐటిడిఎలున్నాయి. ఇందులో ఏటూరు నాగారం ఐటిడిఎ పరిధిలో, పత్రికలలో వచ్చినట్లు, ఈనాడు గిరిజనుల పేరు చెప్పి అధికారులే మోసం చేస్తున్న పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి కారణం ఐటిడిఎలో ఉన్న లాంగ్ స్టాండింగ్ అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారు. ఆ అవకాశం ఉంది. ఆ విధంగా ఉన్న అధికారులను వెంటనే సస్పెండు చేసి, విచారణ జరిపించాలని కోరుతున్నాను. అలాగే, ఎపిఓ, మహబూబాబాద్ వరప్రసాద్ మీద ఎన్నో అవకతవకలకు సంబంధించిన ఆరోపణలున్నాయి. వారిని కూడా వెంటనే సస్పెండు

చేయాలని, అలాగే ప్రతి ఐటిడిఎ లో ఎవరైతే గిరిజన శాసనసభ్యులున్నారో, వారిని ఐటిడిఎకి ఛైర్మన్ గానో, మెంబర్సుగానో అవకాశం కల్పించి, ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో వారికి అవకాశం ఇవ్వాలని సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. భద్రాచలం ఐటిడిఎ చాలా పెద్దది. చాలా గిరిజన ప్రాంతాలు మా ఖమ్మం జిల్లా బూర్గుంపహాడ్ నియోజకవర్గంలో ఉన్నాయి. అక్కడ ఈనాడు రహదారులు సరిగా లేనందు వల్ల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి నా నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలకు రహదారులు, విద్యుత్ సౌకర్యంతో బాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎన్. సుధాకరరావు :- అధ్యక్షా, జన్మభూమిలో గ్రామ సభలు జరుగుతున్నాయంటున్నారుగాని ఐటిడిఎ గ్రామాలలో గ్రామ సభలు ఎక్కడా జరగడం లేదు. జన్మభూమిలో ఇవి జరగాలన్నది ముఖ్యమంత్రి గారి ఆశయం గానీ, ఐటిడిఎ గ్రామాల వారికి జన్మభూమి వాస్తవంగా తెలియదని చెబుతున్నాను. కాబట్టి మంత్రి గారు దీని విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి ఒక స్క్రీనింగ్ కమిటీని పెట్టమని కోరుతున్నాను. ప్రతి ఊరికీ లబ్ధిదారులను సెలక్టు చేయడం కష్టం కనుక, ఒక స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయండి. ఇది చాలా అవసరం. కొంతమంది ఆఫీసర్లు కుమ్మక్కయి, 5 గ్యాంగ్సు పని చేస్తున్నాయి. వారు పి.డి. ని కూడా మిస్‌లీడ్ చేస్తున్నారు. కలెక్టరు ఎన్ని చర్యలు తీసుకున్నా దీనిని సరిదిద్దలేకపోతున్నారు. ముఖ్యంగా ప్లెయిన్ ఏరియాల లంబాడీలకు బాగా నష్టం కలుగుతోంది. మా మైపాడు ఏపిఓను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరుతున్నాను. సస్పెండు చేయాలి, కాకపోతే ట్రాన్స్‌ఫర్ చేసి, ఎంక్వయిరీ చేయాలి.

తర్వాత, 98 నెంబరు జీఓ నగేష్ గారు మంత్రి గా ఉన్నపుడు ఇవ్వడం జరిగింది. పాలకవర్గంలో ప్లెయిన్ ఏరియా ఎమ్మెల్యేలను పెట్టడం లేదు. ప్లెయిన్ ఏరియాలలో ఎస్‌టిలుంటారు. కాబట్టి అక్కడి ఎమ్మెల్యేలను కూడా పెట్టేలా జీఓ ను సవరించవలసిందిగా కోరుతున్నాను. ఒక విషయం . మార్చిలోనే నీటికి ప్రాబ్లెం వస్తోంది. మీకు తెలుసు. ముఖ్యమంత్రి గారు వీడియో కాన్ఫరెన్సులో ఆదేశాలివ్వడం జరిగింది.

మ.12.20

ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి, రోడ్లు, డ్రైనేజ్ వీటి కొరకు ఐటిడిఎ నిధులు ఉన్నాయి. ఇంతవరకు దాని గురించి ఎవరు పట్టించుకోలేదు. ఐటిడిఐ వారు కుమ్మక్కు అయినారని మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. నిజమైన వార్త రాసినందుకు ఈనాడు పత్రికను అభినందిస్తున్నాను. ఈ మధ్యదళారీ వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి ట్రైబల్ డిపార్టుమెంటు అధికారులను కాక వేరే డిపార్టుమెంటుకు సంబంధించిన ఐఎఎస్ అధికారిని ఎంక్వైరీ ఆఫీసర్‌ను వేయలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. సబ్‌ప్లాన్ ఏరియాలో ఉన్నటువంటి మిగులు నిధులను ప్లెయిన్ ఏరియాలో రోడ్లకు, డ్రైనేజ్, తండాలకు ఖర్చు పెట్టడానికి తప్పకుండా ప్రొవిజన్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.రాజయ్య (పర్కాల్) :అధ్యక్షా, ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను గిరిజనులకొరకు ఏర్పాటు చేసింది. మా వరంగల్ జిల్లాలో ఏటూరునాగరంలో ఈ యొక్క సంస్థ ఉండడం జరిగింది. దీని ద్వారా గిరిజనుల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా వరంగల్ జిల్లాలో ఉన్న ఐటిడిఎలో పనిచేస్తున్నటువంటి అధికారుల భాగోతం పది రోజులు వరుసగా పేపర్లో వచ్చింది. మొన్న జరిగినటువంటి ఐటిడిఎ గవర్నింగ్ బాడీ మీటింగ్‌కు మేము వెళ్లిన సందర్భంలో ఎలక్ట్రిసిటీ కొరకు 4 కోట్లరూపాయలు మంజూరు చేసి నిధులు ఎక్కడ కూడ ఖర్చు పెట్టకుండా మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక అ డబ్బులు ఏమైనవి, ఎక్కడ పనులు చేశారు అనేది తెలియకుండా ఉన్నది. గత రెండు సంవత్సరాల క్రితం మానియోజకవర్గంలో చికెన్‌పల్లి గ్రామంలో 5 బోర్లు వేయడం జరిగింది. పుష్కలంగా నీరు కూడా రావడం జరిగింది. నేను 3,4 పర్యాయాలు ఏటూరునాగరం పోయి అధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోకుండా ఈ 4 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. గిరిజనులపైన ఈ సంస్థయొక్క అధికారులకు ఎంత ప్రేమ ఉన్నది దీనిని బట్టి తెలియడం జరుగుతున్నది. గిరిజనులకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని నిధులు మంజూరు అయిన పి.ఒ. క్రింద అధికారులను పైరవికారులుగా

పెట్టుకొని పనులు చేయకుండా డబ్బులు వసూలు చేసుకొని అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు అన్యాయం చేయడం జరుగుతోంది. అదే విధంగా మాడా, సబ్‌ప్లాన్ ఏరియా, ప్లయిన్ ఏరియా, నోటిఫైడ్ ఏరియా , ఐఫాడ్ ఈ పద్దుల క్రింద డబ్బులు ఖర్చు పెట్టాలని ఉన్నా చేయకుండా ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టి అక్కడ ఉన్న గిరిజనులకు అన్యాయం చేయడం జరుగుతోంది. ఏటూరునాగారాం ఆ చివర ఉన్నది చెర్యాల ఈ చివర ఉన్నది. చెర్యాల నుంచి ఏటూరునాగారం పోవాలంటే ఒక రోజు పడుతుంది. అక్కడికి వెళ్లినా సంబంధింత అధికారులు ఉండరు . అధికారులు ఉన్నప్పటికి 5,6 పర్యాయాలు వెళ్లినా పనులు కాకుండా జనం ఉత్తచేతులతో తిరిగి రావడం జరుగుతోంది. దీనిని ప్రక్షాళన చేయడానికి ఐఎఎస్ కాకుండా సిబిఐ ద్వారా దర్యాప్తు జరిపించాలి. భవిషత్తులో ఇటువంటివి జరగకుండా గిరిజనుల కొరకు ప్రభుత్వ పరంగా చేసే కార్యక్రమాలు వారికి అంది సమాజంలో ఉన్నటువంటి ఇతర కులాలతోబాటు సమానంగా ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేటటువంటి పరిస్థితి ఏర్పాటు చేయాలని మీద్వారా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఎరుకుల, చెంచు, లంబాడీ, కోయ కులాల వారు దారిద్ర్యరేఖకు క్రింది స్థాయిలో ఉన్నటువంటి వాళ్ల యొక్క బాగోగులు మెరుగుపర్చడానికి ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్.రాజయ్య: అధ్యక్షా, పాలక వర్గసమావేశాలు 3,6 నెలలకు నిర్దిష్టంగా జరపాలని ఆదేశాలు ఇస్తారా? లేదా? ఇప్పటికి సంవత్సరంన్నర అయినది ఇంతవరకు ఐటిడిఎ పాలకవర్గం సమావేశం జరగలేదు. గిరిజన్ కౌన్సిల్ చైర్మన్ గిరిజనులు ఉంటారు. అందులో ఐఎఎస్ ఆఫీసర్ ఉంటారు. పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో గిరిజన ప్రాంతాలలో గిరిజన్ కౌన్సిల్ చైర్మన్ ద్వారా అక్కడ గిరిజనులు సర్వతోముఖాబివృద్ధి జరుగుతోంది. మన రాష్ట్రంలో 50లక్షల గిరిజనులు ఉన్నటువంటి 9 ఐటిడిఎలలో గిరిజనుల కౌన్సిల్ పెట్టమని దానికి అవకాశం కల్పించమని డిమాండ్ చేస్తున్నాము తప్ప ఇంకొకటి కాదు. ఏటూరునాగారం పరిధిలో ఎపిఒ బ్రాంచి ఆఫీస్ వరంగల్‌లో పెట్టండి.

శ్రీ ఎం .ధర్మారావు: అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ఒక్క రూపాయి కూడా ఎక్కడ దుర్వినియోగం జరగలేదని అన్నారు. అధికారులు ఏ మాత్రం బాధ్యులు కారని చెప్పడం జరిగింది ఇది సత్య దూరం . 6,189 మంది లబ్దిదారులను ఎంపికచేసి ఉద్యానవనంలో మామిడితోటలు వేసుకోడానికి అవకాశం ఇచ్చామని చెప్పడం జరిగింది. ఈ యొక్క 6,189 మంది ఎన్ని వేల ఎకరాలలో మామిడి తోటలు వేశారు. దీనికి సంబంధించి 95 లక్షల రూపాయలు చిల్లర కూడా ఖర్చు పెట్టడం జరిగింది. మామిడి తోటలు పూతకు వచ్చాయా, పిందలాగా ఉన్నాయా, మామిడి పండు రాబోతుందా అనే విషయాన్ని అప్రయిజల్ రిపోర్టులో తెలియచేయాలి. మాశాఖలో ఏమాత్రం అవినీతి లేదని మంత్రిగారు చెబుతున్నారు. మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు అడవులలో ఉన్న గిరిజనులకు ఇద్దరికి మధ్య వ్యత్యాసం ఉన్నది. సమస్యలు కూడా వేరుగా ఉన్నాయి. ఆ ప్రాంతాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంఎల్ఎలందరికి ఐటిడిఎ పాలకవర్గ సమావేశాల్లో ప్రాతినిధ్యం కల్పించడంకోసం ప్రభుత్వం వారు సిద్దంగా ఉన్నారా? జిల్లా గిరిజన సంక్షేమ ఆఫీస్ వారానికి 6 రోజులు పనిచేసే విధానాన్ని ఏర్పాటు చేయమని మనవిచేస్తున్నాను. ఐటిడిఎ కి సంబంధించిన అధికారి వారానికి ఒక రోజు తప్పనిసరిగా కోఆర్డినేట్ చేయాలి. ఎండిఒ ఆఫీసులో లబ్దిదారులు ఎంపిక చేసే విషయంలో ఎంఎల్ఎకు ప్రాతినిధ్యం కల్పిస్తారా? తెలియచేయల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎన్.సుధాకర్‌రావు: అధ్యక్షా, మంత్రిగారు 8 పేర్లే చదివారు, 137 పేర్లు ఇవ్వగలను. రూలు 304 పేపర్లో 137 పేర్లు రాయడానికి వీలులేకనే 8 పేర్లు వ్రాశాను. ఐటిడిఎ ఆఫీసర్లు అడవి రాజులుగా ఉంటారు. అందుకని నియోజకవర్గంలో కోఆర్డినేట్ ఆఫీసర్ అవసరం ఉన్నది.

శ్రీ కె.సత్యనారాయణ (సంగారెడ్డి) :అధ్యక్షా, మంత్రిగారు ఏటూరునాగరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని చెప్పడం నిజంగా హర్షించతగ్గ విషయం, మంత్రిగారిని అభినందిస్తున్నాను. నేను గిరిజన సంక్షేమ కమిటి సభ్యునిగా అనేక గిరిజన ప్రాంతాలు పర్యటించాను. ఈ ఐటిడిఏ అధికారులు చదవురాని నిరుపేద గిరిజనులను, అమాయకులను అనేక రకాలుగా మోసగించడం జరుగుతోంది.

మ.12.30

వాటన్నింటిపై సక్రమంగా విచారణ జరిపించి గిరిజనుల పాలన గిరిజనులచేతనే ఎక్కువ శాతం జరగటానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజనులలో లంబాడీలు, ఎరుకల, యేనాది మొదలైగు అనేక రకాల కులాలు ఉన్నాయి. గిరిజన సంక్షేమశాఖ తరపున వారికి కూడా పూర్తి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. పాలకవర్గ సమావేశాల్లో రిజర్వ్డ్ స్థానాల్లోని గిరిజన ఎమ్.ఎల్.ఎ.లను మాత్రమే పిలుస్తున్నారు. మైదాన ప్రాంతాలనుండి గెలిచిన సభ్యులను కూడా పిలవాలి. దీనికి సంబంధించి మీవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా? తప్పకుండా మైదాన ప్రాంతాలనుండి గెలిచిన సభ్యులను కూడా పిలవాలని కోరుతున్నాను. లంబాడీలు, ఎరుకల, యేనాది మొదలగు కులాలవారు మైదాన ప్రాంతాలలో ఉండి కూడా చాలా దారుణమైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. కనుక వీరిని కూడా ఆదుకోవటానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎమ్. మణికుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినమీదట ఈనాడు పత్రికలో వచ్చిన విషయం వాస్తవం కాదని చెప్పటం జరిగింది. 6,189 మంది లబ్దిదారులు ఎన్ని ఎకరాల భూమిని సాగుచేసుకుంటున్నారని గౌరవసభ్యులు ప్రశ్నించారు. 6,665 ఎకరాలు వారు సాగుచేసుకోవటం జరుగుతోంది. మొక్కలు ఇప్పుడు ఏయే దశలలో ఉన్నాయని కూడా గౌరవసభ్యులు అడిగారు. 1996 నుండి 2001 వరకు ఇచ్చిన మొక్కల వివరాలు, అవి ఇప్పుడు ఏయే దశల్లో ఉన్నాయి మొదలగు వివరాలు సంబంధిత అధికారులనుండి తీసుకుని గౌరవసభ్యులకు అందచేస్తాను. ఐ.టి.డి.ఎ. ప్రాంతాల్లో చేపడుతున్న పనులు కాంట్రాక్టర్స్ చేస్తున్నారని, ఆవిధంగా కాకుండా ఆ పనులను వి.టి.డి.ఎ.లకు ఇవ్వాలని గౌరవసభ్యులు చెప్పారు. రూ.5 లక్షల లోపు పనులను ఏ గ్రామంలో పనిచేస్తుంటే ఆ గ్రామ వి.టి.డి.ఎ.చేత చేపించటానిక అవకాశం ఉన్నది. ఆ విధంగానే మేము చేస్తున్నాము. ఐ.టి.డి.ఎ. ఆఫీసు వరంగల్‌లో నెలకొల్పుతారా, ఏటూరునాగారంలో నెలకొల్పుతారా అని గౌరవసభ్యులు ప్రశ్నించారు. ఐ.టి.డి.ఎ. ఆఫీసు ఏటూరునాగారంలో మాత్రమే ఉంటుంది, డి.టి.డబ్ల్యు.ఓ. ఆఫీసు వరంగల్‌లో నెలకొల్పే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. సబ్‌ప్లాన్ ఏరియాలో ఉన్న గిరిజనుల బాగోగులను ఎమ్.పి.డి.ఓ. ద్వారా చూస్తున్నాము. ఎంతమంది గిరిజనులు ఉన్నారో చూసి ఆ పాప్యులేషన్ ప్రకారం వారికి నిధులు కేటాయించి ఎమ్.పి.డి.ఓ.కు అందచేస్తున్నాము. పాలకవర్గ సమావేశాలకు సబ్‌ప్లాన్ ఏరియాలో ఉన్న ఎమ్.ఎల్.ఎ.లను కూడా పిలవాలని గౌరవసభ్యులు కోరారు. దీనిని పరిశీలించి వారు కూడా పాలకవర్గ సమావేశంలో పాలుపంచుకునే ఏర్పాటుచేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఒక్క ఏటూరునాగారంలోనేకాక భద్రాచలం మిగిలిన గిరిజన ప్రాంతాల్లో ఉన్న రోడ్లు, మంచినీటి సమస్య పూర్తి స్థాయిలో పరిష్కరించాలని చెప్పారు. తప్పకుండా పరిశీలించి అన్ని ఐ.టి.డి.ఎ.లలో అన్నివిధానలైన సౌకర్యాలను కల్పించే ప్రయత్నంచేస్తాను.

ఏటూరునాగారంకు పి.ఓ.గా ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను వేయాలనే ప్రతిపాదన మావద్ద ఉన్నది. గిరిజనుని పాలకవర్గ ఛైర్మన్‌గా వేసినట్లయితే పూర్తి అవగాహనతో అతను గిరిజనులను ముందుకుతీసుకువెళ్లటానికి అవకాశం ఉంటుందని గౌరవసభ్యులు చెప్పారు. పూర్తిగా గిరిజనుల అభివృద్ధికే పాటుపడే అధికారి దొరికితే తప్ప అక్కడ అభివృద్ధి పనులు సక్రమంగా జరగవనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్‌ను ఛైర్మన్‌గా నియమించటం జరిగింది. పాలకవర్గ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా జరుగుతోంది. ఐ.టి.డి.ఎ. పరిధిలో ఉన్న గౌరవ శాసనసభ్యులందరి అభిప్రాయాలు తీసుకుని వారి నిర్ణయం ప్రకారం మూడు లేక అయిదు లేక ఆరు నెలలకు ఒకసారి పాలకవర్గ సమావేశం జరుగుతుంది. పాలకవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తదనంతరం మాకు పంపించటం జరుగుతోంది. ఏటూరునాగారంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని వస్తున్న వస్తున్న కలెక్టర్‌గారి పైన దురదృష్ట వశాత్తు ఎటాక్ జరిగింది. ఆరోజు నేను కూడా అక్కడకు వెళ్లాలని బయలుదేరినప్పటికీ కొన్ని కారణాలవల్ల వెళ్లలేకపోయాను. పాలకవర్గ సమావేశానికి ఛైర్మన్ కలెక్టర్ కాబట్టి, వారు తప్పనిసరిగా సమావేశానికి వెళ్లవలసిన అవసరం ఉంది కాబట్టి ఆరోజు కలెక్టర్‌గారు సమావేశానికి హాజరవటం జరిగింది. అయితే దురదృ ష్టవశాత్తు ఈరకమైన ఇన్సిడెంట్ జరిగింది. ఐ.టి.డి.ఎ.లలో నిధులు దుర్వినియోగం కాకుండా, అన్నీ సక్రమంగా జరిగేందుకుగాను అన్నివిధాలా ఏర్పాట్లుచేస్తున్నాము. సీనియర్ అధికారులతో పూర్తిస్థాయిలో ఎంక్వయిరి జరిపించిన తరువాత నిధుల దుర్వినియోగం కాకుండా చూస్తున్నాము. గిరిజనులకు అన్యాయం జరగకుండా అన్నివిధాలా నిధులు వారికి సక్రమంగా అందేట్లు ఏర్పాట్లుచేస్తున్నామని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మీద్వారా తెలియచేస్తున్నాను.

CHAIRMAN: Now discussion on Social Welfare group of Demands.

## 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. **XXXIII** | – | అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXX** | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXXV** | – | మహిళ, శిశు సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXXI** | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXXIV** | – | వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXXII** | – | వెనుకబడిన తరగతుల సంక్షేమం |

డా. కె. లక్ష్మణ్ : అధ్యక్షా, ఈ రోజు సోషల్ వెల్ఫేర్ డిమాండ్‌లో మైనారిటి, ఉమెన్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, డిసేబుల్డ్ వెల్ఫేర్, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్‌లపై మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. సామాజిక న్యాయం కోసం ప్రభుత్వంద్వారా కల్పించే రాయితీలు, పథకాలు సక్రమంగా అమలుచేయలేకపోవటంవల్ల అనేకవిధాలైన అనర్థాలు తలెత్తుతున్నాయి. స్వాతంత్రం వచ్చి 53 సంవత్సరాలైనది. ఆనాడు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటంచేసి స్వాతంత్ర్యం సాధించుకుని రాజ్యాంగంద్వారా సంక్రమించిన హక్కులను ఈనాడు కాపాడవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. ఈ సమాజంలో దోపిడీ వ్యవస్థ కొనసాగడంవల్ల బడుగు, బలహీన వర్గాలు, దళితులు, మైనారిటీలు, మహిళలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవటం జరిగింది. సామాజికంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా కూడా వెనుకబడినటువంటి ఈ వర్గాలకు సముచితమైన స్థానాన్ని కల్పించవలసిన అవసరం ఉన్నది.

అధ్యక్షా, ఈ సోషల్ వెల్ఫేర్ బడ్జెట్ క్రింద రు.597,87,50,000/-లను కేటాయించడం జరిగింది. ఈ ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి దాదాపు 59 కులాలు, వెనుకబడిన తరగతులకు చెందిన 93 కులాలను గుర్తించడం జరిగింది. ప్రకృతిలో సహజంగా లభించే గాలి నీరు మొదలైన వాటిని ఆసరాగా చేసుకుని, ప్రకృతిలోని సహజ సంపదలను ఆధారంగా చేసుకొని తరతరాలుగా వారికి సంక్రమించిన సాంకేతిక పరిజ్ఞానంతో వారు తమ జీవితాలను కొనసాగిస్తూ ఉన్నప్పటికీ ఈ 50 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం కూడా వాళ్ల జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. వారి జీవన స్థితిగతుల్లో మార్పులు రాలేకపోవడంతో ఏ ఉద్దేశంతో ఆనాడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగపరంగా విద్యా, ఉద్యో గ, రాజకీయ రంగాల్లో సైతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ తద్వారా ఈ దేశంలో కూడా సమసమాజ స్థాపన కోసం కృషి చెయ్యాలనే సదుద్దేశంతో, ఆశయంతో ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఆయన ఆశించిన రీతిలో గాని, ఊహించిన స్థాయిలో గాని వాటి యొక్క ఫలాలు మనకు అందలేదన్న విషయాన్ని మనం గమనించవలసిన అవసరముంది. ఆశించిన స్థాయిలో మార్పులు సంభవించకపోవడంతో ఈ రోజు దేశం సాధించిన ప్రగతిఫలాలలో వారు పూర్తిగా భాగస్వాములు కాలేకపోవడం అనేది అందరికీ బాధ కలిగించే అంశమని చెప్పకతప్పదు. ఈ రోజున ఈ ఎస్సీ, ఎస్టీలకు చెందిన 59 కులాలు కాని, బీసీలకు చెందిన 93 కులాల వారు కాని 80 శాతం పైగా ఉన్నప్పటికీఈ చట్ట సభల్లో అడుగు పెట్టిన వారి యొక్క శాతం ఎంత ఉందో ఒక్కసారి అందరం ఆలోచించవలసిన అవసరముంది. ఈ దిశలో మనం ఆలోచించినప్పుడు మనం ఎవరి కోసం ప్రణాళికలు వేస్తున్నామో అవన్నీ కేవలం ప్రణాళికలుగానే మిగిలిపోతున్నాయి కాని ఆచరణలో వీరి వరకు అవి చేరడం లేదన్నది వాస్తవం . కాబట్టి దాని గురించి మనం గట్టిగా ఆలోచించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ బడుగు, బలహీన ర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒకరు కృషి చేయవలసిన అవసరముంది. 50 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. పాలకులు కూడా మారుతూ వచ్చారు. కాని ఈ కులస్తుల అభివృద్ధిలో మాత్రం మార్పు రాలేకపోయిందన్న విషయాన్ని అందరు గమనించవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. వారి జీవితాలలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను తమ తమ బడ్జెట్లలో కేటాయిస్తున్నప్పటికీ ఆ డబ్బు సమాజంలోని ఈ బడుగు, బలహీన వర్గాల వారికి చేరే లోపల అనేక మంది మధ్య దళారీలు, మధ్యవర్తులు స్వాహా చేస్తున్నారు .ఆ విధంగా వ్యవస్థ కొనసాగుతున్నప్పటికీ కోట్లాది రూపాయలు మధ్యదళారీల పాలవుతున్నప్పటికీ మనం చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు సఫలీకృతమవుతున్నాయో ఒక్కసారి ఆలోచించుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లు 47.5 శాతం ఉన్నప్పటికీ అందులో ఎస్సీలకు పదిహేను శాతం, ఎస్టీలకు 7.5 శాతం, బీసీలకు 25శా తం మరియు అదనంగా మహిళలకు అన్ని క్యాటగిరీలలోనూ సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఈ రిజర్వేషన్లన్నీ 50 శాతానికి అధిగమించకుండా ఉండాలన్న నబంధనల మేరకు అమలు చేయడం జరుగుతున్నది. ఈ రిజర్వేషన్ల నిబంధనలను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చి జనాభా ప్రాతిపదికన ఈ వర్గాలకు సముచితమైన స్థానాన్ని కల్పించాలని పేర్కొనడం జరిగింది. అయితే ఈ సాంఘిక సంక్షేమ రంగానికి బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు కేవలం అంకెలుగా మిగిలిపోతున్నాయి తప్ప సవరించిన అంచనాల పేరు మీద వాటిని పూర్తిగా ఖర్చుచేయకుండా వేరే శాఖలకు వాటిని తరలించడం శోచనీయం . ప్రధానంగా 2000-2001 సంవత్సరంలో ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నాన్ ప్లాన్ క్రింద 1022 కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ కేవలం 948-50 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగతా దాదాపు 273-50 కోట్ల రూపాయలు అంటే 22.3 శాతం నిధులను పూర్తిగా రద్దు చేసిన విషయాన్ని గమనించవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఈ సంవత్సరం మొత్తం 1211 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అంటే గత సంవత్సరం కన్నా పద కొండు కోట్ల రూపాయలు తగ్గిన విషయం స్పష్టమౌతుంది. ఈ విధంగా ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్ కేటాయింపులు తగ్గిపోతూ ఉండడమే కాకుండా ఆ కేటాయించిన తక్కువ మొత్తాన్ని సైతం ఖర్చు పెట్టలేని దుస్థితిలో ప్రభుత్వం ఉన్నదన్న విషయాన్ని గమనించవలసిన అవసరముంది. ఆ డబ్బు కూడా విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్పులు,హాస్టల్ విద్యార్థులకు సంబంధించిన ఖర్చుల విషయంలో కోత పెట్టడం వల్ల విద్యార్థుల చదువులు

ఏవిధంగా కొనసాగుతాయో ఆలోచించవలసిన అవసరముంది. ఎస్సీ డిపార్ట్‌మెంట్‌లోని నాన్ ప్లాన్ క్రింద ఖర్చు చేయవలసిన 54 కోట్ల రూపాయలను ఖర్చు చేయకుండా మిగిలించుకుంటే ఆ ఎస్సీ విద్యార్థుల సంక్షేమం ఏమవుతుందో ఆలోచిం చవలసిన అవసరముంది. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమ కోసం , ఆయా విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకురావడం కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్‌ను ఏ విధమైనకోత లేకుండావివిధ సంక్షేమ పథకాల అమలు కోసం ఖర్చు చేసిన నాడే ఆయా వర్గాల వారు ప్రగతి పథంలో ముందుకు వెళ్లే అవకాశముంటుంది. విజన్ 2020 అన్నారు. 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యత అన్నారు. ఇవన్నీ కార్యరూపం దాల్చాలంటే కేటాయించిన బడ్జెట్‌ను యథాతథంగా ఖర్చు పెట్టవలసిన అవసరుందని మనవి చేస్తున్నాను. గత సం వత్సరంలో ఎస్టీలకుమొత్తం 409 కోట్ల రూపాయలు కేటాయించగా అందులో కేవలం 106 కోట్ల రూపాయల సవరించిన అంచనాల మేరకు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ ఆశ్రమ పాఠశాలల పథకాలకు సంబంధించి 328-80 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేటాయించిన దానికంటే తక్కువ అంటే 88 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం తగ్గించడం జరిగింది. అంతేకాదు . విద్యాప్రమాణాలను పెంచాలన్నది ధ్యేయంగా పెట్టుకున్న ప్రభుత్వం ఈ రోజు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ విషయంలో తాత్సారం చేస్తున్నది. వాటిని ఒక సంవత్సరం లోపల భర్తీ చేస్తామని 1999లో హైకోర్టుకు హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు గడువు పూర్తై ఒక సంవత్సరం కూడా గడచిపోయినా ఈ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు.రాష్ట్రంలో దాదాపు 13 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయని ప్రభుత్వం గుర్తించినప్పటికీ ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పోస్టులను ఫిలప్ చేయకుండా తగిన అర్హతలు గల అభ్యర్థుల లభ్యం కావడం లేదని సాకు చెబుతున్నది. మొన్న జరిగిన డీఎస్సీ,2000 సంవత్సరం యొక్క టీచర్ల నియామకంలో 25 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించి తగిన విద్యార్హతలు లేవనే నెపం మీద దాదాపు ఐదు వేల ఎస్సీ, ఎస్టీ టీచర్ల పోస్టులను ఫిలప్ చేయకుండా వదిలేసింది.
మ 12.50

ఈ వర్గాలలో కనీస విద్యార్హతలు గల వారు లభ్యం కాకపోవడం వల్ల టీచర్స్‌ను రిక్రూట్ చేయలేకపోయిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించవలసిందిగా కోరుతున్నాను. హైకోర్టు ఆదేశాలను గౌరవించి, రాజ్యాంగపరంగా దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు సంక్రమించిన సదుపాయాలను అమలు చేయడానికి ప్రభుత్వ తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈరోజు రాష్ట్రంలోని గిరిజన హాస్టల్స్‌లో జరుగుతున్న సంఘటలు రాష్ట్ర ప్రజానీకాన్నంతటినీ కలవరపరుస్తున్నాయి. మైనారిటీ తీరని బాలికలు సైతం ఈరోజు గర్భవతులవుతున్న సంఘటల వల్ల మనమందరమూ సిగ్గుతో తలవంచుకోవలసిన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయంటే సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.

మాపార్టీలో వుండే యువజన విభాగం ''భారతీయ యువ మోర్చా'' సర్వే చేస్తే, ఈరోజు అనేక హాస్టళ్లలో నాణ్యతతో కూడిన ఆహారం లభించకపోవడం, సకాలంలో వారికి స్కాలర్‌షిప్స్ అందకపోవడం, కాస్మెటిక్ ఛార్జెస్, పాకెట్ మనీ ప్రభుత్వం విడుదల చేయకపోవడం తదితర విషయాలు వెల్లడయ్యాయి. కావున ప్రభుత్వర ఈ వసతి గృహాల పరిస్థితిని ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని ఈ సందర్భంగా సూచిస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2210 వసతి గృహాలుంటే, బాలురకు సంబంధించి 1640 హాస్టల్స్, బాలికలకు సంబంధించి 570 హాస్టల్స్ వుంటే, ఒక్కొక్క దాంట్లో దాదాపు వంద మందిని చేర్పించే అవకాశాన్ని మీరు కల్పించడం వల్ల ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 2.21 లక్షల మంది విద్యార్థులు హాస్టల్స్‌లో కొనసాగుతున్నారు. సంపూర్ణ అక్షరాస్యతను సాధించే నిమిత్తం ''చదువుకుందాం'', ''మళ్లీ బడికి'' వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం వల్ల దాని క్రింద, మీరు ఇచ్చిన అంచనాల ప్రకారం దాదాపు 25వేల మందికి అదనంగా వసతి సౌకర్యం కల్పించవలసి వున్నప్పటికీ, డ్రాప్ అవుట్ అయిన 25వేల మంది అదనంగా '' మళ్లీ బడికి'' పేరు మీద ప్రాథమిక విద్యకోసం ముందుకు వస్తే సరైన వసతి సౌకర్యం కల్పించని పరిస్థితి ఈనాడు వుంది. 2.5 లక్షల మందికి కేవలం 2210 వసతి గృహాలు వుంటే, ఒక్కొక్క దాంట్లో నూటికి మించి విద్యార్థులకు వసతి కల్పిస్తుంటే, వారికి ఏవిధంగా సరైన న్యాయం చేస్తున్నామో దయచేసి ఒకసారి ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

బాలురకు సంబంధించి వున్న 1640 హాస్టల్స్‌లో 830 హాస్టల్స్ ప్రైవేటు భవనాలలో, మిగతావి ప్రభుత్వ భవనాల్లో వున్నాయి. ఈనాడు వారి స్థితిగతులు అక్కడ ఏవిధంగా వున్నాయి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మనం తీసుకోవలసిన చర్యలేమిటి తదితర విషయాల గురించి పరిశీలన చేయాలి. ప్రైవేటు భవనాలలో ఆవిధంగా హాస్టల్స్‌ను కొనసాగించినట్లయితే ఏవిధంగా వారికి న్యాయం చేయగలలమో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. బాలికలకు సంబంధించి 570 హాస్టల్స్ వుంటే, అందులో 405 హాస్టల్స్ ప్రభుత్వ భవనాలలో, 165 హాస్టల్స్ ప్రైవేటు భవనాలలో వున్నాయి. బాలబాలికలకు సంబంధించి 995 హాస్టల్స్‌ను, అంటే దాదాపుగా వెయ్యి హాస్టల్స్‌ను ప్రైవేటు భవనాలలో కొనసాగిస్తున్నామంటే దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ భవనాలు నిర్మించి, కావలసిన సకల ప్రాథమిక సౌకర్యాలు కల్పించి హాస్టల్స్ యొక్క స్థితిగతులను మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా వుందని, దానికి కావలసిన బడ్జెట్‌ను రూపొందించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

'' మళ్లీ బడికి '' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది. వాస్తవానికి ఆ వర్గాలయొక్క పిల్లలను మోటివేట్ చేయడానికి ఇది ఒక మంచి కార్యక్రమం అయినప్పటికీ దాదాపు 1997 నుంచి ఈనాటి వరకు అంటే నాలుగు సంవత్సరాల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలోని మురికి వాడల్లో వుండే 4,10,470 మంది ఎస్.సి., ఎస్.టి . పిల్లల కోసం ఈ 'మళ్లీ బడికి' కార్యక్రమం తీసుకుంటే , అందులో మళ్లీ 47 శాతం నుంచి 50 శాతం వరకు పిల్లలు బడి మానేస్తున్న విషయాన్ని ప్రభుత్వం ఆలోచల చేయవలసిన అవసరం వుంది. దీన్ని ఏదో ఒక కార్యక్రమంగా కాకుండా కంటిన్యుయస్ ప్రాసెస్‌గా చేపట్టవలసిన అవసరం వుంది. దీన్ని ఒక ప్రోగ్రాముగా కాకుండా ఒక సామాజిక ఉద్యమంగా, బాధ్యతగా, కంటిన్యుయస్ ప్రాసెస్‌గా తీసుకుంటేనే అనుకున్న ఫలితాలు సాధిస్తాం . లేకపోతే, ఒక మాసం కోసమో, రెండు మాసాల కోసమో దీన్ని ఒక కార్యక్రమంగా ఎనౌన్స్ చేసి, ఏవో అంకెలు చూపిస్తూ సాధించామనుకుంటే అది సమంజసం కాదు, భావ్యం కాదు . ఈరోజు 'అక్షర సంక్రాంతి' కార్యక్రమాన్ని మళ్లీ పొడిగించారు. అదే దిశలో ఈ 'మళ్లీ బడికి' కార్యక్రమాన్ని కూడా పొడిగించి 47 నుంచి 50శాతం వరకు ఎవరైతే మానేశారో, వాళ్లు తిరిగి బడికి రావడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.

వాస్తవంగా ఈ వర్గాల వారికోసం రాష్ట్రంలో కొత్త గురుకుల పాఠశాలలను ఈనాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వర్గాల వారిని పైకి తీసుకరావాలనే సదభిప్రాయంతో వీటిని ఏర్పాటు చేశారు . వీటి వల్ల తప్పకుండా ఆశించిన ఫలితాలు వస్తాయనే భావన వుంది. దాన్ని ప్రోత్సహించవలసిన అవసరం కూడా ఎంతైనా వుంది. ఈ వర్గాలకు చెందిన పిల్లల విద్యా ప్రమాణాలను పెంచడానికి ఎ.పి.స్టడీ సర్కిల్ వంటి ఇనిస్టిట్యూట్స్ ద్వారా ఎంసెట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పిస్తున్నారు. అయితే ఈనాటి వరకు కూడా వీరు ఎంసెట్‌లో ర్యాంకులు సాధించడం, సెలెక్ట్ కావడం జరుగులేదనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలి.

ఇక ఎకనామిక్ అప్‌లిఫ్ట్‌మెంట్ ప్రోగ్రామ్స్ చూస్తే, ఎస్.సి. కార్పోరేషన్, ఎస్.టి. కార్పోరేషన్, బి.సి. కార్పోరేషన్, మైనారిటీ కార్పోరేషన్, అదే విధంగా వుమెన్ కార్పోరేషన్ తదితర కోఆపరేటివ్ ఫైనాన్షియల్ కార్పోరేషన్స్‌కు సరైనటువంటి నిధులు కేటాయించకపోవడం వల్ల అవి ఈరోజు నామమాత్రంగా కొనసాగుతున్నాయి. ఈ కార్పోరేషన్స్‌కు సంబంధించి ఒక అపోహ కూడా బయలుదేరింది. ఈ కార్పోరేషన్స్ అన్నింటినీ మెర్జ్ చేసి డిస్ట్రిక్ట్ బాడీ క్రింద తీసుకరావాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందని అనుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వం దీన్ని గమనించి, ఆ వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఈ కార్పోరేషన్స్‌కు సరైన నిధులు కేటాయించి, వాటి పని తీరును మెరుగుపరచడానికి ప్రయత్నం చేయాలే తప్ప, వాటిని మెర్జ్ చేసే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి మదిలో వుంటే వెంటనే దాన్ని వదలేయాలని, అటువంటి ఆలోచన చేయకుండా, అవి ఇండిపెండెంట్‌గా పని చేసేలా

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కార్పోరేషన్స్ ఈరోజు కనీసం మార్జిన్ మనీ ఇచ్చే పరిస్థితిలో కూడా లేవు. అనేక ప్రాంతాల్లో బ్యాంకులు మనకు కావలసిన లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాయి. అయితే మార్జిన్ మనీ సంవత్సరంలో కొంతమందికి మాత్రమే ఇచ్చి మిగతా వారికి వచ్చే సంవత్సరం ఇస్తామని చెప్పడం సమంజసం కాదు. ఈ వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఇతరత్రా కార్పోరేషన్స్‌ను మూసివేసే దిశలో ప్రభుత్వం ఆలోచన చేయకూడదని మనవి చేస్తున్నాను.

లిడ్‌క్యాప్ విషయం గురించి ఇటీవల మనమందరమూ చర్చించడం జరిగింది. ఈ సభలో కూడా దాని విషయం ప్రస్తావనకు వచ్చింది. అందులో పని చేసే ఉద్యోగులకు గత పదుకొండు మాసాల నుంచి జీతాలు ఇవ్వని పరిస్థితి వుంది. శేరిలింగంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 25 ఎకరాలలో వున్న లిడ్‌క్యాప్ సంస్థకు కావలసిన నిధులను ప్రభుత్వం కేటాయించవలసిన అవసరం వుంది. ఈరోజు అంచనాల ప్రకారం కేవలం రూ.5కోట్లు ఈ సంస్థకు ఇస్తే అది లాభాల దిశలో పయనించే అవకాశం వుందని నిపుణులు చెబుతున్నారు కాబట్టి ప్రభుత్వం దీన్ని గమనించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రీస్‌కు మంచి భవిష్యత్తు వుంది. లెదర్ ఇండస్ట్రీస్ ఆధారపడిన లిడ్‌క్యాప్ సంస్థను మూసేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆవిధంగా మూసేయకుండా దాని గురించి మరొక సారి ఆలోచన చేయాలి. లెదర్ ఇండస్ట్రీస్‌కు కావలసిన రా మెటీరియల్ మన రాష్ట్రంలో బాగా లభ్యం అవుతోంది. కేవలం రా మెటీరియలే కాకుండా దానికి కావలసిన లేబర్ కూడా చాలా చీప్‌గా మనకు అందుబాటులో వున్నప్పటికీ, ఈరోజు లెదర్ ఇండస్ట్రీస్ అన్నీ కూడా చెన్నై కు తరలిపోతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.
మ. 1.00

మైనారిటీలు, ఎస్‌సిల యొక్క జీవన స్థితి గతులలో మార్పులు తీసుకువచ్చే విధంగా, ఈ సంస్థ పట్ల ప్రభుత్వం ఎంతైనా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. లెదర్ టానర్స్ ఈ రాష్ట్రంలో, నగరంలో ఉన్నాయి. నగరంలో ఉన్న టానర్స్‌ను పొల్యూషన్ పేరు మీద శివారు ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వారు శివారు ప్రాంతాలకి తరలించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ , అక్కడ వారికి కావలసిన వసతులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించకుండా, ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుంది. కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి, వారికి కావలసిన సౌకర్యాలు కల్పించకపోగా, భువనగిరి వద్ద 250 ఎకరాలలో ఎస్టాబ్లిష్ చేస్తున్న చోట, పొల్యూషన్ బోర్డు నుండి పర్మిషన్ రాకుండా, పెండింగులో ఉండడం వల్ల ఆ కార్యక్రమం నీరుకారి పోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.

ఎస్‌సి సహకార సంఘం ద్వారా చేపట్టవలసిన అభివృద్ధి పనులలో ఒకటైన బంజరుభూములను సాగులోకి తెచ్చే కార్యక్రమం ఇటీవల నిర్వీర్యం కావటం జరిగింది. సత్వరమే ఆ భూములు సాగులోకి తెచ్చుకొని, వారు ఉపయోగించుకొనే విధంగా, ప్రభుత్వం వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని మీ ద్వారా సూచిస్తున్నాను. దయచేసి సభ ఆర్డర్‌లో ఉంచాలని కోరుతున్నాను. మంత్రిగారు, మిగతా సభ్యులు దీనిని గమనించే అవకాశం ఉంటుంది. ఒకవైపు కాంగ్రెసు సభ్యులు లేకపోవడం వల్ల సభ ఖాళీగా ఉంది. ఇటువైపు ఉన్న వారైనా దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరుతున్నాను.

ఈ రోజు గిరిజనుల జీవితాలు పేదరికపు పడగ నీడలో మ్రగ్గుతున్నాయి. కారు అడవులలో కాంతి రేఖలు ప్రసరించడం లేదు. అడవి బిడ్డల జీవితాలు అడవులకే అంకితం అవుతున్నాయి. నల్లరేగడి నేలను నమ్ముకున్న గిరిజనుడి జీవితం నల్లబారుతుంది. గుంటెడు భూమిలో పిడికెడు మెతుకులు పండించుకోవడం కోసం గిరిజన రైతు పడరాని పాట్లు పడుతున్నాడు. అయినా అప్పులు తీరక వారికి ఉరి బిగుసుకుంటుంది. ప్రభుత్వం దీని పట్ల ఆలోచన చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రానికి సంబంధించి 40లక్షల మందికి పైగా తాండాలలో నివసిస్తున్నారు. వారు 33కులాలుగా విభజించబడ్డారు. ఆ వర్గాల పట్ల ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. వారి అభివృద్ధి నిమిత్తం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాము. కాని ఆ మేరకు

ఫలితాలు రాబట్టలేకపోతున్నాము, ఆశించిన లక్ష్యాన్ని చేరలేకపోతున్నాము. వారు సూచిస్తున్నట్టుగా తండాలన్నిటిని గ్రామ పంచాయితీలుగా గుర్తించి , ఆ గ్రామాలకు రోడ్డు, మంచినీరు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. 500 పైగా జనాభా ఉన్న తండాలను పంచాయితీలుగా గుర్తించాలి. ఆ విధంగా లంబాడా నంగారా భేరి, భంజారా బేరి వారు ఉద్యమిస్తూ ప్రభుత్వానికి సూచిస్తున్నాయి. వాటి పట్ల స్పందించి, వారి జీవన స్థితిగతులలో మార్పులు తీసుకురావడానికి, కనీస అవసరాలైన కరెంటు, రోడ్లు, మంచినీరు లాంటి సౌకర్యాలు మెరుగుపరిచి, ఆ విధంగా స్వపరిపాలన కొనసాగడానికి పంచాయితీలుగా గుర్తించాలని కోరుతున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో తొమ్మిది ఐటిడిఎలున్నాయి. ఎనిమిది ఐటిడిఎలు గిరిజన ప్రాంతాలలో లంబాడీలకు ఉద్యోగాలు కల్పించాలి. ఆ విషయాలు చూస్తే, వరంగల్ జిల్లా గురించి ఇంతకుముందే చర్చకు రావడం జరిగింది. ఆ జిల్లాలోని ఏటూరునాగారంలో లంబాడా గిరిజనులకు ఇటీవల ఉద్యోగాలు కల్పించి, సరైన కారణం లేకుండా తీసివేయడం జరిగింది. కాబట్టి 1950 నుంచి ఏజన్సీ ప్రాంతాలలో నివసించినప్పటికీ 1976 నుంచి మాత్రమే ప్రభుత్వం గిరిజనులుగా గుర్తించడం ఏమాత్రం సమంజసం కాదని తెలియచేస్తున్నాను. గిరిజనులను అనేక రకాలుగా కులాల పేరు మీద విభజించడం జరిగింది. వాల్మీకి కులాన్ని పాడేరులో ఎస్‌టిలుగా, వీరి తాలుకూ బంధువులు శీతంపేట ఏరియాలో ఉన్న వారిని ఎస్‌సిలుగా పరిగణించడం జరుగుతున్నది. హైదరాబాదులో పార్ధీలను భార్యను ఎస్‌సిగా, భర్తను ఎస్‌టిగా పరిగణిస్తున్నారు. ఆ విధంగా బేధాలు లేకుండా చేయాలి. ఒకే కుటుంబంలో ఒకరు ఎస్‌సి, ఇంకొకరు ఎస్‌టిలు కొనసాగే విధానానికి స్వస్థి పలకాలని కోరుతున్నాను.

ఆదిలాబాద్ జిల్లాలో అనాదిగా ఈ అడవులను ఆధారంగా చేసుకొని జీవించే గిరిజనుల యొక్క జీవన ప్రమాణాలలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. 25 సంవత్సరాల నుంచి కోట్లాది రూపాయలు వారి అభివృద్ధి కోసం, సంక్షేమ కార్యక్రమాలు కోసం ఖర్చు పెడుతున్నప్పటికీ అనుకున్న ఫలితాలు రావడం లేదు. 1975లో ఐటిడిఎలు ఏర్పాటు చేసి బీడు భూములను సారవంతం చేయడానికి 50 వేల ఎకరాల భూసేకరణ చేపట్టి పూర్తిగా విఫలమైన విషయాన్ని ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉంది. ఈ భూములలో అడవి ఆముదం పంట పేరు మీద ఆరు వేల ఎకరాలలో రు.60లక్షలు వెచ్చించి, ఏ విధంగా ఫలితాలు రాబట్టలేకపోయారు. ఆ పథకాలు పూర్తిగా నీరుగారిన విషయం గతంలో చూశాము. కాబట్టి ప్రభుత్వం వీటన్నిటి విషయాల్లో కూడా గిరిజనుల యొక్క సమస్యలన్నీ కూడా శాంతిభద్రతల సమస్యగా పరిగణించబడకుండా , సామాజిక దృక్పదంతో పరిశీలించి, ఆ సమస్యలను మంచిగా రూపకల్పన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిమ గిరిజన కులాలలో కొలాం, తోటి, మన్నె జాతులు గిరిజనుల యొక్క అభివృద్ధి కార్యక్రమంలో వీరు భాగస్వామ్యులు కాలేకపోవడం జరుగుతున్నది. వీరిని జాతీయ జీవన స్రవంతిలోకి తీసుకువచ్చి వారిని కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. దానిని ఒకసారి ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉద్యోగ, ఆర్థికాభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎన్నో పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెడుతుంది. దానిలో భాగంగా అక్షరాస్యత విషయంలో మంత్రిగారు ఆలోచన చేయాలి. ఎస్‌సిలలో అక్షరాస్యత ఈ రోజు వరకు మొదటి నుంచి ఏడవ తరగతి వరకు చదువుకున్నవారు కేవలం 32 శాతం మాత్రమే ఉన్నారు. వారిలో మహిళలు 22శాతం మాత్రమేచదువుకున్నారని, మిగిలిన వారు ప్రాథమిక విద్యకు దూరంగా ఉన్నారని గమనించాలని కోరుతున్నాను. మొదటి నుంచి ఏడవ తరగతి వరకు 67 శాతం డ్రాప్ అవుట్సు ఉన్నాయని ప్రభుత్వం గమనించాలి. ఎస్‌టిలలో 18శాతం మాత్రమే అక్షరాస్యత ఉంది. మహిళలలో 8శాతం మాత్రమే అక్షరాస్యత ఉంది, అదే విధంగా 92 శాతం మంది మహిళలు ప్రాథమిక విద్యకు దూరంగా ఉన్నారు. ఆ విధంగా వారంతా నిరక్షరాస్యులుగా చెలామణి అవుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. వెనుకబడ్డ వర్గాల విషయానికి వస్తే , వెనుకబడ్డ వర్గాలల93 కులాలు ఉన్నప్పటికీ, ఇంతకుముందు చెప్పినట్లుగా 80 శాతం పైగా ఇప్పటి వరకు చట్ట సభలలో అడుగుపెట్టే అవకాశాలు మన పరిస్థితులు కల్పించలేకపోయాయి. అంటే ఆర్థికాభివృద్ధి పరంగా రాజకీయ పరంగా, ఉపాధిపరంగా, విద్యాపరంగాఅనేక రిజర్వేషన్లు కల్పించినప్పటికీ కేవలం కొంతమందికే పరిమితం కావడం అనే దానిని తీవ్రంగా గమనించవలసిన అవసరం ఉంది.

ను. 1 .10

వాస్తవంగా ఈ రాష్ట్రంలో ఈ వర్గాల్లోని జీవన స్థితిగతు ల్లో మార్పు తేవడానికి 1983లో స్వర్గీయ ఎన్‌టి . రామారావుగారు , ప్రభుత్వం లోకి వచ్చిన తరువాత 1985 సంవత్సరంలో రాష్ట్రంలో మండల వ్యవస్థను ప్రవేశపెట్టి సమాజంలోని అట్టడుగు వర్గాలవారికి సముచిత స్థానాన్ని కల్పించారు . ఈరోజు రాజకీయ పరిష్కారం, రిజర్వేషన్ సౌకర్యాన్ని గ్రామీణ స్థాయి నుంచి మండలస్థాయి, జిల్లాపరిషత్తు స్థాయి వరకు వారి కృషి ఆధారంగానే వారికి సముచిత స్థానం లభించింది . ఇది అతిశయోక్తి కాదు . వాస్తవంగా అనేక మంది ఈరోజు చట్టసభలో కూడా మన మిత్రులు, సోదరులు, శ్రీ నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతుంటారు . వాస్తవంగా మండల ప్రెసిడెంటుగా, వారు కూడా ఒక బిసి . వర్గానికి సంబంధించి వ్యక్తిగా బిసి కెటగిరిలో ఎన్నిక కావడానికి అవకాశం కల్పించిన ఘనత ఈరోజు ఈ ప్రభుత్వానికి దక్కుతుంది అని చెప్పడానికి నేను ఏమాత్రం సంకోచించడం లేదు . సభాముఖంగా, స్పష్టంగా మండల వ్యవస్థ ద్వారా రాజకీయ పరిణామాలు నూతన దశకు చేరు కోవడం జరిగింది . వాస్తవంగా మౌళికమైన రాజకీయ మార్పులు రావడానికి స్వర్గీయ ఎన్‌టి . రామారావుగారని నేను స్పష్టంగా చెప్పదల్చుకున్నాను . ప్రభుత్వం ఇంకా బిసి వర్గాలకు బడ్జెటు రూపకల్పన చేయాలో, ఆ దిశలో ఒకసారి ఆలోచన చేయవలసినదిగా మీద్వారా కోరుతున్నాను . బి. సి . లకు 15 కోట్లు కేటాయించి అందులో 42 . 5 కోట్లు మాత్రమే వినియోగించారు . 72కోట్లు అసలు ఈ సంవత్సరం ఖర్చుచేలేదు . బడ్జెటు కేటాయించినప్పటికి కూడా నిధులు విడుదల చేయలేకపోవడం వల్ల 72 కోట్లు ఖర్చు చేయని పరిస్థితి గమనించాలి . ఈ ప్రభుత్వం ముఖ్యంగా ఈ వర్గాలయొక్క అండదండలతో ఈ స్థాయికి రావడం జరిగింది . గతంలోగాని, ఇటీవల ఎన్నికలో మీరు గెలువడానికి ఈ వర్గాలే కారణం అని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను . ఆ విధంగా బడ్జెట్ విషయంలో ఆలోచించాలి . రజక సహకార సంస్థకు 75 లక్షలు, నాయి బ్రాహ్మణులకు 95 లక్షలు కేటాయించినప్పటికి వాస్తవంగా, వాటిని ఏమాత్రం కూ డా ఖర్చుచేయకుండా– విడుదల చేయకుండా వున్న పరిస్థితి వుంది . దోబీ ఘాట్‌లు నిర్మాణం , ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టింది . నిధులు తక్కువగా వున్నందువల్ల అభివృద్ధి కుంటుపడిందని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను . ఈ రెండింటికి కలిపి 70 లక్షలు కేటాయించడం జరిగింది . ఎస్‌సిలకు కేటాయింపులు పెంచినట్లు చెప్పినప్పటికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ రోజు స్పాన్సర్డు స్కీమ్స్‌కు సరిపోతుంది తప్ప ప్రత్యేకంగా ప్రారంభించి విడుదల చేసింది ఏమీ చేయలేదు . నేను ఇంతకు ముందు విద్యా విషయాన్ని గురించి చెప్పాను . 2005 సంవత్సరానికి సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తామని చెప్పుతున్నాము . బడి మానేసిన పిల్లలకు మళ్లీ బడికి అనే పథకం ప్రవేశపెట్టడం జరిగింది . ఎస్‌సి, ఎస్‌టి , బిసి . విద్యార్థుల స్కాలర్‌షిప్స్ , భోజన ఖర్చులు, దుస్తులు, గత సంవత్సరం కేటాయించిన డబ్బు వుందో దానిని ఖర్చు చేయలేదు . ఈ సంవత్సరం కేటాయింపులు తగ్గిన విషయం పరిగణలోకి తీసుకోవాలి . ఎస్‌సి . స్కాలర్‌షిప్పులు బడ్జెట్‌లో 55 కోట్లను రద్దు చేశారు . కాలేజీ విద్యార్థుల కోసం కేటాయించిన 20 కోట్లు రద్దు చేశారు . ఎస్‌టి . ఆశ్రమ పాఠశాలలకు 50 కోట్లు తగ్గించారు . బిసి .. లకు ఈరోజు స్కాలర్‌షిప్స్ సకాలంలో అందకపోవడం వల్ల వారియొక్క పరీక్షల సమయంలో వారందరు కూడా వీధిలోకి రావడం జరిగింది . ఈ సంవత్సరం 20 కోట్లు రద్దు అయినట్లు తెలుస్తున్నది . కాబట్టి, ఈ విషయంలో కుడా ప్రభుత్వం దానిని తీవ్రంగా పరిగణించాలి . ఉన్నత విద్య కోసం సమానస్థాయిని కల్పించాలి . ప్రభుత్వం ఆలోచించాలి . ప్రైవేటీకరణ పేరుతో ఉన్నత విద్యను కేవలం సంపన్నులకు, ధనికులకు మాత్రమే పరిమితమైపోయింది . దీనిని ప్రభుత్వం ఆలోచించాలి . మొన్న జరిగిన ఎంసెట్ – ఇంజనీరింగు విద్యలో అడ్మిషన్సు జరిగాయి . దీంట్లో ఆందోళనకరమైన పరిస్థితి వుందని మీ దృష్టికి వచ్చిందా? బిసి . వెల్‌ఫేర్ కమిటీలో స్పష్టమైన ఆలోచన రావడం జరిగింది .ఏది అయితే ఎంసెట్ కౌన్సెలింగులో ఒపెన్ కాస్టు లో మెరిట్ ద్వారా వచ్చే విద్యార్థులకు పరిగణలోకి

తీసుకోకుండా రిజర్వేషన్స్ కౌన్సిలింగు తీసుకొని వారికి రావలసిన సీట్లు రిజర్వేషన్ కెటగిరిలో ఇవ్వడం వల్ల తీరని అన్యాయం జరుగుతున్నది . దీనిని ప్రభుత్వం గమనించాలి . ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది . ముఖ్యమంత్రిగారి దృష్టికి కేంద్ర మంత్రి శ్రీ బండారు దత్తాత్రేయగారు కూడా తీసుకురావడం జరిగింది . దాదాపు రెండు, మూడు వేల విద్యార్థులు ఈ అవకాశాలు కోల్పోతున్నారు . ఎంసెట్ కౌన్సిలింగు గురించి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది . కోర్టు ఆదేశాల ప్రకారం మెడిసిన్ కౌన్సిలింగు విధానం కొనసాగుతున్నది . కాని , ఇంజనీరింగులో సంకుచిత ఆలోచనలతో, భావాలతో అధికార యంత్రాంగం ఈ విధమైన అన్యాయం చేయడం జరుగుతున్నది . ఈరోజు దాని పట్ల కూడా మంత్రిగారికి చెప్పడం జరిగింది . మంత్రి కూడా స్పంధించడం లేదు . హోం మంత్రిగారు – శ్రీ టి . దేవేందర్ గౌడుగారు అనేక సందర్భాలలో వారు బలహీన వర్గాల వారి గురించి మాట్లాడుతుంటారు . బలహీన వర్గాలకు, వెనుకబడిన వర్గాల వారికి అన్యాయం జరిగితే మా ప్రభుత్వం సహించదు అంటారు . అటువంటి అన్యాయాన్ని వ్యతిరేకిస్తామని, దాని పట్ల స్పందిస్తామని చెపుతుంటారు . కాని, వాస్తవంగా ఇప్పటికీ స్పంధించకపోవడం , ప్రభుత్వానికి సూచించక పోవడం, ముఖ్యమంత్రిగారు మార్పు తీసుకురాలేకపోయారు . గత 3 సంవత్సరాల నుంచి జరుగుతున్నది . అయినా ఇప్పటికి కూడా యధాథతంగా కొనసాగుతున్నది . మెడిసిన్‌లో ఒక విధంగా, ఇంజనీరింగులో ఒక విధంగా కొనసాగించే అవకాశం ఎవరు ఇచ్చారని అడుగుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : మెడిసిన్‌లో జరిగిన అవకతవకలుపై మేము చొరవ తీసుకుని, దానిని సరిచేయించాము . ఇది కూడా తప్పనిసరిగా సరిచేయిస్తామని తెలియచేస్తున్నాని . మా దృష్టికి రాలేదు . ఇది చాలా సంవత్సరాల నుంచి జరుగుతున్నది అని చెప్పారు . చాలా సంవత్సరాల నుంచి జరుగుతున్నది కాబట్టి దీనిని రీసెంటుగా, ఎనామలిని మొన్న మా దృష్టికి తెచ్చారు . దాంట్లో, డిస్కషన్ జరుగుతా వుంది . ఎనామలీస్‌ను ఏ విధంగా సరిచేయాలని ఆలోచిస్తున్నాము . వివిల్ టేక్ కేర్ – మా దృష్టికి తెచ్చిన తరువాత కూడా పట్టించుకోలేదు అనడం పొరపాటు .

డా . కె . లక్ష్మణ్ : మెడిసిన్‌లో నాలుగు వేలు సీట్లు వున్న దాంట్లో హైకోర్టు ఆదేశాలను పాటించారు . కాని 30 వేల సీట్లు వున్న ఇంజనీరింగులో పాటించడం లేది . 3– 4 సంవత్సరాల నుంచి జరుగుతున్నది .

మెడిసిన్‌కు సంబంధించి హైకోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఇవ్వడం జరుగుతున్నది . కాని ఇంజనీరింగులో ప్రభుత్వం మళ్లీ పునరాలోచించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? దీనిలో వెంటనే నిర్ణయం తీసుకోలేకపోవడానికి గల కారణం ఏమిటి? ఇందుకు హామీ ఇస్తారా? ప్రజలు గమనిస్తున్నారు . వాగ్దానాలను అమలు చేయవలసిని బాధ్యత ప్రభుత్వం మీద వుంది . ప్రత్యేకంగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను . మిగతా వర్గాలకు సంబంధించి 70 శాతం పైగా కార్మికులు, చేతి వృత్తుల మీద ఆధారపడిన గీత, మత్స్య కార్మికులు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగులు, చాకలి, మంగలి వీరందరికి జీవనస్థితిలో మెరుగుపర్చడానికి ప్రభుత్వం కార్యక్రమాలను రూపకల్పన చేసింది . ఈరోజు పరికరాల మీద గ్రామీణ ప్రాంతంలో ఈ చేతి వృత్తి మీ ద జీవించేవారు పట్టణ ప్రాంతాలకు వలస రావడం జరుగుతున్నది . ఎందుకంటె, వారికి సరైన సదుపాయాలు లేవు . వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పై వుంది . వారిపట్ల ఉదాసీనత వైఖరి అవలంభించడం జరుగుతున్నది . వారి పరిస్థితిని ఒకసారి ఆలోచించాలి . 5 లక్షల కార్మికులు వున్న సంస్థ – పరోక్షంగా దాదాపుగా 30 లక్షల మంది ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమ ఈరోజు ఈ స్థితికి రావడం గురించి ప్రభుత్వం ఆలోచించాలి . వారికి కావలసని రసాయనాలు, రంగులు, నూలు ధర పెరగడం, కావలసిన సౌకర్యాలు లేకపోవడం గమనించాలి . ఈరోజు ఆప్కో పరిస్థితి చూడండి? అందులో వాలంటరి రిటైర్‌మెంటు స్కీమ్ ద్వారా 500 మందిని తొలగించారు . మళ్లీ 500 మందిని సెకండు ఫేజులో తొలగిస్తారని అంటున్నారు . 100 కోట్లకు పైగా వుండె ఆప్కో సంస్థను కొనసాగించాలి . 15 కోట్లతో ఆప్కో కొనసాగుతుంది . దేశ వ్యాప్తంగా దాదాపు 350

కేంద్రాలు వున్న ఈ సంస్థ ఈరోజు 75 కేంద్రాల్లో మూత పడే పరిస్థితి వుంది . ప్రభుత్వం దీని మీద ఆలోచించవలసిన అవసరం వుంది . గమనించాల్సిన అవసరం వుంది . చేనేత కార్మికులను ఆదుకోవలసిన అవసరం వుంది చేనేత మంత్రిగారు స్పంధించి న్యాయం చేయవలసిన అవసరం వుంది . ఈరోజు గీత కార్మికుల సమస్య చూస్తే, దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 12 వేలకు పైగా సొసైటీలు వున్నాయి . 7,304 దుకాణాల ద్వారా దాదాపు 1009 కోట్లు రాబడి ప్రభుత్వానికి వస్తున్నప్పుడు గీత కార్మికుల సొసైటీలను ఎక్సైజు శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేకంగా గీత కార్మికుల కార్పొరేషన్‌ను ఎందుకు ఏర్పాటు చేయాలి ?
మ. 1.20

అదే విధంగా ప్రభుత్వ జి.వొ 599 ప్రకారం రాష్ట్రంలోని ప్రతి గీత కార్మికుల సొసైటీకి 5 ఎకరాలు కేటాయించి, తాటి, ఈత చెట్లు పెంచుకునే అవకాశం ఇస్తామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన, అనేక సొసైటీలకు కావలసిన స్థలం కేటాయించకుండా, తాటి, ఈత చెట్లను పెంచుకునే అవకాశాలు కల్పించకుండా ఉంది. బ్రిటిష్ కాలం నుంచి గల ఎక్సైజ్ చట్టంలో మార్పులు తెస్తామని అన్నారు. 3 రకాల పన్నులు వసూలు చేస్తున్నారు. చెట్టు పన్ను, వృత్తి పన్ను, అంటూ రకరకాల పన్నులు వేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించి, ఒకే రకమైన పన్నును, ఒకే విధంగా వెయ్యవలసి అవసరం ఉందని మనవి చేస్తున్నాను. సొసైటీలకు శాశ్వతమైన లైసెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది.

బలహీన వర్గాలకు గృహ నిర్మాణం విషయానికి వస్తే, గ్రామీణ ప్రాంతాలలో కానీ, పట్టణ ప్రాంతాలలో కానీ సమగ్ర విధానాన్ని ఈ సంవత్సరం ఇంత వరకూ ప్రభుత్వం సూచించకపోవడం, ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని తీసుకోకపోవడం మాత్రమే కాదు, స్పష్టంగా లేకపోవడం అనేక మందిని ఆందోళనకు గురి చేస్తోంది. గత సంవత్సరం కంటే గృహ నిర్మాణానికి సంబంధించి భారీ మొత్తాలను కేటాయించినట్లు చెప్పడం వాస్తవం కాదు. గృహనిర్మాణంలో ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ రెండూ కలిపి రు. 404 కోట్లు కేటాయిస్తే, రు. 225 కోట్లు మాత్రమే గతంలో ఖర్చు చేసినట్లు చెప్పారు. రు. 179 కోట్లు – యావరేజ్‌గా చూస్తే 42 శాతం ఆ యొక్క వర్గాలకు సంబంధించి, శాశ్వత గృహనిర్మాణానికి అవకాశం కల్పించలేకపోవడం బాధాకరమైన విషయం. రు. 523.50 కోట్లు ఈ సంవత్సరం పెట్టామని అన్నారు. రు. 112 కోట్లు పెంచామని అన్నారు. రావాల్సినది రావడం లేదు కానీ ప్రభుత్వం మాత్రం పెంచామని అనుకుంటోంది. గృహనిర్మాణ శాఖ మంత్రిగారు సమగ్రంగా మార్పులు తెచ్చి, సమగ్ర పథకం ప్రవేశపెడతామని అన్నారు. సంవత్సరానికి కొన్ని లక్షల ఇళ్లను నిర్మిస్తామని అంటున్నారు కానీ అది సత్యదూరంగా కనిపిస్తున్నది. దీనిని గమనించాలని కోరుతున్నాను. గత సంవత్సరంలో చూస్తే, జి.వొ. 77 ప్రకారం 80 వేల ఇళ్లను చేపడతామని అన్నారు. కానీ 50 వేల ఇళ్లను కూడా కట్టలేదు. పట్టణాలలో 20 వేల ఇళ్లను కట్టిస్తామని చెప్పింది. అయితే కేంద్ర ప్రభుత్వం యొక్క ఇందిరా ఆవాస యోజన పథకం క్రింద 58,859 ఇళ్లను కేటాయిస్తే, రెండు సంవత్సరాలలో 29,429 ఇళ్లను మాత్రమే ఈ రోజున నిర్మించడం జరిగింది. ఆ రకంగా చెయ్యడం భావ్యం కాదు. గ్రామాలలో కట్టించే ఇళ్లలో 17,500 చూపిస్తున్నారు, అది సమంజసం కాదు. యూనిట్ కాస్ట్‌ను పెంచాలి. రు. 7 వేలు ప్రభుత్వం సబ్సిడీని ఇచ్చింది. రు. 500 యజమాని కట్టాలి. రు. 10 వేలు లోన్ ఉంటుంది. ఈ యూనిట్ కాస్ట్‌ను పెంచవలసిన అవసరం ఉంది. పట్టణాలలో పేద ప్రజల కోసం ఇళ్ల నిర్మాణ కార్యక్రమం నామమాత్రంగా సాగుతోంది. ప్రాథమిక అవసరాలయిన మంచినీరు, డ్రైనేజి, ఎలక్ట్రిసిటీకి కనీసం రు. 50 వేలు అవసరం. పట్టణాలలో ఉండే మురికివాడల ప్రజల కోసం, బలహీన వర్గాల గృహ నిర్మాణం కోసం రు. 50 వేలు పెంచవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఆ దిశలో ఈ బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం యుద్ధప్రాతిపదిక మీద చేపట్టి, స్పీడప్‌చెయ్యవలసిందిగా కోరుతున్నాను

మహిళా శిశు సంక్షేమం క్రింద ఈ శాఖకు ప్లాన్, నాన్ ప్లాన్‌లో రు. 296.54 కోట్లు కేటాయిస్తే, రు. 194.35 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రు. 102 కోట్ల వరకూ ఖర్చు చెయ్యకుండా ఉన్నారు. ప్రభుత్వం ఆ నిధులను విడుదల చెయ్యలేదు. ఏ విధంగా స్త్రీల ఉద్ధరణ కోసం పాటుపడుతున్నామనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. అందులో కూడా ప్లాన్‌లో పౌష్టికాహారం

కోసం రు. 65.54 కోట్లు ఇచ్చి, దానిలో కేవలం రు. 25.5 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు కేంద్రం ద్వారా ఇచ్చే వేతనం తప్పిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏమీ ఇవ్వలేకపోతున్నారు. పిల్లల భోజనం కోసం చేసే ఖర్చులో రు. 50 కోట్లు మిగిల్చారు. ఎస్.సి ఆడపిల్లలకు రు. 4 కోట్లు పెట్టి, రు. 1 కోటి మాత్రమే ఖర్చు చేశారు.

మహిళా శిశు సంక్షేమం క్రింద ఈ శాఖకు ప్లాన్, నాన్ ప్లాన్‌లో రు. 296.54 కోట్లు కేటాయిస్తే, రు. 194.35 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రు. 102 కోట్ల వరకూ ఖర్చు చెయ్యకుండా ఉన్నరు. ప్రభుత్వం ఆ నిధులను విడుదల చెయ్యలేదు. ఏ విధంగా స్త్రీల ఉద్ధరణ కోసం పాటుపడుతున్నామనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. అందులో కూడా ప్లాన్‌లో పౌష్టికాహారం కోసం రు. 65.54 కోట్లు ఇచ్చి, దానిలో కేవలం రు. 25.5 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు కేంద్రం ద్వారా ఇచ్చే వేతనం తప్పిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏమీ ఇవ్వలేకపోతున్నారు. పిల్లల భోజనం కోసం చేసే ఖర్చులో రు. 50 కోట్లు మిగిల్చారు. ఎస్.సి ఆడపిల్లలకు రు. 4 కోట్లు పెట్టి, రు. 1 కోటి మాత్రమే ఖర్చు చేశారు.

గ్రామీణాభివృద్ధిలో సాంఘిక భద్రత క్రింద, వృద్ధాప్య ఫించను క్రింద రు. 111.83 కోట్లు ఇస్తే, రు. 74.55 కోట్లు ఖర్చు చేసి, రు. 37 కోట్లు తగ్గించారు. ఈ పింఛను విషయంలో ఏ మాత్రం కూడా కోత లేకుండా అవసరాల మేరకు పెంచవలసినది పోయి, కోత పెట్టడం భావ్యం కాదు. మహిళా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ విషయంలో రు. 28 కోట్ల నుంచి రు. 9 కోట్లకు కుదించారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థికాభివృద్ధి కోసం, వారు కూడా ఈ సమాజంలో అన్ని రంగాలలో ముందుకు రావాలి, ఆర్థికంగా, సామాజికంగా పైకి రావాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ యొక్క రివాల్వింగ్ ఫండ్ విషయంలో సక్రమంగా కేటాయించకపోతే, వారు చేసే కార్యక్రమాలకు తగిన ప్రోత్సాహం లేక, నీరుకారిపోయే ప్రమాదం ఉంది. కనుక ఆ గ్రూప్స్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. అనేక గ్రూప్స్‌లో ఈ రోజున అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు. విద్యాపరంగా కానీ, సామాజికంగా కానీ వారు ముందుకు వస్తున్నారని అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కావలసిన బడ్జెట్‌ను కేటాయించి, ప్రోత్సహించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మైనారిటీల విషయంలో సభకు కొన్ని విషయాలు స్పష్టంగా చెప్పాలి. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. అది నామమాత్రంగానే ఉంది. దానికి కావలసిన నిధులు కేటాయించలేకపోతున్నారు. ఈ వర్గాల వారి కోసం కొన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆదరణ, చేయూత, ముందడుగు, రోష్నీ వంటి పథకాలు ఒకటిన్నర సంవత్సరం నుండి ఏ మాత్రం కూడా అమలులో లేవు. గతంలో ఆదరణ పథకం ప్రవేశపెట్టి, నాసిరకమైన పరికరాలను ఇచ్చి, అందులో అవకతవకలు జరిగాయని, అధికారులు అవినీతికి పాల్పడ్డారని, చర్య తీసుకుంటామని, పరికరాల నాణ్యత పెంచుతామని, సమగ్రంగా మార్పులు తెస్తామని చెప్పారు. గత సంవత్సరం రు. 80 కోట్లు కేటాయిస్తే, చివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా, రు. 50 కోట్లతో క్రొత్త స్కీము టేకప్ చేస్తామని చెప్పారు. రు. 30 కోట్లు పాత బకాయిలకు ఇచ్చి, పథకాన్ని కొనసాగిస్తామని చెప్పినా, చెయ్యలేకపోయారు. ఆదరణ పథకం కానీ, ముందడుగు కానీ,చేయూత కానీ, రోష్నీ కానీ వీటిని కొనసాగించడానికి కావలసిన వనరులు సమకూర్చి, కావలసిన నిధులు కేటాయించి, ఆ వర్గాల వారి ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడవలసిన అవసరం ఉంది. రోష్నీ పథకం ఒకటిన్నర సంవత్సరం నుంచీ అమలులో లేదు. వక్ఫ్ బోర్డ్ ప్రాపర్టీస్‌ను రీసర్వే చెయ్యాలి. భూకబ్జాదారులు కబ్జా చేసి, వక్ఫ్ భూములను స్వాహా చేసి, ఏ రకంగా స్వంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారో సమగ్రంగా విచారణ చేసి, రీసర్వే చెయ్యవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా విజన్-2020 ప్రకారం మైనారిటీస్ అప్‌లిఫ్ట్‌మెంట్ కోసం ప్రోత్సహించకపోవడాన్ని గమనించాలి. ఈ రోజు అనేక రాజకీయ పార్టీల వారు ఈ వర్గాల వారి అభివృద్ధికి పాటుపడుతున్నామని చెబుతున్నారు. వారిని ఎన్నికలకు ముందు వోటర్స్‌గా పరిగణిస్తున్నారు, ఎన్నికల తరువాత వారిని ఏ విధంగా విస్మరిస్తున్నారనేది గమనించవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ వారు మైనారిటీలకు వత్తాసు పలికి, వారి కోసం ఆ కార్యక్రమం చేస్తాము, చేస్తున్నాము అని చెప్పి, వారిని కేవలం వోటర్స్‌గా మాత్రమే పరిగణించారు కానీ వారి జీవన స్థితిగతులలో మార్పు తెచ్చే ప్రయత్నం ఏ మాత్రం చెయ్యలేదని అనడంలో సందేహం

లేదు. ఈ వర్గాల అభివృద్ధి కోసం అందరం ఆలోచించి, సమగ్రంగా ఒక నిర్ణయానికి రావాలి. కేవలం వారిని వోటర్స్‌గా కాకుండా, వారి జీవన స్థితిగతులను మార్పు చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి. ఆ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గిరిజనులకు సంబంధించి 1/71 యాక్ట్ విషయంలో స్పష్టంగా మంత్రిగారు హామీ ఇవ్వాలి. దీనిలో మార్పులు తెస్తామని, సరైన సవరణ తెస్తామని ప్రభుత్వం అంటున్నది. గిరిజనులలో అభద్రతా భావాన్ని తొలగించడానికి ప్రభుత్వం ఆ దిశలో ప్రయత్నం సాగించాలి.

మ. 1.30

ఈ విధంగా అన్ని విషయాలలో కూడా కావలసిన బడ్జెటును కేటాయించి అవసరమైన నిధులను కేటాయించి, కేటాయించిన నిధులను ఖర్చు చేసే రీతిలో ఆ పథకాలను కొనసాగించాలని, మధ్య దళారులకు, మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం లేకుండా నేరుగా సమాజంలో ఉన్న అర్హులైన వ్యక్తులకు అందజేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:- సభను సాయంత్రం గంటలు 4.30 వరకు వాయిదా వేస్తున్నాను.
(సభ తిరిగి సాయంత్రం 4.30 గంటలకు సమావేశముగుటకు గాను మధ్యాహ్నం 1.32 నిముషములకు వాయిదా పడినది)

---

(సభ తిరిగి సాయంత్రం గం . 4.30కి సమావేశమైంది)
(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

## ప్రభుత్వ ప్రతిపాదన
## ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ ఉపసంహరణ గురించి

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా , మనం ఐదు బిల్స్ తీసుకుంటున్నాము. అందులో యింపార్టెంట్ బిల్స్ కూడా వున్నాయి. మేజర్ అపోజిషన్ వారు సస్పెండ్ అయినందున, సస్పెన్షన్‌ను రివోక్ చేసినట్లయితే , వారు కూడా డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేస్తారు. రివోక్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం . అందువల్ల సస్పెన్షన్ రివోక్ చేసి వారిని పిలిపించవలసిందిగా మేము ప్రతిపాదిస్తున్నాము.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రతిపక్షాల వారి అభిప్రాయాలను కూడా వినాలనేది గవర్నమెంట్ ఆలోచన. ఉదయం అనుకోని పరిస్థితుల్లో సస్పెండ్ చేయవలసి వచ్చింది. గౌరవసభ్యులు చెప్పిన దానికి మాకు అభ్యంతరం లేదు. ప్రధానమైన బిల్స్ వున్నాయి. సస్పెన్షన్ రివోక్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు.

MR. DEPUTY SPEAKER: That is what they are demanding. If the Government considers it the suspension can be revoked.

శ్రీ వై. రామకృష్ణుడు: ఇంపార్టెంట్ బిల్స్ వున్నందున సస్పెన్షన్‌ను రివోక్ చేయడానికి అభ్యంతరం లేదు. వారు వచ్చి పార్టిసిపేట్ చేస్తే దట్ విల్ బి మోర్ అప్రాప్రియేట్.

మిస్టర్ డెప్యూటీస్పీకర్: గవర్నమెంట్ అంగీకరించింది కాబట్టి the suspension can be revoked.

SRI Y. RAMAKRISHNUDU: We have no objection.

MR. DEPUTY SPEAKER: If that is the mood of the House the suspension can be revoked.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I beg to move:

> "That under proviso to sub-rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the suspension in respect of the following Members who are suspended from the service of the House for today, the 22nd March, 2001 be revoked:

Smt.Aruna Kumari, Galla, Sri Bhudda Prasad, M, Sri Chandrasekhar, S, Sri Chenga Reddy, R, Dr.Chinna Reddy, G, Sri Diwakar Rao, N, Sri Diwakara Reddy, J.C, Sri Fareeduddin, Sri Gopal, D, Sri Goverdhan,B, Sri Gurunatha Reddy, Sri Hanumantha Rao, M, Smt.P.Sabitha, Sri Indrakaran Reddy, A, Sri Jagan Mohan Rao, P, Sri Jaleel Khan, Sri Kiran Kumar Reddy, , Sri Kista Reddy, P, Sri Krishna Murthy, J, Sri Krishna Rao, J, Smt.Kuthuhalamma, G, Sri Lakshminarayana, Kanna, Sri Lakshmaiah, P, Sri Mareppa, M, Dr.Mysoora Reddy, M.V, Sri Nagender, D, Sri Narayana Reddy, B, Sri Peddakonda Reddy, K, Sri Pitchi Reddy, S, Sri Prabhakara Reddy, K, Sri Prasada Rao, D, Sri Purushothama Reddy, U, Sri Raghuveera Reddy, N, Sri Raghya Naik, D, Sri Rajalingam, N, Dr.Rajasekhara Reddy, Y.S(Leader of Opposition), Smt.Rajyalakshmi, N, Sri Ramakrishna Reddy, Ch, Sri Rama Mohan Rao, J, Sri Rao, G.S, Sri Ratnakar Rao, J, Sri Redya Naik, D.S, Sri Sambasiva Raju, P, Sri Sanyasi Appala Naidu, T, Sri Satyanarayana Goud, K, Sri Satya Rao, B, Sri Sivarama Reddy, Y.G, Sri Sivvunnaidu, M, Sri Srinivas, D, Sri Srinivasu, R, Sri Sudershan Reddy, Smt. Suneetha Reddy, V, Smt.Surekha, K, Sri Suresh Reddy, K.R, Dr.Thippeswamy, M, Sri Varada Rama Rao, V, Sri Venkat Reddy, K, Sri Venkata Ramana Rao, M, Sri Venkata Reddy, G, Sri Venkata Reddy, R, Sri Venkateswar,B, Sri Venkateswara Rao, Pinnamaneni, Sri Venkateswara Rao, Vanama, Sri Venugopala Reddy, P, Sri Vijaya Rama Raju, S, Sri Vittal Reddy, A, Sri Vivekananda Reddy, Anam and Sri Younis Sulthan."

MR. DEPSUTY SPEAKER: Motion moved. The question is:

> "That under proviso to sub-rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the suspension in respect of the following Members who are suspended from the service of the House for today, the 22nd March, 2001 be revoked:

Smt.Aruna Kumari, Galla, Sri Bhudda Prasad, M, Sri Chandrasekhar, S, Sri Chenga Reddy, R, Dr.Chinna Reddy, G, Sri Diwakar Rao, N, Sri Diwakara Reddy, J.C, Sri Fareeduddin, Sri Gopal, D, Sri Goverdhan,B, Sri Gurunatha Reddy, Sri Hanumantha Rao, M, Smt.P.Sabitha, Sri Indrakaran Reddy, A, Sri Jagan Mohan Rao, P, Sri Jaleel Khan, Sri Kiran Kumar Reddy, , Sri Kista Reddy, P, Sri Krishna Murthy, J, Sri Krishna Rao, J, Smt.Kuthuhalamma, G, Sri Lakshminarayana, Kanna, Sri Lakshmaiah, P, Sri Mareppa, M, Dr.Mysoora Reddy, M.V, Sri Nagender, D, Sri Narayana Reddy, B, Sri Peddakonda Reddy, K, Sri Pitchi Reddy, S, Sri Prabhakara Reddy, K, Sri Prasada Rao, D, Sri Purushothama Reddy, U, Sri Raghuveera Reddy, N, Sri Raghya Naik, D, Sri Rajalingam, N, Dr.Rajasekhara Reddy, Y.S(Leader of Opposition), Smt.Rajyalakshmi, N, Sri Ramakrishna Reddy, Ch, Sri Rama Mohan Rao, J, Sri Rao, G.S, Sri Ratnakar Rao, J, Sri Redya Naik, D.S, Sri Sambasiva Raju, P, Sri Sanyasi Appala

Naidu, T, Sri Satyanarayana Goud, K, Sri Satya Rao, B, Sri Sivarama Reddy, Y.G, Sri Sivvunnaidu, M, Sri Srinivas, D, Sri Srinivasu, R, Sri Sudershan Reddy, Smt. Suneetha Reddy, V, Smt.Surekha, K, Sri Suresh Reddy, K.R, Dr.Thippeswamy, M, Sri Varada Rama Rao, V, Sri Venkat Reddy, K, Sri Venkata Ramana Rao, M, Sri Venkata Reddy, G, Sri Venkata Reddy, R, Sri Venkateswar,B, Sri Venkateswara Rao, Pinnamaneni, Sri Venkateswara Rao, Vanama, Sri Venugopala Reddy, P, Sri Vijaya Rama Raju, S, Sri Vittal Reddy, A, Sri Vivekananda Reddy, Anam and Sri Younis Sulthan."

(Pause)

The motion was adopted and the suspension was revoked.

MR. DEPUTY SPEAKER: The Members can attend the House. నర్సింహయ్య గారూ, కాంగ్రెస్ వారు సభలో లేరు కాబట్టి స్టాట్యుటరీ రిజొల్యూషన్‌ను మూవ్ చేయండి.

## చట్టబద్ధ తీర్మానము

## 2000, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి చెట్లు ఆర్డినెన్సు (ఆం . ప్ర. ఆర్డినెన్సు నెం . 15/2000) ను నిరాకరిస్తూ

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

> "That this House disapproves the Andhra Pradesh Water, Land and Trees Ordinance, 2000 (A.P.Ordinance No.15 of 2000) promulgated by the Governor on 15th December, 2000."

MR. DEPUTY SPEAKER: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

## 1. 2001, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి చెట్లు బిల్లు (ఎల్.ఎ. బిల్లు 12/2001)

SRI Ch.AYYANNA PATRUDU: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved. I request the Minister for Forests to explain the salient features of the Bill.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్లు బిల్లు 2001 ని ప్రవేశపెట్టడానికి ముఖ్య కారణం , ఈరోజు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించడమే కాకుండా , వాతావరణ సమతుల్యాన్ని కాపాడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది. ఆంధ్రప్రదేశ్ విజన్ 2020లో తెలిపిన ప్రకారం గత 50 సంవత్సరాల కాలంలో నీటి నిల్వలు 50 శాతం తగ్గిపోయిన విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ వాతావరణ పరిరక్షణ, భూగర్భ జలాలు, ఉపరితల నిల్వలు మరియు నియంత్రణ రోజు రోజుకు తగ్గుతున్న విషయం మనందరికి తెలుసు. మన రాష్ట్రంలో సగటు వర్షపాతం 896 మి.మి. కాగా, అందులో కేవలం 9 శాతం మాత్రమే భూమిలోనికి యింకి భూగర్భజలాలుగా మారుతున్న విషయం చూస్తున్నాము. 1993లో జరిగిన పరిశీలన ప్రకారం మన రాష్ట్రంలో 15 మండలాలు అతితక్కువ భూగర్భ జలాలుగల మండలాలుగాను, 51 మండలాలు పాక్షిక డార్క్ మండలాలుగాను, 35 మండలాలు ఉప్పునీటితో నిండినవిగాను, 49 మండలాలు గ్రే మండలాలుగాను ప్రకటింపబడిన విషయం మనవిచేస్తున్నాను. అతి తక్కువగా వున్న భూగర్భ జలాలు పారిశ్రామిక అవసరాలు, గృహ అవసరాలు, వ్యవసాయ అవసరాలు వీటన్నింటి మూలంగా ఏర్పడుతున్న కాలుష్యం కారణంగా ఇతర అవసరాలకు ఉపయోగించడానికి వీలులేకుండా వున్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ తరానికే కాకుండా, రాబోయే తరాల వారికి కూడా త్రాగడానికి మంచినీరు అందించవలసిన బాధ్యత మనందరి పైన వుంది. ఆ వుద్దేశంతో మన ముఖ్యమంత్రి గత అసెంబ్లీలో దీనికి సంబంధించి ఎనౌన్స్ చేయడం జరిగింది. ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర స్థాయిలో మునిసిపల్ శాఖామాత్యులు మీటింగ్స్ కన్వీన్ చేసి , అందరి సలహాలు తీసుకోవడం జరిగింది. క్యాబినెట్ మీటింగ్‌లో కూడారెండుసార్లు చర్చించడం జరిగింది. సబ్ కమిటీలో కూడా చర్చించిన తరువాత బిల్ తేవడం జరిగింది. నీరు మరియు చెట్ల సం రక్షణ చట్టాలు వున్నాయి. జలవనరులు, చెట్ల అభివృద్ధి , సంరక్షణ కోసం చట్టాలు లేవు. మానవుని మనుగడకు ఆధారపడుతున్న జల,భూ సంరక్షణ, వన సంరక్షణ, అభివృద్ధికి సంబంధించిన సమగ్రచట్టం అమలు చేయాలనే వుద్దేశంతో , పట్టణ, గ్రామ ప్రాంతాలకు సమానంగా ఉపయోగపడాలనే వుద్దేశంతో ఈ బిల్లు తేవడం జరిగింది. చట్టం తేవడం కోసం రాష్ట్ర స్థాయిలో మంత్రిగారితో ఒక కమిటీని వేయడం జరిగింది. కమిటీ మెంబర్స్‌గా నాన్‌అఫిషియల్స్‌ను కూడా వేయడం జరిగింది. వారి ద్వారా రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాలను అమలుచేయడం కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. జిల్లా స్థాయిలో,మండల్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నీటిసంరక్షణ కొరకు చట్టంలో పొందుపరచిన విషయం మనవిచేస్తున్నాను. చట్టాన్ని యిమీడియేట్‌గా అమలుచేయాలనేది ప్రభుత్వం ఆలోచన. శాసనసభ సమావేశంలో లేనందున రాష్ట్ర గవర్నర్ గారు ఆర్డినెన్స్ యివ్వడం జరిగింది. తదుపరి శాసనసభ ఆమోదం కోసం ఈ బిల్లు తేవడం జరిగింది. అంతే కాకుండా ఈ కమిటీలు కొన్ని ముఖ్య విషయాలు చేస్తాయి. నీటి సంరక్షణ, భూ సంరక్షణ, వనసంరక్షణతోబాటు నీటి వనరులు, భూవనరులు, వనాలు, నీటి సంరక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలను కమిటీ ద్వారా తీసుకోవడంజరుగుతుంది. ఈ చట్టాన్ని అమలుచేయడంలో ఆంధ్రప్రదేశ్ నీరు,భూమి, చెట్లు ప్రాధమిక అథారిటీ జిల్లా, మండల స్థాయిలో సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో జలవనరుల ఎంపిక, బావులను తవ్వినట్లయితే రాష్ట్రంలో ఎన్ని బావులున్నాయో వాటిని రిజిస్టర్ చేయడం జరుగుతుంది. అంతే కాకుండా కొత్త బావులను తవ్వాలంటే, భూగర్భంలో వాటర్ వుందో, లేదో అనే విషయంలో అనుమతి, సర్టిఫికేట్ తీసుకున్న తరువాతనే కొత్త బావులను తవ్వుకోవాలని చట్టంలో పెట్టుకోవడం జరిగింది. భూగర్భ జలాలు తక్కువగా వుండే ప్రాంతాలలో జల వాడకాన్ని నిషేధించడం జరుగుతోంది. అంతే కాకుండా కొత్త బావులకు మోటర్ సెట్స్ పెట్టవలసిన అవసరం వస్తే, ట్రాన్స్‌కో ద్వారా పర్మిషన్ తీసుకొన్నతరువాతనే బావులు తవ్వే అవకాశం వుంటుందని చట్టంలో పొందుపరచడం జరిగింది.

సా.4.40

అంతేకాకుండా ఈ చట్టాన్ని కార్పోరేషన్, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కట్టుదిట్టంగా అమలు చేయడం కోసం, ఎవరైనా కొత్తగా ఇల్లు కట్టుకోవాలనుకొన్నప్పుడు వర్షపు నీటిని నిలువ చేసేందుకు గాను ఇంకుడు గుంతలు వంటి స్ట్రక్చర్స్ కంపల్సరీగా

ఉన్నప్పుడే ఇంటి ప్లాన్ ఆమోదించాలనే నిబంధనను ఈ బిల్లులో పెట్టడం జరిగింది. అంతేకాకుండా, కర్మాగారాల నుండి, అపార్టుమెంట్లు నుండి వచ్చే నీటిని రీసైక్లింగ్ చేసి, అదే నీటిని పొదుపు చేసి తిరిగి ఉపయోగించుకోవాలనే నిబంధనను కూడ ఇందులో పెట్టడం జరిగింది. అంతేకాకుండా పారిశ్రామిక వాడల నుండి విడుదల చేయబడే నీరు భూగర్భజలాల్ని కలుషితం చేయకుండా ఉండే విధంగా ఆయా పరిశ్రమల నుండి డైరక్టుగా నీటిని బయటకు వదలకుండా చూడటం జరుగుతుంది. ఈ విషయంలో భూసార పరీక్షలు కూడ నిర్వహించడం జరుగుతుంది. అంతేకాకుండా జలశయాల్ని, చెరువుల్ని వారసత్వపు ఆస్థిగా ప్రకటించి, వాటిని సంరక్షించడం కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించడం కోసం ఇందులో క్లాజ్ పెట్టడం జరిగింది. గ్రామ స్థాయిలో చెరువులకు, రిజర్వాయర్లకు గండ్లు పడినట్లయితే, ఆ గండ్లును ఈ కమిటీ ద్వారానే పూడ్చించి, ఆ అమౌంట్‌ను మొత్తం సాగునీటి సంఘాల ద్వారా రికవరీ చేసే క్లాజ్‌ను ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ప్రయివేట్ మరియు ప్రభుత్వ భూముల్లో గాని, వాటికి సంబంధించిన నీటి వనరుల నుండి కాని ఇసుకను త్రవ్వకాన్ని నిషేధించే క్లాజ్‌ను కూడ ఇందులో పెట్టడం జరిగింది. అదే విధంగా వన్యప్రాణుల్ని, వన్యప్రాణులు నివసించే స్థలాల్ని పరిరక్షించేందుకు కూడ అవకాశాన్ని ఇందులో పెట్టడం జరిగింది. అంతేకాకుండా చెట్లను నరికి తద్వారా ఏర్పడే ఖాళీ స్థలంలో కనుక ఇల్లు కట్టుకుంటున్నట్లయితే, పాత చెట్టు స్థానంలో మరో కొత్త మొక్కను నాటినట్లుగా చూపించితేనే ఇంటి ప్లాన్ ఆమోదించాలనే నిబంధనను కూడ ఇందులో పెట్టడం జరిగింది. అదే విధంగా ప్రతి ఇంటిలోనూ మొక్కల్ని విధిగా పెంచాలని కూడ ఇందులో పెట్టడం జరిగింది. అంతేకాకుండా వ్యవసాయ భూముల్లో కంపల్సరీగా మొత్తం వ్యవసాయ భూమి విస్తీర్ణంలో 5 శాతం చెట్లు పెంచాలనే నిబంధనను పొందుపరచడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో కాని, రహదార్లు వెంట గాని చెట్లు నాటే కార్యక్రమాన్ని ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. దశల వారీగా మేకల పెంపకాన్ని తగ్గించి వాటి స్థానే గొర్రెల పెంపకాన్ని పెంచి, వాటన్నింటిని ఒకే కొట్టం దగ్గర పెంచే విధంగా ఈ బిల్లు ద్వారా చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉంది. తద్వారా మొక్కల నాశనాన్ని అరికట్టవచ్చును. ఈ చట్టాన్ని ఉల్లంఘించే వారి నుండి 1000 రూ.ల నుండి 5,000 రూ.ల వరకు జరిమాన విధించే క్లాజును కూడ ఇందులో పెట్టడం జరిగింది. అంతేకాకుండా, పబ్లిక్ వాటర్ సిస్టమ్‌ను కాని, వాటర్ పాండ్‌ను కాని ఉద్దేశ్యపూర్వకంగా మార్పులు చేసినా, డిస్ట్రక్ట్ చేసినా అట్టి వారి నుండి 5 వేలు నుండి 50 వేల రూ.ల వరకు జరిమానా వసూలు చేసే అధికారాన్ని ఈ బిల్లు ద్వారా కల్పించడం జరుగుతుంది. అదే విధంగా ఎట్టి అనుమతి లేకుండా, ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైన చెట్లను నరికితే వారి నుండి 1000 రూ.ల నుండి 10,000 రూ.ల వరకు జరిమానా వసూలు చేయడం జరుగుతుంది. ఎవరైన ఈ విధంగా చట్టాన్ని రెండు, మూడు సార్లు ఉల్లంఘించినట్లయితే, ఇప్పుడు చెప్పిన పెనాల్టీస్‌ను రెండింతలు చేసి వసూలు చేయడం జరుగుతుంది. ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అందుకు ఉపయోగించిన మెషినరీని కాని, వెహికల్స్‌ను కాని మూవబుల్ ప్రాపర్టీని కాని సీజ్ చేసేందుకు ఈ చట్టం ద్వారా నియమింపబడిన అధికారికి అధికారం ఉంటుంది. ఈ చట్టం ప్రకారం ఎవరికి అయినా అన్యాయం జరిగింది అనిపిస్తే, వారు అప్పీలు చేసుకొనే అవకాశాన్ని కూడ ఇందులో పొందుపరచడం జరిగింది. మండలస్థాయిలో అన్యాయం జరిగిందనిపిస్తే జిల్లా స్థాయి కమిటీకి, జిల్లా స్థాయిలో జరిగితే రాష్ట్ర స్థాయి కమిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. ఈ విధంగా ఒక మంచి ఉద్దేశ్యంతో రాబోయే తరం వారికి మంచి నీరు, ఆరోగ్యంగా జీవించడానికి గాను స్వచ్ఛమైన గాలి, వాతావారణం అందించేందుకు గాను ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. కాబట్టి గౌరవ సభ్యులందరూ కూడ మంచి ఉద్దేశ్యంతో ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. వారి యొక్క మంచి సలహాలను కూడ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును చూస్తే చాల మంచి బిల్లు అని ....సరే మాటల వరకు. దీంట్లో మాత్రం ప్రాథమిక హక్కును కోల్పోతున్నాడు సహజంగా ఉన్నటువంటి వనరుల మీద మనిషి. ఇంతకంటె తప్పుడు బిల్లు , ప్రజా వ్యతిరేక బిల్లు మరొకటి ఉండదు.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం, అంతరాయం )

ఎందుకంటే అధ్యక్షా, ఇందులో పెట్టిన కొన్ని క్లాజులను చూసినట్లయితే ఎంత ప్రజా వ్యతిరేక బిల్లో అర్థమవుతుంది.

Chapter -2 - Constitution of Andhra Pradesh Water, Land and Trees Authority.

కు సంబంధించి, క్లాజ్ 3(బి)లో చెపుతున్నారు–Three Members of the State Legislative Assembly nominated by the Government. అంటే ఎవరు వీరు? అపోజిషన్ పార్టీకి చెందిన వాళ్లను నియమిస్తారా, లేక స్వపక్షీయుల్ని నియమిస్తారా? దాని గురించి ఇందులో సరైన వివరణ లేదు. రెండవది, Three Professors of whom one each from the faculties of Life Sciences, Geophysics and Engineering & Technology from the Universities in the State nominated by the Government for a two year term by rotation. ఈ ప్రొఫెసర్స్‌ను ఏ ప్రాతిపదికన తీసుకొంటారు? సీనియార్టీ బేసిస్‌గా చేసుకొని తీసుకొంటారా లేక ఏ విధంగా తీసుకొంటారో ఇందులో వివరించలేదు. ఇంకొక విషయం చెపుతున్నారు అధ్యక్షా....మెంబర్స్‌ను నామినేట్ చేస్తామన్నారు. క్లాజ్ కె లో Three experts in the field of water and soil conservation and economics nominated by the Government. ఈ ఎక్స్‌పర్ట్స్ ఎవరు? ఎక్కడ నుండి తీసుకొంటారు. ఎట్టి వివరణ లేదు. Such other non-official persons not exceeding five in number who, in the opinion of the Government are interested in the conservation of land based natural resources of whom one shall be a tribal and one woman. ఇదేమిటి? వారిని ఏ రకంగా తీసుకొంటారో వివరణ లేదు. అసలు ఈ కమిటీని కానిస్టిట్యూట్ చేయడంలోనే పూర్తిగా పక్షపాతంతో వ్యవహరించే పరిస్థితి కనపడుతున్నది ఎందుకంటే, There must be specific clauses. ఫలానా వాళ్లను ఫలానా పద్ధతిలో పెడతాం అనేది ఎక్కడా కనపడటం లేదు. ఈ విధంగా అనేక లొసుగులు ఈ బిల్లులో ఉన్నాయి. దాని వల్ల చిక్కులు రావడానికి అవకాశం ఉంది. ఇదే పద్ధతిలో కనుక ఈ బిల్లును మనం పాస్ చేసుకొన్నట్లయితే అది పూర్తిగా పాలకపక్షానికి సంబంధించిన వారినే నామినేట్ చేసుకోవడానికి అవకాశం కల్గుతుంది. ఈ రోజున మీరు అధికారంలో ఉండవచ్చు. రేపు మరొకరు ఉండవచ్చు . ఇది ఆఖరుకు భస్మాసురహస్తం మాదిరిగా తయారవుతుంది కాబట్టి దాని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. షెడ్యూల్ మూడుకు సంబంధించి గ్రౌండ్ వాటర్ ప్రొటెక్షన్‌కు సంబంధించి క్లాజులను చూస్తే, పరిస్థితి మరింత దయనీయంగా ఉంది.

సా. 4.50

ఇది మరీ దయనీయంగా వుంది . స్వర్గీయ రామా రావుగారు ఒకసారి చెప్పారు. మాట కంటే పంచ భూతాలు ప్రధానమైనవి. గాలి, నీరు, నిప్పు, ఆకాశం, భూమి. అంత ప్రధానమైన నీటికి మనం ఎంతో రిస్ట్రిక్షన్స్ పెడుతున్నాము. రామారావు గారు దేవుడిచ్చిన నీటికి పన్నేమిటి అన్నారు. అంటే మనం వారికి వారసులు అంటున్నాను. చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకుంటున్నాము. ఇది కూడా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. అందువల్ల క్లాజ్ –8 All ground water resources in the State shall be regulated by the Authority, subject to any general or special directions issued in this behalf by the Government. అంటే ఏరకంగా రాష్ట్రంలో ఇప్పుడు ఎంత దయనీయమైన పరిస్థితి వుంది. బావులు ఎన్ని వున్నాయి, కరెంటు మోటర్లు ఎన్ని వున్నాయి? ఎన్ని రాబోతున్నాయి? వాటన్నింటినీ రిజిస్టర్ చేసుకోవాలి అన్నారు. అప్పుడు ఆథరైజ్డ్ కనెక్షన్‌గా వుండేది. ఇకపోతే దీనికి సంబంధించిన Clause 9. The Designated Officer, with the approval of the Authoriy, may prohibit in any particular area water pumping by individuals... డిసిగ్నేటెడ్ ఆఫీసర్లు అన్ని రకాలుగా ఈ వాటర్‌కు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేయడానికి, వారు నిధులను సమకూర్చుకోవడానికి వీలు వుంది. మరి యింత యాంబిగ్యుటీ ఉంది. అన్ని రకాల నష్టం జరుగుతుంది. మరి ఇది చిన్న బిల్లా, ఎలా అవుతుంది? ఇకపోతే ప్రతి భూ యజమాని విషయంలో తన సొంత భూముల గురించి క్లియర్‌కట్‌గా చెప్పారు. అంటే ఒక బోరు వుంటే అంతకంటే ఎక్కువ వేసుకోవడానికి వీలు లేదు. ఇంకోటి వేసుకుంటే అథారటీల నుంచి పర్మిషన్ తీసుకోవాలి. తమరికి తెలుసు. మెట్ట ప్రాంతం నుంచి వచ్చారు. నేను తమ ద్వారా ప్రభుత్వాధికారులను కోరుతున్నాను. అయ్యా, ఒక బోరు వేస్తే నీరు పడే దాఖలాలు నేను చూసిన ఈ 20 సంవత్సరాలలో ఎక్కడా లేవు. అంటే ఒక్క బోర్‌వెల్‌ను వేసి ఆ భూమిని అమ్ముకోమని చెపుతున్నారా? ఏమి చేయమంటారు? ఈ విషయాన్ని కూడా ఆలోచించండి. తెలంగాణా ప్రాంతానికి

సంబంధించి గాని, వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోనూ, ఆంధ్రలో కొన్ని ఏరియాలలో ఒక్క బోర్ ఎక్కడా పడలేదు. గోదావరి ప్రక్కన వున్న తూర్పు గోదావరి జిల్లాలో మేము ఒక ప్రాంతాన్ని చూశాము. అక్కడ ఒక్క బోరు పడుతుందన్న గ్యారంటీ లేదు. అందుకని ఒక బోర్ తర్వాత మిగిలినది వేయవద్దని రిస్ట్రిక్షన్స్ పెట్టడం it is against the Fundamantal Rights of the individuals. ప్రాపర్టీ హక్కువుంది. ఆ ప్రాపర్టీ హక్కును ఎన్‌జాయ్ చేయడానికి పరోక్షంగా అడ్డగిస్తున్నారా, లేదా? అందువల్ల ఇంకో విషయం if it is a water source with hand pump or open well హ్యాండ్ పంపులు గానీ, ఓపెన్ గానీ వాటిని త్రవ్వాలంటే ముందు పర్మిషను తీసుకోవాలి. మేము ఫలానా చోట బావి తీస్తాము. దానికి సంబంధించి పర్మిషను కావాలని ఇప్పుడు క్లాజ్ –2 కు సంబంధించి any person who intends to sink a well for purpose of irrigation or drinking or for any other purpose within a distance of two hundred metres... ఇది ఎక్కడ సాధ్యపడుతుంది? 200 మీటర్స్ వాటర్ ప్రొటెక్ట్ చేయడం మంచిదే. రెగ్యులరైజ్ చేయడానికి ఈ చట్టం సరిపోతుంది ఆ పేరుతో 200 గజాల దూరం దాకా ఎవరు గానీ బోవెల్స్ వేయవద్దు అంటే అది సాధ్యపడుతుందా? ఇప్పటికే మన రాష్ట్రంలో 3 లక్షల పెండింగు అప్లికేషన్స్ ఎలక్ట్రిసిటీ బావుల విషయంలో వుంటే , కొత్తగా బోర్‌వెల్స్ వేసుకోవాలంటే పర్మిషన్సు అంటున్నారు. అది సాధ్యపడుతుందా? మొత్తం 1996 నుంచి ఇప్పటిదాకా యిచ్చినవి 97 వేలు. ఏటా 50 వేలు యిస్తున్నాము అన్నారు. దీనికి సంబంధించిన టెక్నికల్ ఆఫీసర్లను పెడతారట. వాళ్ల సలహాలను తీసుకుని దాని ప్రకారం చేయాలని అంటున్నారు. ఇంకా క్లాజు 10 లో public interest and also such other condition and the restriction as may be prescribed. ఏదున్నా దాన్ని ఖచ్చితంగా హ్యాండోవర్ చేసుకోవడానికి వీలు వుందని చెప్పారు. There must be specific description and definition. ఫలానా దగ్గర వుంటేనే ఫలానా పరిస్థితిలో ప్రివేల్ అయితేనే చేస్తామని చెప్పాలి. ఇది పబ్లిక్ ఇంట్రస్ట్‌తో కాన్‌స్టిట్యూట్ చేసిన కమిటీ అని మనం చెబుతున్నాము. ఎవరైనా ఒక మాట చెబుతారు. దానితో individuals can lose their rights. యిది కూడా ఆలోచించాలి. ఈ పరిస్థితిలో నీళ్లను మాత్రం ఎవరూ వాడుకోవద్దని అంటున్నట్లు వుంటుంది చెప్పే పరిస్థితి.

ఇప్పుడు వున్న పరిస్థితులలో సాంకేతిక సలహాలు తీసుకోవాలని అంటున్నారు. ఇది ఏ విధంగా సాధ్యమవుతుంది? మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో నాగరికత సామాన్యం, చదువు తక్కువగా వుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో విద్య చూస్తే ఏ రకంగా వుంటుంది,దాని ద్వారా ఏ విధంగా ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురి అవుతున్నారు? దీనికి ఐ.ఎ.ఎస్.లతో ఒక కమిటీ పెట్టి ఒక అథారిటీని పెట్టి, ఆఖరుకు నీటికి సంబంధించిన వనరులు కూడా ఈ కమిటీ చూడాలి అంటే యింత కంటే అసాధ్యమేమైనా వుంటుందా?

డ్రింకింగ్ వాటర్ కోసం పూర్తిగా యిబ్బంది కలుగకుండా చూడటానికి కొన్ని మెజర్‌మెంట్స్ తీసుకుంటారా? అది ఎలా సాధ్య పడుతుందన్నది వివరంగా లేదు. ఇది దయనీయమైన పరిస్థితి. ఇప్పుడు మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ వున్నాయి. వాళ్లను బోర్‌వెల్స్ వేసుకోనీయమని అంటున్నారు. మరి మునిసిపల్ కార్పొరేషన్ మంచి నీళ్లు యివ్వవద్దని, ఎవరినీ బోర్‌వెల్స్ వేసుకోవద్దని చెప్పడం జరుగుతోంది. ఇంతకంటే దయనీయమైన పరిస్థితి ఎక్కడుంటుంది? 'అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కుని తిననీయదు ' అన్నట్లు, మీరు వాటరు యివ్వరు That is your fundamental duty. ఉదాహరణకు యిప్పటికే హైదరాబాదులో ఆల్టర్నేట్ డేస్‌లో మంచి నీరు వస్తున్నది ఇంతకంటె దయనీయమైన పరిస్థితి ఏముంటుంది? అనేకులు ఈ విషయమై అనేక రకాలుగా చెబుతున్నారు. ప్రభుత్వం వాటరును మొత్తం ప్రిజర్వ్ చేయడానికి , నీటిని ఎక్కువ చేయడం కోసం ఈ ప్రయత్నం చేస్తున్నదనీ అంటున్నది. నేనొక్కటే అడుగు తున్నాను. ఇప్పుడున్నటువంటి చట్టం యిందుకు సరిపోదా? పోనీ వాటరును ప్రిజర్వ్ చేయాలంటున్నారు. అందుకుగాను గత సంవత్సరం ఇంకుడు గుంటలు త్రవ్వమని చెప్పారు. మరి ఆ నీరంతా ఇంకుడు గుంటల ద్వారా భూమిలోకి ఇంకి పోయి యిప్పుడు భూమినుండి బయటకు వచ్చాయా? రాలేదు. ఇది మనకు ఒక లెసెన్. ఇప్పుడున్నటు వంటివి అన్నీ ప్రైవేటు ఇండివిడ్యుయల్స్ కోసం పెడుతున్నారా అనిపిస్తున్నది. మరి గవర్నమెంటు ఏమి చేస్తున్నది? గోదావరీ జలాలు, కృష్ణా జలాలను సముద్రంలోకి పోకుండా కాపాడుతున్నదా? ప్రతి సంవత్సరం ఈ నదుల జలాలు సముద్రం

లోకి పోతున్నాయి. సహజ వనరులుగా వచ్చిన నీరు సముద్రం లో కలుస్తున్నది. మరి ఆ జలాల గూర్చి ప్రభుత్వానికి బాధ్యత లేదా? ప్రజలను మీరే నీటిని భద్రం చేసుకొమ్మనీ, మీకు యిబ్బంది లేకుండా చేస్తామని యిన్ని కండిషన్స్ పెడుతున్నారు. మీరు నీటిని ప్రిజర్వ్ చేసుకోండి అంటున్నారు. ఇదెలా వుందంటే మొత్తం పబ్లిక్‌కు సంబంధించిన ప్రజలను పరిపాలించే ప్రభుత్వమే వాటరును వదలి వేస్తుంది. ప్రజలను మాత్రం నీటిని ఆదా చేయమంటుంది అన్నట్లున్నది.

ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు సంబంధించినటువంటి కమిటీలు అవసం వుంది. ఇక్కడి నుంచే ఆ కమిటీలలో కొంతమందికి శిక్షణ యిస్తే, వాళ్లు పోయి రైతులకు శిక్షణ యివ్వాల్సి వుంటుంది. అసలు యిక్కడి వాడికే చదువు రాదు. ఇక అతను అక్కడకు పోయి శిక్షణ ఎలా యిస్తాడు? ఇది ప్రభుత్వం ఆలోచన. ఈ రకమైన బాధ్యత ప్రభుత్వం తీసుకుని ప్రజలపై బాధ్యత వేస్తున్నట్లుగా చేస్తున్నది. ఇప్పుడున్న పరిస్థితులలో క్లాజ్ 22 లో The designated officer may prescribe ceiling on water usage per unit of production. ఇప్పటికే త్రాగేనీటిని సీసాలలో లీటరు రూ. 12 కి కొంటున్నాము. మనం ఇంతకు ముందు మనం అనుకున్నట్లుగా రామారావు గారు దేవుడిచ్చిన నీటికి ' పన్నా ' అని అన్నారు. ఈనాడు పన్ను కాదు , మీరు అమ్ముతున్నారు. ఈ పరిస్థితులలో మిమ్ములను మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఏవిధంగా ఆలోచిస్తారో ఒకసారి ఆలోచించుకోండి. ఈ క్లాజ్ 24 కు సంబంధించినటువంటి The authority may direct the water users associations to prevent and restore breaches to irrigation sources within a specificed time.
సా . 5 . 00

Sir, according to clause 24, the Authroty may direct the water users associations to prevent and restore breaches to irrigation sources within a specified time. సాధ్యపడుతుందా అధ్యక్షా, ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్న చెరువులు ఎన్ని వున్నాయి . ఆ విషయం వదిలివేయండి . ఇప్పటివరకు పనిచేసిన వాటికి ఎన్ని పనులకు డబ్బు ఇచ్చారు ? ఇంతకంటే దయనీయమైన పరిస్థితి ఏముంది ? చెట్లకు సంబంధించి మరీ దారుణంగా ఉంది . తమరిద్వారా కోరేది, చెట్లు లేకుంటే విపరీతమైన కాలుష్యం వస్తుంది అంటున్నారు . అసలు కాలుష్యానికి కారణం ఎవరు ? మనకున్న ఫ్యాక్టరీల వలన కాలుష్యం పెరుగుతోందని అంటున్నారు . వారికి లైసెన్స్ ఇచ్చేప్పుడు వారు ఎంత కాలుష్యం విడుదల చేస్తున్నారు దానిని కంట్రోల్ చేయడానికి ఎన్ని చెట్లు నాటారు, ఎంత స్పేస్ వదిలిపెట్టారు అని ఆలోచించే బాధ్యత ప్రభుత్వానికి లేదా ? వారు కాలుష్యం వదులుతారు . ప్రజలు దీనిని కాపాడడం కోసం 5 శాతం భూమిలో చెట్లు నాటాలంటే ఇంతకంటే దయనీయమైన పరిస్థితి ఏముంది ? భూమిలో 5 శాతం చెట్లు నాటాలంటే మనం ఇచ్చే ఎకరం, అరెకరం భూమిలో 5 శాతం వదిలివేస్తే .... మా మంత్రిగారికి కోపం రావచ్చు గానీ మనకు 62 లక్షల హెక్టార్ల అడవి ప్రాంతం ఉంటే ఇప్పుడు అందులో ఒకసారి లెక్కలు వేస్తే 10 హెక్టార్లు కూడా లేదు . అదంతా కొట్టుకుని పోయారు . ఇంకా ఒక మాట కొత్తగా చెబుతున్నారు . మనిషికి ఎప్పుడయితే నాగరికత తెలిసిందో మచ్చికయిన మొట్టమొదటి జంతువు మేక . దానివలన నష్టం జరుగుతుందని అంటున్నారు . ఎంత దుర్మార్గమైన క్లాజు It shall be competent for the authority to protect tree plantation by encouraging stall fed goat rearing and by rehabilitating the goat rearers in a phased manner. ఇది ఎట్లా ఉందంటే నేను ఇప్పుడే చెప్పాను . 62 లక్షల హెక్టార్లు మనుషులు ఎవరు తిన్నారు ? ఏ మేకలు తిన్నాయి ? రెండు కాళ్ల మేకలు తిన్నాయి, వాటి గురించి ఆలోచన లేదు . దీనిని అధిగమించినపుడు వారికి పెనాల్టీ వేస్తామని అన్నారు . చెట్లు ఇతర రాష్ట్రలలో వున్నాయి . అక్కడిమేకలు వస్తే పెనాల్టీ వేస్తారా ? ఆ రాష్ట్రాలకు ఈ చట్టం వర్తిస్తుందా ? సాధ్యాసాధ్యాలను ఆలోచించకుండా మేకమీద పెడుతున్నారు . మేక ఏముంది ? దీంట్లో రెండు కాళ్ల మేకలు అమ్ముకుతింటే అడవి నాశనం అయింది . క్లాజు 31 లో ఇంకొక దయనీయమైన పరిస్థితి ఉంది . గిరిజనులకు సంబంధించి ఇన్ని కష్టాల గురించి చెబుతున్నాము . ఇన్ని ఇబ్బందులు ఉన్నాయని మేము చెబుతున్నాము, కతుందమ్మా కత చెబుతున్నాను, వెతుందమ్మా వెత చెబుతున్నాను అంటే ఇంకో అమ్మ అందట ఎంత సొంపుగా ఉంది నీ కత అందట . నేను ఆషామాషీగా చెప్పడంలేదు .

పాలకసోదరులు ఆలోచించాలి . 31 క్లాజుకు సంబంధించి వెరీ నోటోరియస్ . గిరిజనులకు సంబంధించి సంప్రదాయేతర వనరులు వాడకానికి అలవాటు చేస్తారుట . కనీసం ఇప్పటికి ప్రభుత్వం ఉందనే ఆలోచన కూడా వారికి లేదు . అర్ధనగ్నంగా వస్తున్నారు . కనీస నాగరికత లేదు . ఇంతకంటే దయనీయమైన పరిస్థితి, అనాలోచితమైన చర్యలు ఈ బిల్లుద్వారా చేపడుతున్నారు . మేము కావాలని చెబుతుంది కానే కాదు . ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తు న్న తీరు చూస్తుంటే అన్ని రకాలుగా దయనీయమైన పరిస్థితి ఉంది . ఆలోచించకుండా ప్రతిపక్షం వైపు నుండి కావాలని చెబుతున్నామని అనుకుంటున్నారు . పొల్యూషన్ కారణాలు వేరే వున్నాయి . మీరు వేస్తున్న నాగలి మొద్దు కూడా కొట్టవద్దు అంటే తమరికి రైతు కుటుంబంతో సంబంధం ఉంది . దానికి కూడా ప్రభుత్వం పర్మిషన్ ఎవరు ఇస్తారండీ ? కావాలంటే ఎంఆర్‌వోలు ఏమి చేస్తున్నారో ఒకసారి చూడండి . చెరువుగట్లు, ప్రభుత్వ భూములు ముత్తాగా పోతున్నాయి . అక్కడ చెట్లు పెట్టేవారు లేదు . ఆ చెట్లు కొట్టి అమ్ముకుంటున్నారు . రైతు నాగలి మొద్దుకు అనుమతి తీసుకోవాలనే విషయం ఎంత దారుణంగా ఉందో ఆలోచించండి. పాలకపక్ష ఎంఎల్ఏ సోదరులు హాస్యం చేస్తున్నారు . రేపు గ్రామాలకు వెళ్లాక ఆ ఎఫెక్ట్ తెలుస్తుంది . అప్పుడు అర్థం అవుతుంది . ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను . ఈ బిల్లు కూడా పూర్తిగా అస్పష్టంగా ఉంది . దీని వలన అధికారులు అథారిటేషన్ రూల్ చేయడానికి వీలుంటుంది . దీనివలన రైతులు, పేదలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది . అది గమనించకుండా మునిసిపాలిటిలకు, కార్పొరేషన్లకు లోకల్ గవర్నమెంట్‌కు చెట్లు పెంచాలని చెబుతున్నాము . ఇప్పుడున్న పరిస్థితిలో ఫండ్స్ ఇచ్చేది ప్రభుత్వమే . అక్కడ మీరు స్పెసిఫై చేసిన చెట్లు పెంచాలని వారికి ఆదేశాలు ఇచ్చే తెలివి లేదా ? ఇప్పుడున్న చట్టాన్ని వినియోగించుకోవడంలో ఇబ్బంది ఏమిటి ? నష్టం ఏమిటి ? ఉరుము ఉరిమి మంగలి మీద పడ్డట్లుగా మా వృత్తిదార్లు సాకుకునే మేకల మీద, కనీసం రైతు బ్రతికే వ్యవసాయం మీద చూపుతున్నారు . మీకున్న బాధ్యతలు గోదావరిలో, సముద్రంలో కలిపి మమ్ములను నీళ్లు కాపాడమని చెబుతున్నారు . ఇంతకంటే బాధ్యతారాహిత్యం లేదు . అందుకని ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ కె హరిబాబు (విశాఖపట్నం) : అధ్యక్షా, నీటి సంరక్షణ కోసం , చెట్ల పెంపకాన్ని అభివృద్ధి చేయడం కోసం, నీటి వనరులను భూమిని పరిసరాలను పరిరక్షించడం కోసం కాలుష్యాన్ని నివారించడం కోసం భూగర్భ, ఉపరితల నీటి వినియోగ క్రమబద్ధీకరణ కోసం అనేక మంచి ఉద్దేశ్యాలతో ఈ బిల్లు తేవడం సంతోషకరమైన విషయం . ఈ ఉద్దేశ్యాలలో ఉన్న విషయాన్ని నేను ప్రశ్నించడంలేదు . చాలా మంచి ఉద్దేశ్యంతో వచ్చిన బిల్లు . ఈ బిల్లు తేవడంలో ప్రభుత్వం యొక్క మంచి ఉద్దేశ్యాన్ని హర్షిస్తున్నాను . అయితే, ఈరోజు మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ కొన్ని విషయాలు చెప్పారు . 50 సంవత్సరాలలో నీటి లభ్యత 50 శాతం తగ్గిందని వర్షపాతంలో కేవలం 9 శాతం భుగర్భాలలోకి వెళుతోంది . మిగతాది వృధాగా పోతున్నది . కాబట్టి ఈ భూగర్భ జలాలు సంరక్షించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు . మరొక విషయం కూడా చెప్పారు . 1993 లో తయారుచేయబడిన అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 15 మండలాలు అతితక్కువ వర్షపాతం, 51 మండలాల్లో పాక్షికవర్షపాతం, 35 మండలాల్లో ఉప్పునీరు, 49 మండలాల్లో డ్రై మండలాలుగా వర్గీకరించారు . ఎవరయినా సరే భూగర్భ జలాలు వెలికితీయాలంటే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి . భూగర్భ జలాలు లభ్యమవుతున్నాయని సర్టిఫికెట్ తేవలసి ఉంటుంది అని చెప్పారు . ఇంత మంచి బిల్లును ప్రభుత్వం తీసుకుని వచ్చినా దీని సమగ్ర స్వరూపాన్ని పూర్తిగా అధ్యయనం చేసి సభముందుకు తెస్తే హర్షించేవాడిని . ఈ రోజున ఉన్న పరిస్థితి ఏమిటి ? ఇప్పుడు భూ గర్భ జలాల లభ్యత ఏవిధంగా ఉందనేది సభముందు ఉంచకుండా 1993 లో ఉన్న స్టాటిస్టిక్స్‌ను సభముందు పెట్టి రోజు భూగర్భ జలాల చట్టం చేస్తున్నామని చెప్పడం సమంజసం కాదు . చట్టం తెచ్చే ముందు గత సంవత్సరం స్టాటిస్టిక్స్ ఏవిధంగా ఉందనేది లేటెస్ట్ ఫిగర్స్ మీముందు లేకపోతే, సామాన్యుడు మీకు లేటెస్ట్ ఫిగర్స్ ఇవ్వాలి, నీటి లభ్యత మీద సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రభుత్వం అడగడం అంత సమంజసంగా లేదని మనవి చేస్తున్నాను .

రెండవ విషయం, మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో భౌగోళిక పరంగా అటవీ ప్రాంతం మనకు 33 శాతం వుండేది, అది ఇప్పుడు 23 శాతం మాత్రమే వుంది, చెట్ల పెంపకాన్ని అభివృద్ధి చేసుకోవాలని మనవి చేసారు. ఇది తప్పనిసరిగా అందరూ పాటించవలసిన విషయమే. ఈ భూగర్భ జలాలను వెలికి తీయాలంటే ప్రతి ఒక్కరూ మా దగ్గర రిజిస్టర్ చేసుకోవాలి, ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని చెప్పారు. చాలా సంతోషం. అయితే ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే, ఈ రోజు నగరాలలో, గ్రామాలలో, పట్టణాలలో నీటి యొక్క అవసరాలు పెరిగిపోతున్నాయి. త్రాగు నీటి అవసరాలు పెరుగుతున్నాయి, వాణిజ్యపరమైన అవసరాలు పెరిగిపోతున్నాయి, పారిశ్రామిక అవసరాలు పెరిగిపోతున్నాయి, వ్యవసాయక అవసరాలు పెరిగిపోతున్నాయి.

ప్రతి ఒక్కరూ, వారి అవసరాల కోసం బోర్‌వెల్స్ వైపు చూడడం మనం చూస్తున్నాము. అయితే, వీరు బిల్లులో ప్రతిపాదించిన రెండు విషయాలు ఏమిటంటే, మా అథారిటీ దగ్గర పర్మిషన్ తీసుకోవాలంటున్నారు. క్లాజ్ 11(1) లో ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ ఏరియా ఏదైతే ప్రకటిస్తామో, ఆ ఏరియాలోని టెక్నికల్ ఆఫీసర్ పర్మిషన్ తీసుకోవాలి అట్లాగే క్లాజ్ (2) లో "Without the permission of the authority, no person can dig a well within an area of over exploited ground water." అన్నారు. ఆ క్లాజ్ ఎందుకు తెచ్చారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే, ఎక్కడ బోర్‌వెల్ వేయాలన్నా, మా పర్మిషన్ లేకుండా బోర్‌వెల్ వేయకూడదని చెప్పి, మళ్లీ ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ జోన్‌ను మేము డిక్లేర్ చేస్తే, అక్కడ మా పర్మిషన్ తీసుకోవాలని చెప్పడంలో అర్థం లేదు. ఈ క్లాజులు రెండూ కూడా చాలా కాంట్రాడిక్టరీగా వున్నాయి.

అటవీశాఖా మంత్రిగారు మా జిల్లావారే, నాకు మంచి మిత్రులు. వారి దగ్గర పర్మిషన్ తీసుకుని బోర్‌వెల్ వేసుకోవాలంటే నాకైతే భయం లేదు. ఈవాళ, చేతి పంపులు మినహా, గ్రామాలలో కాని, పట్టణాలలో కాని, వాణిజ్య, పారిశ్రామిక, మంచినీటి అవసరాలకైనా, వ్యవసాయక అవసరాలకైనా కరెంటు మోటర్లు లేకుండా బోర్‌వెల్స్ వేసే పరిస్థితి లేదు. ఇదంతా మనకు తెలిసిందే. ఈ విధంగా బోర్‌వెల్స్ వేసుకోవాలంటే, ఎ.పి.ట్రాన్స్‌కో పర్మిషన్ తీసుకోవాలని చెప్పారు. ఈవాళ మనకందరికీ తెలుసు, ఎ.పి.ట్రాన్స్‌కో దగ్గరకు వెళ్లి మోటర్ కనెక్షన్స్‌కు అప్లికేషన్స్ పెట్టుకొని బోర్‌వెల్‌కు కరెంట్ కనెక్షన్ తెచ్చుకునే శక్తి సామాన్యుడికి వుందా లేదా అనేది మంత్రిగారు ఆలోచించుకోవాలి.

ఈవాళ ఇన్ని ప్రభుత్వ సంస్థల దగ్గరకు వెళ్లి, అధికారుల దగ్గరకు వెళ్లి, ఒక బోర్ వేసుకోవడానికి పర్మిషన్ తీసుకోవాలని చెప్పడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. రాష్ట్రంలో ప్రజలందరినీ కూడా అధికారుల దగ్గరకు వెళ్లి, వారియొక్క దయాదాక్షిణ్యాల మీద తమ అవసరాలను తీర్చుకునే పరిస్థితి వస్తుందనేదే నాకున్న భయం. రెండో విషయం ఏమిటంటే, విశాఖపట్నం నగరంలో రోజుకు త్రాగునీటి అవసరాల కోసం 56 ఎం.జి.డి.ల నీరు అవసరమైతే, మునిసిపల్ కార్పొరేషన్ వారు 21 ఎం.జి.డి.ల నీరు మాత్రమే సరఫరా చేస్తున్నారు. దానివల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. నివాస ప్రాంతాలలో అనేకమంది బోర్‌వెల్స్ వేసి, వాణిజ్యపరంగా టాంకర్లతో మిగతా ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్మడంవల్ల ఆ నివాస ప్రాంతంలో వుండే ప్రజలకు మంచినీటి సమస్య ఏర్పడుతోంది. అటువంటి ఎక్స్‌ప్లాయిటేషన్‌ను అరికట్టడం కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. అది కొంతవరకూ ఉపయోగపడుతుంది.

మూడో విషయం ఏమిటంటే, వ్యవసాయ భూములు ఎవరివైతే వున్నాయో వారు 5 శాతం చెట్లను నాటాలని క్లాజ్ పెట్టారు. మెట్ట ప్రాంతంలో అయితే దానిని అమలు పరచడానికి అవకాశం వుంది. మంత్రిగారు వినడంలేదు, ఈ క్లాజు గురించి కొంచం ఆలోచించవలసి వుంది. మెట్ట ప్రాంతంలో వుండే రైతులకు, మీరు మీ భూములలో 5 శాతం చెట్లు నాటండి అని చెప్పవచ్చు. కాని మీకందరికీ తెలుసు, మాగాణి ప్రాంతాలలో గట్లు చాలా సన్నగా వుంటాయి. మంచినీరు పెట్టి, నీరు నిలువ

పెట్టుకుని మాగాణి వ్యవసాయం చేస్తారు. అటువంటి ప్రాంతంలో 5 శాతం భూమిని ప్రతి రైతు ప్రత్యేకంగా కేటాయించి మొక్కలు పెంచడమంటే, ఏ అధికార వ్యవస్థా దానిని అమలు చేయడం సాధ్యమయ్యే పని కాదు, క్రియాత్మకంగా ఇది సాధ్యమయ్యే పని కాదు.

ఇక నాల్గవది, మొక్కల పెంపకాన్ని అభివృద్ధి చేయడం కోసం, మేకల వల్ల మనకు మొక్కలు దెబ్బతింటున్నాయి, కనుక మేకల పెంపకం దార్లను నిరుత్సాహపరచి, గొర్రెల పెంపకందారులను ప్రోత్సహించాలని అన్నారు. మేకల పెంపకాన్ని మీరు నిషేధించేటట్లయితే, ఈ మేకల పెంపకం మీద ఆధారపడి జీవించే వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధిని మనం కలిగించిన తరువాతనే ఈ ఆలోచన చేయాలి.

ఈ విధంగా ఇది బ్రహ్మాండమైన బిల్లు, మంచి బిల్లు. ఇంకా కొంత కష్టపడి వివరాలను సేకరించి వివరంగా తీసుకొచ్చినట్లయితే బాగుండేదని నేను మనవి చేస్తున్నాను. నాకున్న ఇంకొక భయమేమిటంటే, మీరు నిబంధనలను ఉల్లంఘించినట్లయితే కనీసం రు.1000, గరిష్టం రు.50,000 జరిమానా వేస్తామని అన్నారు. నేను ట్రాన్స్కో దగ్గరకు వెళ్లి, మీ అధికారుల దగ్గరకు వెళ్లి, పర్మిషన్ తీసుకొచ్చి, బోర్‌వెల్ వేసుకునే కంటే, అనఫిషియల్‌గా బోర్‌వెల్ వేసుకుని రు.1000 జరిమానా కట్టడమే సులభతరమవుతుంది. అంత ప్రొసీజర్ ఫాలో అవడం కష్టమవుతుంది.

నాకున్న ఇంకొక భయమేమిటంటే, ఈవాళ మనం అనేక చట్టాలను చేస్తున్నాము, అనేక నిబంధనలను పెడుతున్నాము. సులభతరం కాని, సరళీకృతం కాని విధానాలను పెడితే ప్రజలు వాటిని ఉల్లంఘించడానికి ప్రయత్నిస్తారు. ప్రజలు ఎప్పుడైతే ఉల్లంఘించడానికి ప్రయత్నిస్తారో, దానిని రెగ్యులరైజేషన్ చేయడానికి ప్రయత్నిస్తాము. మునిసిపాలిటీల పరిధిలో బిల్డింగుల విషయంలో మనం అనేక నిబంధనలను పెట్టి, వాటిని ఉల్లంఘిస్తే, వాటిని మనం ఈవాళ రెగ్యులరైజ్ చేస్తున్నాము. ఈవాళ కరెంట్ కనెక్షన్స్ ఇస్తున్నాము. ఎ.పి.ట్రాన్స్కో అనేక నిబంధనలను పెట్టింది. వ్యవసాయ కనెక్షన్లు అనధికారికంగా తీసుకుంటుంటే, వాటిని రెగ్యులరైజ్ చేస్తున్నాము.

అందుచేత ఈ నిబంధనలన్నీ మీరు సక్రమంగా ఆలోచించి పెట్టనట్లయితే, రెగ్యులరైజేషన్ స్కీమ్‌ను ఒక సంవత్సరం లోనే ఈ చట్టానికి తీసుకురావలసిన అవసరం వస్తుంది. అటువంటి అవసరం లేకుండా ఈ నిబంధనలన్నీ క్లాజ్ బై క్లాజ్, మనకు ఏ విధంగా అమలు చేయడానికి అవకాశం వుంటుందో, అన్నీ సవివరంగా పరిశీలించి, సమగ్రమైన చట్టాన్ని తీసుకురావడాన్ని నేను ఆహ్వానిస్తాను, సమర్థిస్తాను, హర్షిస్తాను.

కాని నా సూచన ఏమిటంటే, సమగ్రంగా అన్ని విషయాలనూ ఆలోచించి, ఒక మంచి చట్టాన్ని రాష్ట్రంలో తీసుకురావడానికి దీనిని సెలక్ట్ కమిటీకి నివేదించి మనం అన్ని వివరాలనూ పరిశీలించి, ఒక మంచి చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నిద్దామని నేను మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

సా.5.20

SRI ASADUDDI OWAISI: Hon'ble Deputy Speaker sir, I thank you for giving me this opportunity.

The present Bill is brought for the sake of promoting water conservation, tree coverage and to regulate the exploitation in use of ground and surface water. I personally feel that this is like closing the stable doors after the horse is left. The Hon'ble Members have mentioned various points in the Bill. I would like to know from the Hon'ble Minister when he stands up to reply that under Chapter 3 -- Ground Water Protection Measures -- Section 9 at page 11 which says that prohibition of water pumping in certain areas, provided that each land owner shall be permitted to dig one agricultural well in his land.

This I think is so obnoxious and totally uncalled for. I would like to know on what basis this sentence was added? How do you define? The Government should have specified the areas. For example; the farmers may have one acre, two acres or ten guntas of land. This is not mentioned in the Bill. The farmers living in Telangana area will suffer a lot, who really depend on the ground water. I fail to understand on what basis this sentence was added? The Hon'ble Minister may enlighten us because he knows the problems of Telangana. I request him to clarify on this when he stands up to reply.

At page 14, Section 12 -- Protection of over exploited areas. The Government is putting a curb stating that the existing wells can also be closed and no fresh drilling will be allowed. I would like to remind the Hon'ble Minister for Forest and Environment that the drinking water requirements of Twin Cities is 200 million gallons per day and only 170 million gallons is given on alternate day. Out of 170 million gallons, 25 MGD comes from ground water. He should have convened a meeting with the water works officials and could have taken into consideration the ground realities, which are existing, the practical problems that are there. Just for the sake of making a Bill is totally uncalled for.

At page 16 the same Section 12, sub section 4 (b) mentioned that " restricting the drawal of ground water within the premises of multi-storied buildings for domestic usage." Has he spoken or taken consent of Hyderabad Metro Water Works and Sewerage Board or any other municipality? Have they given him signal stating that yes you can go ahead and incorporate this section in this Bill? Have they given assurance that they will ensure safe and clean drinking water to all the people living in complexes? I want to know the basis on which you have added? The complexes will have borewells and sumps in their premises since the Hyderabad Metro Water Works or the other municipalities are not fulfilling the requirements of the local area people. Why this particular section has been added?

In page 20, under Section 20 it was stated that any land would be taken over. How can you take over? The Minister must know the ground realities. Take for example the Madarsa Maktha in Khairtabad constituency, which is very near to the Hussainsagar Lake. Do you mean to say that by incorporating such Act you are going to remove all those people from there and make them homeless? Why is the Government in such a hurry? You are not taking into account the practical difficulties, You do not have blue print but you have incorporated all these sections.

In page 22, Section 27 sub section 3, it was stated that tree plantation, land scaping should be adopted in all the public places for which purposes the Municipal Corporations or Municipalities, as the case may be, have to issue directions to individuals, organizations or others for tree planting and landscaping in their premises. First of all, you are saying that the Government will not allow them to have more than one borewell. The Government is putting restrictions on digging the new borewells. Even to cut a branch of tree, I have to take permission as per the Section. But the Government is asking them to go for landscaping, tree plantation in every house, complex. You are contradicting yourself. This particular Section 27 is contradicting with its earlier sections.

It was stated that the Bill was introduced to protect the environment, which I totally agree with them. Now, I will read out the minutes of Hyderabad District Development Review Committee meeting. Its last meeting was held in September, 2000 after that the concerned Minister did not bother to come.

The Kasu Brahmananda Reddy National Park covers an area of 156.30 hectares. The belt of 13.80 Ha. With 150 width has been earmarked for the development of eight lane road. Eighty feet greenery development with pathway has been taken up. The H.U.D.A., is taking up beautification of the area for about 2 kilometers with a total cost of Rs.1-00 crore. 35 acres has been taken away from Chiraan Palace, which is a forest area. The Government has completely violated the guidelines issued by the Government of India. There is a G.O., to that effect that you cannot take the forestland without the consent of the Government of India. Who lives there? Your political office is situated there? Your Boss has to come from there? That is why you want to go for a new road. 35 acres of land has been taken away. This is your policy on greenery. This is your policy on environment. You have totally destroyed the forest area.

More over, I would like to know from the Hon'ble Minister as to whether the Necklace Road is not an environment hazard? Various environmentalists have gone on record and submitted representations and requested the Government not to take up and develop the Necklace road. If the rainfall, which received in August, 2000 takes place again, the same areas would get affected. Further, the effluent water discharged from various industries situated in my constituency and the constituency of the Hon'ble Minister for Home were being diverted to the Musi river, resulting in the total destruction of crops along the riverbed. Why did you allow the construction of Nandanavanam Project? Why are you allowing irrigation in the Musi River? What sort of logic is this? The Government is bringing the industrial effluents from Patancheru to Amberpet via Balanagar. If there is any leakage the industrial effluent water will directly flow into the Hussainsagar. These are all practical problems, which are not been looked into.

Further, the A.P.State Pollution Control Board proposes to lay 18 k.ms. long pipeline for bringing industrial effluent water from Patancheru to Amberpet. In this respect, the Supreme Court has given a judgement and the same is not reflected in the Bill. The Government is only planning for window shopping for grocery items.

In regard to the Old City, there is an environmental degradation. The crop yield in over twenty villages surrounding Patancheru has been decreased gradually. These are all-important issues, which needs to be looked into. Kindly stop immediately the proposed 18 k.ms. long pipeline because if there is any leakage the whole environment gets disturbed, the whole ground water gets destroyed and we cannot even go for a borewell. Many a time, I had requested the Hon'ble Minister to visit the Bahadurpura. The Hon'ble Minister is giving assurance but so far did not inspect the Old City.
సా.5.30

We have all these rice and dall mills due to which the whole ground water is being polluted completely. I would like to know as to what steps the Government is taking in this regard. This Bill does not reflect all the problems which my good friends just now quoted. In a way, we welcome this Bill, but the Minister concerned has to substantiate on the points raised by all of us and explain to us. More over, kindly stop any more interference in Hussain Sagar lake. Do not adopt blind ideas of your officers. It is a eco hazard zone. I thank you for giving me this opportunity.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- అధ్యక్షా, దీనిని ఆర్డినెన్స్ ద్వారా తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా, దీనిని తీసుకువచ్చారంటే దానికి కారణం ఇది చాలా ముఖ్యమైన బిల్లు. కాబట్టే దీనిని కాంప్రెహెన్సీవ్ బిల్‌గా తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. మానవాళి మనగడకు మనం ప్రకృతిని రక్షించుకోవాలి. దాని గురించి There is no second opinion. ఇటీవల పరిణామాలు చూస్తుంటే ఓజోను పొర పల్చబడడం కానీ, రేడియేషన్ బాగా పెరగడం కానీ, సముద్రపు హైట్ పెరగడం వల్ల కానీ, మానవాళికి ముప్పు వస్తోందని తెలియజేయడం జరిగింది. మానవాళిని కష్టపెట్టే పరిస్థితులు దాపురిస్తున్నాయి. వీటిని అధ్యయనం చేస్తున్నప్పుడు మొక్కలను, ల్యాండ్‌ని, వాటర్‌ని సంరక్షించుకోక తప్పదనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అందుకోసం ప్రభుత్వం చాలా సిన్సియర్‌గా ఈ ఎనాక్ట్‌మెంట్ పాస్ చేసేప్పుడు Statement of reasons బాగా తెలిసిందే. 93లో ఆ రోజు 15 full ఉండేట్లు నేను అనుకొంటున్నాను. అప్పటి కంటే వాతావరణ పరిస్థితులు డీ గ్రేడ అయ్యాయి. ఈ రోజు ప్రమాదకర పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో కాంప్రెహెన్సీవ్ బిల్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. నేడు ఒక ట్రీ కోసం, వాటర్ కోసం, ఎనాక్ట్‌మెంట్ ఉంది. కానీ కాంప్రెహెన్సీవ్‌గా అన్నీ ఏ విధంగా కంట్రోల్ చేసి, మానవాళికి ఉపయోగపడే విధంగా ఉండేందుకు ఒక కాంప్రెహెన్సీవ్ బిల్ లేదు. కాబట్టి, ప్రభుత్వం ఈ బిల్‌ని సిన్సియర్‌గా తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ చూశాను. కన్‌సాలిడేటెడ్ ఫండ్ నుంచి, ఎంత ఎక్స్‌పెండీచరైనా పే చేసుకోవచ్చనే సిన్సియారిటీని దృష్టిలో పెట్టుకొని , డైరెక్ట్‌గా ఈ ఎక్స్‌పెండీచర్‌ని తీసుకోవచ్చని తెలియజెప్పడం జరిగింది. డెలిగేటెడ్ లెజిస్లేషన్ చూస్తే, ప్రభుత్వము యొక్క సిన్సియారిటీని మనం అర్థం చేసుకోవచ్చు. మానవాళికి పనికి వచ్చే ఈ వాటర్‌ని, ల్యాండ్‌ని, ట్రీస్ ని మనం ఖచ్చితంగా ప్రిజర్వు చేసుకోవాలని

ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అనేది అవసరం. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గురించే మనం ఈ రోజు ఈ ఎనాక్ట్‌మెంట్‌ని తెచ్చుకొన్నాము. ముఖ్యంగా మనం చూసినప్పుడు All Agricultural land owners shall plant trees in 5% of their total land holding and felling permission for trees shall be given only when the land owner plants trees in equal extent of land. అని చెప్పి ఉంది. ఇది చాలా క్రిటికల్. ఆక్చ్యువల్‌గా వెట్ ల్యాండ్ అయినప్పుడు యింప్లిమెంట్ చేయడం కష్టమని ఇంతకు ముందు గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశంతో నేను ఏకీభవిస్తున్నాను. చర్యలు తీసుకొన్నప్పుడు ఆలోచించాల్సిన అవసరం ఉంది. దీంట్లో అంబిగ్యుటీ కనిపిస్తున్నది. Provided that each land owner shall be permitted.... అది ఎట్లా ? నేను మరో బావిని త్రవ్వాలనుకొన్నప్పుడు, నా ల్యాండ్‌ని మరొకరికి ట్రాన్స్‌ఫర్ చేసేప్పుడు అతనికి అధికారం వస్తుంది. స్పెసిఫిక్‌గా డెఫినిషన్ లేనప్పుడు, ఆ ల్యాండ్‌ని ఎట్లా డగ్ చేయాలనే విషయంపై ఆంబిగ్యుటీ ఉంది. మనం చర్య తీసుకోవడంలో కష్టంగా ఉంది. ఒక సోషల్ రెస్పాన్సిబిలిటీ గురించి ఆలోచించేప్పుడు ఫండమెంటల్ రైట్స్‌కి టచైనా ఫర్వాలేదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. డ్రింకింగ్ వాటర్ లేనప్పుడు, బోర్‌ని సీజ్ చేయాలన్నా, డ్రింకింగ్ వాటర్ పర్పస్ కోసం ఒక జోన్‌ని డిక్లేర్ చేస్తే అది డ్రింకింగ్ వాటర్ పర్పస్ కోసం, సోషల్ కమిట్‌మెంట్ కోసం ఉపయోగించాలనే పరిస్థితుల్లో infringement ఎవరికైనా వచ్చినప్పుడు సోషల్ రెస్పాన్సిబిలిటీ కోసం , ఆ రైట్స్‌ని రెస్ట్రిక్ట్ చేయవచ్చు. నేడు ప్రకృతిని కాపాడుకోకపోతే మునుముందు చాలా ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ చట్టం చాలా మంచి చట్టం. కాంప్రెహెన్సీవ్‌గా ఉండాలని మనవి చేస్తున్నాను. ఆర్డినెన్స్ ఇచ్చాము. కాబట్టి సెలక్ట్ కమిటీకి రెఫర్ చేసే విషయంలో కొద్దిగా కష్టం ఉన్నప్పటికీ పరిశీలించండి. అవసరమైతే సెలక్ట్ కమిటీకి రెఫర్ చేయాలనే ఆలోచన చేసి, అమెండ్‌మెంట్స్‌ని తీసుకువచ్చి ఒక సమగ్రమైన చట్టాన్ని పాస్ చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం యొక్క సిన్సియారిటీని ఏమాత్రం తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఇటువంటి చట్టం తప్పకుండా తెచ్చుకోవాలి. సోషల్ రెస్పాన్సిబిలిటీ, infringement of power ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. abuse of power లేకుండా ఉండడానికి మనం చర్యలు తీసుకొంటున్నట్లు ఇందులో తీసుకొన్నారు. చాలా సంతోషం. స్టేట్ లెవల్ కమిటీ ఉంది. దీంట్లో చాలా ముఖ్యమైన వ్యక్తులను వేసుకొని కో-ఆర్డినేట్ చేస్తున్నాము. డిస్ట్రిక్ట్ కలెక్టర్‌ని పెట్టుకోవచ్చు, మండల లెవల్లో మండల ప్రెసిడెంట్‌ని, ఎమ్.డి.ఓ. లను పెట్టుకోవచ్చు. కలెక్టీవ్ రెస్పాన్సిబిలిటీతో గైడ్‌లైన్స్ వారిచ్చేప్పుడు అక్కడున్న డెజిగ్నేటెడ్ పర్సన్స్ ఏ మాత్రం అబ్యూజ్ ఆఫ్ పవర్ లేకుండా ఉండడానికి పెట్టాల్సిన ప్రజర్ క్రియేట్ చేసి, గైడ్‌లైన్స్ వారు ఇచ్చిన తరువాత యింప్లిమెంటేషన్ కోసం ఉండేప్పటికి చాలా జాగ్రత్త వహించడం, ఈ విషయాలపై అధ్యయనం అవసరమనుకొనేప్పుడు సెలక్ట్ కమిటీకి రెఫర్ చేస్తే బాగుంటుంది. ఇది కొత్త చట్టం. దీన్ని మంచిగా ప్రజానికానికి అందించాల్సిన అవసరం ఉంది. కాబట్టి ప్రిస్టేజీకి వెళ్లాల్సిన అవసరం లేదు. నేడు 50 శాతం వాటర్ పొల్యూషన్‌కి గురౌతోంది. రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు మంచినీరు త్రాగాలంటే పది, పదకొండు రుపాయలు పెట్టి కొనుక్కోవాల్సి వస్తోంది. పాల కంటే నీటిని ఎక్కువ ధరకి కొనుక్కొని తాగాల్సి వస్తున్న పరిస్థితిని చూస్తే బాధగా ఉంది. దీనిని ప్రభుత్వం చేయడానికి రిగరస్‌గా యాక్షన్ తీసుకోక తప్పదు. ఆల్టర్నేటీవ్ ఆలోచన చేసేప్పుడు to what extent ఆలోచించి సరైన చర్యలు తీసుకోవడం బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి సిన్సియారిటీ ఉందనే విషయంలో తిరుగులేని విధానం ఉందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.

సా.5.40

ఎందుకంటే కన్సాలిడేటెడ్ ఫండ్స్ నుంచి డబ్బు తీసుకోమని చెప్పారు. ప్రభుత్వం కమిట్‌మెంటుతో ఉంది. ప్రాక్టికబిలిటీని దృష్టిలో ఉంచుకుని సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు. ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం ముందుగానే తమ ద్వారా మనవి చేశాను. వారు అర్థం చేసుకోవడం జరిగింది. రాబోయే రోజులలో భూగర్భ జలాల కోసం సరైన ఎన్విరాన్‌మెంటు ఇవ్వడం కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం కూడా మనవి చేయడం జరిగింది. అయితే

తొందరపాటుతో దీనిని చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఒక వర్క్షాపు కండక్టు చేసి, అందరు పెద్దలతో చర్చించిన తర్వాత, క్యాబినెట్‌లో చర్చించిన తర్వాత బిల్లు ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీ క్లారిఫికేషన్సు ఇవ్వవలసిన అవసరం ఉంది.

నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఎమ్మెల్యేలను, ఎక్స్‌పర్టులను ఎలా నామినేట్ చేస్తారని, అధికార పక్ష సభ్యులను వేస్తారా అని అడిగేరు. దీనిలో పార్టీ పరంగా అధికారపక్షం వారికివ్వాలని కాదు. ఒక మంచి ఉద్దేశంతో బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కమిటీలో నాన్ అఫీషియల్ ఎమ్మెల్యేస్‌ను గానీ, ముగ్గురు ఎక్స్‌పర్ట్సును గాని, దీనియందు మంచి అవగాహన ఉండి సలహాలను ఇచ్చే వారిని గాని ప్రభుత్వమే ఎంపిక చేస్తుంది. అంతే కాకుండా, డెజిగ్నేటెడ్ ఆఫీసరును ఎపాయింటు చేస్తున్నారు కదా, వారు తన పవర్‌ను మిస్యూజ్ చేయవచ్చునని నర్సింహయ్య గారు అన్నారు. అధ్యక్షా, డెజిగ్నేటెడ్ ఆఫీసర్ ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే ముందు ఆ అథారిటీలో ఉన్న గవర్నమెంటు అధికారులను గాని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను గాని, మెంబర్సుగా ఉన్న ఎన్‌జీవోలను గాని అందరితో చర్చించిన తర్వాతనే ఏదైనా నిర్ణయం తీసుకుంటారు తప్ప, ఆ డెజిగ్నేటెడ్ ఆఫీసరు ఒక్కరే నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. అలాగే మండల స్థాయిలోగాని, జిల్లా స్థాయిలో గాని ఎక్కడైనా పొరబాటు జరిగితే స్టేట్ లెవెల్‌లో అపీల్ చేసుకోడానికి అథారిటీ ఉంది. మానిటర్ చేయడానికి గవర్నమెంటుకు కూడా పవర్సు ఇవ్వడం జరిగింది. అటువంటివి జరిగితే రిప్రజెంట్ చేసుకోవచ్చును.

అలాగే, ఎవరైనా వ్యవసాయ భూములలో కొత్త బావి కావాలంటే తప్పనిసరిగా ట్రాన్స్‌కో పర్మిషను తీసుకోవాలని ఒక కండిషను పెట్టడం జరిగింది. ఎందుకంటే గౌరవ సభ్యులకు తెలుసు. ఇప్పటికే చాలామంది కరెంటు కనెక్షన్సు కావాలని, డబ్బు కట్టిన వారి అప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి. ఈరోజు బావులు తవ్వుకుని, గవర్నమెంటు పర్మిషను లేకుండా క్రమబద్ధీకరణ లేకుండా ఇల్లీగల్ కనెక్షన్సుతో వాటర్‌ని వాడుకుంటున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, కరెంటుతో సంబంధం లేకుండా ఎడ్లతో మోట కొట్టుకుంటూ వుంటాను, అయినా నాకు పర్మిషను కావాలి, కింద బావి పెట్టి సైడు నించి తోడుకుంటాను, అయినా పర్మిషను కావాలి, డీసిల్ ఇంజను పెట్టుకుంటాను, అయినా పర్మిషను కావాలి. ఇదేమిటి? దీని సంగతి చెప్పండి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, ఎవరైతే అగ్రికల్చర్ బావి తవ్వుకుంటారో, ఎవరికి కరెంటు కావాలో వారు మాత్రమే ట్రాన్స్‌కో పర్మిషను తీసుకోవాలి. డీసిల్‌తో తోడుకుంటామంటే, ఎడ్లతో తోడుకుంటామంటే వారికి పర్మిషను అక్కర లేదు. అయితే పాత బావులు రిజిస్టరు చేయాలని పెట్టాము. ఎందుకంటే ఉన్న బావుల విషయం ఐడియా వస్తుంది. భూగర్భ జలాల విషయంలో సర్వే తీసుకుంటే చాలా ప్రాంతాలలో డార్క్ ఏరియాగా ప్రకటించిన ఏరియాల వంటి వాటిలో పర్మిషను లేకుండా తవ్వి, 300 అడుగుల నుంచి 400 అడుగుల వరకూ బోర్సు వేస్తే, తక్కువ లోతు ఉన్న బోర్సు ఎండిపోయే ప్రమాదం వస్తోంది. అటువంటి ఇబ్బందులు లేకుండా చూడటానికి 250 మీటర్ల దూరంలో కన్న తక్కువ అయితే పర్మిషను తీసుకోవాలని పెట్టాము. 250 మీటర్ల కంటే తక్కువ దూరంలో వేయకూడదని చట్టం ఉంది. ఈలోపల వేయాలంటే గ్రౌండువాటర్ టేబిల్ ఉందో లేదో అని పర్మిషను తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఆ విధంగా చట్టంలో క్లాజు పెట్టడం జరిగింది. తదుపరి, పెద్దలతో మాట్లాడినపుడు కంపల్సరీగా 5 శాతం భూమిలో చెట్లు ఉండాలని క్లాజు పెట్టినపుడు, దాని వల్ల వెట్‌ల్యాండ్సులో ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. దీనిలో మా ఉద్దేశం చెట్లు పెంచే కార్యక్రమాన్ని ఇంప్లిమెంటు చేయాలని, ప్రతి ఒక్కరినీ ఇన్‌వాల్వు చేయాలని, మనకున్న 23 శాతం నుంచి 33 శాతానికి తీసుకువచ్చేలా చట్టం చేయాలనే ఆలోచనే తప్ప పంట భూములలో చెట్లు వేయాలని అన లేదు. గట్లు మీద చెట్లు వేసినా సరిపోతుంది.

శ్రీ కె. హరిబాబు :- మాగాణి పొలాలలో గట్లు చిన్నవిగా నడవడానికే సరిపోయేలా ఉంటాయి. చెట్లు పెంచడానికి అవకాశం ఉండదు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- కెనాల్సుపైన వేయాలని క్లాజు ఉంది. ఎవరైనా సామాన్య ప్రజలు ఎకరమో, అర ఎకరమో కలిగి వుంటే వారికి ఎగ్జంప్షను కూడా ఇవ్వాలని రూల్సులో అనుకున్నాము. రూల్సు ఫ్రేము చేస్తున్నాము.

అలాగే మేకల గురించి నోముల నర్సింహయ్య గారు చెప్పారు. వారి ఉద్దేశం మేకలను పెంచడం పట్ల ప్రభుత్వం వ్యతిరేకమని అనుకుంటారు. వారు మాట్లాడినపుడు పాజిటివ్‌గా ఆలోచించాలి. మనకున్న సర్వే ప్రకారం అడవులు అంతరించిపోవడానికి మేకలు కూడా ఒక కారణం. అన్ని కారణాలూ అనలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మంత్రి గారు భయపడుతున్నారు. అడవులకు మొదటి శత్రువు మేకలే అని చెప్పడానికి భయపడుతున్నారు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అందు చేత ఈ మేకలు పెంచే వృత్తి కల వారికి రిహేబిలిటేషను చూసి, వేరే వృత్తి ప్రభుత్వం ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నది. అంతే కాని మేకలను పూర్తిగా నిషేధించాలని ఎప్పుడూ అనలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మేకలను తీసివేసి వృత్తినుంచుతారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- ట్విన్ సిటీస్‌లో గాని, మేజర్ సిటీస్ వంటి విజయవాడ, విశాఖపట్నం వంటి ఏరియాలలో ఎపార్టుమెంట్సు బాగా వస్తున్నాయి. గ్రౌండు వాటర్ రోజు రోజుకూ అడుగంటిపోతోంది. హరిబాబు గారు 1993 స్టాటిస్టిక్సు గురించి మాట్లాడుతున్నానని అన్నారు. ప్రస్తుతం ఇదే ఉన్న స్టాటిస్టిక్సు. 5 సంవత్సరాల కొకసారి సర్వే చేస్తారు కనుక 2001లో తిరిగి మనకు వస్తుంది. దాని ప్రకారం కొత్త సర్వే చేయాల్సివస్తుంది. ఈ మధ్య కాలంలో 'నీరు-మీరు', 'ఇంకుడుగుంటలు' ద్వారా కొంత నీరు లెవెల్ పెరిగి, రాబోయే తరాల వారికి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగింది.

ఆ రకంగా మంచి ఉద్దేశంతో బిల్లు తీసుకురావడం జరిగింది. ఇంకా సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాను. ఇంకా డిస్కస్ చేయాలి. ఒక మంచి ఉద్దేశంతో రాబోయే తరాల వారికి త్రాగడానికి మంచి నీరు, బ్రతకడానికి మంచి గాలి ఇవ్వాలనే లక్ష్యంతో బిల్లు తీసుకురావడం జరిగింది. ఇంకా చర్చించాలి కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపించడానికి మాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను.

సా.5-50

అధ్యక్షా, సభకు మరొకసారి గుర్తు చేస్తున్నాను మీరు ఇచ్చిన సూచనల ప్రకారంగా రాబోయే తరంవారికి మంచి బిల్లు కాబట్టి సెలక్టు కమిటికి పంపడానికి నేను అంగీకరిస్తున్నాను.

SRI Ch. AYYANA PATRUDU: I beg to move:

"That the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001 be referred to the Select Committee"

MR. DEPUTY SPEAKER: Motion moved.  The question is:

"That the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001 be referred to the Select Committee:

(Pause)

The motion was adopted and the Bill was referred to the Select Committee.

MR. DEPUTY SPEAKER:The names of the Members of the Select Committee will be announced shortly.

## 2. 2001, ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లు (ఎల్.ఎ. బిల్లు 11/2001)

SRI P. ASHOKGAJAPATHI RAJU:  I beg to move:

"That the Andhra Pradesh Societies Registration Bill be taken into consideration"

MR. DEPUTY SPEAKER:  Motion moved.  The question is:

"That the Andhra Pradesh Societies Registration Bill be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was taken into consideration.

MR. DEPUTY SPEAKER:Now the Minister for Revenue should explain the salient features of the Bill.

SRI P. ASHOKGAJAPATHI RAJU:  Sir, the State of Andhra Pradesh is being governed by two different pieces of legislation.  One is 1860 Act which applies to Andhra area and the other one is 1940 Act which applies to Telangana area.  Now, we would like this legislation to be liberal and we are encouraging the growth of these societies.  In fact, there was recently some spurt out and more societies  are coming.  One of them is DWACRA which is doing  lot of activities through out the state. Whole gambit of activities are being covered by it.  There is a working difficulty in it because in the entire Telangana area, to get registered their societies, people from far flung areas have to come all the way to Hyderabad.  Similarly, in Andhra area, they can get registered their societies in their district headquarters.  There were certain trade unions, probably which were not envisaged at that time where the societies could  get liquidation.  The registered societies should be accountable to the members and the government's interference in this,  is of  absolutely minimal.  This is nothing but giving legal frame work for them to carry on their wok and to achieve to that end remark, it should be more liberal and we require more ideas in this process.  In this regard, a suggestion  been emerged from the Hon'ble Members that this Bill should be referred to the Select Committee.   As far as the people of far flung areas are concerned, due to this Bill, they need not come all the way to Hyderabad to get registered their societies and to go back.  Now on account of this Bill, they can get registered their societies in their district headquarters only. As we wanted to be liberal as far as this Bill is concerned, we are ready to refer this bill to the Select Committee.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:  అధ్యక్షా, గవర్నమెంటే బిల్లు మూవ్ చేస్తోంది.  దాని కంటే ముందే  ఇది ~~ఈ~~ రకంగా చేస్తున్నామని చెప్పి , ఒక కమిటీ వేసి  ఆ రకంగా కూడా చేసి వుండవచ్చు.  ఇక్కడకు వచ్చి  బిల్లులో  ఉన్న  మంచిచెడులు మాట్లాడిన తరువాత

మేము సెలక్టు అడుగుతామని చెప్పి ఆ మాత్రం క్రెడెట్ కూడా ఆపోజిషన్ వాళ్లకు రాకూడదని ముందే వాళ్లు మేము సెలక్ట్ కమిటీకి పంపిస్తామని చెబుతున్నారు. ఎట్లా సర్

శ్రీ పి.అశోకగజపతిరాజు:అధ్యక్షా, ఈ బిల్లు కొన్నాళ్ల నుంచి నడుస్తావున్నది. 10వ అసెంబ్లీలో ఆ నాడు ఉన్న రెవెన్యూ మంత్రిగారు ఈ బిల్లు ప్రతిపాదన చేశారు. ఎక్సెటెన్సీవ్ డిస్కషన్సు అయ్యాయి అయితే 11వ అసెంబ్లీ వచ్చినందుకు ఆ బిల్లు ల్యాప్సు అయిపోయింది. A detailed discussion has already been taken place on this subject last time, but, yet, we would like to have your valuable suggestions on this. Therefore, we are thinking that once it is brought over here, we can get it referred to the Select Committee, so that different political parties can look into it before it can be passed on the Floor of the House. I beg to move:

"That the Andhra Pradesh Societies Registration Bill, 2001 be referred to the Select Committee"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Societies Registration Bill, 2001 be referred to the Select Committee"

(Pause)

The motion was adopted and the Bill was referred to the Select Committee.

MR. DEPUTY SPEAKER:The names of the Members of the Select Committee will be announced shortly.

## 3.2001, ఆంధ్రప్రదేశ్ జైళ్ల అభివృద్ధి మండలి బిల్లు (ఎల్.ఎ. బిల్లు 10/2001)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా,

''ఆంధ్రప్రదేశ్ జైళ్ల అభివృద్ధి మండలి బిల్లు ,2001ను పరిశీలనలోకి తీసుకొనవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.''

MR. DEPUTY SPEAKER: Motion moved. The Minister for Home will explain the salient features of the bill.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో జైళ్లలో మౌలిక సదుపాయలు పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ యొక్క ప్రతిపాదన తీసుకురావడం జరుగుతున్నది. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో, నిజాం కాలంలో కట్టినటువంటి జైళ్ల కండిషన్సు ఒకసారి చూసినట్లయితే మౌలిక సదుపాయాలు లేకుండా వెల్తురు లేకుండా చాలా భయంకరమైనటువంటి పరిస్థితులు చాలా మటుకు కంటిన్యూ అవుతావున్నాయి. రాష్ట్రం మొత్తంలో సబ్ జైల్సు, సెంట్రల్ జైల్సు అన్నీ కలిపి 168 జైల్సు ఉన్నాయి. ఆ యొక్క జైళ్ల పరిస్థితి చూస్తే కనీస సౌకరాలు లేని కారణంగా సమాజంలో తప్పుదోవ పట్టిన అభాగ్యులు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తులు ఆ

జైళ్లకు వెళుతున్నారు.  వాళ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంటున్నది.  వారిలో పరివర్తన రాకుండా చాలామంది అనారోగ్యానికి గురికావడం అక్కడి పరిస్థితులు, వాతావరణం, వారిలో పరివర్తన కాదు కదా ఇంకా చాలా కఠినంగా నానారకాలైన ఇబ్బందులు కలుగచేసే పరిస్థితులు , వాతావరణం చాలా ప్రాంతాలలో ఉన్నది.

సా.6.00

అయితే వీటన్నింటినీ ఒకేసారి మనం మార్చాలంటే చాలా డబ్బు ఖర్చవుతుంది. ఇప్పటికే బడ్జెట్‌లో రూ.73 కోట్లు ప్రతిపాదన చేయటం జరిగింది. బడ్జెట్‌లో ఇచ్చిన డబ్బులు పూర్తిగా శాలరీస్‌కు, నేరస్థులయొక్క భోజనాలకు సరిపోతోంది. సుమారు 13,000 మంది నేరస్థులు ఉన్నారు. ఈ డబ్బంతా ఆవిధంగా సరిపోవటంవల్ల జైళ్లలో ఎమినిటీస్ పెంచుకోవటానికి ఏమాత్రం సరిపోవటంలేదు. సమస్య మన ముందు చాలా పెద్దదిగా ఉన్నది. కనుక జైళ్లలో ఎమినిటీస్ ఇంప్రూవ్ చేసుకోవాలంటే ఒక బోర్డ్‌ను క్రియేట్‌చేసి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుండి కొంత డబ్బు , కొన్ని ఆస్తులను డిస్పోజ్ చేయటంద్వారా ఆర్థిక వనరులను సమకూర్చుకుని మంచి ప్రిజన్స్ కొన్ని కట్టి, ఉన్న ప్రిజన్స్‌లో మౌళిక సదుపాయాలు కల్పింపచేయాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావటం జరిగింది. చాలా జైళ్లు ఈరోజు ఓవర్ క్రౌడెడ్‌గా ఉన్నాయి. చాలా జైళ్లలో ప్రిజనర్స్‌కు కావలసిన మౌళిక సదుపాయాలతోపాటు ఎకనమిక్ యాక్టివిటీ కూడా ఎవరికీ ఉండటంలేదు. ఏ విధమైన ఎకనమిక్ యాక్టివిటీ లేని కారణంగా, ఎటువంటి పనీ లేని కారణంగా చేసిన నేరంగురించి మరియు వారి కుటుంబంగురించి ఆలోచిస్తూ ఎక్కువ సమయం గడుపుతున్నారు. కనుక ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవటానికి ఎకనమిక్ యాక్టివిటీ ఏదైనా ప్రవేశపెడితే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేసింది. మొదట్లో చాలా జైళ్లలో ఈవిధమైన కార్యక్రమం ప్రవేశపెట్టాము. సోప్ మేకింగ్ వంటి చిన్నచిన్న పరిశ్రమలు, కాటేజ్ ఇండస్ట్రీస్ ప్రవేశపెట్టటం జరిగింది. కాని ప్రభుత్వంలో ఉన్న నియమ నిబంధనలు చాలా ఇబ్బందికరంగా ఉండటంవల్ల వాటి నిర్వహణలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. అక్కడ తయారైన వస్తువు అమ్మిన తరువాత డబ్బు ట్రెజరీకి రావాలి, తరువాత మెటీరియల్ కొనుగోలు చేద్దామనుకుంటే మరలా గవర్నమెంట్ వద్దకు వచ్చి ఆర్డర్ తీసుకుని, డబ్బు తీసుకుని మెటీరియల్ కొనుగోలు చేయాలి. ఈ ప్రొసీజర్ ఇబ్బందికరంగా ఉండటంవల్ల దరిదాపు ఈ యాక్టివిటీ ఆగిపోయిందనే చెప్పవచ్చు.

ప్రిజనర్స్‌కు పనిచేసుకునే అవకాశం కల్పించినట్లయితే వారికి కొంత ఆర్థికబలం కూడా చేకూరుతుంది. వారికి పూర్తి స్థాయిలో నైపుణ్యం వచ్చినట్లయితే జైలునుండి బయటకు వచ్చిన తరువాత సమాజంలో అటువంటి పని ఏదైనా చేసుకుని బ్రతకటానికి అవకాశం ఉంటుంది. ఈవిధంగా సమాజానికి లాభం చేకూరుతుంది. అయితే గతంలో ప్రారంభించబడిన ఈ ఎకనమిక్ యాక్టివిటీస్ కొన్ని ప్రొసీజరల్ ప్రాబ్లమ్స్‌వలన ఈనాడు సరైన పద్ధతిలో నడవటంలేదు. కాని బోర్డులు ఏర్పడటంవలన ఈ ప్రొసీజర్‌నుండి కొంతవరకు రిలీఫ్ వస్తుంది. డెసిషన్ మేకింగ్ అంతా డీసెంట్రలైజ్ అవుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు దీనికి చైర్మన్, జైళ్ల శాఖామంత్రి వైస్‌చైర్మన్ మరియు ముఖ్యమైన సెక్రటరీస్ అందరూ మెంబర్స్‌గా ఉన్నారు కాబట్టి అక్కడ వారు ఇమ్మీడియెట్‌గా నిర్ణయాలు తీసుకోవటానికి అవకాశం ఉంటుంది. జైళ్ల క్రింద చాలా ల్యాండ్స్ ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న జైళ్లు చాలావరకు 100 సంవత్సరాల క్రితం, 150 సంవత్సరాల క్రితం, 200 సంవత్సరాల క్రితం నిర్మించబడినవి. ఆనాడు ఇప్పుడు ఉన్నన్ని హేబిటేషన్స్ ఉండేవి కావు. జైళ్లు ఊరికి బయట కట్టారు. కాని అర్బనైజేషన్ మూలంగా ఈనాడు ఆ జైళ్లన్నీ సిటీ మధ్యలోకి వచ్చాయి. ల్యాండ్ వేల్యూ పెరిగిపోయింది. కాని ఆ జైళ్లలో సరైన ఎమినిటీస్ లేవు. ఆ రోజుల్లో బ్రిటీష్‌వారు, నైజాం నవాబులు ఇచ్చే శిక్షలు కఠినంగా ఉండేవి. నేరం చేసినవారిని కక్ష సాధింపు ధోరణిలో కఠిన శిక్షలకు గురిచేసేవారు, ఎటువంటి ఫెసిలిటీస్ కల్పించేవారు కాదు.  కాని నేడు పరిస్థితులు మారిపోయాయి. ఆ ల్యాండ్స్ వేల్యూ పెరిగిపోయింది కాబట్టి వాటిని డిస్పోజ్ చేస్తే చాలా చక్కగా క్రొత్త జైళ్లు కట్టుకోవటానికి అవకాశం ఉన్నది. ఇదే శాసనసభలో జైళ్లలో ఏర్పాటుచేసే వీడియో లింకేజ్ ఫెసిలిటీగురించి చర్చించటం జరిగింది. సర్వేలెన్స్ కొరకు కూడా పరికరాలను తెచ్చుకోవటానికి అవకాశం ఉంటుంది. అటువంటివన్నీ సమకూర్చుకోవచ్చు.

చిత్తూరు జిల్లాలోని జైలులో గోడ 10 అడుగుల ఎత్తు కూడా లేదు కాబట్టి నేరస్థులు ఎక్కి పారిపోయారు. 18 అడుగులనుండి 20 అడుగులవరకు గోడల ఎత్తు ఉండాలి. జైళ్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో డబ్బు సరిగా ఇవ్వలేకపోతున్నాము. బోర్డును క్రియేట్ చేసుకుని, ల్యాండ్స్‌ను డిస్పోజ్ చేసుకుని, ఎకనమిక్ యాక్టివిటీని పెంచుకుంటే ప్రిజన్స్‌ను ఇంప్రూవ్ చేసుకోవచ్చు , ప్రిజన్స్‌లోని కండిషన్స్ ఇంప్రూవ్ చేసుకోవచ్చు. నేరస్థులలో పరివర్తన తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాము. జైళ్లలో ఎకనమిక్ యాక్టివిటీ చేసుకుంటూ యోగాలో, మెడిటేషన్‌లో శిక్షణ ఇప్పించినట్లయితే ఇది సాధ్యమౌతుంది. కొన్ని రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడా వస్తున్నాయి, వాటిని కూడా ఎలౌ చేస్తున్నాము. మంచి ఫలితాలు వస్తున్నాయి. ఎందుకంటే కావాలని నేరం చేసేవారి సంఖ్య చాలా తక్కువ. అనుకోకుండా ఆ సమయంలో ఏదో పొరపాటు జరిగో, భావోద్వేగంలోనో, ఎమోషన్‌లోనో నేరం చేయటంవలన శిక్షపడుతుంది. అటువంటివారు శిక్షను అనుభవిస్తూ చాలా బాధపడుతుంటారు. అటువంటి వారిలో చైతన్యం తీసుకువచ్చి మార్చగలిగితే సమాజం ప్రశాంతంగా ఉంటుంది. బయటకు వెళ్లిన తరువాత వారు మరలా నేరం చేయకుండా చేయటానికి ఇందులో చాలా మార్పులు ప్రవేశపెట్టాము. ఆ మార్పులను తీసుకురావటానికి ఇది అనుకూలంగా ఉంటుంది. డెసిషన్ మేకింగ్ చాలా ఈజీగా ఉంటుంది. ఆవిధంగా బోర్డ్ క్రియేట్ చేసినట్లయితే సౌలభ్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో, వారిని మామూలు వ్యక్తులుగా బయటకు తీసుకురావచ్చనే ఉద్దేశ్యంతో మేము ఈవిధంగా ప్రయత్నిస్తున్నాము.

మన రాష్ట్రంలో రెండు ఓపెన్ ఎయిర్ జైళ్లు ఉన్నాయి. ప్రతి జిల్లాలో ఒక ఓపెన్ ఎయిర్ జైలు పెట్టాలని ఆలోచిస్తున్నాము. నేరస్థులలో వ్యవసాయం బ్యాక్‌గ్రౌండ్‌తో వస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు. నేరస్థుల ప్రవర్తన బాగున్నట్లయితే వారిని ఓపెన్ ఎయిర్ జైళులో పెట్టినట్లయితే వారికి కూడా పని ద్వారా కొంత ఆదాయం వస్తుంది. వారు కూడా బిజీగా ఉంటారు. మంచి పరివర్తన తీసుకువచ్చే విషయంలో రెలిజియస్ ఇనిస్టిట్యూషన్స్ సహాయం కూడా తీసుకుంటున్నాము. ఈ విషయంలో ఒక కమిటీని వేయాలని అనుకుంటున్నాము. వారిలో మంచి పరివర్తన వచ్చినట్లయితే మన ఉద్దేశం నెరవేరినట్లే. సమాజంలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు కల్పించరనే నమ్మకం మనకు వచ్చినట్లయితే మనకు ఉన్న పవర్స్ ఉపయోగించి శిక్షా కాలానికి కొంత ముందుగానే వారిని రిలీజ్ చేయటానికి అవకాశం ఉంటుంది. కంపల్సరీగా వారిని ఎడ్యుకేషన్ ఇప్పించాలని అనుకుంటున్నాము. ఇటువంటి చిన్నచిన్న విషయాలలో, సౌకర్యాల కల్పనలో డెసిషన్ తీసుకోవటానికి ఈజీగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ బోర్డు ప్రతిపాదన మీ ముందు పెట్టడం జరిగింది. ఇది మంచి బిల్లు , ప్రోగ్రెసివ్ బిల్లు. ఈ బిల్లు విషయమై గౌరవసభ్యులందరూ ఆలోచించవలసినదిగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు చూడటానికి చాలా బాగుంది. అయితే దీనిపై మాకు రెండు, మూడు అనుమానాలు ఉన్నాయి. ప్రతిపాదించిన బోర్డు మొత్తం రాష్ట్రానికి సంబంధించి ఒక్కటే అని నేను అనుకుంటున్నాను. దీనికి ముఖ్యమంత్రిగారు అధ్యక్షులుగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు అధ్యక్షులుగా ఉండి సంవత్సరాల తరబడి ఒక్క సిట్టింగ్ కూడా కాని కమిటీలు ఉన్నాయి. ప్రత్యేకంగా ఈ ముఖ్యమంత్రి గురించి నేను మాట్లాడటంలేదు. ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ వారికి ఉన్న ప్రెజర్స్‌వల్ల వారు చైర్మన్‌గా ఉన్నట్లయితే ఆ విధిని నిర్వర్తించటం కష్టసాధ్యమే.

సా 6.10

దాంతో ఆఫీసర్స్ ఎవరైతే వున్నారో వారు నిర్ణయాలు తీసుకోలేరు. ఒకవేళ ఒక్కొక్కసారి నిర్ణయాలు తీసుకున్నా మళ్లీ పైకి వెళ్లి వారితో మాట్లాడి చేయవలసి వుంటుంది. కాబట్టి వైస్ ఛైర్మన్‌గా ఎవరైతే కన్‌సర్న్డ్ మినిష్టర్ వున్నారో ఆయన్నే ఛైర్మన్‌గా వేయండి, ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వుంటారనే దాన్ని తీసేస్తే బాగుంటుంది. ఎలాగూ అల్టిమేట్‌గా ఏది చేసినా సి .ఎం . గారికి తెలియకుండా చేయరు . డెసిషన్ మేకింగ్‌లో, మీటింగ్స్ రెగ్యులర్‌గా అటెండ్ చేయడానికి వారికి ఈజీగా వుంటుంది.

అదేవిధంగా ఈ బోర్డు ప్రతి మూడు నెలలకు ఒకసారి కలవాలని అన్నారు, ఈ విధంగా మూడు నెలలకొకసారి కలిసే పరిస్థితి ఛైర్మన్‌గా ముఖ్యమంత్రిగారికి వుండదు. ఈ బోర్డు డైరెక్టర్స్‌గా అఫీషియల్స్‌ను వేశారు. మెంబర్స్‌గా నాన్‌అఫీషియల్స్‌ను, సంఘసేవకు సంబంధించిన వారిని వేశారు. ఎవరైతే ఇష్టం వున్న వాళ్లు వుంటారో, వాళ్లను కూడా ఇందులో మెంబర్స్‌గా వేస్తే బాగుంటుంది. అవుట్‌సైడ్ చాలా కమిటీలలో ఎంఎల్‌ఏ లను మెంబర్స్‌గా వేస్తున్నారు, రైల్వే బోర్డు మిగతా వాటిల్లో మనం మెంబర్స్‌గా వున్నాం, అదేవిధంగా ఇక్కడ కూడా వేస్తే బాగుంటుంది.

అదేవిధంగా బోర్డు ఎం .డి. గా ఐ.జి.(ప్రిజన్స్) వున్నారు. ఎం.డి. అనగానే టోటల్ పవర్స్ వాళ్లకు వస్తాయి. ఎప్పుడైతే ఈవిధంగా పవర్స్ వస్తాయో అసలు విషయాన్ని, జైల్, ప్రిజన్స్ యాక్టివిటీస్ వదలి పెట్టి, ఎం.డి. అనే హోదాని ఎలా వ్యక్తిగతంగా వాడుకుంటారో ఆలోచన చేయాలి. కొన్ని సార్లు డైరెక్టుగా లంచాలు తీసుకోకుండానే, తమకు అనేక రకాలుగా అధికారాలుంటాయి కాబట్టి ఆఫీసు పని పేరు మీద ఇన్‌డైరెక్ట్‌గా తమ పని మీద ఢిల్లీకి వెళ్లాలంటే వెళతారు, మద్రాసులో వున్న తమ రిలేటివ్స్‌ను కలవడానికి వెళతారు, జైల్స్, ప్రిజన్స్ యాక్టివిటీస్ ప్రక్కకు పోతాయి. ఎం .డి. పోస్టుకు ఇంకొక వ్యక్తిని వేయండి,అంతేగాని మెయిన్ పర్సన్‌ను తీసుకెళ్లి దీంట్లో వేయడం వల్ల అసలు విషయం ప్రక్కకు పోతుందనేది నా అభిప్రాయం.

అదేవిధంగా పేజి నెం . 25, 8(2)లో ' బోర్డు ఎప్పటికపుడు కారాగారంలో పరిపాలన, వాస్తు శాస్త్రము, ఇంజినీరింగు మొదలైన' అని అన్నారు. వాస్తు శాస్త్రం గురించి జైల్లో వున్న వారికి ఏమి నేర్పుతారో నాకు అర్థం కావడం లేదు. చాలా శాస్త్రాలున్నాయి, 64 కళలున్నాయి. వాస్తు శాస్త్రం వల్ల ఫైనాన్షియల్‌గా అడ్వాంటేజ్ వస్తుందా? ఎందుకు పెట్టారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ టి .దేవేందర్‌గౌడ్‌: అది వాస్తు శాస్త్రం కాదు, ఆర్కిటెక్చర్. ట్రాన్స్‌లేషన్‌లో ఆవిధంగా వాస్తు శాస్త్రం అని వ్రాశారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: ఆర్కిటెక్చర్ అంటే శిల్పకళలు, మ్యాపింగ్, డ్రాయింగ్ వేయడం కాదు. కాబట్టి అక్కడ వాస్తు శాస్త్రం కాదు, శిల్పకళలు అని చెప్పాలి. ఆర్కిటెక్చర్‌లో చెక్క బొమ్మలు, మట్టి బొమ్మలు వేయడం జరుగుతుంది. కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఇవన్నీ వున్నాయి. అదేవిధంగా 26 పేజీ 10(బి) లో ' విడుదలైన తర్వాత వారు చట్టబద్ధమైన మరియు ప్రయోజనకరమైన జీవితాన్ని గడుపుటకు సహకరించుట' అని అన్నారు. జైలు నుంచి ఖైదీలు విడుదల అయిన తర్వాత ఈ బోర్డు యొక్క రోల్ ఏమి వుంటుంది? దీన్ని గురించి కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చేస్తే బాగుంటుంది. అలాగే పేజీ నెం .28, 11(డి)లో 'రుణాలు లేక డిబెంచర్స్ రూపేణా బోర్డుచే అప్పుగా తీసుకున్న అన్ని పైకములు ' అని అన్నారు. దీన్ని కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చేస్తే బాగుంటుంది. డిబెంచర్స్ అంటే బయటకు బాండ్స్‌కోసం వెళుతున్నామా? లాభాపేక్ష వున్నపుడు ఆవిధంగా బయటకు వెళతాం . అదేవిధంగా ' బోర్డు సేకరించిన అన్ని ఫీజులు, ఛార్జీలు మరియు లాభాలు ' అని అన్నారు. 'ఫీజులు' అన్న దాని గురించి కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. బిల్లులోని 17 మరియు 19 వ క్లాజుల్లో స్థల మార్పిడికి సంబంధించి సేమ్ ఐటెమ్ కవర్ అయింది. 19వ క్లాజు అన్నది ఎస్సెన్స్ ఆఫ్ ది బిల్ . ఇందులో అసలు విషయమేమంటే, వున్నటువంటి భూములను అమ్ముకోవచ్చు, అక్వైర్ చేయవచ్చు. ఇందులో కొన్ని స్వీట్ పిల్స్ వున్నాయి. 'స్థల మార్పిడి' అన్నది వుంది. ఎంతైనా, ఎవరైనా కన్‌విన్స్ చేసి నాకు అక్కడ అదిలాబాదు అడవుల్లో వంద ఎకరాలు వుంది, దానికి బదులుగా ఇక్కడ రెండు ఎకరాలు నాకు ట్రాన్స్‌ఫర్ చేయండని చెప్పి స్థల మార్పిడి చేసుకోవచ్చు . చూడడానికి ఇక్కడ రెండు ఎకరాలు, అక్కడ రెండు వందల ఎకరాలైనా, ఇక్కడ అర ఎకరం అమ్మితే, దాని విలువ అక్కడ రెండు వందల ఎకరాల విలువకు సమానం. 'స్థల మార్పిడి' అన్నది ఇక్కడ డేంజరస్‌గా వున్నది, దాన్ని తీసేయండి. భూములు అమ్మకానికి సంబంధించి కొత్తగా ఒక క్లాజు పెట్టండి. మీరు అమ్మదలుచుకున్న భూములను పబ్లిక్ ఆక్షన్ ద్వారానే అమ్మాలే తప్ప స్థల మార్పిడి క్రింద చేయడం వల్ల అన్ని అధికారాలు వాళ్లకు

ఇచ్చి, చేసిన తప్పులను భవిష్యత్తులో వుండే మంత్రిగారు ఈ సభలో సమర్థించుకోవడానికి ప్రయత్నం చేసే పరిస్థితికి రావద్దని మనవి చేస్తున్నాను.

జైల్ విషయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెబుతున్నారు. కొన్ని జైళ్లలో హెచ్ఐవి పాజిటివ్‌తో వున్న కన్‌విక్ట్స్ కొంతమంది వున్నారు. వాళ్లను అదే జైలులో వుంచకుండా ప్రత్యేకంగా వేరే జైళుకు మార్చడం వల్ల అది మిగతా వారికి స్ప్రెడ్ కాకుండా వుంటుందని మనవి చేస్తున్నాను. ఎకనామిక్ యాక్టివిటీ అన్నది చాలా మంచిది. ఎంగేజింగ్ ది కన్‌విక్ట్స్ అన్నది చాలా మంచి సజెషన్ . అయితే జైళ్ళ్ ఏవైతే వున్నాయో వాటిని ఇండిపెండెంట్ యూనిట్స్‌గా చేయాలి, అలా గాకుండా సెంట్రలైజ్ చేసి, గవర్నమెంటు వద్దకు, ఎం .డి . వద్దకు పోయే పరిస్థితి వుంటే విషయం మళ్లీ మొదటికి వస్తుంది. ఈ బోర్డు క్రింద వుండే ఇండిపెండెంట్ యూనిట్స్ జైళ్ల వారీగా వున్నపుడే ఉద్దేశ్యం సఫలీకృతం అవుతుంది. గతంలో అడ్వయిజరీ కమిటీలున్నాయి. అడ్వయిజరీ కమిటీలుంటే డెవలప్‌మెంట్‌కు అవకాశాలుంటాయి. ఈరోజు హాస్పిటల్ అడ్వయిజరీ కమిటీలు చాలా బాగా పని చేస్తున్నాయి. జైళ్ళ్ ఎక్కడైతే వున్నాయో అక్కడ అడ్వయిజరీ కమిటీలు వేసి, అందులో ప్రజాప్రతినిధులను, మున్సిపల్ ఛైర్మన్లను, లోకల్‌గా వుండే ఎంఎల్ఏ లను సభ్యులుగా వేయండి. అన్నింటికంటె ఇంపార్టెంట్ జైళ్ళ్‌ను బాగు చేయాలి, బిల్డింగ్స్‌ను బాగా కట్టాలి, ఓపెన్ ఎయిర్ జైళ్లను కట్టాలి, ఎకనామిక్ ఇష్యూస్‌ను పెంచాలని చెప్పారు. ఇవన్నీ బాగానే వున్నాయి.
సా. 6.20

అక్కడుండే ఆఫీసర్స్ ఎవరయితే వున్నారో వారు కరప్షన్‌కులోనై , లోకల్‌గా వున్నటువంటి కన్విక్ట్స్‌కు కావలసినవి అందిస్తున్నారు. వారికి అందని పదార్థం అంటూ వుండడం లేదు. ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత దొరుకుతోంది. ఆ రకంగా అందించే జైలు అధికారులు వున్నారు. అనేక పేపర్లలో తాటికాయంత అక్షరాలతో పేర్లతో సహా అనేక పర్యాయాలు వచ్చింది. పైరవీలు చేసుకొని, అటువంటి వారు అక్కడే కట్టకట్టుకొని కూర్చొని వున్నారు. వారు అక్కడి నుండి కదలడం లేదు. ఎక్కడో ఒక ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తున్నారు. పూర్తి సిస్టంను ప్రక్షాళన చేస్తే తప్ప , మనం సంస్కరణలను అమలుజరపలేము. బేసిక్‌గా అక్కడ వుండే స్టాఫ్ కావలసినవి లోపలికి తీసుకుపోతారే తప్ప కన్విక్ట్స్ కాదు. స్టాఫ్‌ను కూడా సపరేట్‌గా వాచ్ చేయగలిగినప్పుడే , వారిని కంట్రోల్ చేయగలిగినప్పుడే దీన్ని అమలుచేయగలుగుతాము. ఏవైనా మర్డర్స్ జరిగినప్పుడు అందుకు బీజం జైళ్లనుండే వస్తోంది. జైళ్లలోని వారు ఎవరెవరితో కలుస్తున్నారో, బయట ఎవరెవరితో కాంటాక్ట్స్ వున్నాయో, వారు బయటకు వచ్చిన తరువాత కూడా ఏమి చేస్తున్నారో వాచ్ చేసే పరిస్థితి వుండాలి. అంతే కాకుండా బ్యారాక్స్‌తో వున్న వారి హిస్టరీ కంప్యూటరైజ్ చేయవలసిన అవసరం వుంది. ఇవన్నీ చేసినప్పుడు ఈ బిల్లు వల్ల లాభం చొనగూరుతుంది. వీటికి మంత్రిగారు జవాబు చెప్పి, లొసుగులను రెక్టిఫై చేస్తారా? ఇవన్నీ చేసినప్పుడు, ఇది మంచి బిల్లే, నేను వెల్‌కం చేస్తున్నాను. ట్రాన్స్‌ఫర్ ద్వారా ప్రాపర్టీస్‌ను అమ్మడాన్ని మాత్రం నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Sir, this Bill is aimed at improving the living conditions of the prisoners. I have some specific queries which the Minister has to reply.

First of all, in brining this Bill the Government is contemplating to sell the Musheerabad Jail. It is a known fact that it has come in the Newspapers and now by bringing this Bill for formation of a Prison Board you are trying to justify your actions. For eg., Sub-Clause (2) of Clause )3) clearly says. 'The Board established under sub-section (1) shall be a body corporate having perpetual succession and a common seal, with power to acquire, hold and dispose of property both movable and immovable. Another important point is Clause 10 - functions of the Board. The sub-clause (c) is this: ' to endeavour to reform and reassimilate the prisoners in the social milieu by giving them appropriate correctional treatment.' Unfortunately, I have also been a victim of Government highhandedness and unnecessarily some cases are booked against me and I had the ill-luck of going to Musheerabad Jail. As a political prisoner over there I used to interact with a lot of under-trials and some convicted prisoners. They are

kept in Chanchalguda before Cherlapalli Jail has come up. The Hon'ble Minister has to satisfy as to what appropriate correctional treatment he is giving to the convicted prisoners and also to the under-trials. As far as I know, no such correctional treatment is given to them. In fact, if you send any senior IPS Officer he will corroborate what I am saying over here. If a person who goes to prison and when he comes out on bail he becomes more qualified criminal with more new ideas in his mind as to how to commit crime and this sort of inter-action with under-trials that took place in the prison. In fact, I would like to know from the Hon'ble Minister what correctional treatment he is giving to the under-trials and the convicted prisoners. Sir, sub-clause (d) of clause (10) is like this: 'to see that the prisoners are provided sufficient accommodation, hygienic surroundings, sufficient water supply, sunlight, ventilation and adequate medical attention, if necessary by repairing or altering the existing Jails. As far as medical attention is concerned in the case of Chanchalguda Jail let the Hon'ble Minister send his own officials to find out what sort of medical attention is given to the under-trials there. The worst place in the Jail is the hospital . One of our colleagues, Sri Sayyed Sajjad is a diabetic patient and when he fell ill and despite my telling him do not go there he slept in one Jail hospital. He could not stay over there for half-an-hour because of pungent smell there. There are no toilets to the under-trials and no proper medical attention is given to them. Basically, there is no system in the hospital in the Jail.

Chapter - IV speaks of acquisition, maintenance and disposal of lands and buildings. Sir, I want to know what is your policy because you are preparing ground to sell away Musheerabad Jail. There are reports that you have taken loan from HUDCO and you have mortgaged it. How far, it is true? What are the plans in the case of Nizamabad Jail? There is a lot of controversy and it is going to come up. There are various things and the Government has to answer.

As far as giving proper treatment to prisoners or under-trials and to rehabilitate them is concerned the Statement of Objects and Reasons says like this:'In order to improve the living conditions of the prisoners, to provide sufficient accommodation with hygienic surroundings by building new prisons wherever necessary, to reduce overcrowding, to ensure treatment of prisoners compatible with human rights and dignity of human life, to review the programmes of treatment of prisoners with a view to develop prisons as correctional centres ...'. But, no correctional steps are taken in jails. No religious preacher has gone over there. Apart from a Christian preacher who goes to Cherlapalli Jail and Musheerabad Jail no other religious scholar is invited. You have to invite scholars from any religion. When the convicted prisoners come out of jail the Government has to rehabilitate them. In some cases the Government is kind enough to let them after seven or eight years. But, what sort of change has taken place? No change. When they come inside the jail they are petty criminals but when they go out from the jail they turn into hard-core criminals. What correctional steps are taken by the Government then? The Minister for Home says that a majority of them who have gone to jail have come out with change. But, it is not correct. What steps you are taking?

As far as Musheerabad jail is concerned with regard to selling away of the properties our Party is totally opposed to that idea. On the other hand, it is better if the Musheerabad Jail is given to Gandhi Medical College for the simple reason that the road on which the Musheerabad Jail is there it is very peaceful and serene area. If you have commercial complex there it will destroy the surrounding area, The Gandhi Medical College students are on hunger strike with a demand that Musheerabad Jail should be given to them. You are creating a Board for two or three reasons. You want to sell away the Musheerabad Jail. The Nizamabad Jail is already given to Endowments Department. As far as formation of the Prison Board is concerned and to improve the conditions we welcome it.
సా. 6.30

Under the garb of Prison Boards, kindly do not sell away the assets which belong to the people and if you want to change their utility it has to go for a useful purpose, not for any commercial purpose.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించినంతవరకు ఓవైసి గారు అనేక విషయాలు చెప్పారు. ఇంద్రసేనారెడ్డిగారు కేటగారికల్‌గా కొన్ని విషయాలు చెప్పారు. బిల్లుకు సంబంధించి హోం శాఖ మంత్రిగారు చాలా నైస్‌గా వివరించారు. అంతవరకు హర్షించదగిందే. మిత్రుడు ఓవైసి గారు చెప్పినట్లు సెక్షన్ 17లో కొన్ని యిన్‌కార్పొరేట్ చేస్తున్నాము.

లీజుకు యివ్వడం కోసం, అమ్మడం కోసం , ఆ డబ్బును జైలు అవసరాల కోసం, జైళ్ల కోసం వాడుకోవడానికి జమ చేస్తామని చెప్పడం జరిగింది. ఎక్కడెక్కడ వున్నాయి ప్రాపర్టీస్? వీటన్నింటినీ అమ్మాలనే వుద్దేశంతో వున్నారా? ఇప్పుడున్న పరిస్థితుల్లో గత కొద్ది కాలం నుండి ముషీరాబాదు జైలును అమ్ముతారనే మాట వినిపిస్తోంది. దీనికి సంబంధించి మేధావులు, ప్రజలుగగ్గో లు పెడుతున్నారు. వారంతా గాంధీ హాస్పిటల్ కొరకు యివ్వమని చెబుతున్నారు. ఈ విషయం స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది. మంత్రిగారు చెప్పిన వుద్దేశాలు చాలామంచివని నేను భావిస్తున్నాను. ప్రత్యేకించి డైరెక్టుగా ఫలానాది అమ్ముతామంటే ప్రజలు యిరిటేట్ అవుతారు. ముక్కు ఎక్కడుందంటే తల చుట్టూ వేలు తిప్పి చూపినట్లు కాకుండా వుంటే, ఇది ఆహ్వానించదగిందే. ఖైదీలకు సరిగా ఎకామొడేషన్ లేని మాట వాస్తవం . ఉదాహరణకు నల్గొండ జిల్లా జైలుకు సంబంధించి 170 కెపాసిటీ కాగా 300 మందికి తక్కువ కాకుండా వుంచుతున్నారు. వారికి సంబంధించిన ఆరోగ్యం, ఆహారం విషయంలో ఎన్నో యిబ్బందులు వస్తున్నాయి. నా ఆబ్జర్వేషన్ ప్రకారం ఈ పరిస్థితి అన్ని జిల్లా జైళ్లలో వున్నది. వీటిని మెరుగుపర్చడానికి చేపడుతున్న చర్యలు మంచివే. మీరు గతంలోనే క్రౌడిష్‌గా వున్న జైళ్లను మార్చాలనే వుద్దేశంతో చర్లపల్లి జైలును కన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. ఇంకా రాష్ట్రంలో యితర చోట్ల కూడా క్రౌడిష్‌గా వున్న జైళ్ల కోసం ఇటువంటి ఏర్పాట్లు చేస్తున్నారా? ఏరకంగా చేస్తున్నారు? ఏరియా వైజ్ చేస్తున్నారా? ఏ రకంగా చేయాలనే ఆలోచనతో వున్నారు? ఎందుకంటే శిక్షను అనుభవించే ఖైదీకి మానసిక పరివర్తన చాలా అవసరం . తప్పిదాన్ని రెక్టిఫై చేసుకోవాలంటే మానసిక పరివర్తన రావాలి. తప్పును రెక్టిఫై చేయడం కోసమే శిక్ష వేస్తారనేది అందరికీ తెలిసిన విషయం . తమ ద్వారా ప్రభుత్వాన్ని ఒక విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను. నవాబుల కాలంలో, బ్రిటిష్ వారి కాలంలో ఏర్పాటు చేసిన జైళ్లు ఒక వుద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది. నేరస్థులకు ఏదో ఒక రకమైన పని రావడానికి, నేత పనో, చేతివృత్తులో, వ్యవసాయమో ఏదో ఒకటి రావడానికి కూడా అవకాశం కల్పించారు. అందువల్ల ఖైదీలకు ఏదో ఒక పని రావడానికి అవకాశం ఏర్పడింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో జైళ్లను కూడా , డ్వాక్రా బజార్లను పెట్టి యింప్రూవ్ చేస్తున్న రీతిలో యింప్రూవ్ చేయవలసిన అవసరం వుంది. ప్రిజినర్స్‌కు తప్పకుండా పని కల్పించి, వారికి ఆ పని వచ్చే విధంగా నేర్పించాలి. నేరస్థులకు పరివర్తన, పని రెండూ రావాలి. అందుకు సంబంధించి ఏ రకంగా వర్కవుట్ చేశారు? ఆరకంగా వర్కవుట్ చేసినట్లయితే, ఫలానా జైల్లో ఫలానా రకంగా ఎకామొడేషన్ వుంది, ఫలానా రకం పని కల్పించగలుగుతామనేది ప్రభుత్వం చెబితే బాగుంటుంది.

బోర్డు ఏర్పాటుకు సంబంధించి, ఆడిట్‌కు సంబంధించి చెప్పదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారి చైర్మన్‌షిప్‌లో ఒక బోర్డు వేశారు. మిగిలిన వారు సభ్యులుగా వుంటారు. కానీ యిది అందుబాటులో లేదు. పవర్స్ అన్నీ సెంట్రలైజ్ అయి వుండడం వల్ల, దీనికి ఆడిట్ చేయడం గాని, యితరత్రా చేయడానికి గాని వీలులేక చాలా నష్టం జరుగుతోంది. దీనికి సంబంధించి డిసెంట్రలైజ్ చేయవలసిన అవసరం వుంది. జిల్లా స్థాయిలో అన్ని జిల్లాలలో పెద్ద జైల్స్ లేకపోవచ్చు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్స్‌ను పెట్టండి. కలెక్టర్స్‌కు సూపర్‌విజన్ అథారిటీ పెట్టండి. వారికి వస్తున్న రెవిన్యూ ఎంత? ఆఆదాయం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడంలో తప్పు లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బోర్డుకు సంబంధించి పవర్స్ సెంట్రలైజ్ కావడం వల్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయబడి, అన్ని రకాలుగా ఖైదీల పరిస్థితి , అండర్ ట్రయల్స్ పరిస్థితి దారుణంగా తయారయింది. గతంలో చిన్న నేరం చేసి జైలుకు పోయి, బయటకు వచ్చిన వారు నైపుణ్యంగల నేరం చేస్తున్నారు బయటకు వచ్చిన తరువాత. హోం మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంటెలిజెన్స్, పోలీస్ సుపీరియర్స్‌ను అడగండి. నేరస్థుడు ఒక నేరం చేసి లోపలకు పోయిన తరువాత , అక్కడ అనేకమంది నోటోరియస్ క్రిమినల్స్‌తో లింక్స్ ఏర్పడడంవల్ల, మరెక్కడో నేరం చేయడానికి ఆ అనుభవంతో ప్లాన్ చేయడం జరుగుతోంది. జైలులో వుంచినప్పుడు మన బాధ్యత ఏమిటి? అతనిలోని నేర ప్రవృత్తిని రెక్టిఫై చేయాలి. అందుకు తగు ప్రయత్నం చేయాలి. అతడు ఎవరెవరితో కలుస్తున్నాడనేది కూడా గమనించాలి. లేనట్లయితే అతడు మరొక రకంగా మారే అవకాశం వుంది. వాటన్నింటి గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ఇందుకు ప్రత్యేకమైన సూపర్‌విజన్ కూడా అవసరం . ఒకసారి జైలుకు వెళ్లి వచ్చిన వాడు ఎక్కువ నేరాలు చేస్తున్నాడు. అతడు అనేక నేర ప్రవృత్తులకు లోనవుతున్నాడు. కొత్త కొత్త ప్లాన్స్ నేర్చుకుంటున్నాడు. వీటన్నింటిని బట్టి చూస్తే కొంత ఉపయోగం జరుగుతోంది. జైళ్లలో సంస్కరణలు, సదుపాయాల

విషయంలో తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. జైళ్లలో వున్న ప్రిజనర్స్, అండర్ ట్రయల్స్‌లో కొందరికి రిగరస్ యింప్రిజన్‌మెంట్ యిస్తున్నారు. రిగరస్ యింప్రిజన్‌మెంట్ యిచ్చిన వారికి పనులను అప్పచెప్పడం కోసం , తగు ఏజన్సీ వుండాలి. ఉంటే ఉపయోగం జరుగుతుంది. ఈ ఖైదీల మూలంగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. నేరం చేసిన వాడు శిక్ష అనుభవించడంలో కొంత మానసిక పరివర్తన రావడానికి అవకాశం వుంటుంది. పనులలో కూడా యింప్రూవ్‌మెంట్ తీసుకురావడానికి మనం ప్రయత్నం చేయాలి. ఇదంతా జరగాలంటే ఎక్కడో బోర్డ్ పెట్టి, దాని ద్వారా అన్నింటిని సరి చేస్తామంటే, అది సాధ్యపడే పని కాదు. అందువల్ల రీజియన్‌వైజ్ బోర్డ్ ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఆ రకంగా చేయకపోవడం సరికాదనేది మా అభిప్రాయం . జైలుకు సంబంధించిన ఆడిట్, ఎకౌంట్స్ విషయంలో సక్రమంగా జరక్కపోగా మిస్‌అప్రాప్రియేషన్ జరుగుతోంది. ఈ మిస్‌అప్రాప్రియేషన్‌కు, ఆకాశం నుండో, భూమినుండో ఊడిపడిన అధికారులు దూరంగా వుంటారనేది భావ్యం కాదు. అవినీతి వల్ల కొన్ని చేయాలనుకున్న మంచి పనులు కూడా చేయలేని పరిస్థితి ఏర్పడుతోంది.

సా. 6.40

అదే కాకుండా అవినీతికి చోటు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవలసిన అవసరం ఉంది. బిల్లు ఉద్దేశం సరైనదే. గౌరవ హోం శాఖ మంత్రిగారు తెలియచేసిన విధంగా రాష్ట్రంలో ఎక్కడెక్కడ చెయ్యబోతున్నారు అనే విషయాలు క్లియర్‌గా చెబితే, ఉద్దేశాలకు బలం చేకూరుతుంది, నమ్మకం వచ్చే వీలు ఉంటుంది కనుక దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. ఇంత వరకు ముషీరాబాదు జైలు గురించి మా పార్టీ తరఫున మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాము. దానిని విక్రయించడం సరైనది కాదు. కరీంనగర్‌కు సంబంధించి హైకోర్టు స్పెసిఫిక్ డైరెక్షన్ ఇచ్చింది. పబ్లిక్ ప్రాపర్టీ అమ్మివేసే విషయంలో అమ్మడానికి వీలు లేదని చెప్పింది. జి.వొ నెం . 66, 1999 అనుకుంటాను, సరిగ్గా గుర్తు లేదు కానీ దానిని హైకోర్టులో ఛాలెంజ్ చేస్తే, దానిని కొట్టివేయడం జరిగింది. ఏది పడితే అది అమ్ముతామనడం సరైనది కాదు. పబ్లిక్ ప్రాపర్టీస్ పబ్లిక్ యుటిలైజేషన్ కోసం ఉండాలి. ప్రక్కనే గల గాంధీ హాస్పటల్‌కు వాడుకోడానికి అనువుగా ఉంటుంది. దానికి ఇస్తే తప్పు లేదు. అది కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

అదే కాకుండా అవినీతికి చోటు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవలసిన అవసరం ఉంది. బిల్లు ఉద్దేశం సరైనదే. గౌరవ హోం శాఖ మంత్రిగారు తెలియచేసిన విధంగా రాష్ట్రంలో ఎక్కడెక్కడ చెయ్యబోతున్నారు అనే విషయాలు క్లియర్‌గా చెబితే, ఉద్దేశాలకు బలం చేకూరుతుంది, నమ్మకం వచ్చే వీలు ఉంటుంది కనుక దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. ఇంత వరకు ముషీరాబాదు జైలు గురించి మా పార్టీ తరఫున మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాము. దానిని విక్రయించడం సరైనది కాదు. కరీంనగర్‌కు సంబంధించి హైకోర్టు స్పెసిఫిక్ డైరెక్షన్ ఇచ్చింది. పబ్లిక్ ప్రాపర్టీ అమ్మివేసే విషయంలో అమ్మడానికి వీలు లేదని చెప్పింది. జి.వొ నెం . 66, 1999 అనుకుంటాను, సరిగ్గా గుర్తు లేదు కానీ దానిని హైకోర్టులో ఛాలెంజ్ చేస్తే, దానిని కొట్టివేయడం జరిగింది. ఏది పడితే అది అమ్ముతామనడం సరైనది కాదు. పబ్లిక్ ప్రాపర్టీస్ పబ్లిక్ యుటిలైజేషన్ కోసం ఉండాలి. ప్రక్కనే గల గాంధీ హాస్పటల్‌కు వాడుకోడానికి అనువుగా ఉంటుంది. దానికి ఇస్తే తప్పు లేదు. అది కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. స్వామిదాసు (తిరువూరు) : అధ్యక్షా, హోం మంత్రిగారు ఈ పదవ శాసన సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన బిల్లు. ఎందుకంటే, ఎప్పుడో నిజాం కాలంలో, బ్రిటిష్ వారి పరిపాలనలో 200 ఏళ్లు, 150 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన జైళ్లు. అప్పటి పరిస్థితులలో ఫ్రీడం ఫైటర్స్‌ను కానీ, నేరస్థులను కానీ శిక్షించడానికి, వారిపై కక్ష తీర్చుకోడానికి ఏర్పాటు చేసిన జైళ్లు. చాలా దారుణంగా చీకటి కొట్లలాగా, ఏ మాత్రం వెంటిలేషన్ లేకుండా, శానిటేషన్ లేకుండా ఉండేవి. మానవత్వపు విలువలు లేవు. మనుషులను పశువుల మాదిరిగా చూసిన పరిస్థితులలో ఏర్పాటు చేసిన జైళ్లు. అక్కడి పరిస్థితులు ఇప్పటి వరకూ చాలా దారుణంగా ఉన్నాయి. ఏ ప్రభుత్వం కూడా సరిగ్గా జైళ్ల సంస్కరణలను చేపట్టలేదు. పట్టించుకోలేదు. మనిషి ఎవరయినా సరే, ఏదో ఒక స్థితిలో తప్పు చేస్తుంటాడు. కొన్ని కొన్ని ఉద్విగ్న పరిస్థితులలో, కొంత సహనాన్ని కోల్పోయి, మంచి వారు కూడా నేరస్థులుగా మారుతూ ఉంటారు. అటువంటి సందర్భాలలో కన్విక్షన్ అయిన తరువాత కానీ, అండర్ ట్రయల్స్‌గా ఉండేటప్పుడు కానీ, వారికి మానసిక పరివర్తన రావాలన్నా, వారి ఆలోచనా సరళిని మార్చాలన్నా జైళ్లు వారికి

ఉపయోగించేలా ఉండాలి. ఎప్పటి నుంచో జైలు సంస్కరణల గురించి అంతర్జాతీయంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కానీ, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ కానీ, మన దేశంలో 1970లో ముల్లా కమిటీ, 1980లో కపూర్ కమిటీ కానీ, 1999లో జస్టిస్ పాండురంగారావు కమిటీ కానీ కొన్ని సూచనలు చెయ్యడం జరిగింది. వాటిని చూస్తే, జైళ్లలో ఉండవలసిన కెపాసిటీ కంటే ఎక్కువ మందిని కూరడం జరుగుతోంది. పోలీసు సిబ్బందికి కూడా సరైన సౌకర్యాలు లేవు. వారికి అందుబాటులో కావలసిన క్వార్టర్స్ ఉండాలి. కొన్ని జైళ్లకు గోడలు లేని పరిస్థితి ఉంది. కొన్నిటికి 6 అడుగుల నుంచి 10 అడుగుల వరకే ఉన్నాయి. ఈ కమిటీల రికమండేషన్స్ ప్రకారం జైలు గోడలు దాదాపు 15 అడుగుల నుండి 20 అడుగుల వరకూ ఉండాలి. కానీ ఆ రకంగా చెయ్యడానికి ఆర్థికంగా ఇబ్బందులున్నాయి. బడ్జెటులో పెట్టే అరకొర నిధులతో జీతాలకు కేటాయించడం, ఖైదీల ఆహారం కోసం ఏర్పాటు చెయ్యడానికే సరిపోతోంది. గతంలో  ఊరి బయట ఏర్పాటు చేసిన జైళ్లు, ప్రస్తుతం నగరం మధ్యకు వచ్చిన పరిస్థితి ఉంది. కానీ వాటిలో ఏ విధంగానూ ఫెసిలిటీస్ పెరగక అట్లాగే ఉన్నాయి. ఉదాహరణకు, విజయవాడు జైలు కానీ అదే విధంగా నెల్లూరు జైలు కానీ మంచి సెంటర్‌లో ఉన్నాయి. చాలా ఖరీదయిన ప్రాంతాలు. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన, జైళ్ల శాఖ మంత్రిగారు వైస్ ఛైర్మన్‌గా, రిజిస్ట్రార్ జనరల్, హైకోర్టు, నలుగురు ముఖ్య శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీస్ – హోం, ఫైనాన్స్, రెవెన్యూ, లా డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన వారు అట్లాగే డి.జి మరియు ఐ.జి.పి, ఇంకా ఇద్దరు నామినేటెడ్ మెంబర్స్, ఒక మహిళా సభ్యురాలితో కలిపి మొత్తం 12 మందితో బోర్డు ఏర్పాటు చెయ్యడం సమంజసం. దీని ద్వారా అన్నిటిని కూడా డీసెంట్రలైజ్ చేసి, సంస్కరణలను చెయ్యడానికి బోర్డు చాలా బాగా ఉపయోగపడుతుంది. ఖైదీల మానసిక పరివర్తన కోం యోగా, మెడిటేషన్ వంటివి నేర్పడం, వారు జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత  చక్కటి జీవన విధానంలో జీవించడానికి గాను సెక్షన్ 10 (ఎఫ్)లో విద్యలో శిక్షణ ఇవ్వడం, వ్యవసాయం,కోళ్ల పరిశ్రమ, తోటల పెంపకం, పాడి పరిశ్రమ వంటి వాటిలో వారికి శిక్షణనివ్వడానికి కార్యక్రమాలను ఏర్పాటు చేయించడం మంచి విధానం. ఉదాహరణకు అనంతపూర్ జైలు చూస్తే 15 వందల ఎకరాల భూమి ఉంది. చాలా చోట్ల చాలా భూములు జైళ్ల క్రింద ఉన్నాయి. ఈ రోజున క్రొత్తగా ఏర్పాటు చేస్తున్న జైల్స్ – చర్లపల్లిలో కానీ హరివరంలో కానీ కడపలో కానీ చక్కగా ఉన్నాయి. చర్లపల్లిలో ఇప్పటికే ఖైదీలు ఉంటున్నారు. మిగతావి కూడా త్వరలోనే వస్తాయని ఆశిస్తున్నాను. ఓపెన్ జైల్స్ రావాలి.అవి ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే విధంగా నిధులను సమకూర్చుకుని – ఉన్న ప్లేసెస్‌ను డిస్పోజ్ చేసి కానీ, లీజుకు ఇచ్చి కానీ చెయ్యాలి. దీని ద్వారా అటానమస్ బాడీ ఏర్పాటు అవుతుంది. చక్కటి సంస్కరణలను తీసుకువస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఖైదీలలో మానసిక పరివర్తన తీసుకురావాలి. జైళ్లలో మంచి సదుపాయాలు కల్పించడం ద్వారా సోషల్ జస్టిస్ చేసినట్లు అవుతుంది. ఖైదీలు వారి పరిసరాల పరిస్థితులను బట్టి, వారికి కల్పించిన సౌకర్యాలను బట్టి పరివర్తన చెందుతారని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాన. ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, దీని మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : అధ్యక్షా, ఖైదీల సంస్కరణల కోసం, వారి సంక్షేమ కోసం ఉద్దేశించబడిన ఈ ఆంధ్రప్రదేశ్ కారాగారాల అభివృద్ధి బోర్డుకు నిర్దేశించిన ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. సంఘంలో అవినీతి కారణాల వలనో లేక తాత్కాలిక ఆవేశకావేశాలకు లోనయి, శిక్షించబడి జైలుకు వెళ్లే వారు కానీ, కరుడుగట్టిన, నిత్యనేరస్థులుగా ఉన్నవారు శిక్షించబడి   జైలుకు పోతుంటారు. కారణాలు ఏమయినా కానీ అక్కడి పరిస్థితులను అభివృద్ధి చెయ్యవలసిన అవసరం ఎంతయినా కనిపిస్తున్నది. ఒవైసీ గారు ఏ కారణాల వల్ల జైలుకు పోయినా, నేను రాజమండ్రి సెంట్రల్ జైలుకు సంవత్సరానికి రెండు, మూడు సార్లు వెళ్లి వస్తూ ఉంటాను.

(అంతరాయం)

వారి లాగా మాత్రం కాదు. జైలు పరిస్థితులు తెలుసుకోవడం కోసం, అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను చెయ్యడానికి, ఖైదీలలో పరివర్తన తీసుకువచ్చేందుకు చేసే కార్యక్రమాలలో పాలుపంచుకోడానికి 20 సార్లకు పైగానే వెళ్లాను. ఖైదీలతో మాట్లాడి, అక్కడ

పరిస్థితులను చూస్తుంటే ఒక్కొకసారి బాధగా ఉంటుంది. బ్రిటిష్ వారి కాలంలో కట్టిన జైళ్లలో కనీస సౌకర్యాలు కూడా లేకుండా, అనారోగ్యానికి గుర్త్తె, మధ్య మధ్యలో కొందరు మరణించడం చూసినప్పుడు బాధ కలుగుతుంది.

సా. 6.50

మనం ఏదైతే ఈ సంస్కరణా విధానాన్ని ప్రవేశ పెట్టాలని అనుకుంటున్నామో, వారిలో పరివర్తన తేవాలి అని అనుకుంటున్నామో వారికి కనీస సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. కనుక దీని కోసం ఈ రోజున ప్రత్యేకంగా ఈ బిల్లు తీసుకుని వచ్చి ఒక మండలి ఏర్పాటు చేసి దాని కోసం వేగంగా సౌకర్యాలు కల్పించాలి అనుకోవడం చాలా చక్కటి కార్యక్రమం. ఈ మధ్యన రాజమండ్రి లో ఐ సెక్యూరిటీ ఎన్‌క్లోజర్ అని దాదాపు రు.1.80 కోట్లు ఖర్చు పెట్టి కట్టారు. మేము గతంలో ఎన్నోసార్లు వెళ్లి చూసినప్పుడు ఖైదీలు ఉంటున్న సెల్స్ చాలా అనారోగ్యమైన వాతావరణంలో, దుర్గంధంగా ఉండేవి. కనీసం రాత్రిపూట టాయిలెట్‌కు వెళ్లాలి అన్నా కుండలు పెట్టుకుని ఆ కుండలలో యూరిన్ వదిలిన తరువాత మళ్లీ ఉదయం అయిన తరువాతనే తీసి వేసే పరిస్థితి. దాని వల్ల దోమలు పెరిగి మలేరియా, ఫైలేరియాలు వచ్చిన పరిస్థితి చూశాము. హైసెక్యూరిటీ ఎన్‌క్లోజర్ ఏర్పాటు చేసిన తరువాత దానిని చూసిన తరువాత చాలా ఆనందంగా ఉంది. అంటే నేను ఖైదీలు ఉండాలని కోరుకోవడం లేదు. ఖైదీలుగా మారాలని కోరుకోవడం లేదు. కాని వారిలో పరివర్తన తేవడానికి, వారిని మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంచి మానసిక మార్పు తీసుకు రావడం కోసం చేసిన కార్యక్రమం చూసినప్పుడు – వంట గది దగ్గర నుంచి టాయిలెట్స్ దగ్గర నుంచి హైక్వాలిటీలో షవర్స్, వాష్‌బేసిన్స్ అన్నీ అరేంజ్ చేసి చాలా చక్కగా చేశారు. మేము కూడా మిమ్ములను కోరేది ఖైదీలకు సౌకర్యాలు చేసేటప్పుడు మొత్తం రాష్ట్రంలో ఎక్కడైతే సబ్‌జైల్స్ కాని, వుమన్ జైల్స్ కాని బోర్‌స్టల్ స్కూల్స్ కాని వీటి పరిస్థితి ఏ విధంగా ఉన్నదో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. మార్పు చేయవలసిన అవసరం కనిపిస్తున్నది. చాలా చోట్ల చాలా అధ్వాన్నమైన పరిస్థితి ఉంది.

ముఖ్యంగా ఇదే సందర్భంలో అధికారులలో కూడా మార్పు తీసుకు రావలసిన అవసరం ఉంది. అక్కడ ఉన్న జైలర్స్‌కు కాని వార్డెన్స్‌కు కాని అప్ టు డేట్ గా శిక్షణనిచ్చి ఖైదీలలో మార్పు తెచ్చే విధానం నేర్పాలి. కానీ వీరు కూడా వారితో చేతులు కలిపి జైలు నుంచి బయటకు వెళ్లిన తరువాత ఇంకో నేరస్థుడుగా మారే విధానం లేకుండా చూడవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మిత్రులు చెప్పారు. 17 వ పరిచ్ఛేదం క్రింద రెండు ఎసెట్స్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉంచుకోవడం జరిగింది అని నర్సింహయ్య గారు, ఒవైసీ గారు చెప్పారు. ఎస్ – ఏదైతే మనం అధునాతనమైన జైళ్లు నిర్మించి ఖాళీ చేస్తున్నామో ఆ ప్రాపర్టీస్ ప్రజా ఉపయోగం కోసం మరో మంచి పనికి ఉపయోగిస్తున్నాము. ప్రభుత్వం సికిందరాబాదు సెంట్రల్ జైలు కాని, విశాఖపట్నం సెంట్రల్ జైలు కాని వీరి క్రింద ఉంచుకుని మిగతా ప్రాపర్టీస్ అన్నీ కూడా బదిలీ చేయడం జరిగింది. అవసరం అయితే ల్యాండ్ అక్వయిర్ చేయడానికి కాని లేక డిస్పోజల్ చేసి ఆ ఆదాయంతో ఈ జైళ్లను అభివృద్ధి చేయాలి. అప్పు తెచ్చి కాని, అక్కడ తయారు చేసిన వస్తువుల ఉత్పత్తి ద్వారా వచ్చిన ఆదాయంతో కానీ అభివృద్ధి చేయాలని అన్న లక్ష్యం చాలా మంచిది. ఇవ్వాళ కొన్ని జైల్స్‌లో ఈ కార్యక్రమాలు లేవు.

రాజమండ్రికి ఈ మధ్య హోం మినిస్టర్ గారు వచ్చి ఐ సెక్యూరిటీ ఎన్‌క్లోజర్ ఓపెన్ చేసినప్పుడు నేను కూడా చూడడం జరిగింది. హైక్వాలిటీ ఫర్నిచర్ వారు తయారు చేస్తున్నారు. ఇవ్వాళ ఏదైతే ప్రభుత్వానికి అవసరమైన వస్తువులు బయట నుంచి కొంటున్నామో అవి నాసిరకంగా ఉండి త్వరగా పాడైపోతున్నాయి. మంచి వస్తువులు తయారు చేస్తుంది అని గాద్రేజ్ కంపెనీకి ఏ రకంగా పేరు ఉన్నదో అదే స్థాయిలో ఖైదీలు కూడా మంచి నాణ్యత కలిగిన ఫర్నిచర్, ఐరన్ సేఫ్‌లు వీరు తయారు చేస్తున్నారు. కనుక ఖైదీలకు ప్రతిఫలం ముట్టేలా వీరు జైలు నుంచి బయటకు వెళ్లేసరికి వీరి కుటుంబాలకు ఆ ఆదాయాన్ని ఖర్చు పెట్టేలా మనం వీరిని సంస్కరించవలసిన అవసరం ఉంది. డ్వాక్రా మహిళలు ఏ విధంగా మంచి నాణ్యమైన వస్తువులు తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నారో ఖైదీలు కూడా అదే స్థాయిలో తయారు చేసిన వస్తువులకు ప్రభుత్వమే మార్కెటింగ్ ఏర్పాటు చేయవలసిన

అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలకు, హాస్పిటల్స్‌కు ఫర్నిచర్ అవసరం. ఈ మధ్యన వైద్య, విధాన పరిషత్తుకు సంబంధించిన హాస్పిటల్‌ను చూడడం జరిగింది. గతంలో హడావుడిగా ఫర్నిచర్ కొంటే సంవత్సరం నిండకుండానే పాడయ్యాయి. గేజ్ లేకుండా, పెయింటింగ్ లేకుండా కాట్స్ కానీ, సైడ్ ర్యాక్స్ కాని పోతున్నాయి. అదే విధంగా సెంట్రల్ జైలులో చేసినవి కొని ఉంటే కనీసం 50, 60 సంవత్సరాలైనా పోకుండా ఉండేవి. కనుక ఖైదీల శక్తియుక్తులను ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది.

ప్రత్యేకంగా వారి కోసం లెక్చర్స్ ఇప్పించవలసిన అవసరం ఉంది. రెలీజియస్‌గా కాని ఏదైనా ప్రశాంత వాతావరణాన్ని, వారి బాధ్యతలు వారు గుర్తెరిగేలా చేయడంలో సైకాలజీ పాత్ర చక్కగా పని చేస్తుంది. కనుక సరయిన మానసిక పరివర్తన తేవడం కోసం వారికి తగిన తర్ఫీదు విధానం కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:– వారు అనుభవంతో చెబుతున్నట్లున్నారు.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:– నర్సింహయ్య గారూ, మీరు ఏదో ఒక రకంగా వెళతారు. మీరు ఏదో తప్పు చేసి వెళుతున్నారు. మేము వారిని సంస్కరించడానికి వెళుతున్నాము. ఏది ఏమైనా జైళ్లను ఖాళీగా ఉంచాలి అంటే నేరాలు తగ్గాలి. నేరాలు తగ్గాలి అంటే వారి మనసులలో మంచి పరివర్తన రావాలి అని కోరుకునే వారిలో నేను ప్రథముడను కనుక నేను చెబుతున్నాను. కనుక ఈ సంస్కరణా విధానంలో మార్పు రావాలి. చిన్న చిన్న నేరాలు చేసి జైలుకు వెళుతున్న దురదృష్ట వంతులను చూస్తుంటే ఎంతో బాధ వేస్తుంది. చాలా స్వల్ప నేరాలు – గడ్డివాము దగ్గర తగాదానో, చూరు మూల దగ్గర తగాదానో ఇలా చిన్న చిన్న నేరాలు చేసి జైలుకు వెళుతున్నారు.

శ్రీ ఎమ్. ధర్మారావు:– మీరు ఆ మాట అంటే వారు బాధపడిపోతారు.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:– ఎందుకు?

శ్రీ నోముల నర్సింహయ్య:– జైళ్లు ఖాళీ చేయించడానికి ముంబైలో ఏమి చేస్తున్నారో ఒకసారి చూడండి. బెంగుళూరులో ఏమి చేస్తున్నారో ఒకసారి చూడండి. ఎందుకు అనవసరంగా నాకు లేనిపోనివి చెబుతన్నారు.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:– ముఖ్యంగా ఈ రాష్ట్రంలో బోర్‌స్టల్ స్కూల్స్‌కు సంబంధించి పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. రెండు మూడు సార్లు ఆ జైల్స్‌కి వెళ్లి చూసినప్పుడు అక్కడ ఏమాత్రం సౌకర్యాలు లేవు. పిల్లలను పూర్వం కంటే ఇంకా ఎక్కువ దొంగలుగా తయారుచేసే వాతావరణం అక్కడ ఉంది. ప్రత్యేకంగా బాల నేరుస్థుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపించవలసిందిగా హోం మినిస్టర్ గారిని కోరుతున్నాను.

ఏదైతే బోర్డులో అధికారులు ఉన్నారో వారిలో ఒక మహిళను, ఒక మేల్‌ను బయటనుంచి తెస్తున్నారు. వారిద్దరినే కాకుండా ప్రజా ప్రతినిధులను కూడా కలిపి వేయండి. ఈ సలహా కమిటీ బోర్డులో వేయగలిగితే వారికి ఉన్న అనుభవాలు చెప్పడానికి వీలవుతుంది. దయచేసి దానిని కూడా పరిశీలించమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరైతే సిబ్బంది ఉన్నారో దీర్ఘకాలంగా ఒకే చోట ఉండి వారు అనేక అరాచకాలకు పాల్పడుతున్నారు. జైలులో బ్రాందీ సీసాలు, మత్తు పదార్థాలు అందించి దుర్మార్గంగా ఉంటున్నారు. దానిని గమనంలోకి తీసుకుని సిబ్బందిని ఒకేచోట ఉంచకుండా వారిని మరొక చోటికి ట్రాన్స్‌ఫర్ చేయవలసిన అవసరం ఉంది. ఖైదీలను స్వంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని పత్రికలలో చూశాము. దీనిని ఖండించాలి. ఇకముందు ఇలా జరగకుండా చూడాలి. వారు కేవలం స్వయంవృద్ధి సాధించి దాని ద్వారా వారు నేర్చుకుని బయటకు వెళ్లి అన్ని విధాల

నేరాలకు దూరంగా ఉండి జీవనం సాగించేలా చూడవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇది చాలా మంచి బిల్లు. నేరాలను అదుపులోకి తీసుకు వచ్చి ఖైదీలను సంస్కరించే ఈ చక్కటి బిల్లును సమర్థిస్తున్నాను. దీన ప్రయోజనాలు నెరవేరేలా ఈ బోర్డు మొత్తం జైళ్లను అభివృద్ధి పరచి మంచి సౌకర్యాలు కలుగజేసి వారికి వైద్య, విద్యా విషయాలలో మంచి ప్రగతి చూపించాలని కోరుతూ దీనికి పూర్తిగా మద్దతును ఇస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ఈ బిల్లును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేశారు. గౌరవ సభ్యులు చాలామంది జైళ్ల పరిస్థితి చెప్పారు. కొంత మంది ఖైదీలతో మాట్లాడిన అనుభవాలు కాని, జైళ్ల సందర్శించినప్పటి అనుభవాలు కాని చెప్పారు. నేను 6 సార్లు జైల్స్ అన్నీ విజిట్ చేసి రావడం జరిగింది. కనుక అది కూడా ఒక అనుభవమే. ఇంటరాక్టింగ్ విత్ ది ప్రిజనర్స్ జైలుకు పోయి, జైలులో శిక్ష అనుభవించే వారిని చూడడానికి వెళ్లడం జరుగుతుంది. అదీ ఒక అనుభవమే. అదే కాకుండా అనేక సందర్భాలలో వెళుతుంటాము. ఆ విధంగా వారి అనుభవాలు దృష్టిలో ఉంచుకుని మంచి సూచనలు చేశారు. గౌరవ సభ్యులతో ఏకీభవిస్తున్నాను. పరిస్థితి చాలా బాగుంది – జైలులో ఎలాంటి ఇబ్బందీ లేదు, నేరస్థులు అంతా పరివర్తన చెందుతున్నారు – ఎలాంటి సమస్యలు లేవు అని నేను చెప్పడం లేదు.
రా. 7.00

సమస్యలున్నాయి . ఇబ్బంధులు ఉన్నాయి . వాటిని ఏ విధంగా అధిగమించాలనేది మన ముందు వున్న ప్రధానమైన సమస్య. అధ్యక్షా, ఈరోజు వున్న కెపాసిటి ఏమాత్రం కూడా సరిపోవడం లేదు . గౌరవసభ్యులు నర్సింహయ్యగారు చెప్పినట్లు, చాలా జైళ్లలో కెపాసిటికి మించి 100 – 150 పర్సెంటు ఎక్సస్‌గా వున్నారు . ఎకామేషన్ సరిగా లేదు. ఫెసిలిటిస్ సరిగా లేవు . నిజంగా, ఆ చిన్న నిర్మాణంలో , ఆ వాతావరణంలో పోయి కొద్ది రోజులు వున్న తరువాత ఇంకా భయంకరంగా తయారవుతున్నారు . మనం చూస్తున్నాం . మౌలిక సదుపాయాలు కలుగచేయాలి . నేను 6 జైళ్లను చూసాను . తిరిగాను . లోపల వాతావరణం చాలా భయంకరంగా వుంది . విజయవాడ జైలుకు వెళ్లాను . అక్కడ పరిస్థితులు ఏమాత్రం కూడా బాగాలేవు . కనీస సౌకర్యాలు లేకుండా ప్రిజనర్స్ ఇబ్బంధి పడుతున్నారు . అది కళ్లకు కట్టినట్లు కనిపించింది . కనుక ఏమి చేయాలి? బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏమి చేయాలి? తరువాత ఇంటర్నల్‌గా జైళ్లలో తీసుకోవలసిన సంస్కరణలు వున్నాయి . కనుక ఈనాడు కొన్ని ప్రపోజల్స్ పెట్టాము . ఆ ప్రొజల్స్‌లో ఇబ్బంధులను, అధిగమించాలనే ప్రయత్నంతో ఈ బిల్లును పెట్టడం జరిగింది . గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రిగారిని ఛైర్మన్‌గా పెట్టారన్నారు . ముఖ్యమంత్రిగారు దీనికి సమయం కేటాయించడం సాధ్యం కాదు, వేరే ఆఫీసర్‌ను వేయమన్నారు . వీటిని ఆలోచించాలన్నారు . ఛైర్మన్‌గా సి .ఎం . గారిని పెట్టి, జైళ్ల మినిష్టరుగారిని వి .సి . గా పెట్టాము . మెంబర్సు చూస్తే, చాలామంది ఇంపార్టెంటు మెంబర్సు వున్నారు . ఇన్ ఆబ్సెన్సు ఆఫ్ ఛై ర్మన్ – వైస్ ఛైర్మన్‌గారు మీటింగు పెట్టుకోవచ్చునని క్లాజు పెట్టాము . సర్టెన్ డెసిషన్స్ సి .ఎం . గారికి పోతాయి . ఆయన దగ్గర ఒకటి రెండు రోజుల కంటె ఎక్కువ ఎక్కడ ఫైల్సు వుండడం లేదు . ముఖ్యమంత్రిగారి స్థాయిలో ఛైర్మన్‌గా వున్నట్లయితే చాలా తొందరగా నిర్ణయాలు తేసుకోవడానికి అవకాశం వుంటుంది . మంచి డెసిషన్స్ తీసుకోవడానికి అవకాశం వుంటుంది . అందుకని పెట్టడం జరిగింది . నూతనంగా మంచి స్థాయిలో చేయాలనే ఉద్దేశ్యంతో పెట్టామని మీకు తెలియచేసుకుంటున్నాను . మీటింగ్సు ప్రతి మూడు నెలలకు ఒకసారి కావలని పెట్టాము . ఎం .డి . గురించి చెప్పారు . అక్కడ వున్న సంబంధిత అధికారి గవర్నమెంటు కంట్రోలులో వుంటారు . ఏ ఆఫీసరు అయినా సరె, మిస్‌యూజ్ చేయవచ్చు . తప్పుడు పనులు చేసే వ్యక్తి ఈరోజు కూడా వున్నారు . చేస్తున్నారు . అధికారులు చాలా మంది నుటికి నూరు శాతం అనుకున్న విధంగా నడుస్తున్నారని అనుకోవడం లేదు . పొరపాట్లు చేస్తున్నారు . చేసిన వ్యక్తులు సరైన మార్గంలో నడపడానికి మనకు అధికారాలున్నాయి . అధికారాలు వినియోగిస్తున్నాము . సక్రమమైన

మార్గంలో పెడతాము . అటువంటి పరిస్థితి వుంది . అవకాశం వుండదు – తప్పు చేసే వ్యక్తులు ఏ రూపంలో అయినా, తప్పు చేసిని వారిని కంట్రోలు చేయడానికి ఆరోజూ మెకానిజం వుంది, ఈరోజు కూడా వుంటుంది . ఇబ్బంధి లేదు . స్థలాల మార్పు గురించి ప్రస్తావన చేశారు .

(Dr. M.V.Krishna Rao in the Chair)

ఈరోజు గవర్నమెంటులో ఫెసిలిటి వుంది . ఎక్స్ఛేంజి చేసుకోవచ్చు . ప్రైవేటు వ్యక్తులకు మార్చడానికి ప్రొవిజన్ లేదు . డిపార్టుమెంటుకు, డిపార్టుమెంటుకు మధ్య ఏదైనా వచ్చినప్పుడు మాత్రమే దట్ టూ వాల్యూ టు వాల్యూ బేసిస్ మీద ఛేంజ్ చేసుకోవడానికి అవకాశాలున్నాయి . ప్రతిదానిని పర్చేజ్ చేయాలని కాకుండా, గవర్నమెంటు యొక్క ఆస్థులుంటె, ఎక్సుఛేంజ్ చేసుకోవడానికి అవకాశం వుంది . ఒక ఫ్యూచర్ క్లాజు పెట్టుకోవడం జరిగింది . ముఖ్యంగా ఇది అంతా కూ డా బోర్డు తయారు చేయడానికి ప్రధానమైన కారణం – మీరు ముషీరాబాద్ లాండును సేల్చేయానికి చేస్తున్నారని శ్రీ నర్సింహయ్యగారు అంటున్నారు . అమ్మడానికి అని అనుమానం వ్యక్తంచేశారు . అలాగే శ్రీ అసదుద్దిన్ ఓవైసిగారు కుడా అనుమనాన్ని వ్యక్తంచేశారు . ఇంద్రసేనారెడ్డిగారు కూడా టోటల్గా అనుమనాన్ని వ్యక్తంచేశారు . అందుకే ఈబోర్డును తేవ డం జరిగిందన్నారు . బిల్లు అంతా చదివారు గాని, లాస్టు పేరాగ్రాఫ్ చదువలేదు . ఇదే బిల్లులో ముషీరాబాదు లాండు, వైజాగ్ లాండు ఈ బోర్డు పరిధి నుంచి తప్పించి గవర్నమెంటు దగ్గర పెట్టాము . బోర్డులో పెట్టలేదు . ముషీరాబాదు జైలు గురించి ఒకసారి ఆలోచించారా? అక్కడ గాంధి మెడికల్ కాలేజీ పరిస్థితి దారుణంగా వుంది . గాంధి హాస్పిటల్ పరిస్థితి ధారుణంగా వుంది . చాలా మంది అడుగుతున్నారు . అక్కడికి హాస్పిటల్ను మారిస్తే బాగుంటుందని అన్నారు . తొందరగా దీని గురించి ముఖ్యమంత్రిగారు సమావేశము ఏర్పాటు చేయబోతున్నారు . ఏది అయినాసరె, దానిని హస్పిటల్కు, మెడికల్ కాలేజీకి ఇస్తే బాగుంటుందని ప్రభుత్వానికి వుంది . తొందరగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . ఏది కావాలో, ఎలా చేయాలో, దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . మాకు కూడా జనానికి సంబంధించినంతవరకు అవసరం వున్న స్థలాన్ని గాని, ఏవైనా అమ్మాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు, లేదు అని మీద్వారా తెలియచేసుకుంటున్నాను . స్థలాన్ని పబ్లిక్ యుటిలిటి కొరకు పెట్టుకోవాలి . కొన్ని లాండ్సు – విజయవాడ లాండు వుంది – అది మొత్తం సిటి సెంటరులో వుంది . ఆ సెంటరులో లాండు పెట్టడం మీనింగు లెస్ . అది అమ్మితే 6 – 7 కోట్లు ఆదాయం వస్తుంది . అదే డబ్బుతో పట్టణం వెలుపల మంచి జైలును కట్టడానికి అవకాశం వుంటుంది . ఆ విధమైని పరిస్థితుల్లో – ఎక్కడ అయితే వాల్యుయెబుల్ లాండ్సు వున్నాయో, అదే వాల్యూతో ఇంకా ఎక్కువ ఫెసిలిటిస్ను పెంచవచ్చు . ఇవాళ అవకాశం వుంటె తీసుకోవాలని అనుకుంటున్నాము . ఆవిధంగా చేయాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం . బ్లాంకుగా వున్న స్థలాలను అమ్మడానికి బోర్డు అవసరం లేదు . ప్రభుత్వానికి అధికారం వుంది . ప్రొసీజరు ప్రకారం అమ్మవచ్చు . కాని, బోర్డు అనేది ఎందుకు క్రియేట్ చేశామంటె, డీసెంట్రలైజ్ చేసి, డెసిషన్ మేకింగ్కు ఈజీగా వుంటుందనే ఉద్దేశ్యంతో క్రియేట్ చేయడం జరిగింది . కానుక ఏమాత్రం కూడా అనుమానం వుండవలసిన అవసరం లేదు . బిల్డింగ్సు ఏమి కడుతున్నారని శ్రీ నర్సింహయ్యగారు అడిగారు . చాలా అవసరాలున్నాయి . ఇంకా జైళ్లను పెంచాలి . కొత్త బిల్డి ంగ్సును కొన్ని తీసుకోవాలి. కొన్ని డిస్ట్రిక్టు జైళ్లను ఏర్పాటుచేయాలి . 8 ప్రాంతాలలో అసలు డిస్ట్రిక్టు జైళ్లు లేవు . రంగారెడ్డి, ఖమ్మం, అదిలాబాదు, నిజామాబాదు, శ్రీకాకుళం, ఒంగోలు, ఏలూరు, విజయనగరం లో కట్టాలని ప్రపోజల్స్ వున్నాయి . అందుకు పెద్ద ఎత్తున డబ్బుకావాలి . సెంట్రల్ జైల్సు , విజయవాడ, నెల్లూరు , వైజాగ్లలో కొత్తగా కట్టాల్సిన అవసరం వుంది . వాటిని ఇంప్రూవ్ చేయాలి . పెద్ద ఎత్తుని డబ్బు కావాలి కాబట్టి చేయలేకపోతున్నాము . బెడ్జెట్ గురించి చర్చిస్తున్నారు . ఇబ్బంధులున్నాయి . మనకున్న ఆస్థులను బాగా యుటిలిటి చేసుకోవడానికి, అవకాశం వుంటుంది . ఆ విధంగా లాండ్సు డిస్పోజ్ చేసి, అదే డబ్బుతో మళ్లీ ఈ కార్యక్రమానికి వాడుకోవడానికి గవర్నమెంటు నిర్ణయించింది కాని, గర్నమెంటు ట్రెజరికి, ఖజానాకు తరలించి ఇతర కార్యక్రమాలకు వాడుకోకుండా ఇందులోనే ఖర్చు చేయడానికి అవికాశం వుంది . కొన్ని ఐడెంటిఫై చేయాలని అనుకుంటున్నాం . లాండు

అమ్మడానికి బోర్డు ఏర్పాటు చేయలేదని మీకు తెలియచేసుకుంటున్నాను . శ్రీ స్వామి దాసు, శ్రీ బుచ్చయ్య చౌదరిగారు చాలా విషయాలు ప్రస్తావించారు . స్టాఫ్ గురించి, అక్కడ జరుగుతున్న కొన్ని సమస్యల గురించి చెప్పారు . సమస్యలున్నాయి . కనుక అక్కడ కొన్ని విమర్శలు వస్తున్నాయి . కనుక వాటిని పరిగణలోకి తీసుకోవడం జరుగుతున్నది . సమగ్రమైన మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నది . మౌళిక సదుపాయాలు కలుగచేయడం – జైళ్లకు వెళ్లే వ్యక్తులలో ప్రవర్తన తీసుకువచ్చి మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం – ఎకమిక్ ఎక్టివిటిస్ కంపల్సరిగా పెట్టాలని అనుకుంటున్నాము . శ్రీ బుచ్చయ్య చౌదరిగారు రాజమండ్రి జైలు గురించి చెప్పారు . అక్కడ చాలా చక్కగా ఫర్నిచరు తయారు చేస్తున్నారు అని చెప్పారు . వారికి ఇంకో పని లేదు . చక్కగా టైమ్ అంతా కేటాయిస్తున్నారు . దాంతో వారికి ఆదాయం వస్తుంది కూడా . దానితో వారు ఎంగేజ్ అవుతున్నారు . మమూలుగా పని లేకుంటె ఏవేవో ఆలోచనలు వస్తాయి .

రా.7.10

మనిషి ఒక పనిలో పడితే చాల బాగుంటుంది. దాని వల్ల నైపుణ్యత సాధించి, జైలు నుండి బయటకు వెళ్లిన తరువాత బ్రతకడానికి కూడ అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి ఎకనామిక్ యాక్టివిటీస్ మీద దృష్టిని కేంద్రీకరించాలనుకొంటున్నాం . అదే విధంగా ఓపెన్ జైల్స్ పెట్టి అక్కడ డెయిరీ, పౌల్ట్రీ వంటి యాక్టివిటీస్‌ను ప్రోత్సహిస్తున్నాం . దాని మూలంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. ఓవైసీగారు మాట్లాడుతూ, ఎవరైన మత పెద్దలు జైలుకు వచ్చి నేరస్థుల్లో పరివర్తన తీసుకొనివచ్చేందుకు ముందుకు వస్తే, వారిని అనుమతించాలని చెప్పారు. మాకు ఏలాంటి అభ్యంతరం లేదు. మత పెద్దలు ఏ మతం వారు అయినా వచ్చి ఖైదీల్లో మానసికంగా పరివర్తన తీసుకొని వస్తామని ముందుకు వస్తే మేము వారిని వెల్‌కమ్ చేస్తాం . ఆ విధంగా ఇప్పటికే చాల ఆర్గనైజేషన్స్ ముందుకు వచ్చి మెడిటేషన్, యోగ వంటి కార్యక్రమాల్ని తీసుకున్నాయి. మా ఉద్దేశ్యమల్లా ఖైదీల్లో పరివర్తన తీసుకొనిరావటమే. వారు కూడ మన సోదరులాంటి వారే. వారు కూడ మనలాగే మంచి జీవనం కొనసాగించాలి. అటువంటి పరివర్తనను వారిలో తీసుకొని వచ్చే వారు ఎవరైనా సరే వారిని మేము వెల్‌కమ్ చేస్తాం .

ఈ విధంగా మంచి ఉద్దేశ్యంతో రూపొందించబడిన బిల్లు ఇది. దీనిని మీరు సపోర్టు చేయండి. ఇది ఒక మంచి కార్యక్రమం . దీని వల్ల మంచి ఫలితాలు వస్తాయి. దీని పరిణామాలు మంచిగా ఉంటాయని నాకు పూర్తి నమ్మకం, విశ్వాసం ఉంది. ఈ బిల్‌ను పాస్ చేయవలసిందిగా నేను గౌరవ సభ్యులు కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : మంత్రిగారు బిల్లులోని 36 వ పేజీలో ఏమి వ్రాశారంటే, అనుసూచిత 17వ పేజీ చూడండి అన్నారు. ఒకవేళ ఆ పేజే గల్లంతు అయితే బిల్లులో కనిపించదు. కాబట్టి బిల్లులోనే పార్ట్ ఆఫ్ ది బిల్‌గా పెడితే బాగుంటుంది. దానివల్ల మిస్‌స్కోప్ చేయడానికి అవకాశం ఉండదు. అధ్యక్షా, ఇకపోతే రెండు, మూడు అంశాలు అడగదలచుకున్నాను. ఎకనామిక్ యాక్టివిటీస్‌కు సంబంధించి ఏ జైలుకు ఆ జైలు పెడితే బాగుంటుంది, లేకపోతే ప్రతీది మళ్లీ బోర్డుకు రావాలంటే, మళ్లీ ఎప్పటిలాగానే రెడ్ టేపిజం తప్ప ఇంకొకటి ఉండదు. తరువాత ఖైదీల్లో ఎవరయితే క్రానిక్ డిసీజ్‌తో బాధపడే వారు ఉంటారో వాళ్ల యొక్క జబ్బు ఇతర ఖైదీలకు స్ప్రెడ్ కాకుండా చూడాలి. ఈ బోర్డు సభ్యుల్ని రాష్ట్ర ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది కాబట్టి, సంబంధిత నియోజకవర్గాల ఎం .ఎల్.ఏ.లను బోర్డు సభ్యులుగా నామినేట్ చేస్తే బాగుంటుంది. దాని గురించి మంత్రిగారు చెప్పలేదు. నాలుగవది, జైలు అధికారుల కరప్షన్ గురించి మంత్రిగారు చెపుతారనుకొన్నాను. నేను కనుక అట్టి అధికారుల పేర్లు చెపితే ముందుగానే వాళ్లు జాగ్రత్త పడతారు కాబట్టి నేను చెప్పడం లేదు. కాని మంత్రిగారికి తెలుసు వారు ఏ రకంగా చేస్తున్నది. జైలు అధికారులు యాంటీ సోషల్ ఎలిమెంట్స్ కు హెల్ప్ చేస్తున్నారు. జైలులోకి అన్ని వస్తువుల్ని సప్లయ్ చేస్తున్నారు. ఆ విషయం మంత్రిగారికి కూడ తెలుసు. నేను చెప్పమంటే చెపుతాను. అనేకసార్లు పేపర్లో వచ్చింది. అటువంటి వాళ్లను కంట్రోల్ చేయడానికి ఏదైన ఖచ్చితమైన కార్యక్రమాలు చేపట్టుతారా? మీరు ఈ విషయంలో పాజిటివ్‌గా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ: అధ్యక్షా, ట్రెడిషనల్ కాన్సెప్ట్‌ను ఒకసారి చూసినట్లయితే , డిటరెంట్ థీరీ ఆఫ్ పనిష్మెంట్‌ను ఇప్పటి సమాజ పరిణామాల్ని బట్టి రిఫార్మేటివ్ థీరీగా పెట్టుకున్నాం . ఏ క్రిమినల్‌కు అయినా అబ్‌నార్మాలిటీ ఆఫ్ మైండ్ ఉన్నట్లయితే, అటువంటి ఖైదీని కాని క్రిమినల్‌ను కాని బాగు చేసే విధంగా మనం సామాజిక రెస్పాన్సిబిలిటీగా పెట్టుకున్నాం . అది మంచిదే. అయితే ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లుగా, ఏయిడ్స్ వంటి భయంకర వ్యాధితో బాధ పడే ఖైదీలను సెపరేట్‌గా ఉంచాలని చెప్పారు. ఆ సందర్భంగా నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను-- ఎవరయినా సరే హ్యాబిట్యుల్ అఫెండర్స్ ఉండి, జెనిసెస్ క్రైమ్స్ చేసి, అనేకసార్లు పనిష్మెంట్‌కు గురయి, రిపీటెడ్‌గా అఫెన్సెస్ చేసే వాళ్లను జైలులో సెపరేట్‌గా పెడితే బాగుంటుందేమోనని నా తాలుకా అభిప్రాయం . ఎందుకంటే అటువంటి హ్యాబిట్యుల్ అఫెండర్స్ యొక్క మనోభావాలు, వారి తాలూకు అలవాట్లు ఇతరత్రా ఇతర ఖైదీల మీద రిఫ్లెక్ట్ కావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి హ్యాబిట్యుల్ అఫెండర్స్‌ను జైలులో ప్రత్యేకంగా పెట్టడానికి అవకాశం ఉంటుందా?

శ్రీ నోముల నరసింహయ్య : నేను మీ ద్వారా మంత్రిగారిని రిక్వెస్టు చేసేదేమిటంటే, నోటోరీస్ క్రిమినల్స్ విషయంలో బైఫర్‌కేట్ చేయాలని , అందుకు వారిని ప్రత్యేకమైన సెల్‌లో పెట్టి సంస్కరణలు తీసుకొని వచ్చేందుకు ఏమైన ప్రయత్నం చేస్తారా? అదే విధంగా జైలు అధికారులు నోటోరీస్ క్రిమినల్స్‌తో లింక్స్ పెట్టుకొంటున్నారు. వాటిని అరికట్టేందుకు ఏదైన ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ ఎకనామిక్ యాక్టివిటీస్‌ను డీసెంట్రలైజ్ చేయాలని కోరారు. దానిని తప్పకుండా చేయడం జరుగుతుంది. ఎందుకంటే, దానిని బిల్లులో పెట్టుకోనవసరం లేదు, రూల్స్ అండ్ ప్రొసీజర్‌లో పెట్టుకోవచ్చు. బోర్డు తీసుకున్న డెసీషన్‌ను ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలి అనేది ఆయా జైళ్ల స్థాయిలను బట్టి ఉంటుంది. కాబట్టి ఈ విషయాల్ని మనం రూల్స్ ఫ్రేమ్ చేసుకొనేటప్పుడు పెట్టుకోవచ్చు. అదే విధంగా హెచ్.ఐ.వి. పాజిటివ్ గల ఖైదీలను ఏ విధంగా ట్రీట్ చేయాలన్న దానిని నేను మా అధికారులతో మాట్లాడుతాను. ముఖ్యంగా రెగ్యులర్ కన్విక్ట్స్ గురించి ఇంతకుముందు నరసింహయ్యగారు చెప్పానట్లుగా, వారిని సెపరేట్ సెల్‌లో పెట్టడం జరుగుతుంది. కాకపోతే ఎప్పుడైనా అకామడేషన్ ప్రాబ్లమ్ వచ్చినపుడు వాళ్లను మిగతా ఖైదీలతో కలపడం జరుగుతున్నది. దానిని మినిమైజ్ చేస్తాం . ఆ విధంగా సెపరేట్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకొంటున్నాను. సూర్యనారాయణగారు కూడ అదే చెప్పారు. హ్యాబిట్యుల్ అఫెండర్స్‌ను సెపరేట్‌గా పెట్టమన్నారు. ముఖ్యంగా వాళ్లల్లో పరివర్తనను తీసుకొనిరావడమే ప్రధానమైన అంశం . అది తప్పనిసరిగా చేస్తాం . కరప్షన్ గురించి అడిగారు. ఎక్కడా కరప్షన్ లేదని, ఎక్కడా పొరపాట్లు జరగడం లేదని నేను అనను. అవినీతికి పాల్పడే అధికారులను అప్పటికప్పుడు సస్పెండ్ చేస్తున్నాం . సిస్టమ్‌లోనే మార్పులు తీసుకొనిరావాలనుకొంటున్నాం . ప్రొసీజర్స్ మార్చాలనుకొంటున్నాం . దీని గురించి ఒక మెథడాలజీని వర్క్అవుట్ చేస్తున్నాం . ఇండివిడ్యుయల్‌గా కరప్షన్‌కు పాల్పడితే, వారు పట్టుపడగానే దానిని కంట్రోలు చేస్తూ యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది. కాబట్టి ఒక సిస్టమ్‌ను బిల్డప్ చేస్తే బాగుంటుందని అనుకొంటున్నాం . అధికారులతో కూడ రెగ్యులర్ మీటంగ్ పెడుతున్నాం. ఈ హౌజ్ అయిన తరువాత అధికారులతో ఒక మీటింగ్ పెడతాను. తొందరలోనే ఒక నిర్ణయం తీసుకొంటామని చెపుతూ, ఈ బిల్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

రా.7.20

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Prisons Development Board Bill, 2001 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That clauses 2 to 5, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ జైలు అభివృద్ధి మండలి 2001 బిల్లును ఆమోదించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Prisons Development Board Bill, 2001 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 4. 2001, ఆంధ్రప్రదేశ్ గ్రామిణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు)(సవరణ) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 13/2001)

SRI CHIKKALA RAMACHANDRA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2001 be taken into consideration"

CHAIRMAN: Motion moved. The Minister should explain the salient features of the Bill.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు :- అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. రూరల్ ఎలక్ట్రిసిటీ కోపరేటివ్ సొసైటీ, (రెస్కో) కంటిన్యూ చేయాలని పెట్టిన బిల్లు యిది. మన రాష్ట్రంలో ఈ పవర్ రిఫార్మ్స్ యాక్ట్ వుంది. 1998 లో వున్న ఈ యాక్ట్ మనకు అమలులో వుంది. అది యింకా ఇనీషియల్ స్టేజ్‌లో వుంది కాబట్టి ఈ రిఫార్మ్స్ అమలు చేయాలంటే, అనగా పూర్తికావడానికి ఒక సంవత్సరం టైము పడుతుంది. కాబట్టి ఈ సంస్కరణల ప్రభావం రెస్కోల మీద వుంది కాబట్టి కొంత టైము తీసుకున్నట్లయితే, అంటే తేది 1.4.2001 నుంచి 31-3-2002 వరకు టైమును పొడిగించవలసిందిగాను, అందుకోసం ఈ

బిల్ ప్రవేశపెట్టడం జరిగింది.  ఇది చిన్న బిల్లు.  దీనిని గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ధర్మారావు :- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రూరల్ ఎలక్ట్రిసిటీ కోపరేటివ్ సొసైటీల యాక్ట్ ఎన్నికలు మేము జరుపుకోలేనప్పుడు పవర్ రెగ్యులేషన్ యాక్ట్ వచ్చింది.  కాబట్టి సంస్కరణలు వేగవంతంగా పూర్తి అవుతున్నాయి. కాబట్టి మాకు సమయం కావాలి.  కాబట్టి ఒక సంవత్సరానికి సమయం పెంచమని అడిగాము. అయితే ఆ లోపలే అన్ని సంస్కరణలను పూర్తి చేసి ఎన్నికలను తప్పనిసరిగా మంత్రి గారు నిర్వహిస్తామనే విషయాన్ని సభ ముందు అందిస్తారని ఆశిస్తూ, తప్పనిసరిగా ఈ బిల్లును ఆమోదిస్తున్నా.  సమర్థిస్తున్నాను.  కానీ దీనితోబాటు ఎన్నికలు ఫలానా టైము లోపు నిర్వహిస్తున్నాము అని చెప్పి, అందుకు సరైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, గత సంవత్సరం యిదే మాట చెప్పారు.  మీరు ఒకసారి రికలెక్ట్ చేసుకోండి . గతంలో కూడా ఈ మాటే చెప్పారు.  రిఫార్మ్స్ తీసుకు వస్తున్నాము, కాని అవి ఫైనలైజ్ కాలేదు  అందువల్ల ఎలక్షన్స్ కండక్ట్ చేయలేమని అనడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.  గౌ. మంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే దీనిని ఎప్పుడు ఫైనలైజ్ చేస్తారు?  దానికి టైము బౌండ్ ప్రోగ్రాము పెట్టుకున్నారా? ఎన్నికలద్వారా ఎన్నికయిన ప్రతినిధులు మాత్రమే ఏదో రకంగా సక్రమమైన పద్ధతిలో సమస్యను అవగతం చేసుకుంటారన్నది దీని కాన్సెప్ట్. ఇది దెబ్బ తిన కూడదు.  అందువల్ల తమ ద్వారా వారిని ఎలక్షన్సు విషయం ఎక్కడ, ఎప్పుడు, ఏటైము అన్నది చెప్పవలసిందిగా కోరుతున్నాను.  మీరు ఎంతకాలం పడుతుందో విశ్లేషించి చెప్పగలిగే పరిస్థితిలో లేరా?  ఇది నిజంగా భాధాకరమైన పరిస్థితి. చిన్న సంస్థలకు కూ డా ఎన్నికలు పెట్టడానికి యింత వెనుక బడటం అంటే అంతర్గతంగా ప్రజాస్వామ్యాన్ని మనం ఏమంటున్నామో అనేది వాళ్లకి వుండాలని చెపుతున్నాను. దేవుని నమ్మిన వాళ్లు చాలా మంది వున్నారు.  రామునికి ఆంజనేయులు పరమ భక్తుడు, వీరాభిమాని గానీ ,అతనికి పెళ్లి చేయమని అడిగితే మాత్రం కష్టాలు వస్తాయని పెళ్లని అడిగిన్పుడల్లా రేపు రేపు అని సర్దుతూ పోయారు. రేపు అని గోడల మీద రాసిపెట్టినట్లుగా వుంది.  మీరు ఈ విషయంలో కూడా యిలా చేస్తే ఎలా? ఎప్పుడు, ఎంత టైము అన్నది చెబితే అప్పుడు ఈ బిల్లును సమర్థించ వచ్చు.

శ్రీ గద్దె బాబూ రావు (చీపురుపల్లి) :- అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సంస్కరణల సహకార సంఘం 1998 సవరణ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.  ఈ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు ఈ రాష్ట్రంలో 9 వున్నాయి.  ఇవి వెనుకబడిన ప్రదేశాలలో వున్నాయి.  వెనుకబడిన ప్రజల అవసరాల కోసం ఈ గ్రామీణ సహకార సంఘాలను పెట్టడం జరిగింది. ఇవి చీపురుపల్లి,కుప్పం అనకాపల్లి, కదిరి ఈస్ట్ మరియు వెస్ట్, జోగిపేట, సిరిసిల్ల, రాయచోటి మొదలైనవి.  వీటిలో మీటర్ హోల్డర్స్ అందరూ ఓటర్స్‌గా వున్నారు.  వాళ్ల నుంచి ఈ పాలక మండలిని ఎన్నుకోవడం, ఆ డైరెక్టర్స్ నుంచి ఒకరిని ఎన్నుకోవడం ఆనవాయితీ.  అయితే  ఈ రెస్కో పరిధిలోని గ్రామాలలో ఇంటికి గానీ, షాపుకుగానీ, పరిశ్రమకు గానీ, వ్యవసాయానికి గానీ అడిగిన వెంటనే 24 గంటలలోపు ఫీజిబిలిటీ యివ్వడం జరుగుతున్నది. దీని తాలూకు కర్తవ్యం – రెస్కో గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు ఈ బోర్డ్ నుంచి కరెంటు చౌకగా కొనుక్కోవడం. రెస్కో న్యూఢిల్లీ నుంచి ఫైనాన్స్ చేయబడి, మ్యాచింగ్ ఫండ్‌తో నడుస్తున్నది. వీటియొక్క మరొక ఉద్దేశ్యం,ఈ రెస్కో పరిధిలో వున్న గ్రామాలన్నింటిలో నూటికి నూరు శాతం యివ్వాలన్నదే మరొక అభిప్రాయం .  అయితే యిప్పుడు పాలక మండలి లేనపుడు  కలెక్టర్ ఇన్‌చార్జ్ ఛైర్మన్‌గా వుంటూ పరిపాలన సాగిస్తున్నారు.  అయితే ఈ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల ద్వారా పేదలకు సదుపాయం ఏమంటే కుటీర జ్యోతి, గ్రామీణ వెలుగు, ఇంటింటా దీపం వాటికి యివ్వడానికి వారికి ప్రొవిజన్ వుంది. అయితే యిప్పటి పరిస్థితి ఏమిటంటే ఈ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు మొదలు పెట్టింది.  ఈ సంస్కరణలు తొలిదశలోనే వున్నాయి.  ఇంకా పూర్తి కావలసిన అవసరం వుంది. అవసరాన్ని బట్టి దీనికి ఎన్నికలు పెడితే యిబ్బందులు వుంటాయి. ఈ సంస్కరణలు పూర్తి అయిన తరువాత ఎన్నికలు

పెట్టాలని  అప్పుడే బాగుంటుందని ఈ బిల్లును తీసుకు రావడం జరిగింది. అయితే ఇప్పుడు దీనికి సవరణని అంటే మార్చి 2002 వరకు పొడిగించడం కోసం ఒక సంవత్సర కాలం పొడిగించవలసివచ్చింది.   కారణం, ఎన్నికలు వస్తే పాలక మండలి ఇష్టానుసారం చేస్తారన్న వుద్దేశ్యంతో ఈ సంస్కరణలు ఏమైతే వున్నాయో  వాటికి అవరోధం కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఈ సంస్కరణలు పూర్తి అయ్యే వరకు బిల్లుకు  ఒక సంవత్సరం కాల పరిమితి పెంచవలసిందిగా కోరుతూ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ)  :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రవేశ పెట్టిన 2001 , 13 వ శాసన సభ బిల్లును నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను.  గ్రామీణ ప్రాంతాల వెనుకబడిన ప్రజలకు చౌకగాను, తొందరగాను విద్యుత్తును సరఫరా చేయడానికి,  వారి జీవన ప్రమాణాన్ని పెంచడాని కి విద్యుత్ సహకార సంస్థ ఏర్పాటు చేశారు.  ఇంతవరకు చెప్పినట్లు 9 గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలు వున్నాయి.  వాటిలో 4 లాభాలలో ఉన్నాయి.  5 నష్టాలలో వున్నాయి.  ఒక బేసిక్ ప్రిన్సిపుల్‌తో వున్నాయి . ఈ సందర్భంగా వీటిని  చేశారు.      నాలుగు లాభాలలో నడుస్తున్నాయి, 5 నష్టాలలో వస్తున్నాయి. ఈ  ఐదింటిని కూడా లాభాలలో నడిచేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా కదిరి ఈస్ట్ వెస్ట్ రెస్కోలు వున్నాయి. ఆ మండలులను కూడా పరిశీలన చేయాలని కోరుతున్నాను.   అక్కడి వారిని అడిగినట్లయిలతే మాకు  ట్రాన్స్‌కో లో లాగా, రెస్కో కూడా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా చేయవలసిందిగా  కోరుతున్నారు.  అంటే కదిరిలో ఈస్ట్ వెస్ట్  రెస్కోల వలన ఎంత సంక్షోభం వుందో తెలుస్తుంది.

రా. 7.30

విద్యుత్ సంక్షోభం ఈస్ట్, వెస్ట్ కదిరిలో చూసినట్లయితే, ఈస్ట్ అంతా నష్టాల ఊబిలో ఉంది.  హెచ్.టిబిల్లు, ఆర్ఇసి  బిల్లు షేర్ క్యాపిటల్ ఆఫ్‌ది గవర్నమెంట్ అంతా కలిపి రు.5,32,45,000 నష్టం .  ఇది కట్టవలసి ఉంది.  కదిరి వెస్ట్ పరిశీలించినట్లయితే, హెచ్.టి, ఆర్.ఇ.సి,షేర్ క్యాపిటల్ ఆఫ్‌ది గవర్నమెంట్ రు.4,13,00,000 నష్టాల ఊబిలోఉంది.  రెండూ కలిపి రు.9,45,40,000 నష్టాలలో ఉంది.   బాడుగకి తీసుకునే వాహనాల విషయం చూసినట్లయితే, 97-98లో రు.3,74,000, రు.3,99,000, రు.4,09,000, రు.3,78,000 మొత్తం రు.15,00,000లు.   బాడుగకి తీసుకున్న వాహనాల రిపేర్లకు ఎంత కట్టారో ఆలోచించండి.  ట్రాన్స్‌ఫార్మర్ రిపేరుకి రు.1.81 కోట్లు, వెస్ట్ కదిరికి రు.1.58 కోట్లు మొత్తం కలిపితే ట్రాన్స్‌ఫార్మర్ కొనుగోలుకన్నా ఎక్కువగా పెట్టారు.  ఇంత డబ్బు దుర్వినియోగం అయ్యింది.  ఇంత ప్రజల డబ్బు దుర్వినియోగం జరిగింది.  ఈ విషయాన్ని తప్పక ఆలోచించాలి.  రిపేర్స్ చూసినట్లయితే, రు.3.39 కోట్లు, వాహనాలకు సంబంధించి రు.50.71 కోట్లు, ఈ విధంగా విపరీతమైన నష్టాల్లో కూరుకుపోయిఉంది.  ఒక ప్రత్యేక అధికారితో ఎంక్వయిరీ జరిపించి తగు నిర్ణయం తీసుకోవాలి.  అదే విధంగా, ఈ ప్రాంత ప్రజలు విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.  కాబట్టి దయచేసి మంత్రిగారు తగు చర్యలు ఈ విషయంలోగైకొని, ఈవిద్యుత్ సంక్షోభాన్ని నివారించాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:  గౌరవసభ్యులు ధర్మారావుగారు, నర్సింహయ్యగారు, బాబూరావుగారు, రఘునాథరెడ్డిగారు మాట్లాడారు.  ఎన్నికలు పెట్టాలంటే విద్యుత్ బోర్డ్ రెగ్యులేటరీ కమీషన్ పరిధిలో ఉంది.  రేటు నిర్ణయం ఇంకా తేలలేదు.  కాబట్టి అది పూర్తయిన తరువాత ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది.  ఎప్పుడు వస్తుంది, అప్పుడే అవుతుందాఅని అన్నారు.  ఒక కమిటి ఏపి ట్రాన్స్‌కోతో ఉంటుంది.  ఒక కోఆపరేటివ్ సీనియర్ అధికారితో కమిటి వేశారు.  రిపోర్ట్ వచ్చిన తరువాత ఇదే కాకుండా సుబ్రహ్మణ్యం కమిటి వేయడం జరిగింది.  ఆ రిపోర్ట్ వచ్చిన తరువాత దానికి ఏమి చేయాలనే నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంటుంది.  అంతేకాకుండా ఈనాడు రఘునాథరెడ్డిగారు కొన్ని లాభాలలో ఉన్నాయి, కొన్ని నష్టాలలో ఉన్నాయని అన్నారు.  4 నష్టాలలో ఉన్నాయి, 5 లాభాలలో ఉన్నాయి.  కంజ్యూమర్స్ నుండి రావలసిన బాకీలు రు.49.66 లక్షలు. అందులో రెస్కోలో ట్రాన్స్‌కో కట్టవలసిన బాకీలు రు.23 కోట్లు పేమెంట్ చేయవలసి ఉంది.  ఏది ఏమయినప్పటికీ కొన్ని చర్యలు తీసుకుంటున్నాము.

అలా తీసుకోవడం వల్ల రికవరి అయిన తరువాత ఇది నష్టాలలో లేకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తాము. అధికారులను అప్రమత్తం చేశాము. అన్నీ రెవ్యూ చేసిపెట్టాము. గ్రామీణ ప్రాంతాల ప్రజానీకానికి మంచి ఉద్దేశ్యంతో పెట్టిన దీనిని బాగు చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః కోఆపరేటివ్ సొసైటీస్ సదుద్దేశ్యంతో పెట్టాము. ఈనాడు ఈసొసైటీసర్ నిలదొక్కుకోవాలనే ఏపి ఎలక్ట్రిసిటి బోర్డ్ నుండి 6 పైసలకు యూనిట్ చొప్పున వారికి ఇస్తున్నాము. కొన్ని చోట్ల 2 పైసలకు, కొన్ని చోట్ల ఎక్కువ ఉన్నాయి. ఇంత ఇచ్చిన తరువాత ఎలక్ట్రిసిటి బోర్డ్‌వారు బయటి అంత ఎక్కువగా అమ్ముతున్నారు, అదే ధరకు అమ్ముతున్నారు, అయినాకానీ ఎలక్ట్రిసిటీ బోర్డ్‌కి బకాయి ఉన్నారు. రెండు, నాలుగు పైసలు ఏదయితే కట్టాలో అది కూడా కట్టడం లేదు. కాబట్టి ఎందుకు ఉన్నట్లు, ఏ పర్పస్‌తో ఉన్నట్లు? ఉన్నదానికి ఇప్పుడు మళ్లా ఇంకా నష్టాలు తీసుకువస్తున్నారు. అనవసరమయిన ఎంప్లాయిమెంట్‌ని ఇన్‌క్రీజ్ చేశారు. దానిని ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. టోటల్‌గా కోఆపరేటివ్ సొసైటీని either you dismantle it or you merge with Electricity Board. Without employment వీరిని తీసుకువెళ్లి ఆ ఎలక్ట్రిసిటి బోర్డ్‌లో వేసి ఫర్దర్ ప్రాబ్లమ్ లేకుండా చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. కాబట్టి ఎప్పటికప్పుడు దీనిని ప్రొలాంగ్ చేసుకుంటూ పోతాము, ఇంకా నష్టం తెద్దాము. ఎలక్ట్రిసిటి బోర్డ్‌ని ఇంకా ముంచుదాం అనే పద్ధతి సరయినది కాదు. అదే ఇంటెన్షన్ ఉంటే, అదే విధంగా వెళ్లమనండి.ఇది టెంపరరీ మెజర్. పర్మనెంట్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. దాని గురించి చెప్పమనండి. ఎలక్ట్రిసిటి బోర్డ్‌కి ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్ నుండి డ్యూస్ రావలసిన వాటికి పవర్ ఎలా కట్ చేస్తున్నారో అలాగే, ఈ కోఆపరేటివ్ సొసైటీస్‌కి కట్ చేయమనండి. రైతులు పేమెంట్ చేస్తున్నారు. అక్కడున్న కమర్షియల్ యూనిట్స్ పేమెంట్ చేస్తున్నారు. రైస్ మిల్లర్స్ చేస్తున్నారు. వీరికి రెండు పైసలు పే చేయడానికి ఇబ్బంది ఏమిటి? ఎందుకు పే చేయడం లేదు. కొన్ని చోట్ల పే చేయగలిగిన కెపాసిటి ఉన్న ఈ కోఆపరేటివ్ సొసైటీస్ మిగతా వారు పే చేయడం లేదు, వారికి కట్ చేస్తున్నారా, మేము ఎందుకు పే చేయాలిఅని పే చేయడం లేదు. కాబట్టి రైట్ స్పిరిట్‌లో మనం పెట్టాము. కానీ అది రాంగ్ వేలో పోతోంది. వెంటనే ప్రభుత్వం ఖచ్చితమయిన నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి అటువంటి నిర్ణయం తీసుకోమనండి. ఏదో ఎప్పుడో ఒకప్పుడు 6 నెలలకు ఒకసారి అరగంట, రెండు గంటల సేపు మాట్లాడడం, వారేదో తప్పు చేస్తున్నట్లు మేము అనడం వారు సక్రమంగా నిర్వహించలేకపోవడంఅనేది సరయిన పద్ధతి కాదు. ప్రభుత్వం ఈ విషయంలో ఖచ్చితంగా ఆలోచించాలి ఆ విషయంలో పాజిటివ్‌గా స్పందించాలని ఆశిస్తున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ) : ఈనాడు రెస్కో ద్వారా ప్రజాస్వామిక ప్రభుత్వంలో ఒక సొసైటీ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. గౌరవ మంత్రిగారు ట్రాన్స్‌కోలో మెర్జ్ చేసే ముందు మళ్లీ దీని మీద సుబ్రహ్మణ్యం కమిటి రిపోర్ట్ అయ్యేలోపల ఇది కొనసాగించాలని ఒకస్పెషల్ ఆఫీసర్‌ని వేయడం చాలా ఆనందించదగ్గ విషయం . ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. కొన్ని వాస్తవాలు వారు తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రెస్కోలు, చీపురుపల్లి, కుప్పం, అనకాపల్లి, సిరిసిల్లాలలో ఉన్నాయి. ఇవి ముఖ్యమయిన సేవలు అందిస్తున్నాయి. ఈనాడు ట్రాన్స్‌మిషన్ లాసెస్ అంటే, ఈ ఏపి ఎలక్ట్రిసిటి బోర్డ్‌లో 33 శాతం ఉంటే, రెస్కోలో 14 శాతం ఉంది. కానీ ఈ రెస్కోలో ఒకటిరెండు తప్ప ముఖ్యంగా అనకాపల్లి రెస్కో చూసినట్లయితే రు.12 కోట్లు లాభం ఉంది. మొన్ననే రెగ్యులేటరీ కమిటి 81 పైసలకు చేసినా, ఈనాడు సక్సెస్‌ఫుల్‌గా కొనసాగించింది. ట్రాన్స్‌కోని డొమెస్టిక్ కనెక్షన్ ఇవ్వమంటే, ఆరు నెలలు పడుతుంది, అదే రెస్కోలో ఒక రోజులు డొమెస్టిక్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఇది ఇంత చక్కని వ్యవస్థ. మంచి ఉద్దేశ్యంతో పెట్టిన సంస్థ. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఫండ్స్ వస్తున్నాయి . మినిస్టర్‌గారిని కోరేదేమంటే, అన్నీ కలపాలనడం పొరపాటు. ఇవి చక్కగా నడుస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. కనెక్షన్స్ కరెక్ట్‌గా ఇస్తోంది. మెరుగయిన సేవలు అందిస్తోంది. 98 శాతం బిల్లింగ్ అవుతోంది. ట్రాన్స్‌మిషన్ లాసెస్ తగ్గిస్తున్నాము.
సా.7.40

నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ట్రాన్స్కో రూల్స్ ప్రకారం డిస్ట్రిబ్యూషన్ కమిటీలు ఏవైతే వస్తున్నాయో, వాటికి వున్న 'రెస్కో'లు లాభాలలో వున్నాయి. మీరు టారిఫ్‌కు డిస్కౌంట్ ఇస్తున్నారు. ఆ టారిఫ్ ప్రకారం మా రెస్కోలకు కూడా లాభాలను ఇవ్వండి, మేము మా 'రెస్కో'లను కొనసాగిస్తాము. ట్రాన్స్కోలో వుండే టారిఫ్ ప్రకారం మేము ప్రజానీకానికి మంచి సప్లయ్ చేస్తాము. మినిస్టర్‌గారు చెప్పారు, రు.12 కోట్లు, రు.20 కోట్లు ట్రాన్స్కోకు కట్టవలసినవి వున్నాయని అన్నారు. అది వాస్తవం. కొన్ని సొసైటీలు కట్టడం లేదు. గతంలో వారు చేసిన టారిఫ్ ఫిక్సేషన్ ప్రకారం, చెల్లించవలసిన కొన్ని బిల్స్ పెండింగ్‌లో వున్నాయి. అవి కాని మినిస్టర్‌గారు ఇప్పించినట్లయితే, ఇద్దరు మినిస్టర్లు, పవర్ మినిస్టర్ గారు, కోపరేటివ్ మినిస్టర్‌గారు జాయింట్‌గా కూర్చుని టారిఫ్‌ను కాలిక్యులేట్ చేసినట్లయితే బాగుంటుంది. నేను దయచేసి మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. ఈ 'రెస్కో'లు ఏవైతే లాభాలలో వున్నాయో, వాటిని దయ వుంచి .............

(ఈ సందర్భంలో మైకు కనక్షన్ తొలగించబడింది)

శ్రీ గద్దె బాబూరావు : అధ్యక్షా, గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలకు 75 హెచ్.పి. కెపాసిటీ వరకు కనెక్షన్స్ ఇవ్వడానికి అధికారం వుంటుంది. అది దాటిన తరువాత వారు కనెక్షన్స్ ఇవ్వడానికి వీలు లేదు. అది ముందర గౌరవ సభ్యులు గ్రహించాలి. పరిశ్రమలు కాని, అగ్రికల్చర్ కాని, హౌజెస్ కాని, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ కాని, వారికందరికీ రోజుకు 24 గంటలు పవర్ కావాలి. నష్టాలు వచ్చే ప్రసక్తే లేదు, ఈ తొమ్మిదింటిలో. అయితే మేనేజ్‌మెంట్ చేసే తప్పుల వల్ల నాలుగైదింటిలో నష్టాలు వస్తున్న మాట వాస్తవం. దానిని రెక్టిఫై చేయాలి. వెనుకబడ్డ ప్రాంతాలలో, వెనుకబడ్డ ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలను కొనసాగించవలసిన అవసరం వుంది. ఆ విధంగా కొనసాగించాలని మనవి చేస్తున్నాను.

రు.48.00 కోట్ల బకాయిలు వున్నాయని అన్నారు. ఇక్కడ ఒకటే గమనించాలి. మైనర్ పంచాయతీలకు స్ట్రీట్ లైట్స్‌కు డబ్బులు కట్టడానికి లేదు. ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్‌కు డబ్బులు కట్టడానికి లేదు. ప్రతి సంవత్సరమూ అవి పెరిగిపోయి, అప్పులు కూడా పెరిగిపోతున్నాయి. లాభాలలో వుండే 4 గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలూ లాభాలలోకి రావడానికి కారణం, నూటికి నూరు శాతం బిల్లింగ్ అవుతున్నాయి. ఒక్క రోజు కూడా లేట్ లేకుండా బిల్స్ కడుతున్నందువల్ల చీపురుపల్లి 'రెస్కో' లో గడచిన సంవత్సరం రు.1.10 కోట్లు ఇన్‌కమ్ టాక్స్ కట్టారు. ఒక కోపరేటివ్ సొసైటీ రు.1.10 కోట్లు ఇన్‌కమ్ టాక్స్ కట్టడమన్నది ఎక్కడా లేదు.

మీ ద్వారా మంత్రిగారిని కోరేది, నష్టాలు వచ్చే వాటికి రావలసిన బకాయిలను చెల్లించాలి, బిల్లింగ్‌ను కరెక్ట్‌గా చేసి వాటిని కొనసాగించండి. వెనుకబడ్డ ప్రాంతాలలో ప్రజల అభివృద్ధి కోసం పెట్టిన ఆర్.ఇ.సి.ఎస్.ను మెర్జ్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు (అనకాపల్లి) : అధ్యక్షా, గతంలో ప్రభుత్వం 1985 నుంచి మేజర్ పంచాయతీలకు తప్ప మిగిలిన పంచాయతీలకు అన్నిటికీ కూడా ఫ్రీ స్ట్రీట్‌లైటింగ్ ప్రొవైడ్ చేస్తూ, కొన్ని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తరువాత ఒక రేట్‌ను ఫిక్స్ చేయడం జరిగింది. అయితే దానివల్ల వచ్చే నష్టాన్ని పంచాయతీల నుంచి వసూలు చేయకుండా, జిల్లా పరిషత్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్స్ నుంచి కొంత మొత్తాన్ని ఆర్.ఇ.సి.ఎస్.లకు కేటాయించవలసిందిగా ప్రభుత్వం దఫదఫాలుగా ఉత్తర్వులను జారీ చేసింది. కాని ఏ ఆర్.ఇ.సి.ఎస్.లకు కూడా జిల్లా కలెక్టర్స్ ఆ విధంగా చేయడం లేదు. అందుచేత ఇప్పుడు ఆర్.ఇ.సి.ఎస్.లకు వున్న బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారు? తరువాత, ఈ ఆర్.ఇ.సి.ఎస్.లు అటానమీ కోసం జనరల్ బాడీ మీటింగ్స్ పెట్టుకుని, న్యూ యాక్ట్ పర్వ్యూ క్రింద రావాలని రిజల్యూషన్స్ పాస్ చేయడం జరిగింది. వాటిని ఎప్పటిలోగా అనుమతిస్తారు?

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : అధ్యక్షా, గౌరవ ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, 2 పైసలకే వారు పవర్ సప్లయ్ చేస్తున్నారు కదా, ఎందుకు నష్టాలు వస్తున్నాయని అన్నారు. గతంలో 2 పైసలకు, 8, 9 పైసలకు కూడా ఇవ్వడం వాస్తవమే. ఈ మధ్య అడ్‌హాక్ బేసిస్ మీద కొన్నిటిలో రేట్లను పెంచడం జరిగింది. అనకాపల్లి-81 పైసలు, ఆత్మకూరు-41 పైసలు, చీపురుపల్లి-60 పైసలు, జోగిపేట-18 పైసలు, కుప్పం-30 పైసలు, కదిరి, ఈస్ట్-21 పైసలు, కదిరి, వెస్ట్-24 పైసలు, రాయచోటి-32 పైసలు, సిరిసిల్ల-25 పైసల చొప్పున రేట్లను పెంచడం జరిగింది. అయితే, ఇవే కాకుండా, ఆపరేషనల్ ఛార్జెస్, మెయిన్టెనెన్స్ ఛార్జెస్ కూడా ఆర్.ఇ.సి.ఎస్.లు పెట్టుకుంటున్నాయి. తిరిగి కన్‌జూమర్ ఇవన్నీ భరిస్తాడు. టోటల్‌గా ఆర్.ఇ.సి.ఎస్.లే ఇవన్నీ భరించాలంటే కాస్ట్ గిట్టుబాటు కాదు. ఆ రకంగా తక్కువ రేటుకు రావడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇవ్వవలసిన డ్యూస్ ఎందుకు ఇవ్వడం లేదు.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : ఇంతకు ముందున్న రు.49.00 కోట్ల బకాయిలు కాక ఇంకా రు.22.00 కోట్లు డ్యూస్ వుండిపోయాయని మొట్టమొదటే చెప్పాను. అలాగే బండారు సత్యనారాయణ మూర్తిగారు, వీరభద్ర రావు గారు, బాబూరావు గారు మాట్లాడుతూ కొన్ని విషయాలను చెప్పారు. వారు చెప్పినవి పవర్ రెగ్యులేటరీ కమిషన్ పరిధిలో వున్నాయి, ఈ రిఫార్మ్స్ అన్నీ పూర్తయిన తరువాత, అవే కాకుండా మనకు హై లెవెల్ సుబ్రహ్మణ్యం కమిటీ కూడా వుంది, అది స్టడీ చేస్తోంది కాబట్టి ఆ కమిటీ రిపోర్ట్ వచ్చిన తరువాత ఏమి చేయాలనేదాని గురించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బాబూరావు గారు కొన్ని విషయాలను గురించి చెప్పారు. లాసెస్ మాత్రం యాదృచ్ఛికంగా సృష్టించబడుతున్నాయి, అక్కడ మేనేజ్‌మెంట్ లేకపోవడంవల్లనే లాసెస్ వస్తున్నాయని దీనినిబట్టి మనకు అర్థమవుతోంది. అయితే ఆ మేనేజ్‌మెంట్ పరిస్థితి ఏమిటి? అక్కడ ఎవరున్నారు? ఎవరైనా స్పెషల్ ఆఫీసర్స్ చేస్తున్నారా, లేక మరొకరు చేస్తున్నారా? విద్యుత్ మాత్రం ఉత్తుత్తిగా సరఫరా కావడం లేదు. ట్రాన్స్‌కో వారిలాగనే ఇస్తున్నారు. మరి డబ్బు ఎందుకు కలెక్ట్ కావడం లేదు? డబ్బు కలెక్ట్ కానపుడు, సూపర్‌వైజ్ చేసే వారితో రివ్యూ చేసి, దానికి అజమాయిషీ వుందా లేదా అనేది చూసి, వాటికి ఎన్నికలు జరిపితే, స్థానికంగా వుండే వారు సమస్యలను సరిచేసి ముందుకు పోవడానికి ప్రయత్నించేవారు. ఆ రకంకగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా లేదా అనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : ఈ ఆర్.ఇ.సి.ఎస్.లకు సంబంధించి, రాయచోటి తప్ప, మిగిలిన వాటికి జిల్లా కలెక్టర్లే స్పెషల్ ఆఫీసర్లగా పనిచేస్తున్నారు. మెయిన్టెనెన్స్ అంతా వారే చేస్తున్నారు, గతంలో కంటే ఇప్పుడు బాగా మెరుగుపడ్డాయి, బాగా మెయిన్టెయిన్ చేస్తున్నారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2001 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now the question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI CHIKKALA RAMACHANDRA RAO: I beg to move:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2001 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2001 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 5. 2001, ఆంధ్రప్రదేశ్ ధార్మిక హిందూమత సంస్థల, ఎండోమెంట్ల (సవరణ) బిల్లు (ఎల్.ఎ. బిలు 17/2001)

SRI D. SIVARAMA RAJU: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2001 be taken into consideration"

CHAIRMAN: Motion moved. The Minister should explain the salient features of the Bill.
రా.7.50

శ్రీ డి. శివరామరాజు :- అధ్యక్షా, దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యములోని పవిత్రమైన ఆలయాలకు పూర్వం మహానుభావులు దేవాలయాలు నిర్మించి, విగ్రహాలను ప్రతిష్ట చేసి, వాటికి ధూప, దీప, నైవేద్యాల కోసం, పవిత్రత కోసం వేలాది రూపాయలు వ్రాసిచ్చారు. ఇది అందరికీ తెలిసిందే. అదంతా అన్యాక్రాంత మౌతుంది. ఇదందరికి తెలిసిన విషయము. కొన్ని పరిస్థితుల్లో అరికట్టలేని విధంగా ఆస్థులు అన్యాక్రాంతమౌతున్నాయి. ఇలా అన్యాక్రాంతం కావడానికి కారణం అడ్మినిస్ట్రేషన్. ఈ అడ్మినిస్ట్రేషన్ని కొరవడి చట్టాల్లో కొన్ని మార్పులు తీసుకురాకపోతే, నష్టపోడానికి మరింత అవకాశం ఉంది. రాష్ట్రములో చిన్న, పెద్ద దేవాలయాలు 34,310 ఉన్నాయి. అందులో జాయింట్ కమీషనర్ ర్యాంకు వారు ఇ.ఓ.లుగా 6 మంది, డెప్యూటీ కమీషనర్లు ఇ.ఓ.లుగా 5 మంది, ఎ.ఇ.ఓ.లు ఇ.ఒ.లుగా 38 మంది మొత్తం 49 మంది పెద్ద ఆలయాలకు ఇ.ఓ.లుగా పనిచేస్తున్నారు. 50 వేల నుండి లక్ష రూపాయలకు పైగా ఆదాయం పైబడి ఉన్నవాటిని గ్రేడ్ 1,2,3 క్యాటగిరిలలో దేవాలయాలను అడ్మినిస్టర్ చేస్తున్నారు. వారు దాదాపు 651 మంది ఉంటారు. 492 మంది ప్రస్తుతం 4465 దేవస్థానాలు వీరి ఆధీనములో ఉన్నాయి. అంటే ఒక్కో ఇ.ఒ. కి 30 దేవాలయాలు ఉన్నాయి. 40 దేవాలయాలకు ఒక్క ఇ.ఒ. ఉండి ఆ సంబంధిత దేవాలయాల ఆస్థిపాస్తులు వివిధ గ్రామాల్లో వీరి ఆధీనములో ఉండడం వల్ల పరిపాలన కష్టసాధ్యమౌతోంది. ఆ ఆస్థిపాస్తులను రక్షించడానికి

రక్షణ కొరవడింది. వీటిని రక్షించడానికి గాను ఏదో ఒక మార్గం వెతకాలన్న ఉద్దేశ్యముతో ఈ బిల్‌తీసుకురావడం జరిగింది. రూ.50 వేల నుండి లక్ష రూపాయల ఆదాయం ఉన్న గుళ్లకు వేయాలంటే 15 వందల మంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను వేయాల్సి ఉంటుంది. ఒక మంచి పద్ధతిలో అడ్మినిస్ట్రేషన్ జరగాలంటే , దేవలాయాల ఆస్థులను కాపాడాలంటే నేడు 5565 దేవాలయాలను 651 మందికి అప్పగిస్తే, గౌరవ సభ్యులు దేవాలయానికి వెళ్లి ఇ.ఓ. ఏడని అడిగితే, ఆయన ఫలానా గ్రామం వెళ్లాడనీ, అక్కడ వారిని అడిగితే మరో గ్రామానికి వెళ్లాడని సమాధానం వచ్చే పరిస్థితి ఉంటుంది. అలాగే దేవాలయాల ఆస్థిపాస్తులకు రక్షణ కొరవడుతుంది. అందుకోసమే ఇన్ని పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయడం సాధ్యం కాదు. దేవాలయాలపై భారం పడుతుంది. అందుకని ఇప్పుడు పనిచేస్తున్న వారిలోనే సీనియర్ క్లాస్ ఉద్యోగులు, అనుభవం ఉన్న వారిని తీసుకొని ఒక్కొక్క ఇ.ఓ.గా ఒక్కో దేవాలయానికి 651 మంది 651 టెంపుల్స్‌కి పరిమితం చేసి మిగిలిన అన్ని దేవాలయాల్లో సీనియర్, ఎక్స్‌పీరియన్స్‌డ్ పర్సన్స్‌కి ఎటువంటి ఆర్థిక భారము లేకుండా ఇన్‌ఛార్జీలుగా వారిని అక్కడే నియమించి, ఈ అధికారాలు వారికి అప్పగిస్తే అదే గ్రామాలలో ఉండాల్సి వస్తుంది. తద్వారా అక్కడున్న అర్చకుల దగ్గర నుండి క్రింద వరకు క్రమ పద్ధతిలో అడ్మినిస్ట్రేషన్ జరుగుతోందా ? లేదా ? అని అబ్జర్వు చేయడానికి , అలాగే బహుముఖంగా ఈ దేవాలయాల ఆస్థిపాస్తులను రక్షించడానికి ఉపయోగ పడుతుంది. అందుకే ఈ బిల్ ని తీసుకురావడం జరిగింది. ఆ ప్రకారంగా ఇంచుమించు నష్టం లేని పరిస్థితిలో ఎక్కడైతే పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారో ఆ సిబ్బందిని సీనియర్ పర్సన్ ఎక్స్‌పీరియన్స్‌డ్ పర్సన్‌గా తీసుకొని, ఈ ఇ.ఓ. ఇన్‌ఛార్జీ గా అధికారాలు ఇస్తే తప్పనిసరిగా మంచి పరిణామం ఔతుంది. ఎంతో కొంత దేవాలయాల ఆస్థిపాస్తులు రికవర్‌చేసి దేవాలయాల శాఖని అభివృద్ధి చేయడానికి, ఆస్థులను రక్షించడానికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యముతో ఈ సరస్కరణలు తీసుకురావడం జరిగింది. ఈబిల్‌పై ఏ ఒక్క అనుమానం లేకుండా, దేవాలయాల శాఖకే ఒక మలుపుగా ఈ బిల్‌ని తీసుకోవాల్సి ఉంది. కాబట్టి, ఈ బిల్‌ని యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, దేవాలయాలకు సంబంధించిన ఆస్థిపాస్తులను కాజేయడానికి ఈ రోజు ధర్మకర్తలమని, ఎక్కడేది అవకాశం లభిస్తే దాని ద్వారా లబ్ది పొందాలనే ఉద్దేశ్యముతో చాలా మంది ఉన్నారు. ఇ.ఓ. గా విధులు నిర్వహిస్తున్న వారి పరిధిలో ఎక్కువగా దేవాలయాలు ఉండడం వల్ల, వారు సక్రమంగా విధులను నిర్వర్తించలేకపోతున్నారని మంత్రి గారు చెప్పారు. అది చూడడానికి బాగానే ఉంది. ఏదేమైనా, వారు చేయాల్సిన పని వారికి ఏ రకముగా కావాలో అట్లాగే చేస్తున్నారు. ఎక్కడైతే ఇన్‌కన్వీనియంట్‌గా ఉందో అక్కడ ఈ కారణం చెప్పారు. ఉన్న ఆఫీసర్స్‌ని ఇన్‌ఛార్జీగా వేస్తామన్నారు. మేము దాన్ని ఆహ్వానిస్తున్నాము. అయితే, ఈ అధికార్లు ఎవరైతే ఉన్నారో, వారికి మీరు ఇన్‌ఛార్జీగా వేసినప్పుడు, వారిపై రెండు మూడు విషయాలపై రెస్పాన్సిబిలిటీని ఫిక్స్ చేయాలి. (1) అన్ని రికార్డులను ప్రాపర్‌గా వారికి హాండోవర్ చేయాలి. (2) ఆ రికార్డులను, ప్రముఖంగా ఆస్థిపాస్థులకు సంబంధించిన వివరాలను కాగితాల రూపములో కాకుండా, ఫిజికల్ వెరిఫికేషన్ చేసి ఇన్‌ఛార్జీ తీసుకొంటున్న వారికి చూపించి ఇవ్వాలి. వీరు రెస్పాన్సిబిలిటీ తీసుకొని ఒక వేళ వీరు ట్రాన్స్‌ఫర్ అయినా, ఆ ఛార్జీ తీసుకొనే వారికి స్పష్టముగా ఇచ్చే పద్ధతిలో వీరిని అప్పాయింట్ చేయాలి. (3) నాకు తెలిసిన సమాచారం ప్రకారం ఎవరైతే అడీషనల్ ఇ.ఓ.గా మరో టెంపుల్‌కి ఉన్నారో ఇక్కడ జీతం తీసుకొంటూ, అడీషనల్ ఛార్జీ నిర్వహించే చోట కుడా అన్ని ఫెసిలిటీలు , సాలరీస్ డబ్బు రూపములో తీసుకొంటున్నారు. ఇటువంటి దానిని వెంటనే ఆపాలి. ఇన్‌ఛార్జీలు ఎవరైతే ఉన్నారో, దేవుని సొమ్ము అనగానే లొట్టలు వేసుకొంటూ అక్కడికి వస్తున్నారు. ఒక సంవత్సరంలో రెటైర్ అయ్యే వారు ఎవరైతే ఉన్నారో వారిని మాత్రం ఒక సంవత్సరం ముందుగానే ఈ రెస్పాన్సిబిలిటీ నుంచి తప్పించాలి. రిటైర్‌మెంట్‌కి ఒక సంవత్సర కాలం ఉన్న వారిని ఇ.ఓ.లుగా టెంపుల్స్‌కి ఉండడానికి వీలు లేదని ఈ క్లాజ్‌లో ఒక కండీషన్ పెట్టండి. లేకపోతే, ఆ ఒక సంవత్సరంలో వారు రికార్డులను గయప్ చేసి ఆక్రమించుకోడానికి అవకాశం ఉంటుంది. కోర్టులో కేసులు వేస్తే ఫయిట్ చేయడానికి కూడా వీలు లేకుండా రికార్డులను తారుమారు చేయడానికి ఆస్కారం ఉంటుంది. ఈ విషయాన్ని పరిశీలించండి. కోర్టులో ఉండే కేసుల విషయంలో ప్రాపర్‌గా ఫయిట్ చేయాలని కోరుతున్నాను. అవసరమైతే అడ్వకేట్స్‌ని మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రెండు మూడు విషయాలను యింప్లిమెంట్ చేస్తారా ? చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, దేవాదాయ శాఖ మంత్రి కార్యదీక్ష పరుడు. ఈ బిల్‌ని ఒక మంచి ఉద్ధేశ్యముతో తీసుకువచ్చారు. మంచిదే. ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినట్లు దేవుని మీద ప్రేమ కంటే నైవేద్యం పైనే అధికార్లకు ఎక్కువగా ప్రేమ ఉంది. ఆ నైవేద్యానికి సంబంధించి కాస్త ఆపి, దేవునిపై ప్రేమ చూపితే మంచిది. శ్రీశైలం దేవాలయం చాలా పెద్ద దేవాలయము. అక్కడ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ని పెడుతున్నందువల్ల అనేక రకాలైన అవకతవకలు జరుగుతున్నాయని స్థానికులు తెలియజేస్తున్నారు. మంత్రి గార్కి ఈ విషయమై నేను లేఖ కూడా వ్రాయడం జరిగింది. రెగ్యులర్ ఇ.ఓ. ని వేయకపోవడం వల్ల నష్టం జరుగుతొంది. కాబట్టి రెగ్యులర్ ఇ.ఓ. ని వేయాలని కోరుతున్నాను.

డా. ఎమ్. ఎస్. పార్థసారథి :- అధ్యక్షా, ఈ మార్పులు, ట్రస్టీ లేక ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌కి కూడా ఈ అధికారులకు ఇవ్వవచ్చు అనే క్లాజ్ ఉంది ఇంతకు ముందు సభ్యులు ప్రస్తావించినట్లు, ఛైర్మన్‌గా కొంత కాలం ఉన్నా చాలు, అవకాశం ఉంటే అదంతా తీసుకువెళ్లవచ్చనే అవకాశం ఉంది. ఇటువంటి వ్యక్తులను వేసే పరిస్థితుల్లో, గవర్నమెంట్ ఆఫీసరుతో సహా ఖచ్చితంగా కలసి సైన్ చేస్తే తప్ప ఆ అధికారాలు వారికి సంక్రమించకుండా చేయాలని కోరుతున్నాను.

రా.8.00

శ్రీమతి సిహెచ్. జగదీశ్వరి :- అధ్యక్షా, గ్రూప్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసరు క్రింద తక్కువ సిబ్బంది ఉండడం వల్ల, అతనికి కేటాయించిన దేవాలయాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల అధిక భారం కావడం వల్ల అతను నిర్వహిస్తున్న విధులను సమర్థవంతముగా నిర్వహించలేక పోతుననందుకుగాను, 1987 దేవాలయాల చట్టానికి సవరణ తెస్తున్నందుకు మంత్రి గార్ని అభినందిస్తున్నాను. దేవాలయాల సంస్థలో లభ్యంగా ఉన్న అధిక సిబ్బందిని, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసరు లేని దేవాలయాల్లో నియమించినట్లు, అంతేకాకుండా దేవాలయాల ఆదాయం పెంచడానికి, దేవాలయాల నిధుల దుర్వినియోగం అరికట్టడానికి వీలుగా ఇన్‌ఛార్జ్ ల ఏర్పాటును శాశ్వత ప్రాతిపదికపై కూడా చేయవచ్చని మంత్రి గార్కి తెలియజేస్తున్నాను. 15 నుండి 20 కి.మీ. దురములో వేరు వేరు గ్రామాలలో ఉండి 10 నుంచి 15 దేవాలయాలకు ఒక గ్రూప్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఉండడం వల్ల, కార్యనిర్వాహక విధులు సరిగా నిర్వహించలేకపోవడం, అంతే కాకుండా రాష్ట్ర ఖజానాకు ఎటువంటి అదనపు భారం కల్గకుండా దేవాలయాల సిబ్బందిని ఆ సంస్థలో నియమించవచ్చు. అంకిత భావముతో, లక్ష్యం సాధించడానికి వీలుగా మొత్తం 5 సంవత్సరాల సర్వీసు పుర్తి చేసిన మహిళలను ఈ ఇన్‌ఛార్జ్ లుగా నియమించాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీమతి హైమవతీదేవి శోభ (శృంగవరపుకోట) :- అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్‌ని సమర్థిస్తున్నాను. రాష్ట్రములో 34,310 దేవాలయాలు ఉన్నట్లు మంత్రి గారు చెప్పడం జరిగింది. ఇన్ని దేవాలయాలను 651 మంది ఇ.ఓ.లు చూడాలంటే కష్టసాధ్యమైన విషయం. సరైన అడ్మినిస్ట్రేషన్ లేకపోవడం వల్ల ఎన్నో దేవాలయాల్లో చిన్న చిన్న సమస్యలు రావడం జరుగుతోంది. ఆదాయం కోల్పోవడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో సీనియర్‌మోస్ట్ ఆఫీసర్ని గానీ, అదే విధంగా దేవాలయాల్లో కమిటీలు ఉంటున్నాయి. ఆ కమిటీ ఛైర్మన్‌కి రెస్పాన్సిబిలిటీ ఇచ్చినట్లయితే, ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లయితే చక్కని అడ్మినిస్ట్రేషన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. వేరేగా ఇ.ఓ. లను పెట్టాలంటే అక్కడ వారికి అదనంగా జీతభత్యాలు ఇవ్వాలంటే ఖర్చుతో కూడుకొని ఉంటుంది. ఇటువంటి పరిస్థితులు లేకుండా, ఆర్థికంగా ప్రభుత్వం పై ఎటువంటి భారం లేకుండా ఈ బిల్‌ని ప్రవేశపెట్టినందుకు మంత్రిగార్ని అభినందిస్తున్నాను. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్లో మహిళలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తూ రిజర్వేషన్ కల్పిస్తున్నారు. ఈ ట్రస్టుల నియామకాల్లో మహిళా రిజర్వేషన్ పాటించి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఈ బిల్లుని ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నాను. అయితే, ఈ దేవాలయాల్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు లేనందువల్ల అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయి. గుమాస్తాలు, అటెండర్లు సరిగా పనిచేయడం లేదు. ఆదాయ వ్యయాలు సరిగా ఉండవు.

రా.8.10

ఎక్కడైతే దేవాలయాలున్నాయో అక్కడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనుమతిస్తే అక్కడ అధికారులను ఉంచుతామని అన్నారు. ఆ పద్ధతిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదనపు సిబ్బంది అయితే రాష్ట్రప్రభుత్వం మీద అదనపు భారం అవుతుంది కనుక అది లేకుండా నియమిస్తానన్నారు, సంతోషం. మీ దేవాదాయ ధర్మాదాయ శాఖలో లక్షలాది ఎకరాలు మాగాణి, బంజరు భూములు, పండ్ల తోటలు లక్షలాది ఎకరాలు ఉన్నాయి. అవన్నీ భూబకాసురుల చేతులలో ఉన్నాయి. వీటిని రక్షించడానికి చర్యలు తీసుకుంటే దేవాదాయ శాఖకు రెట్టింపు ఆదాయం పెంచడానికి వీలుంటుంది కాబట్టి ఆ విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ఏ దేవాలయాలకైతే ట్రస్టీలను నియమించలేదో వాటికి త్వరితగతిని ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయాలి. అలాగే, ఈ మండలి లేని చోట్ల ఇఓలను వేస్తున్నారు. వారు హుండీలను తాళం వేసుకుని, వేరే ప్రాంతాలకు పట్టుకుపోయి, మరి ఎవరి పేరు మీద జమ చేస్తున్నారో ఏమో తెలియదు. కాబట్టి వారు ధర్మకర్తల మండలి సమక్షంలో డబ్బు లెక్కించి, మిత్రులు పార్థసారథి గారు చెప్పినట్లు ఛైర్మన్, ఇఓల జాయింట్ ఎకౌంటులో వేసి, మూడు నెలల కొకసారి జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఇఓలు అనేది, దేవతలు మా తల్లిదండ్రులు, మేము వారి బిడ్డలము కనుక మేము తింటే తప్పేమిటని అంటున్నారు. ఈ తప్పు సరిదిద్దడానికి తగుచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు ః- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారి నుంచి నరసింహయ్య గారి నుంచి, ఆఖరుగా మాట్లాడిన వెంకటేశ్వరరావు గారి వరకూ మీరేమి మాట్లాడారో ఆ సంస్కరణల కోసమే ఈ బిల్లు తెచ్చాము. ఆ ఆస్తులను పరిరక్షించడం కోసం ఈ బిల్లును ఒక్కొక్క ఇనిస్టిట్యూట్‌కు ఒక్కొక్కరికి బాధ్యతను అప్పగించి, ఆస్తిపాస్తులను ఆయన పర్యవేక్షణలో ఉంచి, అన్యాక్రాంతం కాకుండా చూడాలనే సదుద్దేశంతో ఈ బిల్లును తేవడం జరిగింది. ఇంద్రసేనారెడ్డి గారు, వెంకటేశ్వరరావు గారు చెప్పింది కాదనడం లేదు. లేకపోతే పవిత్రమైన ఈ డిపార్టుమెంటుకు ఇంత గతి పట్టేది కాదు. అది ఒక్క శాఖాపరంగానో, మంత్రుల పరంగానో మేమొక్కరమే చేసేది కాదు. శాసనసభ్యులు తమ నియోజకవర్గంలో ఉన్న టెంపుల్సును , ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా చేపడుతున్నారో ఆ విధంగా అవి ఏ పరిస్థితులలో ఉన్నాయో, ఎలా నడుస్తున్నాయో, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉంటున్నాయా -- ఇవన్నీ మీరు బాధ్యత వహించవలసిందిగా తమ ద్వారా వినయంగా కోరుకుంటున్నాను. ఇది పవిత్రమైన వ్యవహారం. అన్యాక్రాంతం అవుతున్నాయి. కాబట్టి అందరూ దీని బాధ్యతను తీసుకోవాలి. రికార్డులు కూడా ఎక్కడో ఒక చోట అన్యాక్రాంతం అవుతున్నాయి. కాబట్టి దీనికి సక్రమమైన పద్ధతిలో అవసరమైతే రికార్డ్సు అప్పగించడానికి, ఉన్నతాధికారుల దగ్గర పెట్టి, చార్జి ఇచ్చి, అవసరమైతే రిఫ్రెషర్ కోర్సులు పెట్టడం, 4 – 5 వేల మందిని ఇన్‌ఛార్జులుగా పెట్టడం వంటివి జరుగుతున్నాయి. ఒక్కొక్క ఇనిస్టిట్యూషనుకు ఒక్కొక్క బాధ్యత గల అధికారి ఉంటున్నాడు. తద్వారా అధికారగణం పెంచి, సక్రమమైన పద్ధతిలో దేవాదాయ శాఖను అభివృద్ధి చేయాలని, '' ఇండివిడ్యువల్ ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ద ఇనిస్టిట్యూషన్'' గా తీసుకురావడం జరిగింది.

అలాగే రిటైర్‌మెంట్ మీద జాగ్రత్తపడాలని అన్నారు. అది నిగూఢ రహస్యం కాబట్టి జాగ్రత్తగానే చూడాలి.

(సభలో నవ్వులు)

వారు చెప్పిన సలహాలు తప్పనిసరిగా పాటిస్తాము.

నరసింహయ్య గారు, వారికి భక్తి లేకపోయినా, మా సోదరి, ఆయన భార్య మాత్రం ఆయన చెయ్యి పట్టుకుని యాదగిరి గుట్టకు తీసుకువచ్చారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- అధ్యక్షా, వారికి నరసింహయ్య గారి మీద కోపం ఉన్నట్టుంది. నాకు బాగా తెలుసు ఒక కేసులో. వారి పార్లమెంటు సభ్యుల విషయంలో అవతలి వాళ్లు హిందువుల గుళ్లో పెళ్లి చేయాలంటే, అలా చేసినందుకు కేరళలో, పాపం ఆయనకు మళ్లీ టిక్కెట్టు ఇవ్వలేదు. అటువంటి పరిస్థితులు వీరికి రాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య ః- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారికి భరించలేని పరిస్థితి ఉంది నాతో. అది పార్టీ చూసుకుంటుంది. నేను ఒకటే చెబుతాను. మేము లౌకికవాదులం. పూజలు చేసుకునే గుళ్లు కూలగొట్టమని, మసీదులు కూల గొట్టమని చెప్పము. ఒక మనిషి మనోభావాలను దెబ్బ తీయడం మా అభిమతం కాదు. అదే సందర్భంగా గతి తార్కిక భౌతిక వాదంలో సంపూర్ణ విశ్వాసం, నమ్మకం కలిగి ఉన్నవాళ్లం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- అధ్యక్షా, నేను సంపూర్ణంగా వారితో ఏకీభవిస్తున్నాను. ఇంతకు ముందు బిల్లులో వారు మాట్లాడుతూ రాముడు హనుమంతుణ్ణి ఏ ఎగ్జాంపుల్‌గా తీసుకున్నారో, ఏ మర్యాద ప్రకారం తీసుకున్నారో అనేది వారు ఆలోచించాలి. దయచేసి వారెప్పుడూ కూడా అటువంటి ఎగ్జాంపుల్సు ఇవ్వవద్దని, మిస్‌లీడ్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు ః- శ్రీశైలం దేవాలయం అనేది 10 పెద్ద టెంపుల్సులో ఒకటి. రూ.రెండు లక్షల లోపు ఆదాయం గల వాటికి అడ్మినిస్ట్రేటర్సుంటున్నారు. శ్రీశైలం వంటి పెద్ద టెంపుల్సుకి రీజినల్ జాయింట్ కమిషనరు ఇఓగా ఉంటారు. ఈ మధ్య కొన్ని కారణాల వల్ల ఈ పోస్టు ఖాళీగా ఉంది. తప్పనిసరిగా వెంటనే దీనిని భర్తీ చేస్తాము. చేయని మూలంగా నష్టాలు వచ్చే పరిస్థితి ఉంది.

ఇక ట్రస్టీలన్నారు. ఇఓలు లేని చోట్ల భరించలేని టెంపుల్సు ట్రస్టీలతో మేనేజ్ చేస్తున్నారు. బాగా తక్కువ ఆదాయం వచ్చే చోట ట్రస్టీలుంటున్నారు. ఇప్పుడు మేము అనుకునేది, ఇప్పటివరకూ ఎవరైనా ఒక క్లార్కును ఎపాయింటు చేసుకుంటే, ఆ క్లర్కుకు కూడా బాధ్యత అప్పగించి, ఆర్థిక భారం మోయలేని దేవాలయాలలో ట్రస్టీలకు సహకరించడానికి ఇందులో ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము. ఆ ప్రకారం క్రింది నుంచి పెద్ద దేవాలయం వరకూ ఒక క్రమ పద్ధతిలో అడ్మినిస్ట్రేషను చేసి, ఆస్తిపాస్తులను రక్షించి, ధూపదీప నైవేద్యాలు ఎక్కడ లేవో అక్కడ కలగజేయడానికి ప్రయత్నిస్తున్నాము. మీరు రెనెవేషన్సు, కళ్యాణ మంటపాల గురించి అడిగేరు. పాడైపోయిన వాటిని నియోజకవర్గాలతో సంబంధం లేకుండా ప్రతి దేవాలయాన్ని మరమ్మతులు చేసి, పూర్వ వైభవం తీసుకురావాలనే సదుద్దేశంతో ఉన్నాము.

సోదరీమణులు చెప్పారు, ఇప్పుడున్న ప్రకారం కొంచెం తక్కువ రేషియోలో ట్రస్టీలున్నారు. మీరడిగిన దానికి విలువ ఇస్తాము. 33 శాతం పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. ఇంకో ఎమెండుమెంటు ద్వారా అవకాశం కలగజేస్తాము. కాని ఇన్‌ఛార్జీలుగా ట్రస్టీలను పెట్టడానికి ఈ బిల్లు కాదు. ఉద్యోగస్తులను మాత్రం ఇన్‌ఛార్జీలుగా పెట్టడానికి అవకాశం ఉంది. అలాగే ఆదాయాలు అన్యాక్రాంతం కాకుండా ప్రయత్నాలు చేయాలన్నారు. తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామని హామీ ఇస్తూ, వెంకటేశ్వరరావు గారు హుండీల గురించి చెప్పారు, అలాంటివి కూడా జరుగుతున్నాయి, వాటిని కూడా అరికట్టాలి. గ్రూపుకు

ఒకరైతే అటువంటివి జరుగుతున్నాయి కాబట్టి ఎక్కడికక్కడ బాధ్యతలు అప్పగించి, ప్రత్యేకంగా దేవాలయాలలో ఉద్యోగస్తులకు అప్పగించి, తద్వారా క్రమ పద్ధతిలో అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

రా.8.20

దాని తమ అందరి సహకారం కూడా అవసరం అని సవినయంగా మనవి చేసుకుంటూ యునానిమస్‌గా ఈ బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుకొంటూ మీదగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.రాజయ్య: అధ్యక్షా, దేవాలయాల ఇ.ఒ. కాలపరిమితి ఎంత కాలం ఉంటుంది . పనిష్‌మెంటు ఉన్న వాళ్లపైన చర్య తీసుకుంటారా లేదా? ఆ నియోజకవర్గంలో పూర్తిగా భాగస్వాములుగా ఎంఎల్‌ఏ ఉంటారు అంటే పరిశీలంచాలని అన్నారు. మొన్న నేను భద్రాచలం దేవాలయంలో అక్కడ విషయాలు తెలుసుకోడానికి ఫోన్ చేస్తే ఇ.ఒ. ఉండి కూడా లేరని చెప్పే పరిస్థితి ఉన్నది. అటువంటి వాళ్ల మీద చర్య తీసుకుంటారా?

శ్రీ పి.బ్రహ్మయ్య: అధ్యక్షా, దేవాదాయశాఖ మంత్రిగారు మంచి బిల్లు తీసుకొచ్చారు. హిందూమత సంస్థల దేవాలయాల గురించి మంత్రిగారు చెప్పారు. నైవేద్యం పెట్టడానికి కూడా ఎవరు ఉండరు కాబట్టి ఈ ఎండోమెంట్సు డిపార్టుమెంటు వారిని ఇన్‌చార్జీలుగా ఆ కార్యక్రమాలు జరిపేదానికి నియమిస్తున్నామని అన్నారు. వీరిని ఇన్‌చార్జీలుగా నియమించేటప్పుడు దేవాలయ ఆస్తుపాస్థులను ఉదాహరణకు నగలు, భూములు, ఇలాంటి ఆస్థులు అన్నీ పగడ్బందీగా ఒక రిజిష్టర్ పెట్టి అతను జాయిన్ అయ్యేటప్పుడు హ్యాండ్ఓవర్ చేసుకొనేటట్టు అతను ట్రాన్సఫర్ అయి రిలీవ్ అయ్యేటప్పుడు మళ్లీ హ్యాండ్ఓవర్ చేసేటటు దేవస్థానం బట్టి జిల్లా కలెక్టర్, లేక ఎంఆర్ఒ సమక్షంలో ఆస్థులు అన్నీ హ్యాండ్ఓవర్ చేసేటట్లుగా చిన్న సవరణ చేస్తే బాగుంటుంది ఆథ్యాత్మికంగా ఉన్న వాళ్లం కొన్ని పొరపాట్లు జరుగుతావుంటాయి . రాయలసీమలో చాలా దేవాలయాల్లో వైఖానస ఆగమశాస్త్ర పద్ధతులలో జరుగుతున్నాయి. 50శాతం వరకు అన్నీ దేవాలయాల్లో తమిళమంత్రోచ్చారణతో కలుపుతూ తెలుగు వస్తుంది. చాలా అపవిత్రంగా ఉన్నది ఎందుకంటే తమిళం మధ్యలో తెలుగు మంత్రాలు చెబుతూవుంటే వాళ్లు అర్థంకాక చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది. కాబట్టి తెలుగులోనే వైఖాస సిద్ధాంతంలో చేస్తే బాగుంటుంది అని మీద్వారా మంత్రిగారి తెలియచేస్తున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, దేవాస్థానానికి సంబంధించిన ఇ.ఒ.లు కోర్టుకు వాయిదాలకు వెళుతుంటారు. ఆ ఇ.ఒ.లు అడిషనల్ చార్జీలు 4,5 దేవాలయాలకు ఉంటారు. వాళ్ల పరిధిలో ఉన్నటువంటి కోర్టు కేసులు ఒక రోజు వాయిదా వేస్తే 4 దేవాలయాల నుంచి రెమ్యునిరేషన్ తీసుకోవడం జరుగుతోంది. కోర్టుకు వెళ్లితో ఇచ్చే రెమ్యునిరేషన్ కట్ చేయాలి. అడిషనల్ చార్జీలుగా ఉన్న ఇ.ఒ.లకు ఇచ్చే అదనపు జీతాన్ని తగ్గించాలి. దేవాదాయనికి సంబంధించి ఇద్దరు న్యాయవాదుల నియామకం జరుగుతోంది. ఆ ఇద్దరి న్యాయవాదులకు పని ఉండడంలేదు. ఇ.ఒ.కు ఎవరు అనుకూలంగా ఉంటారో ఆ న్యాయవాదుల ద్వారానే ఈ కోర్టు కేసులు చేయడం జరుగుతావున్నది. ఎండోమెంటు కౌన్సిల్‌కి సపరేట్ జీతం ఇచ్చి ఖచ్చితంగా వాళ్ల చేతనే పనిచేయించే విధానం చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.విశ్వనాథం (ఉంగుటూరు) : అధ్యక్షా, దేవాదాయ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా దాతలు ఇచ్చినటువంటి కోట్లాది రూపాయలు ఆస్థులు మఠాల ద్వారా సత్రాలకు అందించిన మాట

వాస్తవం . ఈ ఆస్తులను ఇ.ఒ.లు పరిరక్షించలేకపోతున్నారు. వాటికి బోర్డులు వేయడానికి ఏ విధమైన చట్టం లేదని మంత్రిగారు చెప్పారు. బోర్డులు లేకపోవడంవలన వచ్చిన ఆదాయాన్ని ఖర్చు పెడుతున్నారు తప్ప ఆస్థులను మాత్రం పరిరక్షించడానికి ఇ.ఒ.లుయొక్క సామర్ధ్యం సరిపోవడం లేదు. లా డిపార్టుమెంటును సంప్రదించి ఒక బోర్డు వేసినట్లయితే ఆస్థులను పరిరక్షించడానికి వీలు వుంటుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.దేవుడి దగ్గరకు వెళ్లేటప్పుడు ఎంతోకొంత ప్రసాదం తీసుకొని వెళ్లాలి, కనీసం రెండు రూపాయలు టిక్కెట్ అయినా కొనాలి. మంత్రిగారు మనకు ప్రసాదం ఇచ్చి బిల్లు పాస్ చేయించుకోవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.సి.వెంకటరాముడు (హిందూపూర్) :అధ్యక్షా, దేవాదాయశాఖ మంత్రిగారు దేవాలయ ఆస్థులను తమ సొంత ఆస్థులకన్నా మిన్నగా చూసుకొంటున్నారు. ఈ యొక్క శాఖలో పరిపాలనలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కాకుండా 6 పూవులు 12 కాయలు కాచేటట్లుగా వివిధ పట్టణాల నుంచి గ్రామాల నుంచి సి.జె.ఫండ్సు అడుగుతున్నారు. ఆ ఫండ్సు శాంక్షన్ చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీశ్రీరామ్ భద్రయ్య :అధ్యక్షా, రాష్ట్రంలో జనరల్‌గా అన్నీ కులాల వాళ్లు దర్శించే దేవాలయాలు కొన్ని అయితే ప్రత్యేకంగా ఒకే కులానికి చెందిన వాళ్లు దేవుని దర్శించే దేవాలయాలు కొన్ని ఉన్నాయి. మా జిల్లాలో అయిలేనే, కుమరవెల్లి అనే దేవాలయాలు ఉన్నాయి. 99 శాతం మంది అట్టడుగు బడుగు బలహీన వర్గాలైన యాదవులే వెళ్లి దర్శించుకుంటారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా కోట్లాది రూపాయలతో అక్కడ గుడులను వాళ్లే అభివృద్ధి చేసుకోవడం జరిగింది. వరంగల్ జిల్లాలో కొరివి అనే గుడి ఉన్నది 99 శాతం మంది గిరిజనులు వెళ్లి అక్కడ దర్శించుకుంటారు. అక్కడ కూడా వాళ్ల సొంత డబ్బులతో అభివృద్ధి చేసుకోవడం జరిగింది. ధర్మకర్త మండలిని వేసేటప్పుడు ఎక్కువగా ఆ కులాల వాళ్లను చైర్మన్‌గా వేసినట్లయితే వారు నాగుడి, నా దేవుడు అని బాధ్యతగా గుడిని డెవలప్ చేసుకుంటూ ఆస్థులను రక్షించుకుంటారు. దయచేసి మంత్రిగారు ఈ సూచనను పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గద్దే బాబురావు:అధ్యక్షా, కొత్తగా ఉద్యోగులను తీసుకోకుండా అనుభవం ఉన్న సీనియర్ గుమస్తాలనే దేవాలయాల్లో ఇ.ఒలుగా నియమిస్తామని అన్నారు. సుమారు 5 వేల టెంపుల్సు ఉన్నాయి 5 వేల మంది సీనియర్ గుమస్తాలు ఉన్నారా ? లేదా? నాకు తెలిసినంతవరకు స్వర్గీయ పి.వి.జి.రాజుగారు , సింహాచలం దేవస్థానం దాని క్రింద ఉన్న అనుబంధ దేవాలయాలను ఎప్పుడో నిర్మించడం జరిగింది. ఉత్తర కోస్తాలోని ఈ మూడు జిల్లాలో 108 పైన దేవాలయాలు ఉన్నాయి. చీపురుపల్లిలో 5 దేవాలయాలు ఉన్నాయి ఒక్క దానికి కూడా గుమాస్తాలు లేరు. దేవాలయాలన్నిటికి సరిపోయినంత సిబ్బంది ప్రభుత్వం దగ్గర ఉన్నాదా? లేదా? లేకపోతే ఏమి చేస్తారు? దేవాలయాల ఆస్తులు విషయంలో వారు చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఒక బాధ్యతగల అధికారి ఉంటే ఆస్తులు సక్రమంగా నిర్వహించడం, ఆధీనంలో తీసుకోవడం, ఆదాయం తేవడం కోసం అవసరం . ఇప్పుడు సింహాచలంలో ఉన్న ఇ.ఒ. దేవస్థానం ఆస్థులను పరిరక్షించడమే కాకుండా అనేక చర్యలు చేపడుతున్నారు. అక్కడ భూములను ఆక్షన్ వేస్తే కోట్లాది రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ మూడు జిల్లాలో ఉన్న సింహాచలం దేవస్థానం క్రింద ఉన్న ఆస్థులను కూడా ఒపెన్ ఆక్షన్ పెట్టి లేదా ఎన్‌క్రోచ్‌మెంట్ చేసిన వారికి రెగ్యులరైజ్ చేసి ఆ వచ్చే ఆదాయాన్ని దేవస్థానం పరిధిలోకి ఆదాయం తీసుకురావాలని మీద్వారా కోరుతున్నాను.
సా.8.30

శ్రీ కె. కోటేశ్వరరావు (మధిర) : అధ్యక్షా, దేవాలయాలకు సంబంధించి మంత్రిగారు ప్రతిపాదించిన బిల్లుపై గౌరవసభ్యులు చాలామంది తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే అధికారులను నియమించాలని మంత్రిగారు ఈ బిల్లును తీసుకురావటం, గౌరవసభ్యులు సూచనలు చేయటం జరిగింది. దేవాలయ ధర్మకర్తల

మండలికి సంబంధించిన ఒక అంశాన్ని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. అసిస్టెంట్ కమిషనర్ స్థాయిలో, డెప్యూటి కమిషనర్ స్థాయిలో, కమిషనర్ స్థాయిలో, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో వివిధ దేవాలయాలకు ధర్మకర్తల మండలులను నియమించటం జరుగుతోంది. అసిస్టెంట్ కమిషనర్ స్థాయిలో కేవలం 5గురు సభ్యులున్న ధర్మకర్తల మండలి నియామకం జరగగా కమిషనర్, ప్రభుత్వ స్థాయిలలో 9 మంది సభ్యులున్న ధర్మకర్తల మండలి నియామకం జరుగుతోంది. విజయవాడలోని కనకదుర్గా దేవాలయంలోని నియామకాలను ఒక్కసారి పరిశీలిస్తే చాలామటుకు కృష్ణా జిల్లాకు చెందినవారు మాత్రమే ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులవుతున్నారు. 9మంది సభ్యులలో దరిదాపు 7గురు ఆ ప్రాంతానికి చెందినవారే ఉంటున్నారు. అదేవిధంగా ఎంతో ప్రాశస్త్యం వహించిన భద్రాచలం పుణ్యక్షేత్ర ధర్మకర్తల మండలిలోని 9మంది సభ్యులలో 8మంది ఖమ్మం జిల్లాకు చెందినవారే. ఇతర ప్రాంతాలకు చెందిన సభ్యులను కూడా ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమించినట్లయితే ఆయా దేవాలయాల ప్రాశస్త్యం మరియు అక్కడ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇతర ప్రాంతాలలోని వారికి తెలియపరచటానికి, అక్కడ కూడా అటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటానికి అవకాశం ఉంటుంది. కనుక ఈ ధర్మకర్తల మండలి సభ్యుల సంఖ్యను పెంచమని మంత్రిగారిని కోరుతున్నాను. సభ్యుల సంఖ్యను పెంచి మరో ఇద్దరు, ముగ్గురుకి అవకాశం కల్పించేవిధంగా ఎమండ్‌మెంట్ తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆయా దేవాలయాల ప్రాశస్త్యాన్నిబట్టి ప్రక్క రాష్ట్రాలలో ఉండేవారిని కూడా అవసరమనుకుంటే సభ్యులుగా చేసుకునే వీలు కల్పించాలని మంత్రిగారికి సూచిస్తున్నాను.

శ్రీ జి. జైపాల్‌యాదవ్ (కల్వకుర్తి) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తున్నాను. మంత్రిగారు ఒక సంవత్సరం అయిదు నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో ఉన్నటువంటి పరిస్థితులను ఆకళింపుచేసుకుని దేవాలయాల స్థిరచరాస్తులను కాపాడాలనే ఉద్దేశ్యంతో, ఇ.ఓ.లు లేనిచోట్ల వారి డిపార్ట్‌మెంట్‌లోఉన్నటువంటి ఉద్యోగులను నియమించాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రతిపాదించటం జరిగింది. ధూపదీప నైవేద్యం లేదని చెప్పారు. కొన్ని దేవాలయాల క్రింద వేలాది ఎకరాలు ఉన్నాయి. అయితే ఇక్కడ దోపిడీ కూడా పెద్దయెత్తుననే జరుగుతోంది. కౌలుకు తీసుకున్నటువంటి కౌలు చెల్లించటంలేదు. ఆయా గ్రామాల్లో బలవంతులుగా చెలామణి అవుతున్నవారే ఈ దేవాలయ సంపదను అన్యాయంగా కొల్లగొడుతున్నారు. పూజారులు కూడా బ్రతకలేని పరిస్థితుల్లో ఉన్నారు. అసిస్టెంట్ కమిషనర్, డెప్యూటి కమిషనర్లు ఉన్న దేవాలయాల్లో కూడా రోజూ వచ్చే విరాళాలకు లెక్కలు చూపించకుండా కాజేస్తున్నారు. వీరికి అనుభవం ఉంది కాబట్టి వీరిని నియమిస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు. ధర్మకర్తలమండలి సభ్యులు, ఉద్యోగులు డబ్బు కాజేస్తున్న విషయం గతంలో అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం కన్పించలేదు. దేవుని సొమ్ము తింటే పాపమని చెబుతారు. పాపభీతి లేకుండా దేవుని సొమ్ము కాజేస్తున్నారు. ఈవిధంగా దోచుకు తినేవారు ఎందరో ఉన్నారనే విషయం గమనించాలి. చట్టాలను సరళీకృతం చేసి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్‌గాని, సభ్యులుగాని, దేవాదాయశాఖ ఉద్యోగులుగాని ఎక్కడైనా అవినీతికి పాల్పడ్డారని తేలినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుని ఆ తప్పులు పునరావృతం కాకుండా చూసి దేవాలయ ఆస్తులను కాపాడాలని మంత్రిగారిని కోరుతున్నాను. దేవాలయాలకు వచ్చే ఆదాయం, జమా ఖర్చులు మొదలైనవన్నీ సక్రమంగా చేస్తూ దేవాలయాల అభివృద్ధికి పాటుపడాలని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ఒక కట్టుదిట్టమైన చట్టం చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య: అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి దేవాలయాల్లో దళితులు కూడా స్వేచ్ఛగా ప్రవేశించే అవకాశం ఉన్నదా, లేదా? దళితుల ప్రవేశాన్ని నిరాకరించిన సంఘటనలు ఏమైనా ఉన్నాయా? దళితులకు స్వేచ్ఛ ఉన్నదా, లేదా?

శ్రీ డి. శివరామరాజు: భద్రాచలం రాజయ్యగారి నియోజకవర్గంలో ఉన్న దేవస్థానం. మీరు అడిగిన దానికి నేను సమాధానం చెప్పాను. గౌరవసభ్యులకు అటువంటి పరిస్థితులు ఎదురైతే మా దృష్టికి తీసుకురండి, తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. సమ్మక్క, సారక్క జాతరలకు మేమందరం వెళ్లటంలేదా? వారు ఎవరు? ఎవరికి సంబంధించిన దేవుళ్లు? కాబట్టి దేవాలయాల్లో మీరు చెబుతున్నటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురండి, నిష్పక్షపాతంగా చాలా

సీరియస్ యాక్షన్ తీసుకుంటామని తెలియచేస్తున్నాను. ముందు చెప్పినట్లు ఛార్జ్ హేండోవర్ చేసేప్పుడు ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటామని మరొకసారి తెలియచేస్తున్నాను. నా శాఖలో కూడా కొన్ని లోపాలు ఉన్నప్పటికీ వాటిని సరిచేయటానికి మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు సకలవిధాలా కష్టపడి పనిచేస్తున్నారు. వారు మాకంటే జాగ్రత్తగా గమనిస్తూ చక్కగా మా అందరకూ సహకరిస్తున్నారు. అదేవిధంగా కమిషనర్‌గారు కూడా చక్కగా సహకరిస్తున్నారు. ఎవరు తప్పుచేసినప్పటికీ రక్షించటానికి మేము సిద్ధంగాలేము. నేను మొదటే చెప్పినట్లు లొసుగులు చాలా ఉన్నాయి. ఎమండ్‌మెంట్స్ చాలా అవసరం. ఆ ప్రకారం ప్రయత్నిస్తున్నాము. కోర్టు లిటిగేషన్ వ్యవహారంగురించి చెప్పారు. నిజమే, కోర్టులలో లిటిగేషన్స్ వల్ల కొన్ని కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. టెనెన్సీ యాక్ట్ , ఏదో ఒక యాక్ట్ చెబుతున్నారు. ఈ దేవాదాయశాఖకు అన్ని రకాలైన అరిష్టాలు ఎదురౌతుండటంవలన దేవాలయాలు అనేక అవస్థలు పడుతున్నాయి. నిజంగా అర్చకులకు కొన్నిచోట్ల రోజు గడవటమే కష్టంగా ఉన్నది. వారికే గడవనప్పుడు నైవేద్యం ఎక్కడనుండి తెచ్చి పెడతారు? ఈ పరిస్థితులు నెలకొని ఉన్న మాట వాస్తవమే. కోర్టు లిటిగేషన్స్ పరిష్కరించటానికి మంచి న్యాయవాదులను నియమించాలని ఆలోచిస్తున్నాము. కోర్టుల్లో దేవాలయాలకు సంబంధించిన ఎన్నో కేసులు నలుగుతున్నాయి. స్టేలు చాలా మంజూరవుతున్నాయి. కోర్టుకు వెళితే ఆటోమేటిక్‌గా స్టేలు మంజూరవుతున్నాయి. ఈ వ్యవస్థను మార్చటానికి డబ్బులు ఖర్చు అయినప్పటికీ బాగా వాదించే న్యాయవాదులచే కేసులు వాదించేట్లు చూడాలని అనుకుంటున్నాము. ఇందుకోసం ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నాము. ట్రస్ట్‌లగురించి చెప్పారు. ఎడ్వయిజరీ బోర్డ్‌వారి సూచనలను పాటించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అక్కడ పరిపాలన నిర్వహించటం జరుగుతోంది. ట్రస్ట్ బోర్డ్ సభ్యుల సంఖ్యను పెంచాలన్నారు. దానికి కూడా ఎమండ్‌మెంట్ తెచ్చి పెంచటానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. మీరందరూ కోరినట్లయితే దానికి కూడా మరొక ఎమండ్‌మెంట్ తెచ్చి 7, 11, 15 వరకు సభ్యుల సంఖ్యను పెంచుకున్నప్పటికీ ఎటువంటి నష్టం లేదు. సిబ్బంది, భూముల పరిరక్షణ మొదలైన విషయాలు గౌరవసభ్యులు చెప్పారు. వీటిగురించి ముందే చెప్పాను. ఇది మొదటి ఎమండ్‌మెంట్ మాత్రమే. దేవాదాయశాఖకు సంబంధించి ఇంకా మంచి ఎమండ్‌మెంట్స్ గౌరవసభ్యులు పాస్ చేయవలసి ఉన్నది. ఆవిధంగా సహకరించి బిల్స్ పాస్ చేసినట్లయితే ఈరోజు సభ్యులు ఈ సభ దృష్టికి తీసుకువచ్చినట్లు ఒక మంచి వ్యవస్థగా దేవాదాయశాఖను సరిదిద్దుతామని తెలియచేస్తున్నాను. అందుకు మీ అందరి సహకారం అవసరమని తెలియచేస్తున్నాను. ఈ బిల్లును ఏకగ్రీవంగా మీరందరూ పాస్‌చేయవలసినదిగా కోరుతున్నాను.

CHAIRMAN: The question is :

" That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2001 be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

## CLAUSES

CHAIRMAN: The question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI D.SIVARAMA RAJU: Sir, I beg to move:

" That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2001 be passed. "

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2001 be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 8.39 p.m., to meet again at 8.30 a.m., on Friday, 23rd March, 2001)